# సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ మరియు కస్టమ్స్

## న్యూఢిల్లీ

# జీ.ఎస్.టీ పై తరచుగా అడిగే ప్రశ్నల జాబితా (ఎఫ్.ఏ.క్యూ)

## ముందుమాట

2016 సెప్టెంబర్ 8న 101వ రాజ్యాంగ సవరణ అమలులోకి రావడం, సెప్టెంబర్ 15న జీ.ఎస్.టీ కౌన్సిల్ నోటిఫికేషన్ వెలువడటంతో జీ.ఎస్.టీ అమలుకు మార్గం సుగమమైంది. 2017 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ భారీ పరోక్ష పన్నుల సంస్కరణను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం పట్టుదలగా ముందుకు సాగుతున్నది. కేంద్ర, రాష్ట్ర పరోక్ష పన్నుల అధికారులకు, అలాగే వాణిజ్య వర్గాలకు జీ.ఎస్.టీ భావనలు, క్రమాలు, విధానాల గురించి శిక్షణ ఇవ్వడం ఈ దిశగా ఎదురయ్యే అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా ఉంటుంది.

జీ.ఎస్.టీపై కేంద్ర రాష్ట్ర అధికారులకు శిక్షణ ఇచ్చే బాధ్యతను ఎక్సైజ్, కస్టమ్స్ కేంద్రబోర్డు పరిధిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్ & నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) కు అప్పగించడమైంది. జీ.ఎస్.టీ వ్యవస్థ పనిచేయడం ప్రారంభించినప్పుడు అందుకు సంసిద్ధంగా ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సుమారు 60,000 మంది అధికారులకు శిక్షణ ఇచ్చే బృహత్తరమైన కృషిని ఎన్ఏసీఈఎన్ (NACEN) చేపట్టింది. ఎన్ఏసీఈఎన్ ఈసరికే క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు దేశవ్యాప్తంగా 2,000 మంది శిక్షకుల బృందాన్ని సిద్ధం చేసి ఉంచింది. పరిమిత సమయం మాత్రమే అందుబాటులో ఉన్నందున తరగతి గది శిక్షణతో పాటుగా ఎక్కువమందిని చేరుకునేందుకు వీలుగా వర్చువల్ క్లాస్‌రూమ్స్, ఈ-లెర్నింగ్ మాడ్యూల్స్ వంటి  అధునాతన సాంకేతిక సాధనాలను ఉపయోగించాలని కూడా ప్రణాళికలు వేస్తున్నది.

ఈ సామర్థ్య నిర్మాణ కృషిలో భాగంగా శిక్షణ, ప్రశ్నలు-జవాబుల సమావేశాల సందర్భంగా సేకరించిన సమాచారం ఆధారంగా తరచుగా వినిపించే ప్రశ్నల జాబితాను రూపొందించింది. అధికారులకు, సాధారణ ప్రజానీకానికి జీ.ఎస్.టీ చట్టం, దానిలోని సూక్ష్మ విషయాలను సులువుగా బోధించేందుకు ఇది శిక్షణ సాధనంగా ఉపయోగపడుతుంది. కేంద్ర, రాష్ట్ర అధికారుల బృందం ఈ ప్రశ్నావళిని సమీక్షించింది. ఈ పుస్తకాన్ని రూపొందించే కృషిలో పాల్గొన్న అధికారులకు, ఎన్ఎసీఈఎన్‌కు నా అభినందనలు తెలియజేస్తున్నాను.

జీ.ఎస్.టీపై పన్ను అధికారులకు, వాణిజ్య వర్గాలకు, సాధారణ ప్రజానీకానికి విజ్ఞానం పంచడంలో ఈ ప్రశ్నావళి ప్రభావవంతమైన సాధనంగా ఉంటుందని భావిస్తున్నాను. ప్రజల సౌకర్యార్థం విడుదల చేసిన నమూనా జీ.ఎస్.టీ చట్టం ఆధారంగా ఈ తొలివెర్షన్‌ను రూపొందించడమైంది. ఆయా సమయాలలో వచ్చే చట్టాలు, నిబంధనలతో ఎన్ఎసీఈఎన్ సవరించిన వెర్షన్లను వెలువరిస్తుంది.

(సంతకం)

నజీబ్ షా

చైర్మన్, సీబీఈసీ

విషయ సూచిక

1. **వస్తు, సేవల పన్ను స్థూల పరిశీలన................................................3**
**2.** పన్ను విధింపు మరియు మినహాయింపు .................................. 21
3. రిజిస్ట్రేషన్.......................................................................28
4. సరఫరా అర్థం మరియు పరిధి ..................................................47
5. సరఫరా సమయం ................................................................54
6. జీఎస్టీ కింద విలువ లెక్కింపు.................................................... 61
7. జీఎస్టీ పన్ను చెల్లింపు..........................................................68
8. ఎలక్ట్రానిక్ కామర్స్.............................................................. 81
9. జాబ్ వర్క్.......................................................................89
10. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ .........................................................95
11. **జీఎస్టీలో ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ సూత్రం ............................ 109**
12. రిటర్న్స్ సమర్పించే విధానం మరియు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను సరిపోల్చడం.......................................................................116
13. అసెస్‌మెంట్ మరియు ఆడిట్.................................................... 128
14. పన్ను వాపసు (రిఫండ్స్) ........................................................140
15. **అభ్యర్థనలు – వసూళ్లు ........................................................149**
**16. జీఎస్టీలో పునర్విచారణలు, సమీక్ష – సవరణ................................ 159**
**17. ముందస్తు ఆదేశం ............................................................. 170**
**18. పరిష్కార సంఘం...............................................................179**
**19. తనిఖీ, శోధన, స్వాధీనం, నిర్బంధం...........................................190**
**20. నేరాలు, జరిమానాలు, విచారణ, నివృత్తి .......................................213**

**21. ఐజీఎస్టీ చట్టం - స్థూల పరిశీలన....................................................229**
**22. వస్తుసేవల సరఫరా ప్రదేశం........................................................236**
**23. జీఎస్టీ పోర్టల్‌లో ప్రాథమిక వ్యాపార ప్రక్రియ......................................247**
**24. మధ్యంతర నిబంధనలు ............................................................267**

**రూపొందించినవారు:** శ్రీ దీపక్ మట, అసిస్టెంట్ డైరెక్టర్, ఎన్ఏసీఈఎన్ ముంబై, శ్రీ సంజీవ్ నాయర్, ఎగ్జామినర్ సీఈఎస్టీఏటీ ముంబై, పర్యవేక్షణ శ్రీ సమీర్ బజాజ్, అదనపు డైరెక్టర్, ఎన్ఏసీఈఎన్ ముంబై.

**సమీక్షకులు:** శ్రీ పీ.కే.మహంతి, కన్సల్టెంట్, సీబీఈసీ (1వ అధ్యాయం); శ్రీ విశాల్ ప్రతాప్సింగ్, డీసీ (జీ.ఎస్.టీ), జీ.ఎస్.టి విధాన విభాగం, సీబీఈసీ (2వ అధ్యాయం), డాక్టర్ పీ.డీ.వాఘేలా, సీసీటీ, గుజరాత్ (3, 7 అధ్యాయాలు); శ్రీ డీ.పీ.నాగేంద్రకుమార్, పీఆర్. డీజీ, డీజీసీఈఐ, బెంగళూరు (అధ్యాయాలు 4 నుంచి 6); శ్రీ ఉపేందర్ గుప్తా, కమిషనర్, జీ.ఎస్.టీ, సీబీఈసీ (అధ్యాయాలు 8 నుంచి 11); శ్రీ రిత్విక్ పాండే, సీసీటీ, కర్నాటక (అధ్యాయం 12); శ్రీ అరుణ్కుమార్ మిశ్రా, జాయింట్ సెక్రెటరీ, సీటీడీ, బీహార్ (అధ్యాయం 13): శ్రీ ఖాలిద్ అన్వర్, సీనియర్ జేసీటీ, వెస్ట్ బెంగాల్ (అధ్యాయాలు 14 మరియు 24); శ్రీ అజయ్ జైన్, పీఆర్. కమిషనర్ ఆఫ్ కస్టమ్స్, అహ్మదాబాద్ (అధ్యాయం 15); శ్రీ బీ.బీ.అగర్వాల్, పిఆర్. కమిషనర్, హైదరాబాద్ (అధ్యాయం 16); శ్రీ శశాంక్ ప్రియ్, ఏడీజీ, డీజీ జీ.ఎస్.టీ, సీబీఈసీ (అధ్యాయాలు 17 మరియు 20); శ్రీ జీ.డీ.లోహానీ, సీసీఈ, ఫరీదాబాద్ (అధ్యాయం 23).

దయచేసి మీ అభిప్రాయాలు, సూచనలు dg.nacen-cbec@nic.in కు పంపగలరు.

**సూచన:**

జీ.ఎస్.టీపై ఈ ప్రశ్నావళిని 2016 జూన్‌లో ప్రజల కోసం విడుదల చేసిన నమూనా జీ.ఎస్.టీ చట్టం ముసాయిదా ఆధారంగా ఎన్ఏసీఈఎన్ రూపొందించగా సోర్స్ ట్రైనర్లు సమీక్షించడం జరిగింది. ఈ ప్రశ్నావళి కేవలం శిక్షణ, అధ్యయన అవసరాల నిమిత్తం మాత్రమే ఉద్దేశించిందని గమనించగలరు.

ఈ పుస్తకంలోని సమాచారం కేవలం సాధారణ అవగాహన కల్పించే నిమిత్తం ఇవ్వడమైంది. దీనిని న్యాయ సలహా లేదా అభిప్రాయంగా భావించరాదు. మరిన్ని వివరాలకు నమూనా జీ.ఎస్.టీ చట్టాన్ని పరిశీలించగలరు.

# వస్తు, సేవల పన్ను స్థూల పరిశీలన (GST)

# 1. వస్తు, సేవల పన్ను స్థూల పరిశీలన (GST)

**ప్రశ్న 1. వస్తువులు మరియు సేవల పన్ను (GST) అంటే ఏమిటి?**

**జవాబు:** వస్తువులు మరియు సేవలపై విధించే గమ్య ఆధారిత పన్ను ఇది. ఉత్పత్తి నుంచి అంతిమంగా  వినిమయం వరకు అన్ని దశల్లో దీనిని విధించాలని ప్రతిపాదించడమైంది. మునుపటి దశలలో చెల్లించిన పన్నులను సెటాఫ్‌గా చూపించడం జరుగుతుంది. క్లుప్తంగా చెప్పాలంటే విలువ జోడింపు పైన మాత్రమే పన్ను విధించడం జరుగుతుంది. అలాగే అంతిమ వినియోగదారుని పైనే పన్ను భారం పడుతుంది.

**ప్రశ్న 2. వినియోగంపై గమ్య ఆధారిత పన్ను అంటే ఏమిటి?**

**జవాబు:** వినిమయ ప్రదేశం సాధికార పరిధిలోకి వచ్చే పన్ను విభాగానికి మాత్రమే ఈ పన్ను  జమ అవుతుంది. ఈ పరిధినే సరఫరా జరుగు ప్రదేశంగా కూడా పిలుస్తారు.

**ప్రశ్న 3. ప్రస్తుతమున్న పన్నులలో జీ.ఎస్.టీ రాకతో రద్దయ్యేవి ఏవి?**

**జవాబు:** ఈ దిగువ పన్నుల స్థానాన్ని జీ.ఎస్.టీ. ఆక్రమిస్తుంది.

(i) ప్రస్తుతం కేంద్రం వసూలు చేస్తున్న పన్నులు:

- ఏ) కేంద్ర ఎక్సైజ్ సుంకం
- బీ) ఎక్సైజ్ సుంకాలు (ఔషధాలు, సౌందర్య సాధనాలు)
- సీ) అదనపు ఎక్సైజ్ సుంకాలు (ప్రత్యేక ప్రాముఖ్యం కలిగిన ఉత్పత్తులు)

డీ)	అదనపు ఎక్సైజ్ సుంకాలు (జౌళి మరియు జౌళి ఉత్పత్తులు)

ఈ)	అదనపు కస్టమ్స్ సుంకాలు (వీటిని సాధారణంగా సీవీడీ అని పిలుస్తారు)

ఎఫ్)	ప్రత్యేక అదనపు కస్టమ్స్ సుంకం (ఎస్ఏడీ)

జీ)	సర్వీస్ ట్యాక్స్

హెచ్)	వస్తు, సేవలపై కేంద్ర సర్చార్జీలు, సెస్సులు

(ii)	జీ.ఎస్.టీ వల్ల రద్దయిపోయే రాష్ట్ర పన్నులు

ఏ)	విలువ ఆధారిత పన్ను రాష్ట్ర సుంకం (వ్యాట్)

బీ)	కేంద్ర అమ్మకం పన్ను

సీ)	విలాస సుంకం

డీ)	ప్రవేశ సుంకం (అన్ని రూపాల్లో)

ఈ)	వినోదం మరియు ఉల్లాసపు సుంకం (స్థానిక సంస్థలు విధించేది మినహా)

ఎఫ్)	ప్రకటనలపై విధించే పన్ను

జీ)	కొనుగోలు సుంకం

హెచ్)	లాటరీలు, పందాలు, జూదంపై విధించే సుంకం

వస్తు, సేవలపై ఇప్పటిదాకా రాష్ట్రాలు విధిస్తున్న సర్చార్జీలు, సెస్సులు

జీ.ఎస్.టీ కింద రద్దయిపోయే కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థల పన్నులు, సెస్సులు, సర్చార్జీలపై కేంద్రానికి, రాష్ట్రాలకు జీ.ఎస్.టీ కౌన్సిల్ సిఫారసులు చేస్తుంది.

**ప్రశ్న 4. పైన తెలిపిన పన్నులను జీఎస్.టీలో విలీనం చేసేందుకు ఆమోదించిన సూత్రాలేవి?**

**జవాబు:** జీఎస్.టీలో విలీనం చేసేందుకు గల అవకాశాల నిమిత్తం వివిధ కేంద్ర, రాష్ట్ర స్థానిక సంస్థల పన్నులను పరిశీలించడం జరిగింది. ఈ దిగువ సూత్రాలను దృష్టిలో ఉంచుకుని వీటిని గుర్తించారు.

జీఎస్.టీలో విలీనం చేసేవి ప్రాథమికంగా వస్తువుల సరఫరా లేదా సేవల సరఫరాపై విధించే పరోక్ష పన్నులై ఉండాలి.

విలీనం చేసే సుంకాలు వస్తువులు మరియు సేవల యొక్క దిగుమతి/ తయారీ/ ఉత్పత్తితో ప్రారంభించి అంతిమంగా వాటి వినిమయం వరకు జరిగే లావాదేవీల పరంపర (శృంఖ)లకు చెందినవై ఉండాలి.

ఈ విలీనం వల్ల రాష్ట్రం లోపల, రాష్ట్రాల మధ్య పన్ను జమల ప్రవాహం సాఫీగా జరిగేలా ఉండాలి. వస్తువులు మరియు సేవలతో ప్రత్యేకించి సంబంధం లేని పన్నులు, సుంకాలు, రుసుములను జీ.ఎస్.టీలో విలీనం చేయరాదు.

అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రాలకు ఆదాయ పంపిణీ సజావైన రీతిలో ఉండేలా చూడాలి.

**ప్రశ్న 5. జీ.ఎస్.టీ. పరిధి వెలుపల ఉంచాలని ప్రతిపాదించిన సరుకులు ఏవి?**

**జవాబు:** మనుషులు సేవించే మద్యం, పెట్రోలియం ముడి చమురు, మోటార్ స్పిరిట్ (పెట్రోల్), హైస్పీడ్ డీజిల్, సహజవాయువు, వైమానిక టర్బైన్ ఇంధనం వంటి పెట్రోలియం ఉత్పత్తులు, విద్యుచ్ఛక్తి.

**ప్రశ్న 6. జీ.ఎస్.టీ ప్రవేశం పెట్టిన తర్వాత పైన తెలిపిన సరుకుల పన్నుల పరిస్థితి ఎలా ఉంటుంది?**

**జవాబు:** పై సరుకుల విషయంలో ప్రస్తుత పన్నుల విధానం (వ్యాట్ మరియు కేంద్ర ఎక్సైజ్) యథావిధిగా కొనసాగుతుంది.

**ప్రశ్న 6.ఏ) జీఎస్టీ వ్యవస్థ కింద పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల పరిస్థితి ఏమిటి?**

**జవాబు:** పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు జీఎస్.టీ పరిధిలోకి వస్తాయి. అదనంగా ఈ ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకం విధించే అధికారం కేంద్రానికి ఉంటుంది.

**ప్రశ్న 7. ఏ తరహా జీ.ఎస్.టీ విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు?**

**జవాబు:** ఉమ్మడి పన్ను పునాదిపై కేంద్రం, రాష్ట్రాలు ఏకకాలంలో విధించే ద్వంద్వ జీఎస్.టీని అమలు చేయబోతున్నారు. రాష్ట్రంలో అంతర్గతంగా జరిగే వస్తువులు మరియు/లేదా సేవల సరఫరాపై కేంద్రం విధించే జీఎస్.టీని కేంద్ర జీ ఎస్ టీ (CGST) అని పిలుస్తారు. అలాగే రాష్ట్రాలు విధించే జీఎస్.టీని రాష్ట్ర జీఎస్.టీ (SGCT) అని పిలుస్తారు. అదేవిధంగా రాష్ట్రాల మధ్య జరిగే వస్తు, సేవల సరఫరాపై కేంద్రం ఏకీకృత జీఎస్.టీ (IGST)ని విధించి అమలు చేస్తుంది.

**ప్రశ్న 8. ద్వంద్వ జీఎస్.టీ అవసరం ఎందుకు?**

**జవాబు:** భారత్ ఓ సమాఖ్య దేశం కావడంతో ఇటు కేంద్రం, అటు రాష్ట్రాలు తగిన శాసనాల ద్వారా పన్ను విధించి వసూలు చేసే అధికారం కలిగి ఉంటాయి.

రెండుస్థాయిల్లోని ప్రభుత్వాలకు రాజ్యాంగం నిర్దేశించిన విధులు, అధికారాలు ఉంటాయి కనుక వాటి నిర్వహణకు ఆర్థిక వనరులు సేకరించుకోవాల్సి ఉంటుంది. అందువల్ల ద్వంద్వ జీఎస్.టీ అనేది రాజ్యాంగం సూచించిన ద్రవ్య సమాఖ్యవాదానికి అనుగుణంగానే ఉంటుంది.

**ప్రశ్న 9. జీ.ఎస్.టీ. విధించి అమలు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?**

**జవాబు:** సీజీఎస్టీ (CGST) మరియు ఐజీఎస్టీలను (IGST) కేంద్రం విధిస్తుంది. ఎస్‌జీఎస్టీని (SGST) ఆయా రాష్ట్రాలు విధిస్తాయి.

**ప్రశ్న 10. జీఎస్టీకి సంబంధించి ఇటీవల రాజ్యాంగ సవరణ ఎందుకు జరిగింది?**

**జవాబు:** ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రాల మధ్య ద్రవ్య అధికారాలు విస్పష్టంగా విభజించబడి ఉన్నాయి. ఇందులో ఒకదానిలో మరొకటి చొచ్చుకుపోయే పరిస్థితి దాదాపుగా లేనట్టే. సరుకుల ఉత్పత్తిపై (మనుషులు సేవించే ఆల్కహాల్, నల్లమందు, మాదకద్రవ్యాలు మొదలైనవి మినహా) పన్నులు విధించే అధికారం కేంద్రానికే ఉంటుంది. కాగా సరుకుల అమ్మకాలపై పన్ను విధించే అధికారం రాష్ట్రాల పరిధిలో ఉంది. అంతర్‌రాష్ట్ర అమ్మకాలపై పన్ను (కేంద్ర అమ్మకం పన్ను) విధించే అధికారం కేంద్రానికి ఉంటుంది. కానీ ఆ పన్నులను రాష్ట్రాలే పూర్తిగా వసూలు చేసుకొని తమకే అట్టిపెట్టుకొంటాయి. ఇక సేవల విషయానికి వస్తే సేవల పన్నును విధించే అధికారం పూర్తిగా కేంద్రానికే ఉంటుంది.

జీ.ఎస్.టీ ప్రవేశపెట్టడంతో కేంద్రం, రాష్ట్రం ఏకకాలంలో పన్ను విధించి వసూలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది కనుక అందుకు అనుగుణంగా రాజ్యాంగ

సవరణలు చేయాల్సి వచ్చింది. సంబంధిత రాజ్యాంగ (నూటా ఒకటవ సవరణ) చట్టాన్ని ఇటీవలే ఆమోదించారు. రాజ్యంగంలోని 246ఏ అధికరణం జీఎస్.టీ విధించి వసూలు చేసే అధికారాన్ని కేంద్రానికి, రాష్ట్రాలకు కల్పిస్తుంది.

**ప్రశ్న 11. సరుకులు లేదా సేవలకు సంబంధించిన ఒక లావాదేవీపై ఏకకాలంలో కేంద్ర జీ.ఎస్.టీ (సీజీఎస్టీ) మరియు రాష్ట జీ.ఎస్.టీ (ఎస్జీఎస్టీ) ఎలా విధిస్తారు?**

**జవాబు:** సరుకులు మరియు సేవలకు సంబంధించిన అన్ని లావాదేవీలపై ఏకకాలంలో కేంద్ర జీఎస్.టీ, రాష్ట్ర జీఎస్.టీని విధించడం జరుగుతుంది. జీఎస్.టీ పరిధికి వెలుపల ఉండే సరుకులు, సేవలు మరియు నిర్ణీత పరిమితులకు దిగువన ఉండే లావాదేవీలకు మాత్రం దీని నుండి మినహాయింపు ఉంటుంది. అలాగే కేంద్రవ్యాట్ చేర్చిన సరుకుల విలువపై విధించే రాష్ట్రవ్యాట్ తరహాలో కాకుండా రెండింటినీ ఒకే ధర లేదా విలువ ఆధారంగా విధించడం జరుగుతుంది. సరఫరాదారు, స్వీకరించేవారు దేశంలోని ఏ ప్రాంతంలో ఉన్నారనేది సీజీఎస్టీ, విధింపుతో ప్రమేయం కలిగి ఉండదు. కాగా ఇద్దరూ రాష్ట్ర పరిధిలో ఉంటేనే ఎస్జీఎస్టీ విధించడం జరుగుతుంది.

ఉదాహరణ 1: వివరణ నిమిత్తం ఊహాత్మకంగా సీజీఎస్టీ 10 %, ఎస్జీఎస్టీ 10 % చొప్పున ఉందనుకుందాం. ఉత్తర్‌ప్రదేశ్ లోని ఒక హోల్‌సేల్ డీలర్ తన రాష్ట్ర పరిధిలోని ఒక నిర్మాణ కంపెనీకి స్టీల్ బార్స్ మరియు రాడ్స్ రూ.100కు సరఫరా చేశాడనుకుందాం. అప్పుడు మౌలిక ధరతోపాటుగా సీజీఎస్టీ కింద రూ.10, ఎస్జీఎస్టీ కింద రూ.10 చార్జి చేస్తాడు. అతడు సీజీఎస్టీ భాగాన్ని కేంద్ర ప్రభుత్వ

ఖాతాలో, ఎస్‌జీఎస్‌టీ భాగాన్ని సంబంధింత రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమచేయాల్సి ఉంటుంది. అయితే అతడు ఈ నగదు మొత్తాన్ని (రూ.10+రూ.10=రూ.20) నగదు రూపంలో ఉన్నపళంగా చెల్లించాల్సిన అవసరం లేదు. తాను అదివరకే జరిపిన  కొనుగోళ్లపై (ఉదాహరణకు ఇన్‌పుట్స్‌పై) చెల్లించిన సీజీఎస్‌టీ, లేదా ఎస్‌జీఎస్‌టీతో ఈ లయబలిటీని సెటాఫ్ చేసుకొనే వెసులుబాటు ఉంటుంది. కానీ సీజీఎస్‌టీ చెల్లింపునకు సంబంధించి కొనుగోళ్ల సీజీఎస్‌టీ క్రెడిట్‌ను, అలాగే ఎస్‌జీఎస్‌టీ చెల్లింపులకు ఎస్‌జీఎస్‌టీ క్రెడిట్ మాత్రమే ఉపయోగించుకోవచ్చు. వేరే మాటల్లో చెప్పాలంటే సీజీఎస్‌టీ క్రెడిట్‌ను సాధారణంగా ఎస్‌జీస్‌టీ చెల్లింపులకు ఉపయోగించరాదు. ఆవిధంగానే ఎస్‌జీఎస్‌టీ (SGST) క్రెడిట్‌ను సీజీఎస్‌టీ (CGST) చెల్లింపులకు ఉపయోగించరాదు.

ఉదాహరణ 2: ఇంకో ఉదాహరణ. ఊహాత్మకంగా సీజీఎస్‌టీ 10 %, ఎస్‌జీఎస్‌టీ 10 % చొప్పున ఉందని అనుకొందాం. ముంబైలోని ఒక అడ్వర్టయిజింగ్ కంపెనీ మహారాష్ట్రలోనే ఉన్న ఓ సబ్బుల తయారీ కంపెనీకి రూ.100 మొత్తానికి అడ్వర్టయిజింగ్ సేవలు అందించిందని అనుకుందాం. అప్పుడా యాడ్ కంపెనీ సీజీఎస్‌టీ కింద మౌలిక విలువపై రూ.10, ఎస్‌జీఎస్‌టీ కింద రూ.10 వసూలు చేస్తుంది. సదరు కంపెనీ యజమాని సీజీఎస్‌టీ భాగాన్ని కేంద్ర ప్రభుత్వ ఖాతాలో, ఎస్‌జీఎస్‌టీ భాగాన్ని సంబంధింత రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమచేయాల్సి ఉంటుంది. అయితే ఇంతకుముందే చెప్పినట్టుగా అతడు ఈ నగదు మొత్తాన్ని (రూ.10+రూ.10=రూ.20) నగదు రూపంలో ఉన్నపళంగా చెల్లించాల్సిన అవసరం

లేదు. తాను అదివరకే జరిపిన  కొనుగోళ్లపై (ఉదాహరణకు.. స్టేషనరీ, ఆఫీసు పరికరాలు, చిత్రకారుని సేవల వంటి ఇన్‌పుట్స్‌పై) చెల్లించిన సీజీఎస్‌టీ, లేదా ఎస్‌జీఎస్‌టీతో ఈ లయబలిటీని సెటాఫ్ చేసుకొనే వెసులుబాటు ఉంటుంది. కానీ సీజీఎస్‌టీ చెల్లింపునకు సంబంధించి కొనుగోళ్ల సీజీఎస్‌టీ క్రెడిట్‌ను, అలాగే ఎస్‌జీఎస్‌టీ చెల్లింపులకు ఎస్‌జీఎస్‌టీ క్రెడిట్ మాత్రమే ఉపయోగించుకోవచ్చు. వేరే మాటల్లో చెప్పాలంటే సీజీఎస్‌టీ క్రెడిట్‌ను సాధారణంగా ఎస్‌జీస్‌టీ చెల్లింపులకు ఉపయోగించరాదు. ఆ విధంగానే ఎస్‌జీఎస్‌టీ క్రెడిట్‌ను సీజీఎస్‌టీ చెల్లింపులకు ఉపయోగించరాదు.

**ప్రశ్న 12. జీఎస్‌టీ నుంచి దేశానికి కలిగే ప్రయోజనాలు ఏమిటి?**

**జవాబు:** భారతదేశంలో పరోక్ష పన్నుల సంస్కరణల దిశగా జీఎస్‌టీ ఒక కీలక ముందడుగు అవుతుంది. అనేక రకాల కేంద్ర, రాష్ట్రల పన్నులను ఒకే పన్ను కిందకు చేర్చి, ముందస్తు దశ పన్నుల సెటాఫ్‌కు అనుమతించడం వల్ల బహుళ పన్నుల దుష్ప్రభావాల నుంచి బయటపడవచ్చు.  అలాగే ఒక ఉమ్మడి జాతీయ మార్కెట్ ఏర్పాటుకు మార్గం ఏర్పడుతుంది. వినియోగదారులకు దీనివల్ల ఒనగూడే అతిపెద్దలబ్ధి ఏమిటంటే సరుకులపై పన్నుల భారం తగ్గిపోవడం. ప్రస్తుతం ఇది 25%-30% వరకు ఉంది. జీఎస్‌టీని ప్రవేశపెట్టడం వల్ల స్వదేశీ, విదేశీ మార్కెట్లలో మన ఉత్పత్తులకు పోటీతత్వం సమకూరుతుంది. ఇది ఆర్థిక వృద్ధికి దారితీస్తుందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. పన్ను పరిధి, వాణిజ్య పరిమాణాల పెరుగుదల, మెరుగైన పన్ను చెల్లింపుల వల్ల కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాలకు ఆదాయం కూడా పెరుగుతుంది. అంతిమంగా పారదర్శక లక్షణాల కారణంగా ఈ పన్ను అమలు సులభతరంగా ఉంటుంది.

**ప్రశ్న 13. ఐజీఎస్టీ (IGST) అంటే ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీ కింద కేంద్ర ప్రభుత్వం అంతర్ రాష్ట్ర వస్తు, సేవల సరఫరాపై సమగ్ర జీఎస్టీని (ఐజీఎస్టీ) విధిస్తుంది. అంతర్ రాష్ట్ర వాణిజ్య, వ్యాపారాలలో భాగంగా జరిగే సరఫరాలపై కేంద్రం విధించి వసూలు చేసే ఈ జీఎస్టీని రాజ్యాంగంలోని 269ఏ అధికరణం కింద వస్తు సేవల మండలి సిఫారసులమేరకు పార్లమెంటు చట్టం ద్వారా సూచించిన పద్ధతిలో కేంద్ర, రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న.14. జీఎస్టీ కింద విధించాల్సిన పన్ను రేట్లను ఎవరు నిర్ణయిస్తారు?**

**జవాబు:** కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా నిర్ణయించే రేట్ల ప్రకారం జీ.ఎస్.టీ వసూలు చేస్తారు. జీ.ఎస్.టీ మండలి సిఫారసుల మేరకు ఈ రేట్లను నోటిఫై చేస్తారు.

**ప్రశ్న 15. జీ.ఎస్.టీ మండలి పాత్ర ఏమిటి?**

**జవాబు:** కేంద్ర ఆర్థిక మంత్రి (మండలి చైర్మన్‌గా ఉంటారు), కేంద్ర రెవెన్యూ సహాయమంత్రి, రాష్ట్రాల ఆర్థిక/పన్నుల శాఖమంత్రులతో జీఎస్టీ మండలి ఏర్పాటవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ దిగువ అంశాలపై మండలి సిఫారసులు చేస్తుంది..

(i) జీఎస్టీ పరిధిలో విలీనమయ్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు విధించే పన్నులు సెస్‌లు, సర్‌చార్జీలు

(ii) జీఎస్‌టీ పరిధిలోకి వచ్చే లేక మినహాయింపు పొందే సరుకులు, సేవలు

(iii) పెట్రోలియం ముడిచమురు, హైస్పీడ్ డీజిల్, మోటార్ స్పిరిట్ (దీనినే పెట్రోల్ అని పిలుస్తారు), సహజవాయువు, విమానాలలో ఉపయోగించే టర్బైన్ ఇంధనంపై జీఎస్‌టీ విధించే తేదీ

(iv) నమూనా జీఎస్‌టీ చట్టాలు, సుంకాలకు సంబంధించిన సూత్రాలు, ఐజీఎస్‌టీ పంపిణీ, సరఫరా జరిగే ప్రాంతంలో పాటించాల్సిన సూత్రాలు

(v) జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఇవ్వాల్సిన టర్నోవర్ పరిమితి

(vi) పన్ను రేట్లు, జీఎస్‌టీ బ్యాండ్స్‌తో కూడిన మౌలిక రేట్లతో సహా

(vii) ప్రకృతి విపత్తులు లేదా ఉత్పాతాల సందర్భంగా నిర్ణీత కాలవ్యవధిలో అదనపు వనరుల సేకరణకు విధించే ప్రత్యేక రేటు లేదా రేట్లు

(viii) ఈశాన్య రాష్ట్రాలు, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు

(ix) కౌన్సిల్ అభీష్టం మేరకి చేపట్టే మరే ఇతర అంశాలు

**ప్రశ్న 16. జీఎస్‌టీ మండలిని నడిపించే మార్గదర్శక సూత్రం ఏది?**

**జవాబు:** కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య, రాష్ట్రాల మధ్య జీస్‌టీకి సంబంధించి సంతులనం పాటించడం జీఎస్‌టీ మండలి యంత్రాంగం బాధ్యతగా ఉంటుంది. జీఎస్‌టీ వ్యవస్థలో సంతులన నిర్మాణం ఏర్పరచాల్సిన ఆవశ్యకత మరియు సరుకులు, సేవలకు జాతీయ మార్కెట్ సమన్వయపరచడం జీఎస్‌టీ మండలి

నిర్వహించే వివిధ విధుల లక్ష్యంగా ఉంటుందని రాజ్యాంగ (నూటా ఒకటవ సవరణ) చట్టం సూచిస్తున్నది.

**ప్రశ్న.17. జీఎస్టీ మండలి నిర్ణయాలు ఎలా తీసుకుంటుంది?**

**జవాబు:**జీఎస్టీ మండలి ప్రతి నిర్ణయం సమావేశానికి హాజరై ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యుల వెయిటెడ్ ఓట్లలో 3/ 4 శాతం మెజారిటీతో జరగాలని రాజ్యాంగ (నూటా ఒకటవ సవరణ) చట్టం సూచిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఓటు వెయిటేజీ మొత్తం పడిన ఓట్లలో 1/3 వంతులు ఉంటుంది. అలాగే మొత్తం అన్ని రాష్ట్రాల ఓటింగ్ వెయిటేజీ ఆ సమావేశంలో పడిన మొత్తం ఓట్ల విలువలో 2/3 వంతులు ఉంటుంది. మొత్తం జీఎస్టీ మండలి సభ్యుల్లో సగం మంది హాజరైన పక్షంలో సమావేశానికి కోరం ఉన్నట్టుగా భావిస్తారు.

**ప్రశ్న 18. ప్రతిపాదిత జీఎస్టీ కింద ఎవరు పన్ను చెల్లించాల్సి ఉంటుంది?**

**జవాబు:**సరుకులు మరియు / లేక సేవల సరఫరాపై పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తి జీఎస్టీ వ్యవస్థ కింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తి మినహాయింపు పరిమితి, ఉదా..రూ.10 లక్షలు (ఈశాన్య రాష్ట్రాలలో రూ.5 లక్షలు), దాటినప్పుడు పన్ను చెల్లించాల్సిన లయబిలిటీ ఏర్పడుతుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఈ పరిమితి దాటకపోయినా పన్ను చెల్లించాల్సి వస్తుంది. రాష్ట్రం లోపల జరిగే అన్ని వస్తు మరియు / లేక సేవల సరఫరాలపై సీజీఎస్టీ / ఎస్‌జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రాష్ట్రాల మధ్య జరిగే అన్ని వస్తు మరియు / లేక సేవల సరఫరాలపై ఐజీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. సీజీఎస్టీ /

ఎస్‌జీఎస్‌టీ మరియు ఐజీఎస్‌టీ పన్నులు సంబంధిత చట్టాలలోని షెడ్యూల్స్‌లో నిర్దేశించిన రేట్ల ప్రకారం చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న 19. చిన్నతరహా పన్ను చెల్లింపుదారులకు జీఎస్‌టీ వ్యవస్థలో లభించే ప్రయోజనాలు ఏమిటి?**

**జవాబు:** ఆర్థిక సంవత్సరంలో మొత్తం టర్నోవరు రూ.10 లక్షలు మించని పన్ను చెల్లింపుదారులకు ఈ వ్యవస్థ నుంచి మినహాయింపు లభిస్తుంది. (మొత్తం టర్నోవరు అంటే పన్నుకు అర్హమైన మరియు అర్హం కాని అన్ని సరఫరాలు కలిపి అని అర్థం. ఎగుమతి చేసే సరుకులు మరియు / లేక సేవలకు వర్తించదు. జీఎస్‌టీ వంటి సుంకాలను మొత్తం నుంచి మినహాయించాల్సి ఉంటుంది.) అఖిలభారత స్థాయి ప్రాతిపదికపై టర్నోవరును లెక్కించాల్సి ఉంటుంది. ఈశాన్య రాష్ట్రాలకు, సిక్కింకు మినహాయింపు పరిమితి రూ.5 లక్షలుగా ఉంటుంది. ప్రవేశ మినహాయింపునకు అర్హులైన పన్ను చెల్లింపుదారులకు తమ పన్నును ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) లబ్ధితో చెల్లించే అర్హత ఉంటుంది. అంతర్ రాష్ట్ర సరఫరాలు జరిపే పన్ను చెల్లింపుదారులకు లేదా రివర్స్ చార్జ్ ప్రాతిపదికపై పన్ను చెల్లించేవారికి జీఎస్‌టీ ప్రవేశ మినహాయింపు వర్తించదు.

**ప్రశ్న 20. జీఎస్‌టీ వ్యవస్థ కింద సరుకులు మరియు సేవలను ఎలా వర్గీకరిస్తారు?**

**జవాబు:**జీఎస్‌టీ వ్యవస్థ కింద సరుకులను సంతులన నామకరణ పద్ధతి (హార్మోనైజ్డ్ సిస్టం ఆఫ్ నామన్‌క్లేచర్ – హెచ్‌ఎస్‌ఎన్ కోడ్)లో వర్గీకరిస్తారు. రూ.1.5 కోట్ల పైచిలుకు మరియు రూ.5 కోట్ల లోపు టర్నోవరు కలిగిన పన్ను

చెల్లింపుదారులు 2 డిజిట్ కోడ్, రూ.5 కోట్ల పైచిలుకు టర్నోవరు కలిగిన పన్ను చెల్లింపుదారులు 4 డిజిట్ కోడ్ ఉపయోగించాల్సి ఉంటుంది. రూ.1.5 కోట్ల లోపు టర్నోవరు కలిగిన పన్ను చెల్లింపుదారులు తమ ఇన్వాయిస్‌లలో ఎలాంటి కోడ్ ఉపయోగించాల్సిన అవసరం లేదు.

సేవలను సర్వీసెస్ అకౌంటింగ్ కోడ్ ప్రకారం వర్గీకరిస్తారు.

**ప్రశ్న21. జీఎస్‌టీ కింద దిగుమతులపై పన్ను ఏవిధంగా ఉంటుంది?**

**జవాబు:**సరుకులు మరియు సేవల దిగమతిని అంతర్ రాష్ట్ర సరఫరాలుగా పరిగణిస్తారు. దేశంలోకి దిగుమతి చేసుకొనే సరుకులు, సేవలపై ఐజీఎస్‌టీ విధించడం జరుగుతుంది. గమ్య సూత్రం ప్రాతిపదికపై పన్ను విధింపు ఉంటుంది. ఎస్‌జీస్‌టీ పన్ను ఆదాయం ఆ సరుకులు మరియు సేవలను ఎక్కడ వినియోగించుకుంటారో ఆ రాష్ట్రానికే చెందుతుంది.సరుకుల మరియు సేవల దిగుమతిపై చెల్లించే జీఎస్‌టీకి పూర్తి సెటాఫ్ అందుబాటులో ఉంటుంది.

**ప్రశ్న22. జీఎస్టీ కింద ఎగుమతులను ఎలా పరిగణిస్తారు?**

**జవాబు:**ఎగుమతులను జీరో రేటెడ్ సరఫరాల కింద పరిగణిస్తారు. సరుకులు లేదా సేవల ఎగుమతులపై ఎలాంటి పన్ను ఉండదు. అయితే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ సౌకర్యం ఉంటుంది. దీనిని ఎగుమతిదారులకు తిరిగి చెల్లించడం జరుగుతుంది.

**ప్రశ్న 23. జీఎస్టీ కింద కంపోజిషన్ పథకానికి అవకాశం ఎంతవరకు ఉంటుంది ?**

**జవాబు:**ఆర్థిక సంవత్సరంలో మొత్తం టర్నోవరు రూ.50 లక్షల వరకు ఉండే చిన్న తరహా పన్ను చెల్లింపుదారులు కంపోజిషన్ లెవీకరి అర్హత కలిగి ఉంటారు. ఈ

పథకం కింద పన్ను చెల్లింపుదారు సంవత్సరంలో తన టర్నోవరు ఆధారంగా అందులో కొంతశాతం పన్నుగా, ఐటీసీ ప్రయోజనం లేకుండా, చెల్లించవచ్చు. సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ ఫ్లోర్ రేటు 1 శాతం కంటే తక్కువగా ఉండరాదు. కంపోజిషన్ లెవీ పొందగోరే పన్ను చెల్లింపుదారు తన కస్టమర్ల నుంచి ఎలాంటి పన్ను వసూలు చేయరాదు. అదే విధంగా అంతర్ రాష్ట్ర సరఫరాలు జరపే లేదా రివర్స్ చార్జి ప్రాతిపదికపై పన్ను చెల్లించేవారు కంపోజషన్ స్కీంకు అర్హత కలిగి ఉండరు.

**ప్రశ్న24. కంపోజిషన్ పథకం అనేది ఎంపికగా ఉంటుందా లేక తప్పనిసరిగా అమలవుతుందా ?**

**జవాబు:**ఎంపికగానే ఉంటుంది.

**ప్రశ్న 25. జీఎస్టీఎస్ అంటే ఏమిటి ? జెస్టీ వ్యవస్థలో దాని పాత్ర ఏమిటి ?**

**జవాబు:** జీఎస్టీఎన్ అంటే గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ నెట్వర్క్ సంక్షిప్త రూపం. జీఎస్టీ అవసరాలు తీర్చేందుకు దీనిని ప్రత్యేక విభాగంగా ఏర్పాటు చేశారు. జీఎస్టీ అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, పన్ను చెల్లింపుదారులకు, సంబంధింత ఇతరులకు ఐటీ మౌలిక నిర్మాణం మరియు సేవలను జీఎస్టీఎన్ సమకూరుస్తుంది. జీఎస్టీఎన్లో విధులు.. 1) రిజిస్ట్రేషన్ సౌకర్యం సమకూర్చడం 2) ఐజీఎస్టీ లెక్కింపు మరియు సెటిల్మెంటు 3) పన్ను చెల్లింపు వివరాలను బ్యాంకింగ్ నెట్వర్క్తో సరిపోల్చి చూసుకోవడం 5) పన్ను చెల్లింపుదారు రిటర్న్ సమాచారం ఆధారంగా ఎంఐఎస్ నివేదికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమకూర్చడం 6)పన్నుచెల్లింపుదారుల ప్రొఫైల్ విశ్లేషణను సమకూర్చడం 7) ఇన్

పుట్ ట్యాక్స్ క్రెడిట్ మ్యాచింగ్, రివర్సల్ మరియు రిక్లెయిమ్‌కు సంబంధించి మ్యాచింగ్ ఇంజిన్ నిర్వహణ

నమోదు, చెల్లింపు, రిటర్న్ మరియు ఎంఐఎస్ నివేదికల కోసం జీఎస్‌టీఎన్ ఉమ్మడి జీఎస్‌టీ పోర్టల్‌ను అప్లికేషన్స్‌ను జీఎస్‌టీఎన్ రూపొందిస్తున్నది. ఉమ్మడి జీఎస్‌టీ పోర్టల్‌ను ప్రస్తుత పన్ను వ్యవస్థల ఐటీ యంత్రాంగంతో అనుసంధానం చేస్తుంది. పన్ను చెల్లింపుదారుల కోసం ఇంటర్‌ఫేస్‌లు కూడా తయారు చేస్తున్నది. 19 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల కోసం (మోడల్ 2 రాష్ట్రాలు )అసెస్ మెంట్, ఆడిట్, రిఫండ్, అపీల్ మొదలైన సేవల కోసం బ్యాక్‌ఎండ్ మాడ్యూల్స్ కూడా అభివృద్ధి చేస్తున్నది. సీబీఈసీ (CBEC) మరియు మోడల్ 1 రాష్ట్రాలు (15 రాష్ట్రాలు) సొంతంగా బ్యాక్‌ఎండ్ సిస్టమ్స్ అభివృద్ధి చేసుకొంటున్నాయి. జీఎస్‌టీ ఫ్రంట్‌ఎండ్ సిస్టంస్‌ను బ్యాకెండ్ సిస్టంస్‌తో కలుపడం అనేది మార్పిడి సాఫీగా సాగిపోయేందుకు వీలుగా ముందుగానే పూర్తి చేసి పరీక్షించడం జరుగుతుంది.

**ప్రశ్న 26. జీఎస్టీ వ్యవస్థలో వివాదాలు ఎలా పరిష్కరిస్తారు?**

**జవాబు:**

(ఎ) కేంద్రం ప్రభుత్వం మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య, లేదా

(బీ) కేంద్ర ప్రభుత్వం, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, లేదా

(సీ) రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య

సరుకులు మరియు సేవల మండలి సిఫారసులు లేదా వాటి అమలు పర్యవసానంగా ఏవైనా వివాదాలు తలెత్తితే సదరు వివదాల పరిష్కారానికి జీఎస్‌టీ మండలి తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాజ్యాంగ 101వ సవరణ చట్టం నిర్దేశిస్తున్నది.

**ప్రశ్న 27. జీఎస్టీ వ్యవస్థ ప్రవేశపెట్టేందుకు అవసరమైన ఇతర చట్టపరమైన ఏర్పాటు ఏమిటి?**

**జవాబు:**జీఎస్‌టీ విధింపునకు రాజ్యాంగపరమైన అధికారాల సంక్రమణకు గానూ పార్లమెంటులో, రాష్ట్రాల శాసనసభల్లో వివిధ బిల్లులను (కేంద్ర జీఎస్‌టీ బిల్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్‌టీ బిల్లు, రాష్ట్రాల జీఎస్‌టీ బిల్లులు) ఆమోదించాల్సి ఉంటుంది. రాజ్యాంగ సవరణకు 2/3 మెజారిటీ అవసరం. కానీ వీటి ఆమోదానికి సాధారణ మెజారిటీ  సరిపోతుంది. జీఎస్‌టీ చట్టాన్ని ఇటు పార్లమెంటు, అటు ఆయా రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన తర్వాతనే ఈ పన్ను విధింపు అనేది అమలులోకి వస్తుందనేది స్పష్టమే.

---

# పన్ను విధింపు మరియు పన్ను నుండి మినహాయింపు

## 2. పన్ను విధింపు మరియు పన్ను నుండి మినహాయింపు

**ప్రశ్న.1. జీఎస్టీని విధించే అధికారం ఎక్కడ నుంచి సంక్రమిస్తుంది?**

**జవాబు:**రాజ్యాంగ (101వ సవరణ) చట్టం ద్వారా ప్రవేశపెట్టిన 246ఏ రాజ్యాంగ అధికరణం జీస్టీకి సంబంధించిన చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు, రాష్ట్రాల శాసనసభలకు సంక్రమింపజేస్తుంది. అయితే అంతర్ రాష్ట్ర వాణిజ్య, వ్యాపారాలపై చట్టాలు చేసే అధికారం 246ఏ అధికరణంలోని 2వ నిబంధన మరియు 269ఏ అధికరణం ద్వారా ప్రత్యేకించి పార్లమెంటుకు సంక్రమిస్తుంది.

**ప్రశ్న.2. జీఎస్టీ కింద ఏ సందర్భంలో పన్ను విధిస్తారు?**

**జవాబు:**సరుకులు మరియు లేక సేవల సరఫరాల జరిగినప్పుడు పన్ను విధిస్తారు. రాష్ట్రంలో అంతర్గతంగా జరిగే సరఫరాలపై సీజీస్టీ, ఎస్జీఎస్టీ, రాష్ట్రాల మధ్య జరిగే సరఫరాలపై ఐజీఎస్టీ విధించడం జరుగుతుంది. సీజీస్టీ, ఎస్జీఎస్టీ చట్టంలోని 7(1) అధికరణం, ఐజీఎస్టీ చట్టంలోని 4(1) అధికరణం పన్ను విధింపునకు సంబంధించి ఉంటుంది.

**ప్రశ్న.3. రివర్స్ చార్జ్ విధానం కేవలం సేవలకు మాత్రమే వర్తిస్తుందా?**

**జవాబు:**లేదు. రివర్స్ చార్జ్ విధానం సరుకులు, సేవలు రెండంటికీ వర్తిస్తుంది.

**ప్రశ్న.4. నమోదు కాని డీలర్ల నుంచి సరుకులు కొనడం వల్ల కలిగే ఫలితాలేమిటి ?**

**జవాబు:**సరుకులు అందుకొనే వ్యక్తి ఐటీసీకి అర్హత కోల్పోతాడు. అంతేకాకుండా కంపోజిషన్ పథకాల కింద నమోదు చేసుకొన్న స్వీకర్తలు రివర్స్ చార్జ్ కింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న.5. సరుకుల మార్పిడికి సంబంధించి రెస్టారెంట్ సేవలకు బదులుగా గోల్డ్ వాచ్ ఇవ్వడం జరిగితే రెండు సరఫరాలుగా చూడడం జరుగుతుందా లేక ప్రదాన సరఫరాదారు ద్వారా మాత్రమే పన్ను విధింపు జరుగుతుందా?**

**జవాబు:**లేదు. పై ఉదాహరణలో వినియోగదారు ద్వారా రెస్టారెంట్‌కు వాచ్ ఇవ్వబడటమనేది వ్యాపారం తరహాలో స్వతంత్ర సరఫరా కిందకు రాదు. అది రెస్టారెంట్ సేవలకు అతడు ఇచ్చే ప్రతిఫలం మాత్రమే. అది రెస్టారెంట్ ద్వారా పన్నుకు యోగ్యమవుతుంది.

**ప్రశ్న.6. ప్రతిఫలం లేకుండా జరిగే సరఫరాలు జీఎస్టీ కిందకు వస్తాయా?**

**జవాబు:**అవును. కేవలం నమూనా జీఎస్‌టీ చట్టంలోని 1వ షెడ్యూలులో సూచించిన సందర్భాంలో మాత్రమే.

**ప్రశ్న.7. సరుకులు మరియు లేక సేవల సరఫరా లావాదేవీలను ఎవరు నోటిఫై చేయాలి?**

**జవాబు:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్‌టీ మండలి సిఫారసు మేరకు సరుకులు మరియు లేక సేవల లావాదేవీలపై నోటిపికేషన్ జారీ చేస్తాయి.

**ప్రశ్న.8. మూడు వ్యాపారాలున్న వ్యక్తి కేవలం ఒకదానికి మాత్రమే కంపోజిషన్ స్కీం ఎంచుకొనేందుకు అర్హత కలిగి ఉంటారా?**

**జవాబు:** లేదు. ఒకే పాన్ నంబరు కింద నమోదై ఉంటే మూడు బిజినెస్ వర్టికల్స్ రిజిస్ట్రేషన్స్ కు కంపోజిషన్ స్కీం వర్తిస్తుంది.

**ప్రశ్న.9. పన్ను చెల్లించాల్సిన వ్యక్తి అంతర్ రాష్ట్ర సరఫరాలు జరిపినా కంపొజిషన్ స్కీం ఎంచుకొనే వీలుంటుందా?**

**జవాబు:**లేదు. అంతర్ రాష్ట్ర సరఫరాలు చేయనివారికి మాత్రమే కంపోజిషన్ స్కీం వర్తిస్తుంది.

**ప్రశ్న.10. కంపోజిషన్ స్కీం కింద ఉన్న పన్నుచెల్లింపుదారు ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేయవచ్చా?**

**జవాబు:**లేదు. కంపోజిషన్ స్కీం కింద ఉన్న పన్ను చెల్లింపుదారు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు అర్హత కలిగి ఉండరు.

**ప్రశ్న.11. కంపోజిషన్ స్కీం కింద ఉన్న పన్ను చెల్లింపుదారు నుంచి కొనుగోలు జరిపిన వినియోగదారు కంపోజిషన్ పన్నును ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్గా క్లెయిమ్ చేసుకోవచ్చా?**

**జవాబు:**లేదు. కంపోజిషన్ స్కీం కింద ఉన్న పన్ను చెల్లింపుదారు నుంచి కొనుగోలు జరిపే వ్యక్తి కంపోజిషన్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందడికి అర్హత కలిగిఉండరు. ఎందుకంటే కంపోజిషన్ స్కీం సరఫరాదారు ట్యాక్స్ ఇన్వాయిస్ ఇవ్వలేరు.

**ప్రశ్న.12. కంపోజిషన్ ట్యాక్స్ కస్టమర్ల నుంచి వసూలు చేయవచ్చా?**

**జవాబు:**లేదు. కంపోజిషన్ స్కీం కింద ఉన్న పన్ను చెల్లింపుదారు పన్ను వసూలు చేయరాదు. అంటే కంపోజిషన్ స్కీం కింద ఉన్నసరఫరాదారు ట్యాక్స్ ఇన్వాయిస్ ఇవ్వలేరన్న మాట.

**ప్రశ్న.13. కంపోజిషన్ స్కీం కింద పన్ను చెల్లించేందుకు పరిమితి ఏమేరకు ఉంటుంది.?**

**జవాబు:**ఆర్థిక సంవత్సరంలో రూ.50 లక్షల టర్నోవరు అనేది కంపోజిషన్ స్కీంకు పరిమితిగా ఉంటుంది.

**ప్రశ్న.14. కంపోజిషన్ స్కీం అర్హత నిర్ధారించుకొనేందుకు మొత్తం టర్నోవరును ఎలా లెక్కించాలి?**

**జవాబు:**మొత్తం టర్నోవరును లెక్కించే పద్ధతిని సెక్షన్ 2(6)లో ఇవ్వడమైంది. మొత్తం టర్నోవరు అంటే యావత్తు సరఫరాల విలువ (పన్నుకు అర్హమైనవి, అర్హం కానివి ప్లస్ మినహింపు పొందిన సరఫరాలు ప్లస్ ఎగుమతులు). సీజీఎస్టీ చట్టం, ఎస్జీఎస్టీ చట్టం, ఐజీఎస్టీ చట్టం కింద విధించిన పన్నులు, ఒకే పాన్ నంబరు కలిగిన వ్యక్తి ఇన్వార్డ్ సరఫరాల విలువ ప్లస్ రివర్స్ చార్జ్ కింద పన్నుకు అర్హమైన సరఫరాల విలువ ఇందులో చేర్చరాదు.

**ప్రశ్న.15. కంపోజిషన్ స్కీం కింద అర్హత లేని పన్ను చెల్లించాల్సిన వ్యక్తి  షరతును అతిక్రమిస్తే ఎదురయ్యే జరిమానా చర్యలేమిటి?**

**జవాబు:**కంపోజిషన్ స్కీం కింద అర్హత లేని పన్ను చెల్లింపుదారు నిబంధనను అతిక్రమిస్తే పన్నును, దానిపై వడ్డీతోపాటుగా, పన్నుతో సమాన మొత్తాన్ని జరిమానాగా చెల్లించాలి. (సెక్షన్ 8(3) నమూనా జీఎస్టీ చట్టం)

**ప్రశ్న.16. కంపోజిషన్ స్కీం కింద చెల్లించాల్సిన కనీస పన్ను రేటు ఎంత?**

**జవాబు:**1 శాతం.

**ప్రశ్న.17. సరుకులు మరియు లేక సేవలపై యావత్తు పన్ను మినహాయింపు పొందిన పన్ను చెల్లింపుదారు పన్ను చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:**లేదు. అలాంటి సరుకులు లేదా సేవలపై పన్ను చెల్లింపుదారు ఎలాంటి పన్ను వసూలు చేయరాదు.

**ప్రశ్న. 18. పన్ను లేదా రుసుము నుంచి రాయితీ ఎప్పుడు ఇస్తారు?**

**జవాబు:**సరుకులు పోగొట్టుకోవడం లేదాస ప్రాకృతిక కారణాల వల్ల ధ్వసం కావడం జరిగిన సందర్భాల్లో పన్ను చెల్లింపుదారు సదరు సరుకులపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేకుండా రాయితీ పొందుతారు. అయితే ఇది చట్టంలో సూచించిన లేదా ఇతరత్రా జారీ చేసిన నిబంధనలకు లోబడి ఉంటుంది.

**ప్రశ్న.19. జీఎస్టీ చట్టం కింద పన్ను రాయితీ ఉంటుందా?**

**జవాబు:**అవును. నమూనా జీఎస్టీ చట్టం 11వ సెక్షన్ కింద సరుకుల సరఫరాపై పన్ను రాయితీ ఉంటుంది

**ప్రశ్న.20. సరఫరాకు ముందే పోగొట్టుకున్న లేదా ధ్వంసమైన సరుకులకు పన్ను రాయితీ ఉంటుందా?**

**జవాబు:**పన్ను రాయితీ అనేది చట్టం కింద పన్ను చెల్లించాల్సిన సందర్భం ఏర్పడిన తర్వాతనే వర్తిస్తుంది. జీఎస్టీ చట్టం కింద సరఫరా అయిన సరుకులపై మాత్రమే పన్ను విధించడం జరుగుతుంది. సరఫరాకు ముందే సరుకులు పోవడం లేదా ధ్వంసం కావడం జరిగితే పన్ను చెల్లింపు ప్రస్తావనే రాదు. అప్పుడిక పన్ను రాయితీ ప్రశ్నే ఉత్పన్నం కాదు.

**ప్రశ్న. 21. ఏ కారణంపై సరుకులు పోవడం జరిగినా, లేక ధ్వంసమైనా రాయితీ వర్తిస్తుందా?**

**జవాబు:**లేదు. ప్రతిపాదిత 11వ సెక్షన్ ఒకసారి చదివితే సహజ కారణాల వల్ల సరుకుల పరిమాణం తగ్గిన సందర్భాల్లో మాత్రమే రాయితీ వర్తిస్తుందని తెలుస్తుంది.

**ప్రశ్న.22. జీఎస్టీ పన్ను నుంచి సరఫరాలకు మినహాయింపు ఇచ్చే అధికారాన్ని ప్రభుత్వానికి నమూనా జీఎస్టీ చట్టం కల్పిస్తున్నదా?**

**జవాబు:**అవును. నమూనా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం జీఎస్టీ మండలి సిఫారసుల మేరకు సాధారణరీత్యా లేక షరతులకు లోబడి సరఫరాలకు మినహాయింపు ఇచ్చే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుంది.

# రిజిస్ట్రేషన్

## 3. రిజిస్ట్రేషన్

**ప్రశ్న.1. జీఎస్టీలో రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి?**

**జవాబు:** సరుకుల సేవల పన్ను చట్టం (జీఎస్టీ) కింద రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల వ్యాపారానికి ఈ దిగువ ప్రయోజనాలు సమకూరుతాయి.

- సరుకులు లేదా సేవల సరఫరాదారుగా చట్టపరమైన గుర్తింపు.
- ఇన్‌పుట్ సరుకులు లేదా సేవలపై చెల్లించిన పన్నుల సరైన లెక్కింపు జరుగుతుంది మరియు సదరు చెల్లింపులను సరుకులు లేదా సేవలు లేదా రెండింటిపై జీఎస్టీ చెల్లిపులకు ఉపయోగించుకోవచ్చు.
- కొనుగోలుదార్ల నుంచి పన్ను వసూలు చేసేందుకు చట్టపరమైన అధికారముంటుంది మరియు కొనుగోలుదారులు లేదా స్వీకర్తలకు సరుకులు లేదా సేవలపై చెల్లించిన పన్నుల మొత్తాన్ని బదలాయించే వీలుంటుంది.

**ప్రశ్న. 2.జీఎస్టీ రిజిస్ట్రేషన్ లేని వ్యక్తి ఐటీసీ క్లెయిమ్ చేసేందుకు మరియు పన్ను వసూలు చేసేందుకు వీలుంటుందా?**

**జవాబు:** లేదు. జీఎస్టీ రిజిస్ట్రేషన్ లేని వ్యక్తి పన్ను వసూలు చేసేందుకు మరియు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసేందుకు వీలులేదు.

**ప్రశ్న.3. రిజిస్ట్రేషన్ ఏ తేదీ నుంచి అమలులోకి వస్తుంది?**

**జవాబు:**రిజిస్ట్రేషన్ చేసేందుకు లయబలిటి ఏర్పడిన తేదీ నుంచి 30 రోజుల లోపల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. లయబిలిటీ ఏర్పడిన తేదీ రిజిస్ట్రేషన్ అమలులోకి వస్తుంది.

రిజిస్ట్రేషన్ లయబిలిటీ ఏర్పడిన తేదీకి 30 రోజుల తర్వాత రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకుంటే  అనుమతి మంజూరు చేసిన తేదీ నుంచి రిజిస్ట్రేషన్ అమలులోకి వస్తుంది.

ఐచ్ఛిక రిజిస్ట్రేషన్.. అంటే పన్ను చెల్లింపు మినహాయింపు పరిమితిలో ఉండగానే స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేయించుకొంటే రిజిస్ట్రేషన్ ఆర్డరు తేదీ నుంచి అది అమలులోకి వస్తుంది.

**ప్రశ్న.4. నమూనా జీఎస్టీ చట్టం కింద ఎవరు రిజిస్ట్రేషస్ చేయించుకోవాల్సి ఉంటుంది?**

**జవాబు:**భారతదేశంలో ఎక్కడైనా వ్యాపారం చేసుకునే సరఫరాదారు, వార్షిక మొత్తం టర్నోవరు నిర్దేశిత ప్రవేశ పరిమితి దాటినట్టయితే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. నమూనా జీఎస్‌టీ చట్టం 3వ సెక్షన్‌లో ప్రస్తావించిన వ్యక్తులు మాత్రం ప్రవేశ పరిమితితో నిమిత్తం లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

వ్యవసాయం చేసే వ్యక్తిని పన్ను చెల్లింపుదారుగా పరిగణించడం జరుగదు కనుక రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన అవసరం లేదు. (సెక్షన్ 9(1) ప్రకారం)

**ప్రశ్న.5. మొత్తం టర్నోవరు అంటే ఏమిటి?**

**జవాబు:**నమూనా జీఎస్టీ చట్టం 2(6)వ సెక్షన్ ప్రకారం మొత్తం టర్నోవరు అంటే ఈ దిగువ అంశాల మొత్తం విలువగా ఉంటుంది.

(i) పన్నుకు అర్హమైన మరియు అర్హం కానీ అన్ని సరఫరాలు,

(ii) మినహాయింపు పొందిన సరఫరాలు,

(iii) ఒకే పాన్ నెంబరు కలిగిన వ్యక్తి చేసే సరుకులు మరియు సేవల ఎగుమతులు

పైన తెలిపినవి అఖిలభారత ప్రాతిపదికన లెక్కించబడుతాయి. సీజీఎస్టీ చట్టం, ఎస్ జీఎస్టీ చట్టం, ఐజీఎస్టీ చట్టం కింద చెల్లించే పన్నులను ఇందులో చేర్చరాదు. మొత్తం టర్నోవరులో రివర్స్ చార్జ్ ప్రాతిపదికపై పన్ను చెల్లించిన సరఫరాలను, ఇన్ వార్డ్ సరఫరాల విలవను చేర్చాల్సిన అవసరం లేదు.

**ప్రశ్న.6. రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాల్సిన సందర్భాలు ఏవి?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టంలోని 3వ షెడ్యూల్ ప్యారాగ్రాఫ్ 5 ప్రకారం దిగువ తెలిపిన వ్యక్తులు ప్రవేశ పరిమితితో నిమిత్తం లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

ఎ) అంతర్ రాష్ట్ర సరఫరాలు జరిపే వ్యక్తులు

బీ) క్యాజువల్ పన్ను చెల్లింపుదార్లు

సీ) రివర్స్ చార్జ్ కింద పన్ను చెల్లించే వ్యక్తులు

డీ) నివాసేతర పన్ను చెల్లింపుదార్లు

ఈ) సెక్షన్ 37 కింద పన్ను రాబట్టాల్సిన వ్యక్తులు

ఎఫ్) ఇతర పన్ను చెల్లింపుదార్ల తరఫున ఏజెంట్లుగా లేదా ఇతరత్రా సరుకులు మరియు లేదా సేవలు సరఫరా చేసే వ్యక్తులు

జీ) ఇన్‌పుట్ సేవల పంపిణీదారు

హెచ్) ఎలక్ట్రానిక్ కామర్స్ ఆపరేటర్ ద్వారా బ్రాండెడ్ సేవల కిందకు రాని సరుకులు లేదా సేవలు సరఫరా చేసే వ్యక్తులు

ఐ) ప్రతి ఎలక్ట్రానిక్ కామర్స్ ఆపరేటర్

జే) తన బ్రాండ్‌నేమ్ కింద లేదా ట్రేడ్‌నేమ్ కింద సేవలు సరపరా చేసే అగ్రిగేటర్

కే) జీఎస్‌టీ మండలి సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం నోటిపై చేసే ఇతర వ్యక్తి లేదా తరగతికి చెందిన వ్యక్తులు

**ప్రశ్న.7. నమూనా జీఎస్టీ చట్టం కింద రిజిస్ట్రేషన్ పొందేందుకు కాలపరిమితి ఏమిటి?**

**జవాబు:**రిజిస్ట్రేషన్ లయబలిటీ కిందకు వచ్చిన వ్యక్తులు సదరు లయబిలిటీ తేదీకి 30 రోజుల లోపల నిర్దేశిత పద్ధతిలో నిర్దేశిత షరతులకు లోబడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది.

**ప్రశ్న.8. ఒకే పాన్ నెంబరు కలిగిన వ్యక్తి వేరువేరు రాష్ట్రాలలో వ్యాపారం చేస్తున్నట్టయితే ఒకే రిజిస్ట్రేషన్ సరిపోతుందా?**

**జవాబు:**లేదు. రిజిస్ట్రేషన్ లయబిలిటీ కలిగిన వ్యక్తి తనకు ఎన్ని రాష్ట్రాలలో వ్యాపార కార్యకలాపాలుంటే మరియు నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 19, సబ్-సెక్షన్ (1)

ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటే అన్ని రాష్ట్రాలలో విడివిడిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది.

**ప్రశ్న.9. ఒక రాష్ట్రంలో ఒక వ్యక్తికి వేరువేరు తరహా వ్యాపారాలుంటే వేరువేరు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలా?**

**జవాబు:**అవును. సెక్షన్ 19, సబ్-సెక్షన్ (2) ప్రకారం ఒక రాష్ట్రంలో వేరువేరు తరహా వ్యాపారాలు ఉన్న వ్యక్తి నిర్దేశిత నిబంధనల ప్రకారం వేరువేరు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాల్సి ఉంటుంది.

**ప్రశ్న.10. జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం లేని వ్యక్తి కూడా స్వచ్ఛందంగా రిజిష్టర్ చేసుకునే వీలుందా?**

**జవాబు:**అవును. సెక్షన్ 19, సబ్-సెక్షన్ (3) ప్రకారం 3వ షెడ్యూల్ ప్రకారం రిజిష్టర్ చేసుకోవాల్సిన అవసరం లేని ఏ వ్యక్తి అయినా స్వచ్ఛందంగా రిజిష్టర్ చేసుకోవచ్చు. రిజిష్టర్ చేసుకొన్న వ్యక్తికి వర్తించే నిబంధనలు అన్ని కూడా అతనికీ వర్తిస్తాయి.

**ప్రశ్న.11. రిజిస్ట్రేషన్ చేయించుకొనేందుకు పర్మినెంట్ అకౌంట్ నెంబరు (పాన్) తప్పనిసరిగా అవసరమా?**

**జవాబు:**అవును. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 19 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఆదాయ పన్ను చట్టం , 1961 (43-1961) కింద జారీచేయబడిన పర్మనెంట్ అకౌంట్ నెంబరు (పాన్) తప్పనిసరిగా ఉండాలి.

అయితే నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4ఏ) ప్రకారం నివాసేతర పన్ను చెల్లింపుదారుకు పాన్ నెంబరు తప్పనిసరి కాదు. సూచించిన మరే ఇతర పత్రం ఆధారంగా సదరు వ్యక్తికి రిజిస్ట్రేషన్ ఇవ్వబడుతుంది.

**ప్రశ్న.12. డిపార్టుమెంటు తగిన అధికారి ద్వారా తనంతట తానుగా ఎవరికైనా రిజిస్ట్రేషన్ జరిపే అవకాశం ఈ చట్టం కల్పిస్తుందా?**

**జవాబు:** అవును. సెక్షన్ 19, సబ్-సెక్షన్ (5) ప్రకారం చట్టం కింద రిజిస్ట్రేషన్ లయబిలిటీ పొంది రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ఉండిపోతే నమూనా జీఎస్టీ చట్టం కింద చేపట్టే చేపట్టబోయే చర్యలకు లేదా అమలులో ఉన్న మరే ఇతర చట్టాలకు భంగకరం కాని రీతిలో సూచించిన నిబ్ధల ప్రకారం సదరు వ్యక్తికి సంబంధిత రిజిస్ట్రేషన్ కల్పించవచ్చు.

**ప్రశ్న.13. రిజిస్ట్రేషన్ దరఖాస్తును సంబంధిత అధికారి తిరస్కరించే అవకాశం ఉంటుందా?**

**జవాబు:**అవును. నమూనా జీఎస్టీ చట్టం సబ్-సెక్షన్ (7) ప్రకారం తగినరీతిలో పరిశీలన నిర్వహించిన అనంతరం సంబంధిత అధికారి రిజిస్ట్రేషన్ దరఖాస్తును తిరస్కరించవచ్చు. అయితే సెక్షన్ 19, సబ్-సెక్షన్ (8) ప్రకారం సదరు అధికారి నోటీసు ఇవ్వకుండా మరియు దరఖాస్తు చేసుకొన్న వ్యక్తికి తన వాదన వినిపించేందుకు తగిన అవకాశం ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ దరఖాస్తును తిరస్కరించడం, లేదా విశిష్ట గుర్తింపు సంఖ్య ఇచ్చేందుకు నిరాకరించడం చేయరాదు.

**ప్రశ్న. 14. ఒకసారి రిజిస్ట్రేషన్ చేయించుకొన్న వ్యక్తికి అది శాశ్వతంగా ఉండిపోతుందా?**

**జవాబు:**అవును. ఒకసారి జారీచేయబడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వాపసు చేయడం, రద్దు చేయడం, నిలిపివేయడం లేదా ఉపసంహరించడం జరుగని పక్షంలో శాశ్వతంగా ఉండిపోతుంది.

**ప్రశ్న.15. నమూనా జీఎస్టీ చట్టం ప్రకారం ఐక్యరాజ్యసమితి సంస్థలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందా?**

**జవాబు:**అన్ని ఐరాస సంస్థలు, విదేశీ రాయబార కార్యాలయాలు, కాన్సలేట్లు మరియు నోటిఫై చేసిన తరగతికి చెందిన ఇతర వ్యక్తులు జీఎస్టీ పోర్టల్ సందర్శించి విశిష్ట గుర్తింపు సంఖ్యను (యూఐఎన్) పొందాల్సి ఉంటుంది. ఈ గుర్తింపు జీఎస్ టీఐఎన్ వ్యవస్థలో అన్ని రాష్ట్రాల్లో ఒకేతీరుగా పనిచేస్తుంది. కేంద్రానికి, రాష్ట్రాలకు కూడా ఇది ఉమ్మడిగా ఉంటుంది. పన్నుల రిఫండ్ కోసం మరియు జీఎస్టీ నిబంధనల్లోని ఇతర అవసరాలకు ఈ యూఐఎన్ (UIN) ఉపయోగపడుతుంది.

**ప్రశ్న.16. ఐరాస సంస్థలకు సరఫరాలు జరిపే పన్ను చెల్లింపుదారు బాధ్యతలు ఏమిటి?**

**జవాబు:**ఈ సంస్థలకు సరఫరాలు జరిపే పన్ను చెల్లింపుదారు ఇన్వాయిస్‌లపై యూఐఎన్ నంబరు వేయాల్సి ఉంటుంది. సదరు సరఫరాలను రిజిస్టర్ చేసుకొన్న మరో వ్యాపార సంసథకు జరిపినదిగా (బీ2బీ) భావించాలి. ఆ ఇన్వాయిస్‌లను సరఫరాదారు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న.17. ప్రభుత్వ సంస్థలు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరా?**

**జవాబు:**బయటికి సరఫరాలు జరుపని (కనుక రిజిస్ట్రేషన్ చేయించుకోల్సిన అవసరం లేదు), అదే సమయంలో అంతర్ రాష్ట్ర కొనుగోళ్లు జరిపే ప్రభుత్వ కార్యాలయాలకు, పబ్లిక్ రంగ సంస్థలకు సంబందిత రాష్ట్రాల పన్ను అధికారులు విశిష్ట గుర్తింపు సంఖ్యను జీఎస్టీ పోర్టల్ ద్వారా కేటాయిస్తారు.

**ప్రశ్న.18. క్యాజువల్ ట్యాక్సేబుల్ పర్సన్ అంటే ఎవరు?**

**జవాబు:**నమూనా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2(21) లో క్యాజువల్ ట్యాక్సేబుల్ పర్సన్ నిర్వచనం ఉంది. పన్ను చెల్లించాల్సిన ప్రాంతంలో ఉండి నిర్ణీత వ్యాపారకేంద్రమంటూ లేకుండా అప్పుడప్పుడూ లావాదేవీలు జరిపే వ్యక్తి అని అర్థం.

**ప్రశ్న.19 నివాసేతర (Non-resident) పన్ను చెల్లింపుదారు అంటే ఎవరు?**

**జవాబు:**నమూనా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2(69) ప్రకారం భారతదేశం వెలుపల నివసిస్తూ అప్పుడప్పుడూ ఏదైనా లావాదేవీ నిమిత్తం ఇండియాకు వచ్చివెళ్లే వ్యక్తి. అయితే నిర్ణీత వ్యాపార కేంద్రం అనేది ఉండదు.

**ప్రశ్న.20 క్యాజువల్ పన్ను చెల్లింపుదారుకు మరియు నివాసేతర పన్ను చెల్లింపుదారుకు జారీచేసే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఎంతకాలం చెల్లుబడిలో ఉంటుంది?**

**జవాబు:**క్యాజువల్ పన్ను చెల్లింపుదారుకు లేదా నివాసేతర పన్ను చెల్లింపుదారుకు జారీచేసే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ 90 రోజుల వరకు చెల్లుబడి అవుతుంది. అయితే

సంబంధిత అధికారి దరఖాస్తుదారు విజ్ఞప్తి మేరకు ఈ గడువును మరో 90 రోజులకు మించకుండా పొడిగించవచ్చు.

**ప్రశ్న.21. క్యాజువల్ పన్ను చెల్లింపుదారు లేదా నివాసేతర పన్ను చెల్లింపుదారు ప్రత్యేక తరగతి రిజిస్ట్రేషన్ జరిపే సమయంలో ఏదైనా ముందస్తు పన్ను చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:**అవును. సాధారణ పన్ను చెల్లింపుదారు రిజిస్ట్రేషన్ సమయంలో ఎలాంటి ధరావతు చెల్లించాల్సిన అవసరం లేనప్పటికీ క్యాజువల్ పన్ను చెల్లింపుదారుకు లేదా నివాసేతర పన్ను చెల్లింపుదారులు మాత్రం సెక్షన్ 19 సబ్ సెక్షన్ (1) ప్రకారం ముందస్తు పన్ను డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. ఆ మొత్తం రిజిస్ట్రేషన్ చేయించుకొనే సదరు వ్యక్తి పన్ను లయబిలిటీతో సమానంగా ఉంటుంది. ఒకవేళ రిజిస్ట్రేషన్ మొదటి 90 రోజుల గడువు తర్వాత పొడిగించాల్సి వస్తే అదనపు పన్ను లయబిలిటీ అంచనా మేరకు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న.22. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మార్పులు చేర్పులు చేసుకొనే అకాశం ఉంటుందా?**

**జవాబు:** అవును. సెక్షన్ 20 ప్రకారం సంబంధిత అధికారి రిజిస్టర్ చేయించుకొన్న వ్యక్తి లేదా అతని ప్రతినిధి ద్వారా సమర్పించిన సమాచారం నిర్ణీత లేదా సూచి సమయంలో పరిశీలించి రిజిస్ట్రేషన్ వివరాలకు సవరణలను ఆమోదించడం కాని, తిరస్కరించడం కానీ చేయవచ్చు. కొన్ని ముఖ్యమైన (కోర్) అంశాల విషయంలోనే సవరణలకు సంబంధిత అధికారి అనుమతి తప్పనిసరి. ఇతర అంశాల విషయంలో రిజిస్టర్ చేయించుకొన్న వ్యక్తి సొంతంగా సవరణలు జరుపుకోవచ్చు.

**ప్రశ్న.23. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రద్దు చేసుకునేందుకు అనుమతి ఉంటుందా?**

**జవాబు:**అవును. ఈ చట్టం కింద జారీచేసే ఏ రిజిస్ట్రేషన్ అయినా నమూనా చట్టంలోని 21 సెక్షన్ లో సూచించిన పరిస్థితుల్లో సంబంధింత అధికారి ద్వారా రద్దు చేయబడుతుంది. సంబంధింత అధికారి సొంతంగా లేదా రిజిస్టర్ చేయించుకొన్న వ్యక్తి లేదా అతడు మరణించిన పక్షంలో అతని చట్టపరమైన వారసులు నిర్ణీత పద్ధతిలో సమర్పించిన దరఖాస్తు మేరకు నిర్ణీత రీతిలో, నిర్ణీత గడువు లోపల రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చు.

**ప్రశ్న.24. ఒకవేళ సీజీఎస్టీ (CGST) చట్టం కింద రిజిస్ట్రేషన్ రద్దు చేసుకొంటే ఎస్జీఎస్టీ (SGST)చట్టం కింద కూడా రద్దయిపోతుందా?**

**జవాబు:**అవును. ఒకచట్టం కింద (ఉదాహరణకు సీజీఎస్టీ) రిజిస్ట్రేషన్ రద్దు చేసుకొంటే మరో చట్టం కింద (ఉదాహరణకు ఎస్జీఎస్టీ) రద్దు చేసుకొన్నట్టే భావించబడుతుంది. (సెక్షన్ 21(6))

**ప్రశ్న.25. సంబంధిత అధికారి తనంతట తానుగా రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చా?**

**జవాబు:**అవును. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 21(2) ప్రకారం తగిన స్థాయి అధికారి కొన్ని సందర్భాలలో సొంతంగా రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయవచ్చు. (సాధారణ పన్ను చెల్లింపుదారు) వరుసగా ఆరుమాసాల పాటు రిటర్న్ ఫైల్ చేయకపోవడం, (కాంపౌండింగ్ చెల్లింపుదారు) మూడుమాసాల పాటు రిటర్న్ ఫైల్ చేయకపోవడం, రిజిస్ట్రేషన్ చేసుకొన్న ఆరుమాసాల లోపు వ్యాపారాన్ని ప్రారంభించకపోవడం వంటి

సందర్భాలు అందులో ఉంటాయి. అయితే రిజిస్ట్రేషన్ రద్దు చేసేముందు సదరు అధికారి సహజ న్యాయసూత్రాన్ని పాటించాల్సి ఉంటుంది. (సెక్షన్ 21(4))

**ప్రశ్న. 26. బుద్ధిపూర్వకంగా తప్పుడు ప్రకటన ఇచ్చి, అక్రమ మార్గాల్లో లేదా సమాచారం దాచిపెట్టి రిజిస్ట్రేషన్ పొందితే ఏమవుతుంది?**

**జవాబు:**అలాంటి సందర్భాల్లో సంబంధింత అధికారి పాత తేదీ నుంచి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయవచ్చు. సెక్షన్ 21(3).

**ప్రశ్న. 27. నమూనా జీఎస్టీచట్టం కింద కేంద్రీకృత రిజిస్ట్రేషన్ చేయించుకొనే అవకాశం ఉంటుందా?**

**జవాబు:** లేదు.

**ప్రశ్న.28. ఒకే రాష్ట్రంలో వేరువేరు వ్యాపారాలున్న పన్ను చెల్లింపుదారు ప్రతి వ్యాపారానికి వేరువేరు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాల్సి ఉంటుందా?**

**జవాబు:**లేదు. అయితే నమూనా జీఎస్‌టీ చట్టం లోని సెక్షన్ 19 (2) ప్రకారం వేరువేరు వ్యాపారాలను స్వతంత్రంగా రిజిస్టర్ చేయించుకొనే అవకాశం ఉంటుంది.

**ప్రశ్న. 29. ఐఎస్డీ (ISD)అంటే ఎవరు?**

**జవాబు:**ఐఎస్‌డీ అంటే ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ అని అర్థం. అయితే నమూనా జీఎస్‌టీ చట్టం లోని సెక్షన్ 2 (56)లో దీని నిర్వచనం ఉంది. మౌలికంగా ఇది ఇన్‌పుట్ సేవల గ్రహీతకు జారీచేసే ఇన్వాయిస్‌లను అందుకొనేందుకు మరియు సరఫరా యూనిట్లకు నిష్పత్తి ప్రకారం క్రెడిట్ పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యాలయం ఇది.

**ప్రశ్న.30. ఈసరికే ఉన్న పన్ను చెల్లింపుదగారు రిజిస్టరేషన్తో పాటుగా విడిగా ఐఎస్డీ రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవాలా?**

**జవాబు:**అవును. ఐఎస్డీ (ISD) రిజిస్ట్రేషన్ అనేది పన్ను చెల్లింపుదారుకు సంబంధించిన ఒక కార్యాలయానికి సంబంధించినది. సాధారణ రిజిస్ట్రేషన్‌కు ఇది భిన్నమైనది.

**ప్రశ్న.31. పన్ను చెల్లింపుదారు బహుళ ఐఎస్డీలు కలిగి ఉండవచ్చా?**

**జవాబు:**అవును. పన్ను చెల్లింపుదారుకు చెందిన వేరువేరు కార్యాలయాలు విడివిడిగా ఐఎస్డీ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు.

**ప్రశ్న.32.వ్యాపార బదిలీకి సంబంధించి (రిజిస్ట్రేషన్ కు సంబంధించి) ఏయే లయబిలిటీస్ ఉంటాయి.?**

**జవాబు:**బదలాయింపు పొందిన వ్యక్తి లేదా వారసుడు బదిలీ జరిగిన రోజు నుంచి రిజిస్టర్ చేయించుకోవాలి. ఆ రోజు నుంచి అమలులోకి వచ్చేలా తాజాగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. (నమూనా జీఎస్టీ చట్టం- షెడ్యూల్ 3)

**ప్రశ్న.33. ఈసరికే కేంద్ర ఎక్సైజ్, సర్వీసు సుంకం, వ్యాట్ చట్టాల కింద రిజిస్టర్ చేసుకొన్న అసెస్సీలు, డీలర్లు తాజాగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలా?**

**జవాబు:** లేదు. జీఎస్టీఎన్ (GSTN) అలాంటి అసెస్సీలు, డీలర్లు అందరినీ జీఎస్ టీఎన్ నెట్‌వర్క్ కు బదిలీ చేస్తుంది. జీఎస్టీఐఎన్ సంఖ్యను మరియు పాస్‌వర్డ్‌ను జారీ చేస్తుంది. నిర్దేశిత కాలపరిమితిలో అన్ని డాక్యుమెంట్లు మరియు సమాచారం

సమర్పించాల్సిందిగా వారిని  కోరుతారు. సకాలంలో స్పందించని పక్షంలో జీస్ టీఐఎన్ సంఖ్య రద్దు చేయబడుతుంది.

 సర్వీసు ట్యాక్స్ అస్సెస్సీలు తమతమ వ్యాపారాలున్న రాష్ట్రాల్లో తాజాగా రిజిస్టర్ చేయించుకోవాల్సి ఉంటుంది.

**ప్రశ్న. 34. జాబ్ వర్క్ చేసేవారు కూడా తప్పనిసరిగా రిజిస్టర్ చేయించుకోవాలా?**

**జవాబు:**లేదు. నమూనా జీఎస్‌టీ చట్టం లోని సెక్షన్ 43ఏ ప్రకారం అలాంటి షరతు ఏదీ లేదు.

**ప్రశ్న.35. జాబ్ వర్క్ చేసేవారి వ్యాపార ప్రాంగణం నుంచి సరుకుల సరఫరాకు అనుమతి ఉంటుందా?**

**జవాబు:**అవును. కేవలం జాబ్ వర్కర్ రిజిస్టర్ చేయించుకొని ఉంటే లేదా ప్రాథమిక ప్రాంగణం సదరు వ్యాపార ప్రాంగణం తన అదనపు వ్యాపార ప్రాంగణంగా ప్రకటించి ఉంటే మాత్రమే అనుమతిస్తారు.

**ప్రశ్న. ప్రశ్న.36. రిజిస్ట్రేషస్ సమయంలోనే అస్సెస్సీ తన వ్యాపార ప్రాంగణాలన్నిటి వివరాలు తెలియపర్చాల్సి ఉంటుందా?**

**జవాబు:**అవును. ప్రాథమిక వ్యాపార ప్రాంగణం, వ్యాపార ప్రాంగణం అనేవి నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 2(78) కింద మరియు 2(75) కింద విడివిడిగా నిర్వచించబడ్డాయి. పన్ను చెల్లింపుదారు తన ప్రాథమిక ప్రాంగణం, అదనపు ప్రాంగణాల గురించి రిజిస్ట్రేషన్ ఫాంలో స్పష్టంగా తెలియజేయాలి.

**ప్రశ్న.37. ఐటీ (IT) యంత్రాంగం అందుబాటులోలేని చిన్న వ్యాపారులు లేదా డీలర్లకు తోడ్పడేందుకు వ్యవస్థ ఏదైనా ఉంటుందా?**

**జవాబు:** ఐటీ ప్రావీణ్యం పొందిన యంత్రాంగాలు పన్ను చెల్లింపుదార్ల అవసరాల నిమిత్తం ఈ దిగువ సౌకర్యాలు సమకూర్చడమైంది.

ట్యాక్స్ రిటర్న్ ప్రిపేరర్ (టీఆర్‌పీ).. పన్ను చెల్లింపుదారు తన రిజిస్ట్రేషన్ దరఖాస్తు, రిటర్న్ సొంతంగా సిద్ధం చేసుకోవచ్చు లేదా సహాయం కొరకు టీఆర్‌పీని సంప్రదించవచ్చు. టీఆర్‌పీ తనకు పన్ను చెల్లింపుదారు సమకూర్చిన సమాచారం ఆధారంగా నిర్ణీత పద్ధతిలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు, రిటర్న్ సిద్ధం చేసి ఇస్తారు. అయితే అందులోని సమాచారం సరైనదా అనే విషయంలో చట్టపరమైన బాధ్యత పన్ను చెల్లింపుదారు మీదే ఉంటుంది. ఎలాంటి పొరపాట్లకు గానీ, తప్పుడు సమాచారానికి గానీ టీఆర్‌పీకి ఎలాంటి బాధ్యత ఉండదు.

ఫెసిలిటేషన్ సెంటర్ (ఎఫ్‌సీ).. అధీకృత వ్యక్తి సంతకంతో కూడిన సమ్మరీ షీటుతోపాటుగా దరఖాస్తుదారు సమర్పించే అన్ని పత్రాలు, ఫారాలు అప్‌లోడ్ చేసే బాధ్యత ఈ విభాగానిదే. కామన్ పోర్టల్ పై ఎఫ్‌సిఐడీ (FCID) మరియు పాస్‌వర్డ్ ఉపయోగించి డేటా అప్‌లోడ్ చేసిన తర్వాత అక్నాలెజ్‌మెంట్ ప్రింటు తీసి ఎఫ్‌సీ నిర్వాహకుడు సంతకం చేసి పన్ను చెల్లింపుదారు రికార్డుల నిమిత్తం అందజేస్తారు. అదేవిధంగా అధీకృత వ్యక్తి సంతకం చేసిన సమ్మరీ షీటును ఎఫ్‌సీ స్కాన్ చేసి అప్ లోడ్ చేస్తారు.

**ప్రశ్న.38. జీఎస్టీఎస్ (GSTN) రిజిస్ట్రేషన్లో డిజిటల్ సంతకం చేసేందుకు సౌకర్యం ఉంటుందా?**

**జవాబు:** సమర్పిత అప్లికేషన్‌పై డిజిటల్ సంతకం చేసే ఆప్షన్ పన్నుచెల్లింపుదారులకు ఉంటుంది. (ఒకవేళ పన్ను చెల్లింపుదారు మరే ఇతర అమలులో ఉన్న చట్టం ప్రకారం డీఎస్‌సీ (DSC) పొందాల్సిన అవసరం ఉంటే రిజిస్ట్రేషన్ అప్లికేషన్ పై కూడా అదే ఉపయోగించాల్సి ఉంటుంది.) డిజిటల్ సంతకం లేనివారికి జీస్టీ రిజిస్ట్రేషన్ నిబంధనల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉంటాయి.

**ప్రశ్న.39. ఆన్లైన్ (On-line) దరఖాస్తుపై నిర్ణయానికి కాలపరిమితి ఏమిటి?**

**జవాబు:**అప్‌లోడ్ చేసిన దరఖాస్తు, అందులోని సమాచారం సరిగా ఉన్న పక్షంలో కేంద్ర, రాష్ట్ర అధికారులు మూడు పనిదినాల లోపల దరఖాస్తును ఆమోదించి తెలియపరుస్తారు. అపుడు పోర్టల్ అటోమెటిక్‌గా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది. ఒకవేళ పనిదినాలలో ఎలాంటి లోటుపాట్లు తెలియపర్చని పక్షంలో దరఖాస్తును ఆమోదించినట్టుగా పరిగణించాల్సి ఉంటుంది. (నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 19(9)). పోర్టల్ అటోమెటిక్‌గా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది.

**ప్రశ్న.40. ఆన్లైన్ (Online application) దరఖాస్తుకు సంబంధించి ఏవైనా వివరణలు అడిగినట్టయితే దరఖాస్తుదారు ఎప్పటిలోగా స్పందించాల్సి ఉంటుంది?**

**జవాబు:** తనిఖీ సమయంలో పన్ను అధికారులు ఎవరైనా ఏదైనా సందేహం వెలిబుచ్చినా లేక లోపాన్ని గమనించినా ఆ సంగతి దరఖాస్తుదారుకు, ఇతర పన్ను అధికారులకు జీఎస్‌టీ ఉమ్మడి పోర్టల్ ద్వారా తెలియజేయాలి. అధికారి లేవనెత్తిన

ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి లేక లోపాన్ని సరిదిద్దడానికి సంబంధిత అధికారి ఇచ్చిన గడువులోగా స్పందించాలి. (సాధారణంగా ఏడురోజుల గడువు ఇస్తారు). అదనపు పత్రం లేదా వివరణ అందుకొన్న తర్వాత సంబంధిత పన్ను అధికారి ఏడు రోజులలోపల స్పందిస్తారు.

**ప్రశ్న.41. రిజిస్ట్రేషన్ నిరాకరణకు ఉపయోగించే విధానం ఏమిటి?**

**జవాబు:**ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరిస్తే ఆ విషయాన్ని దరఖాస్తుదారుకు స్పీకింగ్ ఆర్డరు ద్వారా తెలియజేయబడుతుంది. అధికారి జారీ చేసే సదరు ఆర్డరుపై అపీలు చేసుకునే హక్కు దరఖాస్తుదారుకు ఉంటుంది. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 19 సబ్ సెక్షన్ (10) కింద దరఖాస్తును (సీజీఎస్టీ లేదా ఎస్జీఎస్టీ చట్టం కింద) ఒక అధికారి తిరస్కరిస్తే పన్ను అథారిటీ కిందకు వచ్చే ఇతర అధికారులు (సీజీఎస్టీ లేదా ఎస్జీఎస్టీ చట్టం కింద) కూడా తిరస్కరించినట్టుగా భావించాల్సి ఉంటుంది.

**ప్రశ్న.42. దరఖాస్తును తిరస్కరిస్తే సదరు నిర్ణయాన్ని తెలియజేస్తారా?**

**జవాబు:**దరఖాస్తు ఆమోదించినా, తిరస్కరించినా ఆ నిర్ణయాన్ని దరఖాస్తుదారుకు జీఎస్టీ ఉమ్మడి పోర్టల్ నుంచి ఈమెయిల్ మరియు ఎస్ఎంఎస్ ద్వారా తెలియపర్చబడుతుంది. ఈ దశలో జూరిస్‌డిక్షన్ పరిధి గురించి దరఖాస్తుదారుకు తెలియజేస్తారు.

**ప్రశ్న. ప్రశ్న.43. జీఎస్టీఎన్ (GSTN) పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను డౌన్లోడ్ చేసుకోవచ్చా?**

జవాబు:రిజిస్ట్రేషన్ మంజూరు చేసినట్టయితే జీఎస్‌టీ కామన్ పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను దరఖాస్తుదారు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

---

# సరఫరా అర్థం మరియు దాని పరిధి

## 4. సరఫరా అర్థం మరియు దాని పరిధి

**ప్రశ్న. 1 జీఎస్‌టీ కింద పన్ను వేయాల్సిన సందర్భం ఏది?**

**జవాబు:** వ్యాపార నిరహణలో భాగంగా లేదా విస్తరణలో భాగంగా కొంత వెలకు సరుకులు మరియు / లేదా సేవలు సరఫరా చేసిన సందర్భంలో జీఎస్‌టీ కింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత పరోక్ష చట్టాల కింద తయారీ, అమ్మకం లేదా సమకూర్చడం వంటివాటిపై విధించే పన్ను సందర్భాలన్నీ కూడా 'సరఫరా' అనే పన్ను సందర్భంలో విలీనం అవుతాయి.

**ప్రశ్న.2. సరఫరా అంటే ఏమిటి**

**జవాబు:** సరఫరా అనే మాటకు విస్తృతమైన అర్థముంది. వ్యాపారం కొనసాగింపు లేదా విస్తరణలో భాగంగా కొంత వెలకు జరిపే అమ్మకం, బదిలీ, వస్తుమార్పిడి, ఇచ్చిపుచ్చుకోవడం, లైసెన్స్, అద్దె, లీజు, లేదా డిస్పోజల్ వంటి అన్నిరకాల సరుకులు మరియు / లేదా సేవల సరఫరా దీనిలో భాగంగానే ఉంటాయి. సేవల దిగుమతి కూడా దీని పరిధిలోకే వస్తుంది. ఎలాంటి చెల్లింపు లేకుండా జరిపే కొన్ని రకాల లావాదేవీలు కూడా ఈ పరిధిలోకే వస్తాయని నమూనా జీఎస్‌టీ చట్టం సూచిస్తున్నది.

**ప్రశ్న3. పన్ను వేయదగ్గ సరఫరా అంటే ఏమిటి**

**జవాబు:** జీఎస్‌టీ చట్టం కింద సరుకులు సేవల పన్ను విధింపు పరిధిలోకి వచ్చే సరుకులు మరియు / లేదా సేవల సరఫరా 'పన్ను వేయదగ్గ సరఫరా' కిందకు వస్తుంది.

**ప్రశ్న 4. నమూనా జీఎస్‌టీ చట్టంకింద సరఫరాలో ఏయే అంశాలుంటాయి**

**జవాబు:** 'సరఫరా' అనే నిర్వచనం కింద ఈ దిగువ అంశాలు ఉంటాయి.

(i) సరుకులు మరియు / లేదా సేవల సరఫరా

(ii) సరఫరా కొంత వెలకు జరగాలి

(iii) వ్యాపారం కొనసాగింపు లేదా విస్తరణలో భాగంగా సరఫరా జరగాలి

(iv) పన్ను విధించే ప్రాంతంలో సరఫరా జరగాలి

(v) సరఫరాపై పన్ను ఉంటుంది

(vi) పన్ను చెల్లింపు ద్వారా సరఫరా జరగాలి

**ప్రశ్న 5. పైన తెలిపిన అంశాలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అంశాలు లేనప్పుడు కూడా జీఎస్టీ కింద పన్ను చెల్లింపు జరపాల్సిన సరఫరాగా పరిగణిస్తారా?**

**జవాబు:** అవును. సేవల దిగుమతి (సెక్షన్ 3(1)(బీ)) లేదా నమూనా జీఎస్టీ చట్టం షెడ్యూల్-1లో తెలిపిన ధర చెల్లింపు లేని సరఫరా వంటివి 4వ ప్రశ్నలోని అంశాలను సంతృప్తిపరచనప్పటికీ జీఎస్టీ చట్టం కింద సరఫరాగానే పరిగణిస్తారు.

**ప్రశ్న 6 .సెక్షన్ 3లో సరుకుల దిగుమతి అనే అంశం కనిపించకపోవడానికి కారణం?**

**జవాబు:** సరుకుల దిగుమతి అనేది విడిగా కస్టమ్స్ చట్టం, 1962 కిందకు వస్తుంది. కాగా ఐజీఎస్టీ అనేది మౌలిక కస్టమ్స్ సుంకానికి అదనపు సుంకంగా విధించబడుతుంది.

**ప్రశ్న 7. స్వయం సరఫరాలు జీఎస్టీ (GST) కింద పన్ను పరిధిలోకి వస్తాయా?**

**జవాబు:** అంతర్ రాష్ట్ర స్వయం సరఫరాలు పన్ను పరిధిలోకి వస్తాయి. ఎందుకంటే పన్ను చెల్లింపుదారు షెడ్యూల్ 1(5) కింద రాష్ట్రాల వారీగా రిజిస్ట్రేషన్ పొందాల్సి ఉంటుంది. చెల్లింపులు ఏవీ లేనప్పటికీ ఈ తరహా లావాదేవీలు పన్ను పరిధిలోకి వస్తాయి. అయితే రాష్ట్రంలో అంతర్గతంగా జరిపే స్వయం సరఫరాలు మాత్రం పన్ను పరిధిలోకి రావు.

**ప్రశ్న 8. ఒక లావాదేవీని సరుకుల సరఫరాగా పరిగణించాలంటే టైటిల్ మార్పు మరియు / లేదా స్వాదీనత తప్పనిసరిగా అవసరమా?**

**జవాబు:** ఏదైనా ఒక లావాదేవీని సరుకుల సరఫరాగా పరిగణించాలంటే టైటిల్‌తో పాటు స్వాధీనత కూడా తప్పనిసరిగా అవసరం. ఒకవేళ టైటిల్ బదలాయింపు జరగకపోతే షెడ్లూ 2(1) కింద సదరు లావాదేవీని సేవల సరఫరాగా పరిగణిస్తారు. కొన్ని సందర్భాలలో ఆమోద ప్రాతిపదికపై లేదా హైర్ పర్చేజ్ తరహా ఏర్పాటు కింద స్వాధీనత ముందుగానే బదిలీ అయిపోయి టైటిల్ బదిలీ తదనంతర కాలంలో జరగొచ్చు. ఇలాంటి లావాదేవీలను కూడా సరుకుల సరఫరా గానే పరిగణిస్తారు.

**ప్రశ్న 9. వ్యాపారం కొనసాగింపు లేదా విస్తరణలో భాగంగా అంటే ఏమిటి?**

**జవాబు:** నమూనా జీస్టీ చట్టంలో వ్యాపారం కొనసాగింపు లేదా విస్తరణలో భాగంగా అనే దానికి ఎలాంటి నిర్వచనం గానీ, పరీక్ష గానీ సూచించలేదు. అయితే సాధారణంగా వ్యాపారం కొనసాగింపు లేదా విస్తరణలో భాగంగా అనేదానిని నిర్ధారించేదుకు ఈ దిగువ తెలిపిన వ్యాపార పరీక్షను వర్తింపజేస్తారు.

1) సదరు లావాదేవీ చిత్తశుద్ధితో జరిపిన సీరియస్ వ్యవహారమా?
2) సదరు లావాదేవీ హేతుబద్ధమైన లేదా గుర్తించదగిన కొనసాగింపు కలిగిఉంటుందా?
3) సదరు లావాదేవీ స్థిరమైన మరియు గుర్తించదగిన వ్యాపార సూత్రాల పరిధిలో క్రమపద్ధతిలో జరిగిందేనా?
4) సదరు లావాదేవీ ప్రధానంగా కొంత వెలకు లేదా లాభాపేక్షతో పన్ను చెల్లింపు సరఫరాగా చేపట్టినదేనా ఈ పరీక్ష అడపాదడపా అప్పుడప్పుడూ జరిగే సరఫరాలు జీఎస్టీ చెల్లింపు పరిధిలోకి రాకుండా చూస్తుంది.

**ప్రశ్న 10. ఒక వ్యక్తి సొంత ఉపయోగానికి ఒక కారును కొని ఏడాది తర్వాత కారు డీలరుకు అమ్మినప్పుడు, సదరు లావాదేవీ నమూనా జీఎస్టీ చట్టం పరిధిలోకి వస్తుందా. కారణాలు వివరించండి?**

**జవాబు:** రాదు. ఎందుకంటే ఈ సరఫరా సదరు వ్యక్తి తన వ్యాపారం కొనసాగింపు లేదా విస్తరణలో భాగంగా చేయలేదు. పైగా కొనుగోలు సమయంలో అది వ్యాపారేతర వినియోగానికి ఉద్దేశించింది కనుక ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కూడా వర్తింపజేయలేదు.

**ప్రశ్న 11 ఒక ఎయిర్ కండిషనర్ డీలరు తన స్టాకులో ఒక ఎయిర్ కండిషనర్‌ను సొంత ఉపయోగం నిమిత్తం తన నివాసంలో బిగించుకొంటాడు. ఈ లావాదేవీ సరఫరా పరిధిలోకి వస్తుందా?**

**జవాబు:** అవును. వస్తుంది. ప్రైవేటు లేదా వ్యాపారేతర అవసరాలకు బిజినెస్ అసెట్స్‌ను ఉపయోగించడం షెడ్యూల్-1 ప్రకారం సరఫరాగా పరిగణించబడుతుంది.

**ప్రశ్న 12. ఒక క్లబ్బు లేదా సంఘం లేదా సొసైటీ తన సభ్యులకు సరుకులు లేదా సేవలు సమకూర్చడం సరఫరా కింద పరిగణిస్తారా?**

**జవాబు:** అవును. క్లబ్బు లేదా సంఘం లేదా సొసైటీ లేదా అలాంటి మరే ఇతర సంస్థ తన సభ్యులకు సరుకులు లేదా సేవలు సమకూర్చడం సరఫరా కింద పరిగణించబడుతుంది. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 2(17) కింద దిని 'వ్యాపారం' పరిధిలో చేర్చడమైంది.

**ప్రశ్న 13. రాష్ట్ర అంతర్గత సరఫరాలు మరియు అంతర్ రాష్ట్ర సరఫరాలు అంటే ఏమిటి?**

**జవాబు:** రాష్ట్ర అంతర్గత సరఫరాలు మరియు అంతర్ రాష్ట్ర సరఫరాలు అనేవి ఐజీఎస్టీ చట్టం సెక్షన్ 3 మరియు 3ఏ లో స్పష్టంగా నిర్వచించబడ్డాయి.

స్థూలంగా చెప్పాలంటే సరఫరాదారులు, సరఫరా ఒకే రాష్ట్రంలో ఉన్నట్టయితే రాష్ట్ర అంతర్గత సరఫరాగానూ, వేరువేరు రాష్ట్రాల్లో ఉన్నట్టయితే అంతర్ రాష్ట్ర సరఫరాగానూ పరిగణిస్తారు.

**ప్రశ్న 14. సరుకుల ఉపయోగ హక్కు బదిలీని సరుకులు లేదా సేవల సరఫరాగా చూస్తారా. చూస్తే అందుకు కారణాలేమిటి?**

**జవాబు:** సరుకుల ఉపయోగ హక్కు బదిలీని సేవల సరఫరాగానే చూస్తారు. ఎందుకంటే సదరు సరఫరా టైటిల్ బదలాయింపు జరుగలేదు కనుక. ఇలాంటి లావాదేవీలను నమూనా జీఎస్టీ చట్టం షెడ్యూల్-2 కింద ప్రత్యేకించ సేవల సరఫరాగానే గుర్తించడమైంది.

**ప్రశ్న 15. వర్క్ కాంట్రాక్టులను మరియు క్యాటరింగ్ సర్వీసులను సరుకుల లేదా సేవల సరఫరాగా చూస్తారా. ఎందువల్ల?**

**జవాబు:** వర్క్ కాంట్రాక్టులను మరియు క్యాటరింగ్ సర్వీసులను నమూనా జీఎస్టీ చట్టం షెడ్యూల్-2 కింద సేవల సరఫరాగానే చూస్తారు.

**ప్రశ్న16. హైర్ పర్చేజ్ పద్ధతిలో సరఫరా చేసే సరుకులను సరుకుల లేదా సేవల సరఫరా కింద పరిగణిస్తారా. ఎందువల్ల?**

జవాబు: హైర్ పర్చేజ్ పద్ధతిలో సరఫరా చేసే సరుకులను సరుకుల సరఫరా కిందనే పరిగణిస్తారు. ఎందుకంటే తర్వాతి తేదీలో టైటిల్ బదలాయింపు జరుగుతుంది కనుక.

# సరఫరా సమయం

## 5. సరఫరా సమయం

**ప్రశ్న 1. సరఫరా సమయం అంటే ఏమిటి?**

**జవాబు:** సరపరా సమయం అనేది పన్ను విధింపు లయబిలిటీ ఎప్పుడు చోటుచేసుకొన్నదో తెలుపుతుంది. ఎప్పుడు సరఫరా జరిగినట్టు భావించాలో అది సూచిస్తుంది. నమూనా జీఎస్‌టీ చట్టం సరుకులు మరియు సేవలకు విడివిడిగా సమయం సూచించే పద్ధతిని సమకూరుస్తుంది.

**ప్రశ్న 2. సరుకుల సరఫరాకు సంబంధించి జీఎస్‌టీ విధించాల్సిన లయబిలిటీ ఎప్పుడు ఏర్పడుతుంది?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 12 సరుకుల సరఫరా సమయాన్ని సూచిస్తుంది. సరుకుల సరఫరాలో ఈ దిగువ తెలిపినవాటిలో ఏది ముందు జరిగితే అది. అవి ఏవంటే..

(i) సరఫరాదారు సరుకులను తొలగించిన తేదీ, సరుకుల సరఫరాకు సరుకుల తొలగింపు అనేది అవసరమైన సందర్భాల్లో. లేదా

(ii) సరుకులను అందజేసిన తేదీ, సరుకుల సరఫరాకు తొలగింపు అనేది అవసరం కాని సందర్భాల్లో. లేదా

(iii) పైన తలిపిన రెండు కూడా వర్తించని సందర్భాల్లో సరఫరాదారు ఇన్వాయిస్ జారీ చేసిన తేదీ. లేదా

(iv) స్వీకర్త తన ఖాతాపుస్తకాల్లో సరుకులు అందుకున్నట్టు రసీదును చేర్చిన తేదీ.

**ప్రశ్న 3. నిరంతర సరుకుల సరఫరాలో సరఫరా సమయంగా దేన్ని పరిగణించాలి ?**

**జవాబు:** నిరంతర సరుకుల సరఫరాల సమయం అంటే

ఏ) ఖాతాల వరుస స్టేట్‌మెంట్లు లేదా వరుస చెల్లింపులు ఉన్నట్టయితే వాటి ఎక్స్‌పైరీ తేదీ. (వరుస స్టేట్‌మెంట్లు లేదా వరుస చెల్లింపులకు సంబందించినది)

బీ) ఖాతాల వరుస స్టేట్‌మెంట్లు లేదా వరుస చెల్లింపులు లేనట్టయితే ఇన్వాయిస్ జారీ అయిన తేదీ చెల్లింపు అందుకున్న తేదీ, రెండింటిలో ఏది ముందు జరిగితే అది.

**ప్రశ్న 4. ఆమోదిత ప్రాతిపదికపై సరుకులను పంపిస్తే ఏ సమయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి?**

**జవాబు:** ఆమోదిత ప్రాతిపదికపై సరుకులను పంపిస్తే సరఫరా జరుగుతుందని సూచించే సమయం లేదా సరఫరా తర్వాత ఆరునెలలు ఏది ముందు అయితే అది.

**ప్రశ్న 5. నమూనా జీఎస్‌టి చట్టం సెక్షన్ 12 లోని 2,3,5 లేదా 6 సబ్ సెక్షన్ కింద లేదా సెక్షన్ 13 కింద సరఫరా సమయాన్ని నిర్ధారించడం కుదరని పక్షంలో సరఫరా సమయాన్ని ఎలా నిర్ధారిస్తారు.?**

**జవాబు:** సెక్షన్ 12(7) మరియు 13(7)లో తెలిపినట్టుగా కాలావధి ప్రకారం రిటర్న్ దాకలు చేసే సందర్భాల్లో సదరు రిటర్న్ ఫైల్ చేసే తేదీ సరఫరా సమయం అవుతుంది. ఇతర సందర్భాల్లో సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ, ఐజీఎస్‌టీ చెల్లింపు తేదీ సరఫరా తేదీ అవుతుంది.

**ప్రశ్న 6. సేవల సరఫరాకు సంబంధించి జీఎస్‌టీ చెల్లించాల్సిన సందర్భం ఎప్పుడు ఏర్పడుతుంది.?**

**జవాబు:** సరుకుల మాదిరిగా కాకుండా సేవల విషయంలో సదరు సేవల సరఫరాపై నిర్ణీత గడువులో ఇన్వాయిస్ జారీ అయిందా లేక గడువు దాటిన తర్వాత జారీ అయ్యిందా అనేదానిని బట్టి సరఫరా సమయాన్ని నిర్ధారిస్తారు.

**ప్రశ్న7. నిర్ణీత గడువులో ఇన్వాయిస్ జారీ కాని పక్షంలో సేవల సరఫర సమయాన్ని ఎలా నిర్ధారిస్తారు.?**

**జవాబు:** అలాంటి సందర్భాల్లో ఈ దిగువ తెలిపినదానిలో ఏది ముందు జరిగితే దానిని సరఫరా తేదీగా పరిగణిస్తారు..

(i) సేవల సమకూర్పు పూర్తయిన తేదీ, లేదా

(ii) చెల్లింపు అందుకున్న తేదీ.

**ప్రశ్న8. నిర్ణీత గడువులో ఇన్వాయిస్ జారీ చేసిన సందర్భాల్లో సరఫరా సమయం ఎలా పరిగణిస్తారు.?**

**జవాబు:** అలాంటి సందర్భాల్లో ఈ దిగువ తెలిపినవాటిలో ఏది ముందు జరిగితే అది సరఫరా తేదీగా పరిగణిస్తారు..

(i) ఇన్వాయిస్ జారీ అయిన తేదీ, లేదా

(ii) చెల్లింపు అందుకొన్న తేదీ

**ప్రశ్న9. చెల్లింపు అందుకొన్న తేదీ అంటే ఏమిటి. ?**

**జవాబు:** సరఫరాదారు ఖాతాపుస్తకాల్లో చెల్లింపును నమోదు చేసిన తేదీ మరియు అతని బ్యాంకు ఖాతాలో చెల్లింపు జమ అయిన తేదీ, ఈ రెండింటిలో ఏది ముందు అయితే అది.

**ప్రశ్న10. ఒకవేళ ఇన్వాయిస్ జారీ కాలేదు మరియు చెల్లింపు తేదీ లేక సేవలు పూర్తయిన తేదీ తెలియదు. ఇలాంటి సందర్భాల్లో సరఫరా సమయం ఎలా లెక్కిస్తారు.?**

**జవాబు:** సేవల గ్రహీత సేవలు అందుకున్నట్టుగా తన ఖాతా పుస్తకాల్లో నమోద చేసే తేదీని సరఫరా తేదీగా పరిగణిస్తారు.

**ప్రశ్న 11. ఒకవేళ కొంతమొత్తం అడ్వాన్సుగా చెల్లిస్తే లేదా కొంత చెల్లింపుపై ఇన్వాయిస్ జారీ అయితే ఆ తేదీని పూర్తి సరఫరాగా పరిగణిస్తారా.?**

**జవాబు:** లేదు. ఇన్వాయిస్ లో సూచించిన మేరకే లేదా కొంత మొత్తం చెల్లించిన మేరకే సరఫరా జరిగినట్టు భావిస్తారు.

**ప్రశ్న 12. రివర్స్ చార్జ్ కింద పన్ను చెల్లింపు సందర్భాల్లో సరఫరా సమయంగా దేన్ని పరిగణిస్తారు.?**

**జవాబు:** ఈ దిగువ తెలిపిన తేదీల్లో ఏది ముందు అయితే అది సరఫరా తేదీగా పరిగణిస్తారు..

ఏ) సేవలు అందుకొన్న తేదీ

బీ) చెల్లింపు జరిగిన తేదీ

సీ) ఇన్వాయిస్ అందుకొన్న తేదీ

డి) సరఫరాదారు ఖాతాపుస్తకాల్లో డెబిట్ అయిన తేదీ

**ప్రశ్న 13. నిరంతర సరఫరాల విషయంలో సరఫరా తేదీగా దేనిని పరిగణిస్తారు.?**

**జవాబు:** కాంట్రాక్టు ద్వారా తెలుసుకోగలిగితే చెల్లింపు జరపాల్సిన గడువు తేదీ సరఫరా తేదీ అవుతుంది. అలా తెలుసుకొనేందుకు వీలుకాకపోతే చెల్లింపు జరిగిన తేదీ, ఇన్వాయిస్ జారీ అయిన తేదీ లేక పని పూర్తికి చెల్లింపునకు లంకె ఉన్నట్టయితే పని పూర్తయిన తేదీ, వీటిలో ఏది ముందు అయితే అది.

**ప్రశ్న 14.** పన్ను రేటు 1.6.2017 తేదీ తర్వాత 18 శాతం నుంచి 20 శాతానికి పెరిగింది అనుకుందాం. పన్ను రేటు మార్పునకు ముందు ఏప్రిల్ 2017లో సేవల

సరఫరా జరిగి ఇన్వాయిస్ కూడా జారీ అయినప్పటికీ చెల్లింపు 2017 జూన్ లో జరిగితే ఏ రేటు ప్రకారం పన్ను లెక్కకట్టాల్సి ఉంటుంది.

**జవాబు:** సేవలు 1.6.2017కు ముందే సరఫరా చేయడం జరిగింది కనుక పాతరేటు 18 శాతం ప్రకారమే పన్ను లెక్కించాలి.

# జీఎస్‌టీ కింద విలువ లెక్కింపు

## 6. జీఎస్‌టీ కింద విలువ లెక్కింపు

**ప్రశ్న 1. జీఎస్‌టీ కింద పన్ను చెల్లింపు జరపాల్సిన విలువ ఎలా లెక్కిస్తారు.**

**జవాబు:** పన్ను విధించాల్సిన సరుకులు మరియు సేవల సరఫరా విలువ అనేది సాధారణంగా 'లావాదేవీ విలువ'గా, అంటే ఇరు వ్యాపార పక్షాలు పరస్పర సంబంధం కలిగి ఉండని సందర్భాల్లో మరియు ధర చెల్లింపు అనేది మాత్రమే ఏకైక ఉద్దేశమైనప్పుడు లావాదేవీ కింద చెల్లించిన లేదా చెల్లించాల్సిన ధర అన్న మాట. నమూనా జీఎస్‌టీ చట్టం లావాదేవాల విలువ నుంచి కొన్ని చేర్పులు, మినహాయింపుల గురించి వివరిస్తుంది. ఉదాహరణకు వాపసు చేసే ధరావతు, సరఫరాకు ముందు లేదా తర్వాత ఇచ్చే తగ్గింపు అనేవి లావాదేవీల విలువ కిందకు రావు.

**ప్రశ్న 2. లావాదేవీ విలువ అంటే ఏమిటి.?**

**జవాబు:** లావాదేవీ విలువ అనేది సాధారణంగా ఇరు వ్యాపార పక్షాలు పరస్పర సంబంధం కలిగి ఉండని సందర్భాల్లో మరియు ధర చెల్లింపు అనేది మాత్రమే ఏకైక ఉద్దేశమైనప్పుడు చెల్లించిన లేదా చెల్లించాల్సిన ధర లావాదేవీ విలువగా పరిగణించబడుతుంది. సరఫరాదారు చెల్లించాల్సి ఉండి, సరఫరా గ్రహీత భరించిన మొత్తం కూడా ఇందులో భాగమే.

**ప్రశ్న 3.** సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ, ఐజీఎస్‌టీ మరియు సరుకులు మరియు సేవల కింద వేరువేరు విలువ లెక్కింపు విధానాలు ఉంటాయా.?

**జవాబు:** లేదు. మూడుపన్నులకు సెక్షన్ 15 ఉమ్మడిగానే ఉంటుంది. అలాగే సరుకులు మరియు సేవలకూ ఇది ఉమ్మడిగానే వర్తిస్తుంది.

**ప్రశ్న 4. కాంట్రాక్టు ధర అనేది సరఫరా విలువ లెక్కింపునకు సరిపోతుందా.?**

**జవాబు:** కాంట్రాక్టు ధర అనేది లావాదేవీ విలువగా విశ్లేషించి పిలువబడుతుంది. పన్ను లెక్కింపునకు అదే ప్రాతిపదికగా ఉంటుంది.

అయితే ధర అనేది వ్యాపార పక్షాల మధ్యన గల సంబంధం మీద ఆధారపడి ఉండడం, కొన్నిరకాల లావాదేవీలు ఎలాంటి ధర లేకుండానే జరిగినట్టుగా భావించబడడం వల్ల, లావాదేవీ విలువ సరిగా అంచనాను ఈ అంశాలను అధిగమించి నిర్ధారించాల్సి ఉంటుంది.

**ప్రశ్న 5. అన్ని సందర్భాల్లో విలువ లెక్కింపు నిబంధనలను పరిశీలించాల్సి ఉంటుందా.?**

**జవాబు:** లేదు. ధర చెల్లింపు అనేది నగదు రూపంలో జరుగని, లేదా లావాదేవీ జరిపిన వ్యాపార పక్షాలు పరస్పరం సంబంధం కలిగి ఉండే సందర్భాల్లో, సెక్షన్ 15(4) కంద మాత్రమే విలువ లెక్కింపు నిబంధనల పరిశీలించాల్సిన అవసరమవుతుంది.

**ప్రశ్న 6. లావాదేవీ 15(4) సెక్షస్ కిందకు రానప్పటికీ ధరను ప్రభావితం చేసే అంశాలుంటే ఏమి చేయాలి.?**

**జవాబు:** లావాదేవీ విలువ పన్ను లెక్కింపునకు ఆధారపడదగినదిగా ఉండేందుకు జరుపాల్సిన కొన్ని సర్దుబాట్లను సెక్షన్ 15(2)లో సూచించడమైంది.

**ప్రశ్న 7. సెక్షస్ 15(1) కింద ప్రకటించే లావాదేవీ విలువను ఆమోదించవచ్చా.?**

**జవాబు:** అవును. సెక్షన్ 15(2)లో చేర్చిన అంశాల పరిశీలన తర్వాత ఆమోదించవచ్చు. అంతేకాకుండా సరఫరాదారు మరియు స్వీకర్త సంబంధీకులు అయినప్పటికీ, ఆ సంబంధం ధరపై ప్రభావం చూపకపోతే ఆమోదించవచ్చు. (ముసాయిదా జీఎస్టీ రూల్ 3(4) విలువ లెక్కింపు నిబంధనల ప్రకారం)

**ప్రశ్న 8. లావాదేవీ విలువలో సరఫరా అనంతర తగ్గింపులు లేదా ఇన్సెంటివ్‌లు చేర్చాల్సి ఉంటుందా.?**

**జవాబు:** అవును. చేర్చాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారమే సరఫరా అనంతర తగ్గింపు జరిపినట్టయితే మరియు సరఫరా సమయంలో లేదా ముందే సదరు తగ్గింపు గురించి తెలిసినట్టయితే మరియు సంబంధిత ఇన్వాయిస్‌లో చేర్చినట్టయితే తప్ప.

**ప్రశ్న 9. సరఫరా ముందర అనుమతించిన లేదా సరఫరా సమయంలో జరిపిన తగ్గింపులు లావాదేవీ విలువలో చేర్చాలా.?**

**జవాబు:** లేదు. సాధారణ వ్యాపార విధానంలో భాగంగా ఇచ్చినవి, ఇన్వాయిస్‌లో చేర్చినవి అయితే చేర్చాల్సిన అవసరం ఉండదు.

**ప్రశ్న 10. విలువ లెక్కింపు నిబంధనలు ఎప్పుడు వర్తిస్తాయి.?**

**జవాబు:**విలువ లెక్కింపు నిబంధనలు (1) డబ్బు చెల్లింపు లేకుండా లావాదేవీలు జరిపినపుడు, (2) వ్యాపార పక్షాలు పరస్పర సంబంధీకులై ఉన్నప్పుడు లేదా సరఫరాదారు ప్రత్యేక తరగతికి చెందినవారు అయినప్పుడు, మరియు ప్రకటిత లావాదేవీ విలువ ఆధారపడదగింది కానప్పుడు వర్తిస్తాయి.

**ప్రశ్న 11. ప్రకటిత లావాదేవీ విలువను ఎప్పుడు అనుమానించాల్సి వస్తుంది ?**

**జవాబు:** ముసాయిదా జీఎస్‌టీ విలువ లెక్కింపు నిబంధనల్లోని రూల్ 7(బీ)లో ఇందుకు సంబంధించిన కారణాలు వివరించడమైంది. అవి (1) సాపేక్ష సరఫరాలలో అధికంగా విలువ పెరుగుదల ఉండడం, (2) సరఫరాల మార్కెట్ విలువలో గణనీయమైన తగ్గింపు లేదా హెచ్చింపు ఉండడం, మరియు (3) వివరణ, పరిమాణం, నాణ్యత, తయారైన సంవత్సరం వంటి వివరాల్లో తప్పుడు

ప్రకటనలుండడం, మొదలైనవి. ఇది కేవలం సూచనప్రాయంగా ఉద్దేశించింది మాత్రమే, సంపూర్ణ జాబితా కాదు.

**ప్రశ్న 12. ముసాయిదా జీఎస్టీ విలువ లెక్కింపు నిబంధనల్లో విలువ నిర్ధారణకు ఇచ్చిన పద్ధతులేమిటి.?**

**జవాబు:** లావాదేవీ విలువ నిర్ధారణకు ముసాయిదా జీఎస్టీ విలువ లెక్కింపు నిబంధనల్లో మూడు పద్ధతులు ఇవ్వడమైంది. అవి సాపేక్ష పద్ధతి, లెక్కింపు పద్ధతి, మిగులుబడి పద్ధతి. వీటని వరుస క్రమంలో వినియోగించాలి. ప్యూర్ ఏజెంట్స్, మనీ చేంజర్స్ విషయంలో ప్రత్యేక విలువ లెక్కింపు పద్ధతులు సూచించబడ్డాయి. ఇన్సూరర్, ఎయిర్ ట్రావెల్ ఏజంటు, లాటరీల పంపిణీదారు, అమ్మకందారు వంటివారి విషయంలో తదుపరి మరిన్ని ప్రత్యేక నిబంధనలు రూపందించవచ్చు.

**ప్రశ్న 13 లావాదేవీ విలువలో కలపడానికి సంబంధించి సెక్షన్ 15(2)లో నిర్దేశించిన చేర్పులు ఏమిటి.?**

**జవాబు:** లావాదేవీ విలువలో కలపడానికి అవకాశమున్న సెక్షన్ 15(2)లో నిర్దేశించిన చేర్పులు ఈ కింది విధంగా ఉన్నాయి..

- ఏ) సరఫరాదారు చెల్లించాల్సి ఉండి, సరఫరాల గ్రహీత జరిపిన చెల్లింపులు,
- బీ) సరుకులు లేదా సేవలు ఉచితంగా లేదా రాయితీ కింద సరఫరా చేసినవి
- సీ) గ్రహీత సరఫరా షరతు ప్రకారం చెల్లించాల్సిన రాయల్టీస్ మరియు లైసెన్స్ ఫీజులు,

డీ) మరే ఇతర చట్టాల కింద విధించిన పన్నులు (ఎస్‌జీఎస్‌టీ / సీజీఎస్‌టీ లేదా ఐజీఎస్‌టీయేతరమైనవి)

ఈ) సరఫరాదారు సరఫరాకు ముందు భరించిన ఖర్చులు, విడిగా చార్జి చేయబడినవి

ఎఫ్) సరఫరాపై సరఫరాదారు పొందిన సబ్సిడీలు

జీ) సరఫరాదారు విడిగా క్లెయిమ్ చేసిన రీఇంబర్స్‌మెంట్లు

హెచ్) సరఫరాకు ముందే వెల్లడయినవి కాకుండా సరఫరా తర్వాత ఇచ్చిన తగ్గింపులు (మామూలువ్యాపార విధానంలో భాగంగా ఇచ్చినవి, ఇన్వాయిస్‌లో చూపనవి ఇందులో చేర్చరాదు)

# జీఎస్‌టీ పన్ను చెల్లింపు

## 7. జీఎస్టీ పన్ను చెల్లింపు (GST Payment of Tax)

**ప్రశ్న 1. జీఎస్‌టీ వ్యవస్థ కింద ఏయే చెల్లింపులు ఉంటాయి.?**

**జవాబు:** జీఎస్‌టీ వ్యవస్థ కింద రాష్ట్రంలో అంతర్గతంగా జరిగే సరఫరాలపై కేంద్ర జీఎస్‌టీ (సీజీఎస్‌టీ కింద చెల్లించేది కేంద్రం ఖాతాలోకి జమ అవుతుంది) మరియు రాష్ట్ర జీఎస్‌టీ (ఎస్‌జీఎస్‌టీ కింద చెల్లించే పన్ను సంబంధిత రాష్ట్ర ఖాతాలో జమ అవుతుంది). అంతర్ రాష్ట్ర సరఫరాలపై ఇంటిగ్రేటెడ్ జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ అంశాలు ఉంటాయి. దీనికితోడు కొన్ని తరగతులకు చెందిన రిజిస్టర్డ్ వ్యక్తులు ట్యాక్స్ డిడక్టెడ్ ట్ సోర్స్ (టీడీఎస్) మరియు ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్) ప్రభుత్వ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. దీనికి తోడుగా, అవసరమైన చోట్ల వడ్డీ, జరిమానా, రుసుము మరియు ఇతర చెల్లింపులు జరపాల్సి ఉంటుంది.

**ప్రశ్న 2 జీఎస్‌టీ ఎవరు చెల్లించాల్సి ఉంటుంది.?**

**జవాబు:** సాదారణంగా సరుకులు లేదా సేవల సరఫరాదారు జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే దిగుమతులు మరియు ఇతర నోటిఫైడ్ సరఫరాల వంటి ప్రత్యేక సందర్భాల్లో రివర్స్ చార్జ్ మెకానిజం కింద గ్రహీతపై పన్ను చెల్లింపు లయబిలిటీ ఉంటుంది. మరికొన్ని ఇతర సందర్భాల్లో మూడో వ్యక్తిపై లయబిలిటీ ఉంటుంది. (ఉదాహరణకు టీసీఎస్ చెల్లించాల్సిన బాధ్యత ఈ-కామర్స్ ఆపరేటర్‌పై ఉంటుంది. అలాగే ప్రభుత్వ విభాగానికి టీడీఎస్ బాధ్యత ఉంటుంది.)

**ప్రశ్న 3. పన్ను చెల్లింపుదారు జీఎస్‌టీ చెల్లింపు ఎప్పుడు జరపాలి.?**

**జవాబు:** సెక్షన్ 12లో వివరించినట్టుగా సరుకుల సరఫరా సమయంలో మరియు సెక్షన్ 13లో సూచించినట్టుగా సేవల సరఫరా సమయంలో చెల్లించాలి.

సాధారణంగా పేమెంట్ అందుకోవడం, ఇన్వాయిస్ విడుదల చేయడం లేదా సరఫరా పూర్తిచేయడం.. ఈ మూడు ఘటనల్లో ఏది ముందు అయితే అది పన్ను చెల్లింపు సమయంగా ఉంటుంది. వేరువేరు పరిస్థితులు, వేరువేరు పన్ను అంశాలు పైన ఉదహరించిన సెక్షన్లలో వివరించడమైంది.

**ప్రశ్న 4 జీఎస్టీ చెల్లింపు క్రమంలో ముఖ్యాంశాలు ఏవి.?**

**జవాబు:** జీఎస్టీ వ్యవస్థ కింద చెల్లింపు క్రమంలో ఈ దిగువ అంశాలుంటాయి.

- జీఎస్టీఎన్ కామన్ పోర్టల్‌లో రూపొందించిన  ఎలక్ట్రానిక్ చలానా ద్వారా అన్ని రకాల చెల్లింపులు జరుగుతాయి. మ్యాన్యువల్‌గా చలానా సిద్ధం చేయాల్సిన అవసరం లేదు.
- పన్ను చెల్లింపుదారుకు ఎలాంటి ఇబ్బందులు లేని సులభమైన, ఏసమయంలో ఎక్కడినుంచైనా చెల్లింపులు జరిపే సౌకర్యం కల్పించబడుతుంది.
- ఆన్‌లైన్‌లో చెల్లింపులు జరిపే సౌలభ్యం
- ఎలక్ట్రానిక్ రూపంలో పన్ను వసూలు డేటా అందుబాటులో ఉంటుంది.
- పన్నువసూలు మొత్తాన్ని వేగంగా ప్రభుత్వం ఖాతాకు జమచేసే సౌకర్యం
- కాగిత రహిత లావాదేవీలు
- సత్వర అకౌంటింగ్ మరియు రిపోర్టింగ్
- అన్నిరకాల  రసీదులను ఎలక్ట్రానిక్‌గా సరిచూసుకోవడం
- బ్యాంకులకు సరళీకృత విధానం
- డిజిటల్ చాలాన్ భద్రపరచుకునే సౌకర్యం

**ప్రశ్న 5 చెల్లింపు ఎలా జరపాలి.?**

**జవాబు:** ఈ దిగువన తెలిపిన పద్ధత్తుల్లో చెల్లింపు జరపవచ్చు.

i) కామన్ పోర్టల్‌లో నిర్వహించే పన్ను చెల్లింపుదారు క్రెడిట్ లెడ్జర్ డెబిట్ ద్వారా చెల్లించవచ్చు. అయితే ఈ పద్ధతిలో కేవలం పన్ను మాత్రమే చెల్లించడానికి వీలవుతుంది. వడ్డీ, జరిమానా, ఇతర ఫీజులు క్రెడిట్ లెడ్జర్ డెబిట్ ద్వారా చెల్లించడం కుదరదు.

ఇన్‌పుట్‌పై చెల్లించిన పన్నుల క్రెడిట్ పొందేందుకు అనుమతి ఉంటుంది మరియు దీనిని అవుట్‌పుట్ ట్యాక్స్ చెల్లింపునకు ఉపయోగించుకోవచ్చు. అయితే సీజీఎస్టీ ఖాతాలోని క్రెడిట్ ఎస్‌జీఎస్టీ చెల్లింపులకు అదేవిధంగా అటు నుంచి టు ఉపయోగించడానికి వీల్లేదు. కాగా, ఐజీఎస్టీ క్రెడిట్‌ను ఐజీఎస్టీ, సీజీఎస్టీ మరియు ఎస్‌జీఎస్టీలకు, అదే వరుస క్రమంలో ఉపయోగించుకునేందుకు అనుమతిస్తారు.

ii) కామన్ పోర్టల్‌లో పన్ను చెల్లింపుదారు నిర్వహించే క్యాష్ లెడ్జర్ ద్వారా నగదు డెబిట్ చేసి చెల్లించవచ్చు. క్యాష్ లెడ్జర్లో రకరకాల పద్ధతులద్వారా నగదు జమ చేయవచ్చు. అవి.. ఈ-పేమెంట్ (ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్), రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్‌టీజీఎస్) / నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్), జీఎస్టీ జమ చేసేందుకు అనుమతి పొందిన బ్యాంకు శాఖల్లో కౌంటర్ వద్ద నేరుగా చెల్లింపు ద్వారా.

**ప్రశ్న 6. సరఫరాదారు ఎప్పుడు పన్ను చెల్లించాలి.?**

**జవాబు:** సాధారణంగా నెలవారీ ప్రాతిపదికపై తదుపరి నెల 20న పన్నుల చెల్లింపు జరగాలి. నెలవారీ రిటర్న్ మేరకు చెల్లింపులు జరిపేటప్పుడు నగదును లెడ్జర్ నుంచి డెబిట్ చేయాలి. డెబిట్ ఎంట్రీ నంబరును రిటర్న్ లో ఎంటర్ చేయాలి. ఇదివరకే వివరించినట్టుగా క్రెడిట్ లెడ్జర్ ద్వారా కూడా చెల్లింపులు జరపొచ్చు. ఇక పన్నులు మార్చి నెలవి అయితే ఏప్రిల్ 20వ తేదీనాటికి చెల్లింపు జరగాలి. కంపోజిషన్ పన్ను చెల్లింపుదారులు త్రైమాసిక పద్ధతిలో చెల్లింపులు జరపాలి. చెల్లింపు సమయం 0000 గంటల నుంచి 2000 గంటల మధ్యలో జరగాలి.

**ప్రశ్న 7. పన్ను చెల్లింపు కాలపరిమితిని పొడిగించవచ్చా లేక నెలవారీ కిస్తులలో చెల్లించవచ్చా.?**

**జవాబు:** లేదు. సెల్ఫ్ అసెస్డ్ లయబిలిటీలో ఈ విధానాన్ని అనుమతించరు. ఇతర సందర్భాలలో సంబంధింత అధికారి కాలపరిమితి పొడిగించడం లేదా వాయిదాలలో చెల్లించడం వంటివి అనుమతించే అధికారం కలిగి ఉంటారు. (నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 55)

**ప్రశ్న8. పన్ను చెల్లింపుదారు రిటర్న్ దాఖలు చేసి పన్ను చెల్లింపు జరుపకపోతే ఏమవుతుంది.?**

**జవాబు:** అలాంటి సందర్భాలలో దానిని  చెల్లుబాటయ్యే రిటర్న్ గా పరిగణించరు. పూర్తి పన్ను చెల్లింపు జరుపకపోతే సదరు రిటర్న్ చెల్లుబడి అయ్యేదిగా పరిగణించబడదని నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 27(3) సూచిస్తున్నది. గ్రహీతకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) దఖలుపడాలంటే చెల్లుబాటయ్యే రిటర్న్ ద్వారానే సాధ్యం. వేరే విధంగా చెప్పాలంటే సెల్ఫ్ అసెస్డ్ ట్యాక్స్ ను సరఫరాదారు సంపూర్ణంగా చెల్లించి రిటర్న్ ఫైల్ చేస్తేనే, గ్రహీతకు కూడా రిటర్న్ ఫైల్ చేస్తేనే గ్రహీతకు ఐటీసీ ధృవీకరించబడుతుంది.

సెక్షన్ 28 ప్రకారం పన్ను చెల్లింపుదారు సెల్ఫ్ అసెస్డ్ ట్యాక్స్ లయబిలిటీని పూర్తిగా చెల్లించేంతవరకు సదరు క్రెడిట్ ఉపయోగించుకొనేందుకు అనుమతించబడదు.

**ప్రశ్న 9. ప్రభుత్వ ఖాతాలో సొమ్ము జమ కావడం లేదా చెక్కు సమర్పించడం లేదా చెల్లింపు జరుగడం ఈ మూడింటిలో పన్ను బకాయీలు చెల్లించిన తేదీగా దేనిని పరిగణిస్తారు.?**

**జవాబు:** ప్రభుత్వ ఖాతాకు సొమ్ము జమ అయిన తేదీని చెల్లింపు తేదీగా పరిగణిస్తారు.

**ప్రశ్న 10. ఈ-లెడ్జర్స్ అంటే ఏమిటి.?**

**జవాబు:** ప్రతి రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు యొక్క నగదు మరియు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ స్టేట్‌మెంట్లను ఎలక్ట్రానికి లెడ్జర్స్ లేదా ఈ-లెడ్జర్స్ అని పిలుస్తారు. దీనికితోడు ప్రతి పన్నుచెల్లింపుదారు ఎలక్ట్రానిక్ ట్యాక్స్ లయబిలిటీ రిజిష్టర్ కలిగి ఉండాలి. పన్ను చెల్లింపుదారు ఒకసారి కామన్ పోర్టల్‌లో రిజిష్టర్ చేసుకుంటే 2 లెడ్జర్లు (క్యాష్ మరియు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) మరియు ఎలక్ట్రానిక్ ట్యాక్స్ లయబిలిటీ రిజిష్టర్ ఆటోమెటిక్‌గా రూపొందుతాయి. డ్యాష్‌బోర్డుపై ఎల్లప్పుడూ అవి కనిపిస్తాయి.

**ప్రశ్న 11. ట్యాక్స్ లయబిలిటీ రిజిష్టర్ అంటే ఏమిటి.?**

**జవాబు:** అది పన్ను చెల్లింపుదారు ఆ నెల చెల్లించాల్సిన మొత్తం ట్యాక్స్ లయబిలిటీని (సెట్టింగ్ అనంతరం) చూపిస్తుంది.

**ప్రశ్న 12. క్యాష్ లెడ్జర్ అంటే ఏమిటి.?**

**జవాబు:** అన్నిరకాల నగదు జమలను మరియు పన్ను చెల్లింపుదారు పేరిట జరిపిన టీడీఎస్/టీసీఎస్ మొత్తాలు అన్నీ చూపేది క్యాష్ లెడ్జర్. ఇది వాస్తవ

సమయం ఆధారంగా సమాచారాన్ని ప్రదర్శిస్తుంది. జీఎస్‌టీకి సంబంధించిన ఎలాంటి చెల్లింపులనైనా దీనిద్వారా జరుపవచ్చు.

**ప్రశ్న 13. ఐటీసీ లెడ్జర్ అంటే ఏమిటి.?**

**జవాబు:** నెలవారీ రిటర్న్ లలో సెల్ఫ్ అసెస్డ్ పద్ధతిలో అంచనా వేసిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను ఐటీసీ లెడ్జర్ చూపిస్తుంది. ఈ లెడ్జర్‌లోని క్రెడిట్‌ను కేవలం పన్ను చెల్లింపులకు మాత్రమే ఉపయోగించవచ్చు. వడ్డీ, జరిమానా, ఇతర రుసుములకు ఉపయోగించడానికి వీల్లేదు.

**ప్రశ్న 14. జీఎస్‌టీఎస్(GSTN)కు అధీకృత బ్యాంకులకు మధ్య లింకేజీ ఏంటే ఏమిటి.?**

**జవాబు:** జీఎస్‌టీఎన్‌కు, బ్యాంకు కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (సీబీఎస్) మధ్య రియల్ టైమ్ టూవే లింకేజీ ఉంటుంది. తనిఖీ మరియు చెల్లింపుల స్వీకరణకు ఉద్దేశించిన ఎలక్ట్రానిక్ స్ట్రింగ్ ద్వారా సీపీఐఎన్ (CPIN) అటోమెటిక్‌గా బ్యాంకుకు కలుపబడి ఉంటుంది. చెల్లింపును ధృవీకరిస్తూ చాలాన్ ఐడెంటిఫికేషన్ నంబరు (సీఐఎన్) అటోమెటిక్‌గా బ్యాంకు నుంచి కామన్ పోర్టల్‌కు పంపించబడుతుంది. బ్యాంకు క్యాషియరు లేదా టెల్లరు లేదా పన్ను చెల్లింపుదారు మ్యాన్యువల్‌గా ఇందులో చేసేది ఏమీ ఉండదు.

**ప్రశ్న 15. పన్ను చెల్లింపుదారు మల్టిపుల్ సిటింగ్స్ ద్వారా చాలాన్ తయారు చేసుకోవచ్చా.?**

**జవాబు:**అవును. పన్ను చెల్లింపుదారు చాలాన్ ఫామ్ పాక్షికంగా నింపి తదుపరి పూర్తి చేసుకొనేందుకు వీలుగా 'సేవ్' చేసుకోవచ్చు. సేవ్ చేసిన చలాన్ కు తుదిరూపు ఇచ్చేముందు 'ఎడిట్' చేసుకోవచ్చు. చాలాన్ ను ఫైనలైజ్ చేసిన

తర్వాత జెనరేట్ చేసి పన్ను చెల్లింపుల నిమిత్తం ఉపయోగించుకోవచ్చు. తన రికార్డుల నిమిత్తం చెల్లింపుదారు చాలాన్ ను ప్రింట్ చేసుకునే సౌకర్యం ఉంటుంది.

**ప్రశ్న 16 ఆన్‌లైన్‌లో జెనరేట్ చేసిన చాలాన్ ను మార్చుకోవచ్చా.?**

**జవాబు:** లేదు. చాలాన్ జెనరేట్ చేసేందుకు జీఎస్‌టీఎన్ పోర్టల్‌లో లాగిన్ అయిన తర్వాత పన్ను చల్లింపుదారు లేదా అతనికి చెందిన అధీకృత వ్యక్తి చెల్లింపు వివరాలను అందులో చేర్చాల్సి ఉంటుంది. భవిష్యత్ ఉపయోగం నిమిత్తం చాలాన్ ను మధ్యలో సేవ్ చేసుకోవచ్చు. అయితే ఒకసారి చాలాన్ ఫైనలైజ్ చేసి సీపీఐఎన్ (CPIN) జెనరేట్ చేసిన తర్వాత పన్ను చెల్లింపు దారు సదరు చాలాన్ కు మార్పులుచేర్పులు చేయాలంటే కుదరదు.

**ప్రశ్న 17. చాలాన్ కు చెల్లుబాటు గడువు అంటూ ఉంటుందా.?**

**జవాబు:** అవును. జెనరేట్ చేసిన తర్వాత పదిహేను రోజుల వరకు చాలాన్ చెల్లుబాటు అవుతుంది. ఆతర్వాత సిస్టమ్ దాన్ని తీసివేస్తుంది. అయితే తన వీలును బట్టి చెల్లింపుదారు మరో చాలాన్ జెనరేట్ చేసుకోవచ్చు.

**ప్రశ్న 18. సీపీఐఎన్ (CPIN) అంటే ఏమిటి.?**

**జవాబు:** సీపీఐఎన్ అంటే కామన్ పోర్టల్ ఐడెంటిఫికేషన్ నంబరు. చాలాన్ జెనరేట్ చేసినప్పుడు ఇది ఇవ్వబడుతుంది. చలాన్‌ను గుర్తించేందుకు ఇచ్చే 14 డిజిట్ల విశిష్ట సంఖ్య ఇది. పైన తెలిపినట్టుగా సీపీఐఎన్ 15 రోజుల వరకు చెల్లుబాటు అవుతుంది.

**ప్రశ్న 19. సీఐఎన్ (CIN) అంటే ఏమిటి. దాని ప్రాముఖ్యత ఏమిటి.?**

**జవాబు:** సీఐఎన్ అంటే చాలాన్ ఐడెంటిఫికేషన్ నంబరు. ఇది 14 డిజిట్ల సీపీఐఎన్‌తోపాటుగా అదనంగా మూడుడిజిట్ల బ్యాంకు కోడ్ కలిపి 17 డిజిట్లతో ఉంటుంది. అధీకృత బ్యాంకులు లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కి

చెల్లింపులు ముట్టి తమ దగ్గరున్న సంబంధిత ప్రభుత్వ  ఖాతాల్లో వాస్తవికంగా జమ అయినప్పుడు అవి సీఐఎన్ ను జెనరేట్ చేస్తాయి. చెల్లింపు జరిగింది మరియు సంబంధిత ప్రభుత్వ ఖాతాలో జమ అయిందనడానికి ఇది ఒక సూచనగా ఉంటుంది. అధీకృత బ్యాంకు ద్వారా ఇది పన్ను చెల్లింపుదారుకు అలాగే జీఎస్టీఎన్‌కు ఇది తెలియజేయబడుతుంది.

**ప్రశ్న20. ఇదివరకటి మాసాల్లో కూడా చెల్లింపుదారు లయబిలిటీస్ కలిగి ఉంటే పన్ను చెల్లింపులు జరపాల్సిన క్రమం ఎలా ఉంటుంది.?**

**జవాబు:** ప్రస్తుత కాలావధి అవతల ఉండే పన్ను లయబిలిటీ ఉంటే చెల్లింపు జరపాల్సిన క్రమం గురించి సెక్షన్ 35(8)లో సూచించడమైంది. అలాంటి పరిస్థితుల్లో చెల్లింపు విధానం ఈ విధంగా ఉంటుంది.. ముందుగా అదివరకటి కాలానికి చెందిన సెల్ఫ్ అసెస్డ్ పన్ను  మరియు వడ్డీ, తదుపరి ప్రస్తుత కాలావధికి చెందిన సెల్ఫ్ అసెస్డ్ పన్ను మరియు వడ్డీ, ఆ పిదప సెక్షన్ 51 కింద ధృవీకరించిన డిమాండ్లతో సహా మరే ఇతర మొత్తాలుంటే చెల్లించాలి. ఈ క్రమాన్ని తప్పనిసరిగా పాటించాలి.

**ప్రశ్న21. ఈ-ఎఫ్‌పీబీ (E-FPB) అంటే ఏమిటి.?**

**జవాబు:** ఈ-ఎఫ్‌పీబీ అంటే ఎలక్ట్రానిక్ ఫోకల్ పాయింట్ బ్రాంచ్. జీఎస్టీ చెల్లింపులు స్వీకరించేందుకు ఉద్దేశించిన అధీకృత బ్యాంకుల శాఖలు ఇవి.  ప్రతి అధీకృత బ్యాంకు అఖిల భారత లావాదేవీలకు ఒకేఒక శాఖను ఈ-ఎఫ్‌పీబీగా నామినేట్ చేస్తుంది. అన్ని ప్రభుత్వాలకు ఈ-ఎఫ్‌పీబీలు ఒక్కో హెడ్ కింద విడివిడిగా ఖాతాలు తెరుస్తాయి. ఈ విధంగా మొత్తం 38 ఖాతాలు

(సీజీఎస్టీ, ఐజీస్టీకి ఒక్కొక్కటి, ప్రతిరాష్ట్రం మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒక్కొక్క ఎస్‌జీఎస్టీ చొప్పున) తెరవాల్సి ఉంటుంది. జీఎస్టీ కింద ఈ-ఎఫ్‌పీబీ

(E-FPB) అందుకునే మొత్తాలు సదరు ఈ-ఎఫ్‌పీబీలో గల సంబంధిత ఖాతాల్లో జమ అవుతాయి.

నెఫ్ట్ / ఆర్‌టీజీఎస్ (RTGS) లావాదేవీలకు ఆర్‌బీఐ ఈ-ఎఫ్‌పీబీగా పనిచేస్తుంది.

**ప్రశ్న 22. టీడీఎస్ (TDS) అంటే ఏమిటి.?**

**జవాబు:** టీడీఎస్ అంటే ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ అని అర్థం. సెక్షన్ 37 ప్రకారం ప్రభుత్వం, ప్రభుత్వ అండర్‌టేకింగ్స్ సరఫరాదారులకు రూ.10 లక్షలు లేదా అంతకంచే ఎక్కువ కాంట్రాక్టు చెల్లింపులు జరిపేటప్పుడు ఈ విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది. అలాంటి చెల్లింపులు జరిపేటప్పుడు సంబంధిత ప్రబుత్వం/ ప్రాధికార సంస్థ మొత్తం చెల్లింపులో 1% తగ్గించుకొని సదరు మొత్తాన్ని జీఎస్‌టీ ఖాతాలో జమచేయాలి.

**ప్రశ్న 23. ఈ టీడీఎస్‌ను సరఫరాదారు రిటర్న్ లో ఎలా చూపించాలి.?**

**జవాబు:** టీడీఎస్ కింద చూపే మొత్తం సంబంధింత సరఫరాదారు ఎలక్ట్రానిక్ క్యాష్ లెడ్జర్‌లో ప్రతిఫలిస్తుంది. పన్ను, వడ్డీ, రుసుము లేదా మరే ఇతర లయబిలిటీ చెల్లించేందుకు దీన్ని అతడు ఉపయోగించుకోవచ్చు.

**ప్రశ్న 24. టీడీఎస్ తగ్గించుకునే విభాగం సదరు టీడీఎస్ మొత్తాన్ని ఎక్కడ చూపిస్తుంది.?**

**జవాబు:** టీడీఎస్ రాబట్టుకునే విభాగం సదరు మొత్తాన్ని ఈ దిగువ పద్ధతుల్లో చూపిస్తుంది..

1. అలా టీడీఎస్ రాబట్టుకునేవారు నమూనా జీఎస్‌టీ చట్టం 3వ షెడ్యూల్ మరియు సెక్షన్ 19లో చూపిన రీతిలో తప్పనిసరిగా రిజిష్టర్ చేసుకోవాల్సి ఉంటుంది.

2. అలా ఒకనెలలో రాబట్టుకొన్న మొత్తాన్ని తదుపరి నెల 10వ తారీఖుకల్లా  జమచేసి సదరు విషయాన్ని జీఎస్‌టీఆర్7లో రిపోర్టు చేయాలి.

3. టీడీఎస్ గా జమచేసిన మొత్తం సరఫరాదారు ఎలక్ట్రానిక్ క్యాష్ లెడ్జర్‌లో కనిపిస్తుంది.

4. టీడీఎస్ రాబట్టుకున్న విభాగం ఎవరి నుంచి రాబట్టుకున్నారో ఆ వ్యక్తికి 5 రోజులలోపల సర్టిఫికెట్ జారీ చేయాలి. అలా జరుగని పక్షంలో రోజుకు రూ.100 చొప్పున గరిష్ఠంగా రూ.5000 డిడక్టర్ చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న25. ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (TCS) అంటే ఏమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 43సీ కింద ఈ-కామర్స్ ఆపరేటర్‌కు మాత్రమే ఇది వర్తిస్తుంది. ప్రతి ఈ-కామర్స్ ఆపరేటర్ తాను సరఫరాదారుకు చెల్లించాల్సిన మొత్తంలో కొంత శాతాన్ని (తదుపరి జీఎస్‌టీ మండలి దీనిని ఖరారు చేస్తుంది) ఆపేసుకోవాలి. అలా ఆపిన మొత్తాన్ని సదరు ఈ-కామర్స్ ఆపరేటర్ తదుపరి నెల 10వ తారీఖుకల్లా సంబంధిత జీఎస్‌టీ ఖాతాలో జమచేయాలి.  ఈ టీసీఎస్ మొత్తం సరఫరాదారు ఎలెక్ట్రానిక్ క్యాష్ లెడ్జర్‌లో ప్రతిఫలిస్తుంది.

**ప్రశ్న26. జీఎస్‌టీ చెల్లింపుల నిమిత్తం  జీఎస్‌టీఎస్ పోర్టల్‌లో క్రెడిట్ కార్డు ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా అవసరమా.?**

**జవాబు:** అవును. పన్ను చెల్లింపు జరుపదల్చుకొన్న క్రెడిట్ కార్డును చెల్లింపుదారు కామన్ పోర్టల్ నిర్వహించే జీఎస్‌టీఎన్‌లో రిజిష్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. క్రెడిట్ కార్డు సర్వీస్ ప్రొవైడర్ నుంచి ధృవీకరణ పొందేనిమిత్తం జీఎస్‌టీఎన్ ఏదైనా వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు జీఎస్‌టీఎన్ ప్రయత్నించవచ్చు.

వ్యాపార సౌలభ్యం నిమిత్తం ఎలాంటి ద్రవ్య పరిమితి లేకుండా క్రెడిట్ కార్డుల ఉపయోగాన్ని అనుమతించవచ్చు.

# ఎలక్ట్రానిక్ కామర్స్

## 8. ఎలక్ట్రానిక్ కామర్స్

**ప్రశ్న 1 ఈ-కామర్స్ అంటే ఏమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 43బీ(డీ) నిర్వచనం ప్రకారం ఎలక్ట్రానిక్ కామర్స్ అంటే ఎలక్ట్రానిక్ నెట్‌వర్క్ ద్వారా, అంటే ప్రాథమికంగా ఇంటర్నెట్ ద్వారా, ఈ-మెయిల్, ఇన్‌స్టెంట్ మెసేజింగ్, షాపింగ్ కార్ట్స్, వెబ్ సేవలు, యూనివర్సల్ డిస్క్రిప్షన్ డిస్కవరీ ఇంటిగ్రేషన్ (యూడీడీఐ), ఫైల్ ట్రాన్స్‌ఫర్ ప్రొటోకాల్ (ఎఫ్‌టీపీ), ఎలక్ట్రానిక్ డాటా ఇంటర్‌చేంజ్ (ఈడీఐ) తదితరాల ద్వారా, సరుకులు మరియు / లేక సేవలు సరఫరా చేయడం, లేక అందుకోవడం. ఇందుకు సంబంధించిన చెల్లింపు ఆన్‌లైన్‌లో జరుగవచ్చు లేక జరుగకపోవచ్చు. అంతిమంగా సరుకులు మరియు / లేదా సేవలు ఆపరేటర్ ద్వారా డెలివరీ జరుగవచ్చు లేక జరుగకపోవచ్చు.

**ప్రశ్న 2. ఈ-కామర్స్ ఆపరేటర్ అంటే ఎవరు.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 43బీ(ఈ) నిర్వచనం ప్రకారం సరుకులు మరియు / లేక సేవల సరఫరాకు వీలు కల్పించే ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫారానికి ప్రత్యక్షంగా లేక పరోక్షంగా యజమాని అయివుండి, నడిపే లేక నిర్వహించే వ్యక్తిని ఈ-కామర్స్ ఆపరేటర్ అంటారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫారం ద్వారా సదరు సరుకులు మరియు / లేక సేవలకు అవసరమైన లేదా సంబంధం కలిగి ఉండే మరే ఇతర సేవలు సమకూర్చే సమాచారాన్ని అందజేసే వ్యక్తి కూడా ఇదే నిర్వచనం కిందకు వస్తాడు. సొంతంగా సరుకులు / సేవలను సరఫరా చేసే వ్యక్తి ఆపరేటర్‌గా పరిగణింపబడడు. ఉదాహరణకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఈ-కామర్స్ ఆపరేటర్లుగా పరిగణింపబడుతాయి. ఎందుకంటే అవి

వాస్తవిక సరఫరాదారులకు తమ ప్లటాఫారం ద్వారా సరుకుల సరఫరాకు వీలు కల్పిస్తున్నాయి. (వీటినే మార్కెట్ ప్లేస్ మోడల్ లేదా ఫుల్‌ఫిల్‌మెంట్ మోడల్ అంటుంటారు). అయితే టైటాన్ సంస్థ తన సొంత వెబ్‌సైట్ ద్వారా వాచీలు, నగలు సరఫరా చేస్తే ఆ సంస్థను ఈ-కామర్స్ ఆపరేటర్‌గా పరిగణించరు. అదేవిధంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలు తము సొంతంగా తయారు చేసే సరుకులు సరఫరా చేస్తే వాటికి సంబంధించినంతవరకు వాటిని ఈ-కామర్స్ ఆపరేటర్లుగా పరిగణించరు. (వీటినే ఇన్వెంటరీ మోడల్ అంటుంటారు).

**? ప్రశ్న3 ఈ-కామర్స్ ఆపరేటర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరిగా అవసరమా.?**

**జవాబు:** అవును. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 19 మరియు షెడ్యూల్-3 ప్రకారం ఈ-కామర్స్ ఆపరేటర్లకు ప్రవేశ పరిమితి లేదు మరియు వారు సరఫరా చేసే విలువతో ప్రమేయం లేకుండా రిజిస్టర్ చేయించుకోవడం తప్పనిసరి.

**ప్రశ్న4. ఈ కామర్స్ ఆపరేటర్ ద్వారా సరుకులు సేవలు సరఫరా చేసే వ్యక్తి ప్రవేశ పరిమితి మినహాయింపునకు అర్హత కలిగి ఉంటారా. ?**

**జవాబు:** లేదు. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 19 మరియు షెడ్యూల్-3 ప్రకారం అలాంటి సరఫరాదార్లకు ప్రవేశ పరిమితి లేదు మరియు వారు సరఫరా చేసే విలువతో ప్రమేయం లేకుండా రిజిస్టర్ చేయించుకోవడం తప్పనిసరి.

**ప్రశ్న5. అగ్రెగేటర్ అంటే ఎవరు.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 43బీ(ఏ) నిర్వచనం ప్రకారం ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫారం కలిగి ఉండి, నిర్వహిస్తూ, అప్లికేషన్ మరియు కమ్యూనికేషన్ పరికరాల ద్వారా తన సొంత బ్రాండ్‌నేమ్ లేక ట్రేడ్‌నేమ్ కింద, కస్టమర్ అవసరం మేరకు ప్రత్యేక సేవలు సమకూర్చే వ్యక్తులతో అనుసంధానం చేసే వ్యక్తిని

అగ్రిగేటర్‌గా పిలుస్తారు. ఉదాహరణకు ఓలా క్యాబ్స్ అగ్రిగేటర్‌గా పరిగణించబడుతుంది.

**ప్రశ్న 6. జీఎస్‌టీ కింద అగ్రిగేటర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరిగా అవసరమా. ?**

**జవాబు:** అవును. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 19 మరియు షెడ్యూల్-3 ప్రకారం అగ్రిగేటర్లకు ప్రవేశ పరిమితి లేదు మరియు వారు సరఫరా చేసే విలువతో ప్రమేయం లేకుండా రిజిస్టర్ చేయించుకోవడం తప్పనిసరి.

**ప్రశ్న 7. ట్యాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్ (టీసీఎస్) అంటే ఏమిటి. ?**

**జవాబు:**నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 43సీ(1) ప్రకారం ఈ-కామర్స్ ఆపరేటర్ తన ద్వారా జరిగిన సరుకులు మరియు / లేదా సేవల సరఫరా నిమిత్తం అసలు సరఫరాదారుకు చెల్లించే, చెల్లించాల్సిన మొత్తంలో నుంచి కొంత రాబట్టుకోవాల్సి ఉంటుంది. అలా డిడక్ట్ చేసిన సేకరించిన మొత్తాన్ని ట్యాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్ (టీసీఎస్) అంటారు.

**ప్రశ్న 8. ఏయే సమయాల్లో లేదా ఏయే గడువుల ప్రకారం ఈ-కామర్స్ ఆపరేటర్ సదరు డిడక్షన్స్ చేయాల్సి ఉంటుంది.?**

**జవాబు:** అలాంటి డిడక్షన్స్ లేదా పన్ను వసూలు చేయడానికి ఈ దిగువన తెలిపిన దానిలో ఏది ముందు అయితే అది గడువుగా ఉంటుంది..

(i) వాస్తవిక సరుకులు మరియు / లేక సేవల సరపరాదారు ఖాతాకు సొమ్ము జమ అయినప్పుడు,

(ii) సరఫరాదారుకు నగదు రూపంలో లేదా మరే ఇతర రూపంలో చెల్లింపు జరిగిన సమయం.

**ప్రశ్న9. ప్రభుత్వ ఖాతాకు ఈ-కామర్స్ ఆపరేటర్ సదరు టీసీఎస్ మొత్తాన్ని ఎప్పటిలోగా జమచేయాలి. ఇందుకు సంబంధించి ఆపరేటర్ ఏదైనా రిటర్న్ ఫైల్ చేయాల్సి ఉంటుందా. ?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 43సీ(3) ప్రకారం సదరు మొత్తం వసూలు చేసిన నెల పూర్తయిన తర్వాత 10 రోజులలో సంబంధిత ప్రభుత్వ ఖాతాలో జమచేయాల్సి ఉంటుంది. అలాగే నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 43సీ(4) ప్రకారం ఆపరేటర్ తన పోర్టల్ ద్వారా జరిపిన బయటి సరఫరాలపై వసూలు చేసిన మొత్తం అన్ని మొత్తాలకు సంబంధించిన స్టేట్‌మెంట్‌ను ఎలక్ట్రానిక్ రూపంలో సదరు స్టేట్‌మెంట్ క్యాలెండర్ నెల పూర్తయిన తర్వాత పదిరోజుల లోపల ఫైల్ చేయాల్సి ఉంటింది. వాస్తవిక సరఫరాదారు(ల) పేర్లు, వారు చేసిన సరఫరాల వివరాలు మరియు వారి నుంచి వసూలు చేసిన సొమ్ము వివరాలు అందులో చేర్చాలి. ఇందుకు సంబంధించిన ఫాం మరియు దానిని నింపాల్సిన తీరుతెన్నులు జీఎస్టీ నిబంధనల్లో వివరించడమైంది.

**ప్రశ్న10. వాస్తవ సరఫరాదారులు టీసీఎస్ మొత్తాన్ని తమ ఖాతాల్లో ఎలా చూపగలరు. ?**

**జవాబు:** ఆపరేటర్ ప్రభుత్వ ఖాతాలో జమ చేసిన సదరు టీసీఎస్ మొత్తం, ఆపరేటర్ ఫైల్ చేసిన స్టేట్‌మెంట్ ఆధారంగా, రిజిస్టర్ చేసుకొన్న వాస్తవ సరఫరాదారు (ఎవరి పేరు మీద వసూలు చేశారో వారు) క్యాష్ లెడ్జర్‌లో ప్రతిఫలిస్తుంది. వాస్తవిక సరఫరాదారు తన సరఫరాలకు సంబంధించి పన్ను లయబిలిటీని నెరవేర్చే సమయంలో దీనిని ఉపయోగించుకోవచ్చు.

**ప్రశ్న11. ఈ-కామర్స్ ఆపరేటర్ ప్రభుత్వానికి అదనంగా ఏదైనా సమాచారం సమకూర్చాల్సి ఉంటుందా.? జవాబు:** అవును. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్

43సీ(10) ప్రకారం జాయింట్ కమిషనర్ స్థాయికి తక్కువ కాని అధికారి ఈ దిగువ తెలిపిన అంశాలపై వివరాలు సమర్పించాల్సిందిగా కోరవచ్చు..

(i) ఏదైనా గడువులో ఆపరేటర్ ద్వారా జరిగిన సరుకులు/ సేవల సరఫరాలు,

(ii) ఆపరేటర్ ద్వారా సరఫరాలు జరిపే సరఫరాదారు గోడౌన్ లోని లేదా ఆపరేటర్‌కు చెందిన మరియు వాస్తవ సరఫరాదారు అదనపు వ్యాపార ప్రదేశంగా రిజిష్టర్ చేసుకొన్న వేర్‌హౌస్‌లోని సరుకుల స్టాక్.

సమాచారం కావాల్సిందిగా నోటీసు అందజేసిన 5 రోజుల లోపల ఆపరేటర్ పై సమాచారాన్ని అందజేయాలి. అలా చేయడంలో విఫలమైతే రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చు.

**ప్రశ్న 12. ఈ-కామర్స్ ఆపరేటర్ ఏదైనా స్టేట్‌మెంట్ ఫైల్ చేయాల్సి ఉంటుందా. స్టేట్ మెంట్‌లో సమర్పించాల్సిన వివరాలు ఏమిటి.?**

**జవాబు:** అవును. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 43సీ(4) ప్రకారం టీసీఎస్ వసూళ్ల పై ప్రతి ఆపరేటర్ తన ద్వారా జరిగిన సరుకులు మరియి లేదా /సేవలపై రాబట్టుకున్న టీసీఎస్ వివరాలతో వసూలు చేసిన నెల పూర్తయిన తర్వాత 10 రోజులలో స్టేట్‌మెంట్ సమర్పించాల్సి ఉంటుంది. ఆ స్టేట్‌మెంట్లో మొత్తం నెలరోజుల్లో జరిగిన అన్నిరకాల సరుకులు మరియి లేదా / సేవల వివరాలు, సరఫరాదారువారీగా రాబట్టుకున్న టీసీఎస్ వివరాలు అందులో తెలియజేయాల్సి ఉంటుంది.

**? ప్రశ్న 13. ఈ-కామర్స్ నిబంధనల్లో మ్యాచింగ్ అనేది ఏమిటి. అది ఎలా పనిచేస్తుంది.?**

**జవాబు:**సెక్షన్ 43సీ(6) ప్రకారం ఒక క్యాలెండర్ నెలలో జరిగిన సరఫరాల వివరాలు మరియు వసూలు చేసిన మొత్తంపై ఆపరేటర్ సమర్పించిన స్టేట్‌మెంట్‌ను సంబంధింత సరఫరాదారు అదే క్యాలెండర్ నెలలో లేదా అంతకు ముందరి క్యాలెండర్ నెలకు సంబంధించి సెక్షన్ 27 కింద సమర్పించిన చెల్లుబాటయ్యే రిటర్న్ లో తెలిపినట్టి బయటికి జరిపిన సరఫరాల వివరాలతో సరిపోల్చు చూడడం జరుగుతుంది. ఒకవేళ ఆపరేటర్ స్టేట్‌మెంట్ తెలిపినటువంటి పన్ను వసూలు చేసిన బయటి సరఫరాల వివరాలు, సంబంధిత కాలానికి సరఫరాదారు తెలిపిన వివరాలతో సరిపోలకపోతే ఆ సంగతి ఇద్దరికీ తెలియజేయబడుతుంది.

**ప్రశ్న 14. ఆ వివరాలు సరిపోలకపోతే ఏం జరుగుతుంది.?**

**జవాబు:**సెక్షన్ 43సీ(8) ప్రకారం సరఫరా విలువ చెల్లింపులకు సంబంధించిన తేడాలపై సమాచారం సమకూర్చిన తర్వాత సరఫరాదారు తన వ్యాలిడ్ రిటర్న్ లో సవరింపు జరుపకపోతే తేడాలు చోటు చేసుకొన్నట్టు తెలియజేసిన క్యాలెండర్ నెల తదుపరి నెలలో సరఫరాదారు ఔట్‌పుట్ లయబిలిటీకి దానిని కలుపడం జరుగుతుంది. సంబంధిత సరఫరాదారు సరఫరాలకు సంబంధించి ఔట్‌పుట్ లయబిలిటీలో ఆ విధంగా చేర్చబడిన మొత్తాన్ని అతడు సెక్షన్ 36 సబ్-సెక్షన్ (1) కంద తెలుపబడిన రేట్ల ప్రకారం కలుపబడిన తేదీ నుంచి చెల్లింపు జరిపే తేదీవరకు లెక్కించి వడ్డీని జోడించి జమచేయాల్సి ఉంటుంది.

# జాబ్ వర్క్

## 9. జాబ్ వర్క్

**ప్రశ్న 1 జాబ్‌వర్క్ అంటే ఏమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 2(62) ప్రకారం రిజిస్టర్ చేసుకొన్న పన్ను చెల్లింపుదారుకు చెందిన సరుకులకు సంబంధించిన ట్రీట్‌మెంట్ లేదా ప్రాసెస్ చేసిపెట్టే పనిని జాబ్ వర్క్ అని పిలువడం జరుగుతుంది. ఆ ప్రకారమే జాబ్ వర్కర్ అనే వ్యక్తీకరణను చూడాల్సి ఉంటుంది.

నోటిఫికేషన్ నం.214/86 – సీఈ డేటెడ్ 23 మార్చి, 1986 కింద ఇచ్చిన నిర్వచనం కన్నా, సవరించిన మేరకు, జాబ్ వర్క నిర్వచనం పరిధి విస్తరించి తయారీతో సమానమైన కార్యకలాపంగా జాబ్‌వర్క్‌ను నిర్ధారించడమైంది. జీఎస్‌టీ వ్యవస్థ కింద దీనికి సంబంధించి ఇచ్చిన పన్ను విధానంలోనే మారిన నిర్వచనం ప్రతిఫలిస్తున్నది.

**ప్రశ్న2. పన్ను చెల్లింపుదారు జాబ్‌వర్కర్‌కు పంపిన సరుకులు సరఫరాగా భావించబడతాయా. జీఎస్‌టీ కింద పన్ను ఉంటుందా. ఎందుకు.?**

**జవాబు:** లేదు. దీనిని సరఫరాగా పరిగణించరు. నమూనా జీఎస్‌టీ చట్టం 1వ షెడ్యూల్ లోని 5 వరకు నిబంధనల ప్రకారం రిజిష్టరైన పన్ను చెల్లింపుదారు (ప్రిన్సిపల్) జాబ్‌వర్కర్‌కు పంపే సరుకులను సెక్షన్ 43(ఏ) కింద జరిపే సరఫరాల కింద పరిగణించడం జరుగదు. దానిని బట్టి రిజిష్టరైన పన్ను చెల్లింపుదారు జాబ్‌వర్కర్‌కు పంపే సరుకులపై ఎలాంటి జీఎస్‌టీ విధించబడదని చెప్పవచ్చు.

**ప్రశ్న3 రిజిష్టరైన పన్ను చెల్లింపుదారు జాబ్‌వర్కర్‌కు ఎలాంటి పన్ను లు చెల్లించకుండానే సరుకులను పంపవచ్చా.?**

**జవాబు:** అవును. రిజిష్టరైన పన్ను చెల్లింపుదారు (ప్రిన్సిపల్) ఎలాంటి పన్నులు చెల్లించకుండానే  జాబ్‌వర్కర్‌కు జాబ్‌వర్క్ నిమిత్తం పన్ను చెల్లించాల్సిన సరుకులను ఎలాంటి పన్నులు చెల్లించకుండానే పంపవచ్చని సూచిస్తున్నది.అదేవిధంగా ఒక జాబ్‌వర్కర్ నుంచి మరొక జాబ్‌వర్కర్‌కు అలా అలా  కొన్ని షరతులకు లోబడి పంపించవచ్చు. పన్ను కిందకు రాని సరుకుల లేదా మినహాయింపు పొందిన సరుకులను జాబ్‌వర్క్ కు పంపించాల్సి వస్తే అవి సెక్షన్ 43ఏ నిబంధనల పరిధిలోకి రావని గుర్తుంచుకోవాలి.

**ప్రశ్న4. జాబ్‌వర్కర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి  ఉంటుందా. ?**

**జవాబు:** అవును. జాబ్‌వర్కర్ సేవల సరఫరాదారు కిందకు వస్తాడు కనుక సదరు జాబ్‌వర్కర్ టర్నోవరు నిర్దేశిత ప్రవేశ పరిధి దాటితే తప్పనిసరిగా రిజిష్టర్ చేసుకోవాల్సి ఉంటుంది.

**ప్రశ్న5. జాబ్‌వర్కర్ ప్రాంగణానికి ప్రిన్సిపల్ చెల్లింపుదారు నేరుగా సరఫరా చేసే సరుకులు జాబ్‌వర్కర్ టర్నోవరులో చేర్చాల్సి ఉంటుందా.?**

సమాధనం) లేదు. వాటిని ప్రిన్సిపల్‌కు చెందిన టర్నోవరులోనే కలపాలి.

**ప్రశ్న6. జాబ్‌వర్కర్ ప్రాంగణం నుంచి తన సొంత ప్రాంగణానికి తీసుకురాకుండా ప్రిన్సిపల్ వాటిని నేరుగా బయటికి సరఫరా చేయవచ్చా.?**

**జవాబు:** అవును. అయితే ఆ జాబ్‌వర్కర్ ప్రాంగణాన్ని ప్రిన్సిపల్ తన అదనపు వ్యాపార ప్రాంగణంగా ప్రకటించాలి లేదా జాబ్‌వర్కర్ రిజిస్టర్డ్ వ్యక్తి అయివుండాలి లేదా సరుకులు నోటిఫై అయినవై ఉండాలి.

**ప్రశ్న7. ఏ పరిస్థితుల్లో ప్రిన్సిపల్ సరుకులను జాబ్‌వర్కర్ ప్రాంగణం నుంచి నేరుగా సరఫరా చేయవచ్చు.?**

**జవాబు:** జాబ్‌వర్కర్ ప్రాంగణాన్ని తన అదనపు వ్యాపార ప్రాంగణంగా ప్రకటించకుండా కేవలం రెండు సందర్భాల్లో మాత్రమే ప్రిన్సిపల్ వాటిని నేరుగా బయటికి సరఫరా చేయవచ్చు. అవి ఏవంటే జాబ్‌వర్కర్ రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు అయిఉండాలి లేదా ప్రిన్సిపల్ సరఫరా చేసే సరుకులు నోటిఫైడ్ పరిధిలోనివి అయి ఉండాలి.

**ప్రశ్న 8. జాబ్‌వర్కర్‌కు పంపించే ఇన్‌పుట్స్/క్యాపిటల్ గూడ్స్ విషయంలో ఐటీసీ పొందేందుకు గల నిబంధనలు ఏవి.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టంలోని 16ఏ సెక్షన్‌లో జాబ్‌వర్క్ కోసం పంపే ఇన్‌పుట్స్/క్యాపిటల్ గూడ్స్ విషయంలో ఐటీసీ పొందేందుకు గల అవకాశాలు స్పష్టంగా వివరించబడినాయి. ఇన్‌పుట్స్/క్యాపిటల్ గూడ్స్ విషయంలో ట్యాక్స్ క్రెడిట్ ఈ దిగువ పద్ధతిలో పొందవచ్చని అవి సూచిస్తున్నాయి..

జాబ్‌వర్కర్‌కు జాబ్‌వర్క్ నిమిత్తం పంపిన ఇన్‌పుట్స్ సదరు జాబ్‌వర్క్ పూర్తి చేసుకొని పంపిన తేదీకి 180 రోజుల లోపల వెనుకకు వచ్చే పక్షంలో ప్రిన్సిపల్ ఇన్‌పుట్ క్రెడిట్స్ పొందేందుకు అర్హత పొందుతారు. ఒకవేళ ఇన్‌పుట్స్ నేరుగా జాబ్‌వర్కర్‌కు పంపినట్టయితే అవి అతనికి చేరిన తేదీని లెక్కలోకి తీసుకోవాలి. నిర్ణీత కాలవ్యవధిలో సరుకులు వెనుకకు రాకపోతే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో సమానమైన మొత్తాన్ని వడ్డీతోపాటు చెల్లించాల్సి ఉంటుంది. ఇన్‌పుట్స్ వాస్తవికంగా వెనుకకు వచ్చినప్పుడు క్రెడిట్‌ను తిరిగి క్లెయిమ్ చేసుకోవచ్చు.

**ప్రశ్న 9. జాబ్‌వర్క్ నిబంధనలు అన్ని తరగతుల సరుకులకు వర్తిస్తాయా. ?**

**జవాబు:** లేదు. రిజిష్టర్డ్ పన్ను చెల్లింపుదారు పన్ను పరిధిలోకి వచ్చే సరుకులను జాబ్‌వర్క్‌కు పంపినప్పుడు మాత్రమే ఇవి వర్తిస్తాయి. వేరే మాటల్లో చెప్పాలంటే

మినహాయింపు పొందిన లేదా పన్ను పరిధిలోకి రాని లేదా పంపేవారు రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు కానప్పుడు ఈ నిబంధనలు వర్తించవు.

# ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్

## 10. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్

**ప్రశ్న 1. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అంటే ఏమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం లోని సెక్షన్ 2(57)లో మరియు ఐజీఎస్‌టీ చట్టం సెక్షన్ 2(1)(డీ)లో 'ఇన్‌పుట్ ట్యాక్స్' నిర్వచించబడినది. పన్ను చెల్లింపుదారుకు సంబంధించి ఇన్‌పుట్ ట్యాక్స్ అంటే సీజీఎస్‌టి చట్టం విషయంలో అయితే {ఐజీఎస్‌టీ, సీజీఎస్‌టీ}, ఎస్‌జీఎస్ విషయంలో అయితే { ఐజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ } కింద వ్యాపార ఉపయోగం లేదా విస్తరణ నిమిత్తం అతనికి జరిగే సరుకులు మరియు / లేదా సేవల సరఫరాపై విధించే పన్ను మరియు ఇందులో సెక్షన్ 7 సబ్-సెక్షన్ (3) కింద విధించే పన్ను కూడా ఇందులో ఉంటుంది.

అదే ఐజీఎస్‌టీ చట్టం ప్రకారమైతే సరుకులు మరియు / లేదా సేవల సరఫరాపై విధించే ఐజీఎస్‌టీ, సీజీఎస్‌టీ లేదా ఎస్‌జీఎస్‌టీ అన్నమాట.

**ప్రశ్న 2. ఐజీఎస్‌టీ, సీజీఎస్‌టీ లేదా ఎస్‌జీఎస్‌టీ చట్టాల కింద ఇన్‌పుట్ ట్యాక్స్‌కు వేరువేరు నిర్వచనాలు ఇవ్వడం వల్ల కలిగే ఫలితాలేమిటి. ?**

**జవాబు:** సీజీఎస్‌టి చట్టం విషయంలో అయితే ఐజీఎస్‌టీ, సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ విషయంలో అయితే ఐజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ, అదే ఐజీఎస్‌టీ చట్టం ప్రకారమైతే ఐజీఎస్‌టీ, సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ అని అర్థం.

మూడింటి క్రెడిట్‌ను ఐజీఎస్‌టీ లయబిలిటీని చెల్లించేందుకు ఉపయోగించుకోవచ్చు. అలాగే ఐజీఎస్‌టీ, సీజీఎస్‌టీ క్రెడిట్‌ను సీజీఎస్‌టీ చట్టానికి, ఐజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ క్రెడిట్‌ను ఎస్‌జీఎస్‌టీ చట్టానికి ఉపయోగించవచ్చు. ఇంకా సీజీఎస్‌టీ క్రెడిట్‌ను ఎస్‌జీఎస్‌టీ క్రెడట్‌ను ఒకదానిని మరొకదానికి వినియోగించరాదు.

**ప్రశ్న3 రివర్స్ చార్జ్ పై చెల్లించిన జీఎస్టీని ఇన్‌పుట్ ట్యాక్స్‌గా పరిగణిస్తారా.?**

**జవాబు:** అవును. ఇన్‌పుట్ ట్యాక్స్ నిర్వచనంలో సెక్షన్ 7 సబ్-సెక్షన్ (3) కింద చెల్లించాల్సిన పన్ను (రివర్స్ చార్జ్) కూడా చేరి ఉంటుంది. వ్యాపారంలో భాగంగా లేదా వ్యాపార విస్తరణకు ఉపయోగించిన లేదా ఉపయోగించదల్చుకొన్న సరుకులు మరియు / లేదా సేవలపై క్రెడిట్ పొందవచ్చు.

**ప్రశ్న4. ఇన్‌పుట్ ట్యాక్స్‌లో ఇన్‌పుట్ సరుకుల, ఇన్‌పుట్ సేవలు, మరియు / లేదా కేపిటల్ గూడ్స్‌పై చెల్లించిన పన్ను(ఐజీఎస్టీ, సీజీఎస్టీ లేదా ఎస్‌జీఎస్టీ) కలిసి ఉంటుందా.?**

**జవాబు:** అవును. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 2(54), 2(55) మరియు 2(20) వరుసగా దీని కిందకు వస్తాయి. కేపిటల్ గూడ్స్‌పై చెల్లించిన పన్నును ఒకే ఇన్‌స్టాల్‌మెంట్ కింద ఉపయోగించుకోవచ్చు.

**ప్రశ్న5 రిజిస్ట్రేషన్‌కు లయబిలిటీ పొందిన 30 రోజుల లోపల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకొని అనుమితి పొందిన వ్యక్తికి ఐటీసీ అర్హత ఏమేరకు ఉంటుంది. (సెక్షన్ 16(2)).?**

**జవాబు:** ఈ చట్టం కింద పన్ను చెల్లింపునకు లయబిలిటీ పొందిన తేదీకి ముందురోజు వరకు గల ఇన్‌పుట్ నిల్వలు, మరియు సగం పూర్తయిన సరుకుల నిల్వలు మరియు పూర్తిగా తయారైన సరుకుల నిల్వలపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందేందుకు అర్హత కలిగి ఉంటాడు. అయితే రిజిస్టేషన్ లయబిలిటీ ఏర్పడిన 30 రోజుల గడవు లోపల రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే రిజిస్ట్రేషన్‌కు ముందరి నిల్వపై క్రెడిట్ పొందడానికి అర్హత ఉండదని గుర్తుంచుకోవాలి.

**ప్రశ్న6. ఉదాహరణకు ఒక వ్యక్తి 1 ఆగస్టు 2017న పన్ను చెల్లించాల్సిన లయబిలిటీ కలిగి ఉండి 15 ఆగస్టు 2017న రిజిస్ట్రేషన్ పొందాడనుకుందాం. సదరు వ్యక్తి**

**.........................తేదీవరకు గల స్టాక్‌పై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు అర్హత పొందుతారు.?**

**జవాబు:** 31 జులై 2017.

**ప్రశ్న7 స్వచ్ఛంద రిజిస్ట్రేషన్ పొందిన వ్యక్తి ఇన్‌పుట్ నిల్వలపై పొందే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అర్హత ఎలా ఉంటుంది.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(2ఏ) ప్రకారం స్వచ్ఛంద రిజిస్ట్రేషన్ పొందిన వ్యక్తి రిజిస్ట్రేషన్ తేదీకి ముందురోజు వరకు గల ఇన్‌పుట్ నిల్వలు, మరియు సగం పూర్తయిన సరుకుల నిల్వలు మరియు పూర్తిగా తయారైన సరుకుల నిల్వలపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందేందుకు అర్హత కలిగి ఉంటాడు.

**ప్రశ్న8 పన్ను చెల్లింపుదారు వ్యాపారం నిమిత్తం అందుకున్న సరుకులు మరియు / లేదా సేవలు పన్ను చెల్లించాల్సిన మరియు పన్ను చెల్లించాల్సిన అవసరం లేని రెండురకాల సరఫరాల నిమిత్తం వినియోగిస్తే అతనికి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లభిస్తుందా.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(6) ప్రకారం కేవలం పన్ను చెల్లించేందుకు అర్హమైన సరుకులు మరియు / లేదా సేవల సరఫరాపైనే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందవచ్చు. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(7)లో మరియు జీఎస్‌టీ ఐటీసీ రూల్స్‌లో (ఇవి ఇంకా జారీ చేయలేదు) తెలిపిన పద్ధతిలో క్రెడిట్‌కు అర్హత కలిగిన మొత్తాన్ని లెక్కించాల్సి ఉంటుంది. కేపిటల్ గూడ్స్‌పై కూడా సంబంధింత నిష్పత్తి ప్రకారం క్రెడిట్ పొందవచ్చని తెలుసుకోవడం ముఖ్యం.

**ప్రశ్న 9. పన్ను చెల్లింపుదారు వ్యాపారం నిమిత్తం అందుకున్న సరుకులు మరియు / లేదా సేవలు వ్యాపార, మరియు వ్యాపారేతర అంటే రెండురకాల సరఫరాల నిమిత్తం వినియోగిస్తే అతనికి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లభిస్తుందా.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(5) ప్రకారం కేవలం వ్యాపార అవసరాలకు వినియోగించే  సరుకులు మరియు / లేదా సేవల సరఫరాపైనే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందవచ్చు. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(7)లో మరియు జీఎస్టీ ఐటీసీ రూల్స్‌లో (ఇవి ఇంకా జారీ చేయలేదు) తెలిపిన పద్ధతిలో క్రెడిట్‌కు అర్హత కలిగిన మొత్తాన్ని లెక్కించాల్సి ఉంటుంది. కేపిటల్ గూడ్స్‌పై కూడా సంబంధిత నిష్పత్తి ప్రకారం క్రెడిట్ పొందవచ్చని తెలుసుకోవడం ముఖ్యం.

**ప్రశ్న 10. ఒక వ్యాపారంలో రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు మారిపోయిన సందర్భాల్లో ఇన్‌పుట్ ట్యాక్స్ అర్హత ఏమవుతుంది.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(8) ప్రకారం ఖాతా పుస్తకాల్లో ఉపయోగించకుండా ఉన్న ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కొత్త వ్యక్తికి బదలాయింపు జరుగుతుంది. అయితే లయబిలిటీస్ బదలాయింపుపై ప్రత్యేక షరతును పూర్తి చేస్తేనే ఇది జరుగుతుంది.

**ప్రశ్న 11. రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు సరఫరా చేసిన సరుకులు మరియు / లేదా సేవలు పూర్తిగా పన్ను నుంచి మినహాయింపు పొందితే ఏమవుతుంది.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(12) ప్రకారం, రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు సరఫరా చేసిన సరుకులు మరియు / లేదా సేవలు పూర్తిగా పన్ను నుంచి మినహాయింపు పొందితే సదరు మినహాయింపు  తేదీకి ముందురోజు వరకు గల ఇన్‌పుట్ నిల్వలు, మరియు సగం పూర్తయిన సరుకుల నిల్వలు మరియు పూర్తిగా తయారైన సరుకుల నిల్వలపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో సమానమైన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. అలాంటి సరుకులపై సదరు చెల్లింపు జరిపిన తర్వాత ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జర్‌లో మిగులుబడి ఏదైనా ఉంటే అది రద్దు

అయిపోతుంది. చెల్లించాల్సిన మొత్తాన్ని నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(13) లో ఇచ్చిన జీఏఏపీ (GAAP)ప్రకారం లెక్కకట్టాల్సి ఉంటుంది.

**ప్రశ్న 12. ఒకవేళ పన్ను చెల్లింపుదారు సెక్షన్ 7 కింద పన్ను చెల్లించాల్సి ఉండగా సెక్షన్ 8 కింద కాంపౌండింగ్ పథకం ప్రకారం చెల్లించాలని ఎంచుకుంటే ఇన్‌పుట్ ట్యాక్స్ అర్హత ఏమేరకు ఉంటుంది.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(12) ప్రకారం చెల్లింపుదారు సెక్షన్ 7 కింద పన్ను చెల్లించాల్సి ఉండగా సెక్షన్ 8 కింద కాంపౌండింగ్ పథకం ప్రకారం చెల్లించాలని ఎంచుకుంటే అలాంటి మార్పిడికి ముందు తేదీవరకు గల ఇన్‌పుట్ నిల్వలు, మరియు సగం పూర్తయిన సరుకుల నిల్వలు మరియు పూర్తిగా తయారైన సరుకుల నిల్వలపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో సమానమైన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. అలాంటి సరుకులపై సదరు చెల్లింపు జరిపిన తర్వాత ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జర్‌లో మిగులుబడి ఏదైనా ఉంటే అది రద్దు అయిపోతుంది. చెల్లించాల్సిన మొత్తాన్ని నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(13) లో ఇచ్చిన జీఏఏపీ (GAAP) ప్రకారం లెక్కకట్టాల్సి ఉంటుంది.

**ప్రశ్న 13. ఒకవేళ కాంపౌండింగ్ ప్రాతిపదికపై పన్ను చెల్లించే డీలరు ప్రవేశ పరిధి దాటిపోయి రెగ్యులర్ పన్ను చెల్లింపుదారుగా మారాల్సి వస్తే ఐటీసీని ఉపయోగించుకోవచ్చా. ఏ తేదీ నుంచి ఉపయోగించుకోవచ్చు.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(3) ప్రకారం, అతడు సెక్షన్ 7 కింద పన్ను చెల్లింపునకు లయబిలిటీ పొందిన తేదీకి ముందురోజు వరకు గల ఇన్‌పుట్ నిల్వలు, మరియు సగం పూర్తయిన సరుకుల నిల్వలు మరియు పూర్తిగా తయారైన సరుకుల నిల్వలపై అతడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందవచ్చు.

**ప్రశ్న 14. ఉదాహరణకు బీ అనే రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు 30 జులై 2017 వరకు కంపోజిషన్ రేటు ప్రకారం పన్ను చెల్లిస్తున్నాడు. అయితే 31 జులై 2017 తేదీ నుంచి రెగ్యులర్ స్కీం కింద పన్ను చెల్లించాల్సిన లయబిలిటీ పొందాడు. అప్పుడతడు ఐటీసీకి అర్హత పొందుతాడా.?**

**జవాబు:** బీ అనే ఆ వ్యక్తి 30 జులై 2017 వరకు గల ఇన్‌పుట్ నిల్వలు, మరియు సగం పూర్తయిన సరుకుల నిల్వలు మరియు పూర్తిగా తయారైన సరుకుల నిల్వలపై అతడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు అర్హత పొందుతాడు.

**ప్రశ్న 15. ఏ అనే వ్యక్తి 5 జూన్ 2017న స్వచ్ఛంద రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకొని 22 జూన్ 2017న రిజిస్ట్రేషన్‌కు అనుమతి పొందుతాడు. తనవద్ద నిల్వ గల ఇన్‌పుట్ స్టాక్స్‌పై అతడు ఏ తేదీవరకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందగలడు.?**

**జవాబు:** ఏ అనే ఆ వ్యక్తి 21 జూన్ 2017 వరకు గల ఇన్‌పుట్ నిల్వలు, మరియు సగం పూర్తయిన సరుకుల నిల్వలు మరియు పూర్తిగా తయారైన సరుకుల నిల్వలపై అతడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు అర్హత పొందుతాడు.

**ప్రశ్న 16. సెక్షన్ 16 సబ్-సెక్షన్ (2)(2ఏ) లేదా సబ్-సెక్షన్ (3) కింద జరిపే సరుకులు మరియు / లేదా సేవల విషయంలో ఎప్పుడు అర్హత కలిగి ఉండడు.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(4) ప్రకారం, సదరు సరఫరాకు సంబంధించిన ఇన్వాయిస్ జారీఅయి సంవత్సరం పూర్తయిన తర్వాత పన్ను చెల్లింపుదారు ఐటీసీకి అర్హత కలిగి ఉండడు.

**ప్రశ్న 17. జాబ్‌వర్క్ నిమిత్తం జాబ్ వర్కర్‌కు పంపిన ఇన్‌పుట్స్‌పై ప్రిన్సిపల్ ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందడానికి అర్హత కలిగి ఉంటాడా.?**

**జవాబు:** అవును. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16ఏ(2) నిబంధనల ప్రకారం జాబ్‌వర్క్ నిమిత్తం జాబ్ వర్కర్‌కు పంపిన ఇన్‌పుట్స్‌పై ప్రిన్సిపల్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందడానికి అర్హత కలిగి ఉంటాడు.

**ప్రశ్న18. జాబ్‌వర్క్ నిమిత్తం జాబ్ వర్కర్‌కు పంపిన ఇన్‌పుట్స్ ఎన్నిరోజులలోగా వెనుకకు రావాల్సి ఉంటుంది.?**

**జవాబు:** 180 రోజులు.

**ప్ర.19. జాబ్‌వర్క్ నిమిత్తం జాబ్ వర్కర్‌కు పంపిన ఇన్‌పుట్స్ 180 రోజులలోగా వెనుకకు రానిపక్షంలో ప్రిన్సిపల్ తన క్రెడిట్‌ను తిరిగి చెల్లించాల్సి ఉంటుందా.**

**జవాబు:**జాబ్‌వర్క్ నిమిత్తం జాబ్ వర్కర్‌కు పంపిన ఇన్‌పుట్స్ 180 రోజులలోగా వెనుకకు రానిపక్షంలో ప్రిన్సిపల్ తన క్రెడిట్‌ను వెనుకకు ఇచ్చేయాల్సి ఉంటుంది. అయితే ఇన్‌పుట్స్ వెనుకకు వచ్చిన తర్వాత ఆ సొమ్మును తిరిగి క్లెయిమ్ చెసుకోవచ్చు.

**ప్రశ్న20. క్రెడిట్ పొందేందుకు పన్ను విధించదగ్గ సరఫరాలను లెక్కించే సమయంలో ఈ దిగువ తెలిపినవాటిలో దేనిని చేర్చాల్సి ఉంటుంది.?**

ఏ) జీరోరేటు సరఫరాలు

బీ) మినహాయింపు సరఫరాలు

సీ) రెండూ

**జవాబు:** జీరోరేటు సరఫరాలు

**ప్రశ్న21. జాబ్‌వర్క్ నిమిత్తం జాబ్ వర్కర్‌కు పంపిన కేపిటల్ గూడ్స్ ఎన్నిరోజులలోగా వెనుకకు రావాల్సి ఉంటుంది.?**

**జవాబు:** రెండు సంవత్సరాలు.

**ప్రశ్న22. జాబ్‌వర్క్ నిమిత్తం జాబ్ వర్కర్‌కు పంపిన కేపిటల్ గూడ్స్ రెండు సంవత్సరాల లోపల వెనుకకు రాకపోతే ప్రిన్సిపల్ మీద ఏదైనా లయబిలిటీ పడుతుందా.?**

**జవాబు:** ప్రిన్సిపల్ సదరు కేపిటల్ గూడ్స్‌పై పొందిన క్రెడిట్‌తో సమానమైన మొత్తాన్ని వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. ఇన్‌పుట్స్ అందుకున్న తర్వాత క్రెడిట్‌ను తిరిగి క్లెయిమ్ చేసుకోవచ్చు.

**ప్రశ్న23. ఒక పన్ను చెల్లింపుదారు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వ్యాపారంలో ఉన్నాడనుకుందాం. అతడు తన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కోసం ఒక మోటారు వాహనాన్ని కొన్నాడు. ఆ మోటారు వాహనం కొనుగోలుకు చెల్లించిన జీఎస్‌టీకి సంబంధించి అతడు ఐటీసీ పొందవచ్చునా.?**

**జవాబు:** లేదు. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(9)(ఏ) ప్రయాణికుల రవాణా వ్యాపారం లేదా మోటారు వాహనాల శిక్షణ వ్యాపారంలో ఉన్న వ్యక్తి మాత్రమే మోటారు వాహనాలపై ఐటీసీకి అర్హులని తెలియజేస్తున్నది.

**ప్రశ్న24. రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు కేపిటల్ గూడ్స్ పై ఆదాయపన్ను చట్టం, 1961, ప్రకారం పన్ను కాంపోనెంట్‌పై తరుగుదల పొందిన సందర్భాల్లో ఐటీసీకి అర్హత కలిగి ఉంటారా.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(10) ప్రకారం సదరు పన్ను కాంపోనెంట్‌పై ఇన్‌పుట్ట్యాక్స్ క్రెడిట్ అనుమతించబడదు.

**ప్రశ్న25. ఐటీసీ పొందేందుకు అవసరమైన తప్పనిసరి షరతులు ఏమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(11) ప్రకారం ఐటీసీ పొందేందుకు ఈ దిగువ నాలుగు షరతుల తప్పనిసరిగా పూర్తి చేయాలి..

ఏ) రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు సరఫరాదారు జారీ చేసిన పన్ను చెల్లింపు పత్రం తనదగ్గర కలవిగా ఉండాలి.

బీ) పన్ను చెల్లింపుదారు సదరు సరుకులు మరియు / లేదా సేవలు అందుకొని ఉండాలి.

సీ) సదరు సరఫరాపై వేసిన పన్నును వాస్తవికంగా సర్కారుకు నగదు రూపంలోనో లేదా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వినియోగం ద్వారా చెల్లించి ఉండాలి.

డీ) పన్ను చెల్లింపుదారు ఆ వివరాలతో సెక్షన్ 27 కింద రిటర్న్ దాఖలు చేసి ఉండాలి.

**ప్రశ్న26. ఒక ఇన్వాయిస్ కింద లాట్లలో లేదా వాయిదాల్లో సరుకులు అందజేసిన పక్షంలో రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు ఐటీసీకి ఎలా అర్హత పొందుతారు**.?

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(11) నిబంధనల ప్రకారం చివరి లాట్ లేదా చివరి వాయిదా అందుకున్న అనంతరం రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు క్రెడిట్‌కు అర్హత పొందుతాడు.

**ప్రశ్న27. పన్ను చెల్లింపుదారు కాకుండా వేరే వ్యక్తికి సరుకులు డెలివరీ అయితే ఐటీసీ ఎవరికి వస్తుంది. ('బిల్ టు'- 'షిప్ టు' సందర్భాల్లో).?**

**జవాబు:** పన్ను చెల్లింపుదారు సూచనల మేరకు మూడో వ్యక్తికి సరుకులు డెలివరీ చేసిన ఇలాంటి సందర్భాల్లో నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 16(11) నిబంధనల ప్రకారం సదరు సరుకులు పన్ను చెల్లింపుదారు స్వీకరించినట్టుగా భావించబడుతుంది. ఎవరి ఆదేశాల మేరకైతే మూడో వ్యక్తికి సరుకులు డెలివరీ అయ్యాయో సదరు వ్యక్తికే ఐటీసీ లభిస్తుంది.

**ప్రశ్న28. ఐటీసీ పొందేందుకు కాలపరిమితి ఏమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(15) నిబంధనల ప్రకారం ఇన్వాయిస్ జారీ అయిన తేదీ నుంచి మరుసటి ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తర్వాత లేదా వార్షిక రిటర్న్ ఫైల్ చేసిన తేదీ తర్వాత, ఇందులో ఏదీ ముందు అయితే అది, ఐటీసీ పొందడం కుదరదు.

ఈ నియంత్రణ వెనుక గల కారణమేమంటే మరుసటి ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తర్వాత రిటర్న్‌లో మార్పులు అనుమతించబడవు. ఒకవేళ సెప్టెంబర్ నెలకు ముందే వార్షిక రిటర్న్ ఫైల్ చేసి ఉంటే ఆ తేదీ తర్వాత మార్పులు అనుమతించరు.

**ప్రశ్న 29. ఐటీసీ అనుమతింపబడని ప్రతికూల జాబితా ఏదైనా ఉందా ?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(9)లో ఐటీసీ అనుమతించని ప్రతికూల జాబితా ఇవ్వబడింది. దాని ప్రకారం ఈ దిగువ అంశాలపై ఐటీసీ అనుమతించబడదు.

ఏ) మోటారు వాహనాలు. వ్యాపారంలో భాగంగా సరఫరా చేసినవి అయితే లేదా దిగువ తెలిపిన పన్ను పరిధిలోని సేవలు సమకూర్చడం జరిగితే మాత్రం దీనికి మినహాయింపు ఉంటుంది-

i) ప్రయాణికుల రవాణా, లేదా

ii) సరుకుల రవాణా, లేదా

iii) మోటారు డ్రైవింగ్‌లో శిక్షణనివ్వడం

బీ) ఆహారం-పానీయాలు, ఔట్‌డోర్ క్యాటరింగ్, బ్యూటీ ట్రీట్‌మెంట్, ఆరోగ్య సేవలు, కాస్మెటిక్-ప్లాస్టిక్ సర్జరీ, క్లబ్బు, హెల్త్, ఫిట్నెస్ సెంటర్ సభ్యత్వం, జీవితబీమా, ఆరోగ్యబీమా, సెలవుల్లో ఉద్యోగులకిచ్చే లీవ్ ట్రావెల్ లేదా హోమ్ ట్రావెల్ కన్సెషన్ వంటి

ప్రయోజనాలకు సంబంధించిన సరుకులు మరియు / లేదా సేవలు, వాటిని కేవలం వ్యక్తిగత ఉపయోగానికి లేదా ఉద్యోగి వినియోగం నిమిత్తం ఉపయోగించినట్టయితే.

సీ) వర్క్స్ కాంట్రాక్టును పూర్తి చేసేందుకు ప్రిన్సిపల్ సేకరించే సరుకులు మరియు / లేదా సేవలు, సదరు కాంట్రాక్టు ప్లాంటు మరియు యంత్రాలు కాకుండా స్థిరాస్తి నిర్మాణానికి సంబంధించినది అయిఉంటే.

డీ) ప్రిన్సిపల్ సేకరించిన సరుకులు, మరే ఇతర వ్యక్తికి (సరుకుల రూపంలో లేదా మరే ఇతర రూపంలో) ప్రాపర్టీ బదలాయింపు జరుగని పక్షంలో మరియు అవి యంత్రాలు, ప్లాంటు కాకుండా స్థిరాస్తి నిర్మాణానికి ఉపయోగించినట్టయితే.

ఈ) సెక్షన్ 8 కింద పన్ను చెల్లించిన సరుకులు మరియు / లేదా సేవలు,

ఎఫ్) ప్రైవేటు లేదా వ్యక్తిగత అవసరాల నిమిత్త ఉపయోగించుకొన్న సరుకులు మరియు / లేదా సేవలు, వాటని ఎంతమేరకు ఉపయోగించుకొంటే ఆమేరకు.

**ప్రశ్న30. గ్రహీత సమర్పించిన ఇన్‌వార్డ్ వివరాలు సరఫరాదారు సమర్పించిన రిటర్న్‌లో తెలిపిన ఔట్‌వార్డ్ వివరాలతో సరిపోలినప్పుడు మాత్రమే ఐటీసీ ధృవీకరించబడుతుందని నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 29 తెలియజేస్తున్నది. సరిపోలనప్పుడు ఏమి జరుగుతుంది.?**

**జవాబు:** ఇన్‌వార్డ్ మరియు ఔట్‌వార్డ్ వివరాలు రెండు సరిపోలనప్పుడు సరఫరాదారు రెండు నెలల్లో సదరు తేడాను సరిచేయాల్సి ఉంటుంది. అయినా అది కొనసాగితే ఐటీసీని గ్రహీత తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న31. పన్ను చెల్లింపుదారు ఐటీసీ పొందిన కేపిటల్ గూడ్స్ సరఫరా చేసినప్పుడు పన్నుపై ఏవిధమైన ప్రభావం పడుతుంది.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(15) ప్రకారం ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందిన కేపిటల్ గూడ్స్ సరఫరా జరిగినట్టయితే పన్ను చెల్లింపుదారు సదరు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో సమానమైన మొత్తాన్ని, ఈ విషయంలో నిర్దేశించిన పర్సెంటేజీ పాయింట్స్ తగ్గించుకొని చెల్లించాల్సి ఉంటుంది లేదా ఆ కేపిటల్ గూడ్స్ లావాదేవీ విలువపై పన్ను లెక్కించి చెల్లించాల్సి ఉంటుంది, ఇందులో ఏది ఎక్కువైతే అది.

**ప్రశ్న32. తప్పుడుగా పొందిన క్రెడిట్ వసూలు చేసేందుకు ఏ విధానం ఉపయోగిస్తారు.?**

జవాబు: నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 16(16) ప్రకారం, తప్పుడుగా పొందిన క్రెడిట్‌ను నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 51 కింద రిజిస్టర్ చేయించుకొన్న పన్ను చెల్లింపుదారు నుంచి వసూలు చేయబడుతుంది.

# జీఎస్‌టీలో ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ సూత్రం

## 11. జీఎస్టీలో ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ సూత్రం

**ప్రశ్న 1. జీఎస్టీలో ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ అంటే ఏమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 2(56) ప్రకారం ఐఎస్‌డీ (ISD) అంటే ఇన్‌పుట్ సేవలు అందుకొన్నట్టుగా సెక్షన్ 23 కింద జారీచేసే పన్ను ఇన్వాయిస్‌లు అందుకొనే మరియు ట్యాక్స్ ఇన్వాయిస్ విడుదల చేసే సరుకులు మరియు / లేదా సేవల సరఫరాదారు యొక్క కార్యాలయం లేదా పైన తెలిపిన ఒకే పాన్ నంబరు గల పన్ను పరిధిలోకి వచ్చే సరుకులు మరియు లేదా సేవల సరఫరాదారుకు సరఫరా చేసిన సదరు సరుకులు మరియు లేదా సేవలపై చెల్లించే సీజీఎస్టీ (రాష్ట్రాల చట్టాలైతే ఎస్‌జీఎస్టీ) మరియు / లేదా ఐజీఎస్టీ క్రెడిట్ పంపిణీకి ఉద్దేశించిన కార్యాలయం. క్రెడిట్ పంపిణీకి సంబంధించి ఐఎస్‌డీని సేవల సరఫరాదారుగా పరిగణించడం జరుగుతుంది.

**ప్రశ్న 2. ఐఎస్‌డీ రిజిస్ట్రేషన్‌కు ఏమేమి కావాలి.?**

**జవాబు:** సేవల సరఫరాదారుగా పరిగణనలోకి తీసుకోబడే ఐఎస్‌డీకి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. (షెడ్యూల్3 లోని నిబంధన 5(vii)తో సెక్షన్ 19 కలిపి చదవాలి). రిజిస్ట్రేషన్‌కు గల ప్రవేశ పరిమితి ఐఎస్‌డీకి వర్తించదు. అదేవిధంగా ప్రస్తుత వ్యవస్థ (సర్వీసు ట్యాక్స్) కింద చేసుకున్న ఐఎస్‌డీ రిజిస్ట్రేషన్ జీఎస్టీ వ్యవస్థకు బదలాయించడం కుదరదు. ప్రస్తుతమున్న అన్ని ఐఎస్‌డీలు, అవి ఐఎస్‌డీలుగా కొనసాగాలనుకుంటే, నూతన వ్యవస్థ కింద తాజాగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది.

**ప్రశ్న 3. క్రెడిట్ పంపిణీపై ఉండే షరతులు/నియంత్రణలు ఏమిటి.?**

**జవాబు:** ఈ దిగువ షరతులకు లోబడి క్రెడిట్ పంపిణీ జరుగుతుంది.

ఏ. ట్యాక్స్ ఇన్వాయిస్ లేదా సూచించబడిన మరే ఇతర డాక్యుమెంట్ ద్వారా క్రెడిట్ పంపిణీ జరగాలి.

బీ. పంపిణీచేసిన క్రెడిట్ అందుబాటులో ఉన్నక్రెడిట్ మొత్తాన్ని మించరాదు.

సీ. ఏ సరఫరాదార్లకైతే సదరు క్రెడిట్ వర్తిస్తుందో వారికే క్రెడిట్ పంపిణీ జరగాలి.

డీ. ఒకటి కంటే ఎక్కువ మంది సరఫరాదారులకు క్రెడిట్ వర్తించేటట్టయితే అంతకుముందరి ఆర్థికసంవత్సరం టర్నోవరు నిష్పత్తిని బట్టి ఆయా సరఫరాదార్లకు పంపిణీ చేయాలి.

**ప్రశ్న4. ఐఎస్‌డీ రిటర్న్ ఫైల్ చేయాల్సి ఉంటుందా.?**

**జవాబు:** అవును. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 27(6) ప్రకారం తదుపరి నెల 13వ తేదీ లోగా జీఎస్‌టీఆర్-6 ఫాం ద్వారా రిటర్న్ ఫైల్ చేయాలి.

**ప్రశ్న5. ఒక కంపెనీ బహుళ ఐఎస్‌డీలు కలిగి ఉండవచ్చా.?**

**జవాబు:** అవును. మార్కెటింగ్ డివిజన్, సెక్యూరిటీ డివిజన్ వంటి వివిధ కార్యాలయాలు వేరువేరు ఐఎస్‌డీల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ప్రశ్న 6. ఐఎస్‌డీ అదనంగా / తప్పుడు రీతిలో పంపిణీ జరిపితే ఎలా రాబట్టుతారు.?**

**జవాబు:** అదనంగా లేదా తప్పుడు రీతిలో ఐఎస్‌డీ జరిపిన క్రెడిట్ పంపిణీ మొత్తాన్ని అంటే నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 51 ప్రకారం పంపిణీ చేసిన క్రెడిట్‌ను, 18(1) మరియు 18(2) సెక్షన్ల ప్రకారం సదరు ఐఎస్‌డీపై చర్య తీసుకోవడం ద్వారా లేదా గ్రహీతపై చర్య ద్వారా రాబట్టుకుంటారు.

**ప్రశ్న7. సీజీఎస్‌టీ మరియు ఐజీఎస్‌టీ క్రెడిట్‌ను వేరువేరు రాష్ట్రాల్లో ఉన్న యూనిట్లకు ఐజీఎస్‌టీ క్రెడిట్ కింద ఐఎస్‌డీ పంపిణీ చేసేందుకు వీలుంటుందా. ?**

**జవాబు:** అవును. వేరువేరు రాష్ట్రాల్లో ఉన్న యూనిట్లకు సీజీఎస్టీ క్రెడిట్‌ను ఐజీఎస్టీ క్రెడిట్ కింద మరియు ఐజీఎస్టీ క్రెడిట్‌ను ఐజీఎస్టీ కింద ఐఎస్‌డీ పంపిణీ చేసేందుకు వీలుంటుంది. (సెక్షన్ 17(1))

**ప్రశ్న 8. ఎస్‌జీఎస్టీ క్రెడిట్‌ను వేరువేరు రాష్ట్రాల్లో ఉన్న యూనిట్లకు ఐజీఎస్టీ క్రెడిట్ కింద ఐఎస్‌డీ పంపిణీ చేసేందుకు వీలుంటుందా. ?**

**జవాబు:** అవును. ఎస్‌జీఎస్టీ క్రెడిట్‌ను వేరువేరు రాష్ట్రాల్లో ఉన్న యూనిట్లకు ఐజీఎస్టీ క్రెడిట్ కింద ఐఎస్‌డీ పంపిణీ చేయవచ్చు.

**ప్రశ్న 9. సీజీఎస్టీ మరియు ఐజీఎస్టీ క్రెడిట్‌ను సీజీఎస్టీ క్రెడిట్ కింద ఐఎస్‌డీ పంపిణీ చేసేందుకు వీలుంటుందా.?**

**జవాబు:** అవును. సీజీఎస్టీ, ఐజీఎస్టీ క్రెడిట్‌ను ఒకే రాష్ట్రంలో ఉన్న యూనిట్లకు సీజీఎస్టీ క్రెడిట్ కింద ఐఎస్‌డీ పంపిణీ చేయవచ్చు.

**ప్రశ్న 10. ఎస్‌జీఎస్టీ మరియు ఐజీఎస్టీ క్రెడిట్‌ను ఎస్‌జీఎస్టీ క్రెడిట్‌గా పంపిణీ చేయవచ్చా.?**

**జవాబు:** అవును. ఎస్‌జీఎస్టీ మరియు ఐజీఎస్టీ క్రెడిట్‌ను ఎస్‌జీఎస్టీ క్రెడిట్‌గా ఐఎస్‌డీ పంపిణీ చేయవచ్చు.

**ప్రశ్న 11. ఐఎస్‌డీ ఏయే పత్రాలతో క్రెడిట్‌నుపంపిణీ చేయగలుగుతుంది.?**

**జవాబు:** ఏయే పత్రాలతో క్రెడిట్‌ను పంపిణీ చేయవచ్చో ఇంకా సూచించలేదు. కేవలం నిర్దేశిత పత్రాల ద్వారా మాత్రమే పంపిణీ చేయాలని చట్టం సూచిస్తున్నది.

**ప్రశ్న 12. ఐఎస్‌డీకి చెందిన అన్ని యూనిట్లకు ఉమ్మడి క్రెడిట్‌ను ఎలా పంపిణీ చేయాలి.?**

**జవాబు:** అన్ని యూనిట్లు ఉపయోగించుకొనే ఉమ్మడి క్రెడిట్‌ను ఆయా యూనిట్ల టర్నోవరు ఆధారంగా నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయవచ్చు.

**ప్రశ్న 13. సీజీఎస్‌టీ మరియు ఐజీఎస్‌టీ క్రెడిట్‌ను రాష్ట్ర వెలుపలనున్న గ్రహీతకు ఐఎస్‌డీ ................గా పంపిణీ చేస్తుంది. ?**

ఏ) ఐజీఎస్‌టీ

బీ) సీజీఎస్‌టీ

సీ) ఎస్‌జీఎస్‌టీ

**జవాబు:** ఏ) ఐజీఎస్‌టీ

**ప్రశ్న 14. సీజీఎస్‌టీ క్రెడిట్‌ను రాష్ట్రంలోపల ................గా ఐఎస్‌డీ పంపిణీ చేస్తుంది. ?**

ఏ) ఐజీఎస్‌టీ

బీ) సీజీఎస్‌టీ

సీ) ఎస్‌జీఎస్‌టీ

డీ) పైదానిలో ఏదైనా.

**జవాబు:** బీ) సీజీఎస్‌టీ

**ప్రశ్న 15. ఒకరికంటే ఎక్కువ సరఫరాదారులు వినియోగించుకున్న ఇన్‌పుట్ సేవలపై చెల్లించిన పన్ను క్రెడిట్‌ను........................**

ఏ) సదరు ఇన్‌పుట్ సేవలను వినియోగించుకున్న ఆ రాష్ట్రానికి చెందిన కంపెనీలకు వాటి వార్షిక టర్నోవరు నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయబడుతుంది.

బీ) అందరు సరఫరాదారులకు సమానంగా పంపిణీ చేయబడుతుంది.

సీ) కేవలం ఒక సరఫరాదారుకు మాత్రమే పంపిణీ చేయబడుతుంది.

డీ) పంపిణీ చేయడానికి వీలులేదు.

**జవాబు:** ఏ) సదరు ఇన్‌పుట్ సేవలను వినియోగించుకున్న ఆ రాష్ట్రానికి చెందిన కంపెనీలకు వాటి వార్షిక టర్నోవరు నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయబడుతుంది.

**ప్రశ్న 16. ఒకవేళ అదనపు క్రెడిట్‌ను పంపిణీ చేస్తే దానిని పన్ను విభాగంవారు రాబట్టుకుంటారా.?**

**జవాబు:** అవును. అదనపు క్రెడిట్‌ను పంపిణీ చేస్తే దానిని పన్ను విభాగంవారు సదరు ఐఎస్‌డీ నుంచి రాబట్టుకుంటారు.

**ప్రశ్న 17. చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా క్రెడిట్ పంపిణీ జరిగితే ఎదురయ్యే పర్యవసానాలేమిటి.?**

**జవాబు:** చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా క్రెడిట్ పంపిణీ జరిగితే సదరు పంపిణీ జరిగిన యూనిట్ నుంచి ఆ మొత్తాన్ని వడ్డీతో సహా రాబట్టుకుంటారు.

# రిటర్న్స్ సమర్పించే విధానం మరియు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను సరిపోల్చడం

## 12. రిటర్న్స్ సమర్పించే విధానం మరియు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను సరిపోల్చడం

**ప్రశ్న 1. రిటర్న్స్ వెనుకనున్న ఉద్దేశం ఏమిటి.?**

**జవాబు:**

ఏ) పన్ను విభాగానికి సమాచారం తెలియపర్చే సాధనం

బీ) పన్ను విభాగం పన్ను అనుగుణ్యతను తనిఖీ చేసేందుకు ఉద్దేశించిన కార్యక్రమం.

సీ) నిర్ణీత వ్యవధి పరిమితి లోపల పన్ను లయబిలిటీస్‌ను ఖరారు చేయడం, ఒక గడువుకు సంబంధించిన పన్ను లయబిలిటీని ప్రకటించడం.

డీ) విధాన నిర్ణయం తీసుకునేందుకు వీలుగా అవసరమైన సమాచారం అందజేయడం

ఈ) పన్ను విభాగం యొక్క ఆడిట్ మరియు పన్ను ఎగవేత నివారణ కార్యక్రమాల నిర్వహణ.

**ప్రశ్న 2. జీఎస్‌టీ వ్యవస్థ కింద ఎవరు రిటర్న్ దాఖలు చేయాలి.?**

**జవాబు:** పన్ను చెల్లింపు ప్రవేశ పరిధిలోనికి వచ్చే ప్రతి పన్ను చెల్లింపుదారు రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. రూ. 9 లక్షల వార్షిక టర్నోవరు దాటిన సరఫరాదారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అయితే రూ.10 లక్షల పరిధి దాటితేనే అతను పన్ను చెల్లింపు పరిధిలోకి వస్తాడు. అంటే రూ.10 లక్షల పరిధి దాటిన అనంతరం అతడు రిటర్న్స్ ఫైల్ చేయాల్సి వస్తుంది. అంతర్ రాష్ట్ర సరఫరాదారులు, టీడీఎస్ రాబట్టుకునేవారు, ఈ-కామర్స్ ద్వారా సరుకులు సరఫరా చేసేవారు మొ.

ప్రత్యేక తరగతి కిందకు వచ్చే వ్యక్తులు మాత్రం తప్పనిసరిగా రిజిస్టర్ చేయించుకొని రిటర్న్స్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. (చూ. షెడ్యూల్ 3 మరియు రిజిస్ట్రేషన్ అధ్యాయంలోని 6వ ప్రశ్న ).

**ప్రశ్న 3. బయటకు జరిగే ఏతరహా సరఫరా వివరాలు రిటర్న్‌లో చూపించాలి.?**

**జవాబు:**రిజిస్టర్డ్ వ్యక్తులకు జరిపే సరఫరాలు, రిజిస్టర్ కాని వ్యక్తులకు (వినియోగదారులకు) జరిపే సరఫరాలు, క్రెడిట్/డెబిట్ నోట్స్, జీరో రేటు మరియు మినహాయింపు కింద జరిపే, నాన్-జీఎస్టీ సరఫరాలు, ఎగుమతులు, మరియు భవిష్యత్ సరఫరాల నిమిత్తం అందుకున్న అడ్వాన్స్‌లు తదితర నెలరోజులల లోపల జరిగిన వివిధ రకాల సరఫరాలకు సంబంధించిన వివరాలు జీఎస్టీఆర్-1లో ఫైల్ చేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న 4. ఇన్వాయిసెస్ యొక్క స్కాన్డ్ కాపీలు జీఎస్టీఆర్-1తోపాటుగా అప్‌లోడ్ చేయాలా.?**

**జవాబు:** లేదు. ఇన్వాయిసెస్ యొక్క స్కాన్డ్ కాపీలు జీఎస్టీఆర్-1తోపాటుగా అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు. ఇన్వాయిస్‌ల లోని కొన్ని నిర్దేశిత భాగాలలోని కొంత సమాచారాన్ని మాత్రమే అప్‌లోడ్ చేయాలి.

**ప్రశ్న 5. మొత్తం అన్ని ఇన్వాయిస్‌లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందా.?**

**జవాబు:** లేదు. బీ2బీ లేదా బీ2సీ ప్లస్ మరియు రాష్ట్రం లోపలి సరఫరాలు లేదా బయటి సరఫరాలు అనేదానిని బట్టి ఇది ఆధారపడి ఉంటుంది.

బీ2బీ సరఫరాల్లో అన్ని సరఫరాల ఇన్వాయిస్‌లు, అవి రాష్ట్రం లోపలి లేదా బయటి సరఫరాలు అయినప్పటికీ, అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే సరఫరాల గ్రహీతలు ఐటీసీ పొందుతారు కనుక సరిపోల్చడం అవసరమవుతుంది.

బీ2సీ సరఫరాల్లో సాధారణంగా అప్‌లోడింగ్ అవసరం రాదు. ఎందుకంటే కొనుగోలుదారు ఎలాంటి  ఐటీసీ తీసుకోడు. అయితే అయితే గమ్య ఆధారిత సూత్ర ప్రాతిపదికపై రూ.2.5 లక్షల పైచిలుకు విలువ కలిగిన అంతర్ రాష్ట్ర బీ2బీ సరఫరాల ఇన్వాయిస్‌లను అప్‌లోడ్ చేయాలి. రాష్ట్రం లోపలి సరఫరాలలో రూ.2.5 లక్షల లోపు ఇన్వాయిస్‌లు మరియు అన్ని రాష్ట్ర అంతర్గత ఇన్వాయిస్‌లకు సంబంధించి రాష్టాల వారీగా సారాంశ ఇస్తే సరిపోతుంది.

**ప్రశ్న6. ఇన్వాయిస్ లోని ప్రతి ఐటం యొక్క వివరణ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందా.?**

**జవాబు:** లేదు. అసలు ఎలాంటి వివరణ అప్‌లోడ్ చేయాల్సిన అవసరముండదు. సరుకుల సరఫరాకు సంబంధించి హెచ్‌ఎస్‌ఎన్ కోడ్, సేవల సరఫరాకు సంబంధించి అకౌంటింగ్ కోడ్ ఇస్తే సరిపోతుంది. ఫైల్ చేసే వ్యక్తి ఎన్ని డిజిట్ల మేరకు అప్‌లోడ్ చేయాలనేది   గత ఏడాది టర్నోవరుపై ఆధారపడి ఉంటుంది.

**? ప్రశ్న7. ప్రతి లావాదేవీ విలువ ఫీడ్ చేయాలా. ఒకవేళ ఎలాంటి ధర లేకుండా సరఫరా చేస్తే.?**

**జవాబు:** అవును. కేవలం విలువ మాత్రమే కాకుండా పన్ను విధించే విలువను ఫీడ్ చేయాలి. కొన్ని సందర్భాల్లో రెండూ విభిన్నంగా ఉండవచ్చు.

ఒకవేళ చెల్లింపు అనేది లేకపోతే, అది షెడ్యూల్ 1 కిందకు వచ్చే సరఫరా అయితే, పన్ను వేయదగ్గ విలువను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న8. సరఫరాదారు వదిలేసిన సమాచారాన్ని గ్రహీత జీఎస్‌టీఆర్-2లో ఫీడ్ చేయవచ్చా.?**

**జవాబు:** అవును. సరఫరాదారు అప్‌లోడ్ చేయని ఇన్వాయిస్‌లను గ్రహీత ఫీడ్ చేయవచ్చు. అలాంటి ఇన్వాయిస్‌లపై తాత్కాలిక ప్రాతిపదికపై క్రెడిట్

ఇవ్వబడుతుంది. అయితే ఇది అనంతరం సరిపోల్చబడుతుంది. ఒకవేళ సరిపోల్చి చూసినప్పుడు సరఫరాదారు ఇన్వాయిస్ అప్‌లోడ్ చేయలేదని తెలితే ఇద్దరికీ ఆ విషయం తెలియజేయబడుతుంది. ఈ తేడాను సరిచేస్తే తాత్కాలిక క్రెడిట్ ధృవీకరించబడుతుంది. కానీ తేడా అలాగే కొనసాగితే మాత్రం తాత్కాలికంగా అనుమతించిన క్రెడిట్ వెనుకకు తీసుకోబడుతుంది.

**ప్రశ్న9. పన్ను చెల్లింపుదారు జీఎస్‌టీఆర్-2లో ఏదైనా ఫీడ్ చేయాల్సి ఉంటుందా లేక అన్నీ జీఎస్‌టీఆర్-1 నుంచి అందులోకి యథాతథంగా వచ్చిపడతాయా.?**

**జవాబు:** జీఎస్‌టీఆర్-2లో చాలా భాగాలు వాటంతట అవే నిండిపోతాయి. అయితే దిగుమతులు, నాన్ రిజిస్టర్డ్ వ్యక్తుల నుంచి జరిపిన కొనుగోళ్లు లేదా కంపోజిషన్ సరఫరాదార్లు మరియు మినహాయింపు/నాన్-జీఎస్‌టీ/సున్నా జీఎస్‌టీ కింద జరిగిన సరఫరాలు మొ. గ్రహీత మాత్రమే నింపదగిన వివరాలు మాత్రం అతడే నింపాల్సి ఉంటుంది.

**ప్రశ్న10. ఇన్వాయిస్‌లు సరిపోలకపోతే ఏమవుతుంది. ఐటీసీ ఇస్తారా, తిరస్కరిస్తారా. తిరస్కరిస్తే సరఫరాదారుపై ఏరకం చర్యలు తీసుకుంటారు.?**

**జవాబు:** జీఎస్‌టీఆర్-2లోని వివరాలు అవతలి పక్షం సమర్పించిన జీఎస్‌టీఆర్-1లోని వివరాలతో సరిపోలకపోతే, ఉభయపక్షాలకూ తెలియపర్చిన తర్వాత కూడా తేడాలు కొనసాగితే, దిద్దుబాటు జరుగకపోతే, ఐటీసీ వెనుకకు తీసుకోబడుతుంది. తేడాలు రెండు కారణాల వల్ల రావచ్చు. మొదటిది గ్రహీత వైపు నుంచి పొరపాటు జరగడం. అప్పుడు తదుపరి చర్య ఉండదు. రెండవది సరఫరాదారు ఇన్వాయిస్ జారీచేసినప్పటికీ దానిని అప్‌లోడ్ చేసి పన్ను కట్టకపోయి ఉండవచ్చు. అలాంటి సందర్భంలో సరఫరాదారుకు వ్యతిరేకంగా సదరు మొత్తం వసూలుకు చర్య

చేపట్టడం జరుగుతుంది. సరఫరాదారు సరఫరా జరిపి దానిపై పన్ను చెల్లించని అన్ని సందర్భాల్లో తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**ప్రశ్న 11. ఒకవేళ సరఫరాదారు పొరపాటు గ్రహించి సమాచారాన్ని ఫీడ్ చేస్తే వెనుకకు తీసుకున్న ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించి చట్టపరంగా ఏమి జరుగుతుంది. ?**

**జవాబు:** ఏ దశలోనైనా, తదుపరి ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ లోగా సరఫరాదారు ఇన్వాయిస్‌ను అప్‌లోడ్ చేయవచ్చు. గల్లంతయిన అలాంటి ఇన్వాయిస్‌లను అప్‌లోడ్ చేసిన నెలలోనే జీఎస్‌టీఆర్-3 ద్వారా పన్నును, వడ్డీతో సహా చెల్లించాలి. అప్పుడు గ్రహీత సదరు ఇన్వాయిస్‌పై యథాతథంగా ఈటీసీ పొందుతారు. దానిని వెనుకకు తీసుకునే సందర్భంలో గ్రహీత చెల్లించిన వడ్డీ కూడా ఆటోమేటెడ్ జీఎస్‌టీఎన్ వ్యవస్థ ద్వారా తిరిగి పొందగలుగుతాడు.

**ప్రశ్న 12. జీఎస్‌టీఆర్-2 లోని ప్రత్యేకత ఏమిటి.?**

**జవాబు:** జీఎస్‌టీఆర్-2 లోని ప్రత్యేకత ఏమిటంటే సరఫరాదారు తన జీఎస్‌టీఆర్-1లో తెలిపిన వివరాల ఆధారంగా జీఎస్‌టీఆర్-2 లో గ్రహీత పొందిన సరఫరాల వివరాలు వాటంతట అవే నిండిపోతాయి.

**ప్రశ్న 13. నిరాకరించిన ఐటీసీని పునరుద్ధరించుకోవచ్చా.?**

**జవాబు:** ఐటీసీ వెనుకకు తీసుకున్న సరఫరా జరిగిన తర్వాత ఎప్పుడైనా, అయితే తదుపరి ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ లోపల, సరఫరాదారు సదరు సరఫరాకు చెందిన ఇన్వాయిస్‌ను అప్‌లోడ్ చేస్తే, వెనుకకు తీసుకున్న క్రెడిట్ పునరుద్ధరించబడుతుంది. వెనుకకు తీసుకునే సందర్భంగా చెల్లించిన వడ్డీ కూడా వాపసు చేయబడుతుంది.

**ప్రశ్న 14. కంపోజిషన్ స్కీమ్ కింద పన్ను చెల్లించేవారు సైతం జీఎస్టీఆర్-1 మరియు జీఎస్టీఆర్-2 ఫైల్ చేయాల్సి ఉంటుందా.?**

**జవాబు:** లేదు. కంపోజిషన్ పన్ను చెల్లింపుదార్లు బయటికి లేదా లోపలికి జరిగే సరఫరాలపై ఎలాంటి స్టేట్‌మెంట్ ఫైల్ చేయాల్సిన అవసరం లేదు. త్రైమాసికం ముగిసిన తర్వాత వచ్చే 1వ తేదీన వారు జీఎస్టీఆర్-4 ఫారంతో త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. వారు ఎలాంటి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు అర్హత కలిగి ఉండరు కనుక జీఎస్టీఆర్-2తో వారికి పనే ఉండదు. వారు గ్రహీతలకు అలాంటి క్రెడిట్‌ను దాఖలు పర్చలేరు కనుక జీఎస్టీఎన్-1 అవసరం ఏర్పడదు. వారు తమ రిటర్న్‌లో బయటికి జరిగే సరఫరాలు వాటిపై చెల్లించిన పన్ను వివరాలు సమర్పిస్తే సరిపోతుంది. వారు జరిపిన కొనుగోళ్ల వివరాలు కూడా అందులో తెలియపర్చాల్సి టుంది. అవి చాలావరకు వాటంతట అవే నమోదవుతాయి.

**ప్రశ్న 15. ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్లు (ఐఎస్‌డీలు) బయటికి మరియు లోపలికి జరిగే సరఫరాలపై తన రిటర్న్‌తోపాటుగా విడిగా ప్రకటన సమర్పించాలా.?**

**జవాబు:** లేదు. ఐఎస్‌డీలు కేవలం జీఎస్టీఆర్-6 ఫైల్ చేయాల్సి ఉంటుంది. అందులో సేవలు సమకూర్చినవారి నుంచి లభించిన క్రెడిట్ వివరాలు మరియు అనుబంధ సంస్థలకు పంపిణీ చేసిన క్రెడిట్ వివరాలు చేర్చాలి. ఈ అంశాలన్నీ రిటర్న్‌లో ఇస్తారు కనుక లోపలికి, బయటికి జరిగే సరఫరాలపై విడిగా స్టేట్‌మెంట్ సమర్పించాల్సిన అవసరముండదు.

**ప్రశ్న 16. మూలంలో తన తరఫున పన్ను రాబట్టుకుంటే (టీడీఎస్) పన్ను చెల్లింపుదారు ట్యాక్స్ క్రెడిట్ ఎలా పొందగలడు.?**

**జవాబు:** జీఎస్టీ కింద పన్ను రాబట్టుకునేవారు ఆ నెలలో ఎవరెవరి దగ్గర ఎంత పన్ను రాబట్టుకున్నదీ, మొత్తం ఎంత పన్ను రాబట్టుకున్నదీ జీఎస్టీఆర్-7 ఫాం

ద్వారా తదుపరి నెల 10వ తేదీలోగా సమర్పించే రిటర్న్‌లో తెలియజేస్తారు. పన్ను రాబట్టుకున్న వ్యక్తి అప్‌లోడ్ చేసిన పన్ను వివరాలు పన్ను రాబట్టబడిన వ్యక్తి యొక్క జీఎస్‌టీఆర్-2లో వాటంతట అవే వచ్చి చేరుతాయి. పన్ను చెల్లింపుదారు తన తరఫున జరిగిన చెల్లింపులపై క్రెడిట్ పొందేందుకు తన జీఎస్‌టీఆర్-2లో వీటిని ధృవీకరించాల్సి ఉంటుంది. ఈ క్రెడిట్ పొందేందుకు అతడు ఎలాంటి పత్రం కాగితం మీదగానీ, ఎలక్ట్రానిక్ రూపంలో గానీ సమర్పించాల్సిన అవసరం లేదు. పన్ను చెల్లింపుదారు తాను నిర్వహించే రికార్డుల కొరకు సర్టిఫికెట్ కావాలంటే ఉమ్మడి పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ప్రశ్న 17 వార్షిక రిటర్న్ ఎవరు ఫైల్ చేయాల్సి ఉంటుంది.?**

**జవాబు:** అప్పుడప్పుడు పన్ను చెల్లించేవారు కంపోజిషన్ స్కీం కింద పన్ను చెల్లించేవారు మినహా,జీఎస్‌టీఆర్- 1 నుంచి 3 పారాల కింద రిటర్న్ ఫైల్ చేసేవారందరూ, వార్షిక రిటర్న్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. అప్పుడప్పుడూ పన్ను కట్టేవారు, నివాసేతర పన్ను చెల్లింపుదార్లు, ఐఎస్‌డీలు, మూలంలో పన్ను రాబట్టుకునే అధికారం కలిగిన వ్యక్తులు వార్షిక రిటర్న్ ఫైల్ చేయాల్సిన అవసరం లేదు.

**ప్రశ్న 18. వార్షిక రిటర్న్ అన్నా అంతిమ రిటర్న్ అన్నా ఒకటేనా. ?**

**జవాబు:** లేదు. సాధారణ లేదా కాంపౌండింగ్ రూపంలో పన్ను చెల్లించేవారు వార్షిక రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ రద్దుకు దరఖాస్తు చేసుకున్నవారు మాత్రమే అంతిమ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. రద్దు చేసుకున్న తేదీకి లేదా రద్దు ఆర్డరు జారీ అయిన తేదీకి మూడు నెలల లోపల దీనిని దాఖలు చేయాలి.

**ప్రశ్న 19. రిటర్న్ ఫైల్ చేసిన తర్వాత దానికి సవరణలు జరపాలంటే ఎలా. ?**

**జవాబు:** జీఎస్టీ కింద విడివిడి లావాదేవీల ఆధారంగా రిటర్న్స్ రూపొందుతాయి కనుక సవరించిన రిటర్న్ అనేది దాఖలు చేయాల్సిన అవసరం రాదు. ఇన్వాయిస్‌లను లేదా డెబిట్/క్రెడిట్ నోట్స్‌ను మార్చాల్సిన సందర్భం తలెత్తితేనే సవరించిన రిటర్న్ అవసరం ఏర్పడుతుంది. ఈసరికే సమర్పించిన రిటర్న్ సవరించే బదులుగా సవరించాల్సిన లావాదేవీలను (ఇన్వాయిస్‌లు లేదా డెబిట్/క్రెడిట్ నోట్స్) మార్చేస్తే సరిపోతుంది. భవిష్యత్తులో సమర్పించే జీఎస్టీఆర్1/లో అదివరకటి వివరాల మార్పునకు ఇవ్వబడిన పట్టికల్లో వాటిని సవరించవచ్చు.

**ప్రశ్న20. పన్ను చెల్లింపుదార్లు రిటర్న్స్ ఎలా ఫైల్ చేయాలి. ?**

**జవాబు:** పన్ను చెల్లింపుదార్లు వివిధ పద్ధతుల్లో స్టేట్‌మెంట్లు మరియు రిటర్న్స్ దాఖలు చేయవచ్చు. మొదటగా  కామన్ పోర్టల్‌లో నేరుగా ఆన్‌లైన్ ద్వారా స్టేట్‌మెంట్లు మరియు రిటర్న్స్ ఫైల్ చేయవచ్చు. అయితే పెద్ద సంఖ్యలో ఇన్వాయిస్‌లు ఉండే పన్ను చెల్లింపుదారులకు ఈ పద్ధతి బాదరబందీగానూ మరియు అధిక సమయం తీసుకునేదిగానూ ఉండవచ్చు. అలాంటి పన్ను చెల్లింపుదారుల కోసం ఆఫ్‌లైన్‌లో స్టేట్‌మెంట్ రూపొందించుకునే సౌకర్యం ఉంటుంది. వారు అటోమెటిక్‌గా వివరాలు సమకూర్చుకునే పేజీలను డౌన్‌లోడ్ చేసుకుని తర్వాత వాటిని కామన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. జీఎస్టీఎన్ కామన్ పోర్టల్‌తో అనుసంధానమయ్యే జీఎస్టీ సువిధా ప్రొవైడర్స్ పర్యావరణాన్ని కూడా రూపొందించింది.

**ప్రశ్న21. శ్రద్ధ కలిగిన పన్ను చెల్లింపుదార్లు జీఎస్టీ కింద ఇబ్బందులు లేని అనుగుణ్యత కోసం ఏమి చేయాలి. ?**

**జవాబు:** జీఎస్టీ వ్యవస్థలో అతిముఖ్యమైన విషయం బయటకు జరిపిన సరఫరాలపై తదుపరి నెల 10వ తేదీ నాటికి అన్ని వివరాలను సకాలంలో అప్‌లోడ్ చేయడం. పన్ను చెల్లింపుదారు జారీచేసే బీ2బీ ఇన్వాయిస్‌ల సంఖ్య మీద ఇది ఎంత బాగా చేస్తామనేది ఆధారపడి ఉంటుంది. సంఖ్య తక్కువగా ఉంటే ఒక్కదెబ్బకు అప్‌లోడ్ జరిగిపోతుంది. అయితే ఇన్వాయిస్‌లు పెద్దసంఖ్యలో ఉంటే క్రమం తప్పకుండా ఇన్వాయిస్‌లు (లేదా డెబిట్/క్రెడిట్ నోట్స్) ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలి. వాస్తవ సమయం ప్రాతిపదికన ఇన్వాయిస్‌లు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసేందుకు జీఎస్టీఎన్ అనుమతిస్తుంది. వాస్తవిక స్టేట్‌మెంట్ సమర్పించేంత వరకు అప్‌లోడ్ చేసిన ఇన్వాయిస్‌ల సవరణలు కూడా అనుమతిస్తుంది. కనుక పన్ను చెల్లింపుదారులు ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా అప్‌లోడ్ చేయడం మంచిది. చివరి నిమిషంలో పరుగులు పెడితే అప్‌లోడింగ్‌లో ఇబ్బందులు తలెత్తవచ్చు. బకాయిలు ఏర్పడే ప్రమాదం కూడా ఉంటుంది. తమ సరఫరాదార్లు తమకు జరిపే సరఫరాలపై ఇన్వాయిస్‌లు అప్‌లోడ్ చేసేలా జాగ్రత్తలు తీసుకోవడం రెండో ముఖ్యమైన అంశం. దీనివల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందుబాటులోకి వస్తుంది. గ్రహీతలు తమ సరఫరాదార్లు చివరినిమిషం దాకా ఆగి లేదా గడువు తేదీవరకు ఆగకుండా ఎప్పటికప్పుడు తమ ఇన్వాయ్స్‌లు అప్‌లోడ్ చేసేలా ప్రోత్సహించాలి. తమ సరఫరాదార్లు ఇన్వాయిస్‌లు అప్‌లోడ్ చేశారా లేదా అనేది సరిచూసుకునే వీలు జీఎస్టీ వ్యవస్థ కల్పిస్తుంది. తమ పన్ను చెల్లింపు తీరుతెన్నులను, ముఖ్యంగా ఎప్పటికప్పుడు ఆటో రివర్సల్స్ వివరాలు తెలియజేసే సరఫరాదారు ఇన్వాయిస్‌లు అప్‌లోడ్ అవుతున్నాయా, అనేది గమనించే అవకాశం ఉంటుంది. జీఎస్టీ కామన్ పోర్టల్‌లో అఖిలభారత స్థాయిలో డేటా అంతా ఒకచోటే ఉంటుంది.

దీనిద్వారా పన్ను చెల్లింపుదారుకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇన్వాయిస్‌లను వీలైనంత సులభంగా అప్‌లోడ్ చేసే సౌకర్యం కల్పించేందుకు కృషి జరుగుతున్నది. త్వరలో ఇందుకు అనుగుణమైన పర్యావరణం అందుబాటులోకి వస్తుంది. పన్ను చెల్లింపుదార్లు ఈ వ్యవస్థను ప్రభావయుతంగా ఉపయోగించుకుని వ్యవస్థతో అనుగుణ్యత సాధించాలి.

**ప్రశ్న22. పన్ను చెల్లింపుదారు స్వయంగా రిటర్న్స్ ఫైల్ చేయడం తప్పనిసరిగా అవసరమా. ?**

**జవాబు:** లేదు. రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ట్యాక్స్ రిటర్న్ ప్రిపేరర్ ద్వారా రిటర్న్ ఫైల్ చేయవచ్చు.

**ప్రశ్న23. నియమిత తేదీలోగా రిటర్న్ ఫైల్ చేయకపోతే జరిగే పర్యవసానాలేమిటి. ?**

జవాబు: గడువు తేదీలోగా రిటర్న్ ఫైల్ చేయని వ్యక్తి ఆలస్యానికి ప్రతిరోజుకూ రూ.వంద చొప్పున గరిష్ఠంగా రూ.ఐదు వేల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

# అసెస్‌మెంట్ మరియు ఆడిట్

## 13. అసెస్‌మెంట్ మరియు ఆడిట్

**ప్రశ్న1. చట్టం కింద చెల్లించాల్సిన పన్నును ఎవరు అసెస్ చేస్తారు.?**

**జవాబు:** ఒక పన్ను వ్యవధిలో ఎంత పన్ను చెల్లించాలో చట్టం కింద రిజిస్టర్ చేసుకున్న వ్యక్తి తనకు తానే అంచనా వేసుకుని, సదరు అంచనాపై సెక్షన్ 27 ప్రకారం రిటర్న్ సమర్పించాలి.

**ప్రశ్న2. గ్రహీత వాపసు చేసిన సరుకులపై నమూనా జీఎస్‌టీ చట్టంలో ఏదైనా నిబంధన ఉన్నదా.?**

**జవాబు:** అవును. నమూనా జీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 44 వివరణలో అందుకు ఏర్పాటు ఉన్నది. ఇన్వాయిస్ జారీ అయిన ఆరు నెలల లోపల సరఫరాదారుకు గ్రహీత సరుకులను వాపసు చేస్తే సదరు సరఫరాలపై చెల్లించాల్సిన పన్ను అంతకుముందు వాటిపై తీసుకున్న ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో సమానంగా ఉంటుంది. అంటే మౌలికంగా సరఫరా జరిగిన తేదీ నుంచి ఆరు మాసాల లోపల గ్రహీత కనుక సరుకులను వాపసు చేస్తే మౌలిక సరఫరా సమయంలో ఎంత లయబిలిటీ ఉండేదో ఆమేరకే పన్ను చెల్లించేలా ఈ నిబంధన ప్రత్యేకించి అవకాశం కల్పిస్తుంది. ఒకవేళ మౌలిక ఇన్వాయిస్ తేదీకి ఆరు మాసాల తర్వాత సరుకులు వాపసు చేస్తే ఆ రోజు అమల్లో పన్ను రేటు ప్రకారం చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న3. ఏ అనే వ్యక్తి బీ అనే వ్యక్తికి 2017 ఏప్రిల్‌లో సరుకులు సరఫరా చేశాడు. ఈ సరుకులు బీ ఏకి 2017 జూన్‌లో వాపసు చేశాడు. ఆ సరుకులపై ఏ 18 శాతం పన్ను**

**రేటు ప్రకారం చార్జి చేశాడు. 2017 మేలో పన్ను రేటు 18.5 శాతానికి సవరించబడింది. బీ ఏకి వాపసు చేసిన సరఫరాపై ఏ పన్ను రేటు వర్తిస్తుంది.?**

**జవాబు:** 18 శాతం.

**ప్రశ్న 4. పన్ను చెల్లింపుదారు తాత్కాలిక ప్రాతిపదికపై ఎప్పుడు పన్ను చెల్లిస్తాడు.?**

**జవాబు:** పన్ను చెల్లింపుదారు స్వీయ అసెస్‌మెంట్ మేరకు పన్ను చెల్లిస్తాడు. కనుక తాత్కాలిక ప్రాతిపదికపై పన్ను చెల్లించేందుకు అతడు విజ్ఞప్తి చేస్తే సంబంధింత అధికారి నుంచి అందుకు అనుమతి పొందాల్సి ఉంటుంది. వేరే విధంగా చెప్పాలంటే ఏ పన్ను అధికారి కూడా తనంతట తానుగా తాత్కాలిక పన్ను చెల్లింపునకు ఆదేశించడు. ఈ వ్యవహారం నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 44ఏ పరిధిలోకి వస్తుంది. నిర్దిష్టమైన ఆర్డరు ద్వారా తగిన స్థాయి అధికారి అనుమతించిన తర్వాతనే తాత్కాలిక పన్ను చెల్లింపు జరుపవచ్చు. ఇందుకగానూ పన్ను చెల్లింపుదారు లిఖిత పూర్వకంగా తగినస్థాయి అధికారికి తాత్కాలిక ప్రాతిపదికన ఎందుకు చెల్లించాల్సి వస్తుందో వివరిస్తూ, విజ్ఞప్తి చేసుకోవాలి. ఇలాంటి విజ్ఞప్తిని పన్ను చెల్లింపుదారు ఈ దిగువ అంశాలను నిర్ధారించుకోలేని పరిస్థితుల్లో మాత్రమే పెట్టుకోవాలి. అవి ఏవంటే,

ఏ) తాను జరపబోయే సరుకులు లేదా సేవల విలువ, లేక

బీ) తాను జరపబోయే సరుకులు లేదా సేవలకు వర్తించే పన్నురేటు నిర్ధారించడం.

అలాంటి సందర్భాల్లో నిర్దేశిత రూపంలో పన్ను చెల్లింపుదారు బాండ్ మరియు ష్యూరిటీ లేదా సెక్యూరిటీ, సంబంధిత అధికారి నిర్ణయం మేరకు సమర్పించాలి.

**ప్రశ్న 5. అంతిమ అసెస్‌మెంట్ జరిపేందుకు చివరి గడువు ఏది.?**

**జవాబు:** అంతిమ అసెస్‌మెంట్ ఆర్డరుకు సంబంధిత అధికారి తాత్కాలిక అసెస్‌మెంట్‌పై ఆర్డరు జారీ చేసిన ఆరుమాసాల లోపల ఆమోదముద్ర పొందాల్సి ఉంటుంది. అయితే తగిన కారణాలు చూపిన పక్షంలో, వాటిని లిఖిత రూపంలో నమోదు చేసినట్టయితే, వాటిని తెలిపిన ఆరుమాసాల గడువును,

ఏ) మరో ఆరుమాసాల వరకు జాయింట్ / అదనపు కమిషనర్ పొడిగించవచ్చు, మరియు

బీ) కమిషనర్ తన నిర్ణయం మేరకు పొడిగించవచ్చు.

**ప్రశ్న 6. తాత్కాలిక అసెస్‌మెంట్ కన్నా అంతిమ అసెస్‌మెంట్‌లో పన్ను లయబిలిటీ అధికంగా ఉంటే పన్ను చెల్లింపుదారు వడ్డీ చెల్లించాల్సి ఉంటుందా.?**

**జవాబు:** అవును. వాస్తవికంగా పన్ను చెల్లించాల్సిన తేదీ నుంచి పన్ను చెల్లించిన తేదీ వరకు అతడు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న 7. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 45 ప్రకారం దాఖలు చేసిన రిటర్న్ లో ఏదైనా తేడా వస్తే దానికి తగిన కారణం చూపని పక్షంలో అధికారి ఏరకం చర్య తీసుకుంటారు.?**

**జవాబు:** పన్ను చెల్లింపుదారు తేడాలు ఆమోదించిన తర్వాత 30 రోజుల లోపల (సంబంధింత అధికారి ఈ గడువును పొడిగించవచ్చు) సంతృప్తికరమైన వివరణ

ఇవ్వడం లేదా సబబైన గడువులో దిద్దుబాటు చర్యలు చేపట్టడం జరుగని పక్షంలో సంబంధింత అధికారి ఈ దిగువ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టవచ్చు.

ఏ) చట్టంలోని సెక్షన్ 49 ప్రకారం ఆడిట్ జరిపించవచ్చు

బీ) సెక్షన్ 50 ప్రకారం కమిషనర్ ఇందుకు నామినేట్ చేసిన చార్టర్డ్ అకౌంటెంట్ లేదా కాస్ట్ అకౌంటెంట్ ద్వారా ప్రత్యేక ఆడిట్ జరిపించవచ్చు. లేదా

సీ) చట్టంలోని సెక్షన్ 60 ప్రకారం తనిఖీ, సోదా మరియు స్వాధీనతలకు చర్యలు చేపట్టవచ్చు. లేదా

డీ) చట్టంలోని సెక్షన్ 51 ప్రకారం పన్ను మొత్తం నిర్ధారణకు చర్యలు చేపట్టవచ్చు.

**ప్రశ్న8. సెక్షన్ 46 కింద ఆడిట్ జరిపే సందర్భంలో తగినస్థాయి అధికారి పన్ను చెల్లింపుదారుకు ఏదైనా నోటీసు ఇవ్వాల్సి ఉంటుందా.?**

**జవాబు:** ఈ నిబంధన ఉత్తమతీర్పు అసెస్‌మెంట్ కిందకు వస్తుంది కనుక పన్ను చెల్లింపుదారుకు ఎలాంటి నోటీసు ఇవ్వాల్సిన అవసరం ఉండదు.

**ప్రశ్న9. పన్ను చెల్లింపుదారు చట్టం ప్రకారం (సెక్షన్ 27 లేదా 31 కింద) సమర్పించాల్సిన రిటర్న్ ఫైల్ చేయకపోతే సంబంధిత అధికారి ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలుంటాయి.?**

**జవాబు:** తగినస్థాయి అధికారి ముందుగా ఉల్లంఘనకు పాల్పడిన పన్ను చెల్లింపుదారుకు నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 32 ప్రకారం నిర్ణీత గడువులో,

నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 46 ప్రకారం ఇది కనీసం 15 రోజులు, రిటర్న్ ఫైల్ చేయాల్సిందిగా ఆదేశిస్తూ ముందుగా నోటాసు జారీచేస్తారు. ఇచ్చినగడువులో రిటర్న్ ఫైలు చేయడంలో పన్ను చెల్లింపుదారు విఫలమైతే సంబంధింత అధికారి రిటర్న్ సమర్పించని వ్యక్తి యొక్క పన్ను అసెస్‌మెంట్‌కు, తనకు అందుబాటులో సంబంధిత యావత్తు సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్న అనంతరం, తన అత్యుత్తమ నిర్ణయం మేరకు చర్యలు చేపట్టవచ్చు. నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 46 ప్రకారం ఇందుకు సదరు అధికారికి అధికారాలు కల్పించడమైంది.

**ప్రశ్న10. అత్యుత్తమ తీర్పు అసెస్‌మెంట్ ఆర్డరును ఏ పరిస్థితుల్లో ఉపసంహరించుకుంటారు.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 46 ప్రకారం జారీ చేసిన ఉత్తమ నిర్ణయ ఆదేశాలు సదరు డిఫాల్ట్ గడువుకు సంబంధించి చెల్లుబడి అయ్యే రీతిలో పన్ను చెల్లింపుదారు, ఉత్తమ నిర్ణయ ఆదేశాలు వెలువడిన 30 రోజుల లోపల రిటర్న్ సమర్పించినట్టయితే (అంటే రిటర్న్ దాఖలు చేసి ఆయన అసెస్ చేసిన పన్ను చెల్లించినట్టయితే) సదరు ఆదేశాలు వాటంతటఅవే ఉపసంహరించబడతాయి.

**ప్రశ్న11. సెక్షస్ 46 మరియు 47 కింద ఆర్డరు జారీకి ఉండే కాలపరిమితి ఏమిటి.?**

**జవాబు:** సెక్షన్ 46 మరియు 47 కింద ఆర్డరు జారీకి వార్షిక రిటర్న్ ఫైల్ చేయాల్సిన గడువు తేదీకి మూడు లేదా ఐదు సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంటుంది.

**ప్రశ్న 12. పన్ను చెల్లించాల్సి ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకోని వ్యక్తి ముందుండే చట్టపరమైన మార్గాలేమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 47 ప్రకారం నిర్ణీత పన్ను గడువులపై తన అత్యుత్తమ నిర్ణయం మేరకు పన్ను లయబిలిటీ అసెస్ చేసి ఆర్డరు జారీ చేయవచ్చు. అయితే పన్ను ఎగవేతకు సంబంధించిన ఆర్థిక సంవత్సరంలో వార్షిక రిటర్ ఫైల్ చేయాల్సిన గడువు తేదీకి ఐదు సంవత్సరాల లోపల అలాంటి ఆర్డరు జారీ చేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న 13. ఏ పరిస్థితుల్లో పన్ను అధికారి తక్షణ అసెస్మెంట్లు చేపట్టవచ్చు.?**

**జవాబు:** రెవెన్యూ ప్రయోజనాలు కాపాడేందుకు ఈ దిగువ సందర్భాల్లో నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 48 ప్రకారం తక్షణ అసెస్మెంట్‌కు ఆదేశించవచ్చు.

- ఏ) పన్ను చెల్లించాల్సిన ఆవశ్యకతకు సంబంధించిన ఆధారం తగినస్థాయి అధికారి వద్ద ఉన్నప్పుడు, మరియు
- బీ) తగినస్థాయి అధికారి అసెస్మెంట్ ఆర్డరు జారీలో జాప్యం వల్ల రెవెన్యూ ప్రయోజనంపై ప్రతికూల ప్రభావం పడుతుందని భావించినప్పుడు.

సదరు ఆర్డరును అదనపు కమిషనర్ / జాయింట్ కమిషనర్ అనుమతి పొందిన అనంతరం జారీ చేస్తారు.

**ప్రశ్న 14. పన్ను చెల్లింపుదారుకు తక్షణ అసెస్మెంట్ ఆర్డరు విషయంలో అపెలేట్‌కు వెల్లడం కాకుండా మరేదైనా పరిష్కార మార్గం ఉందా.?**

**జవాబు:** తక్షణ అసెస్‌మెంట్ ఆర్డరు జారీచేయబడిన పన్ను చెల్లింపుదారు సదరు ఆర్డరు అందుకున్న 30 రోజుల లోపల దాని ఉపసంహారణకు ఆ పరిధికి చెందిన అదనపు/జాయింట్ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ అధికారి సదరు ఆర్డరు పొరపాటుగా జారీ అయిందని భావిస్తే నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 51 ప్రకారం పన్ను లయబిలిటీని నిర్ధారించాల్సిందిగా తగినస్థాయి అధికారిని ఆదేశించవచ్చు. తక్షణ ఎసెస్‌మెంట్ ఆర్డరు తప్పుడుగా ఉందని భావించినపక్షంలో స్వయంగా కూడా ఆయన ఈ దిశగా చర్యలు చేపట్టవచ్చు. (నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 48 ప్రకారం).

**ప్రశ్న15. పన్ను చెల్లింపుదారుపై తక్షణ అసెస్‌మెంట్ ఆర్డరు జారీ చేయడం తప్పనిసరిగా అవసరమా. ?**

**జవాబు:** లేదు. సరుకులు రవాణాలో ఉండడం లేదా గోదాంలో నిల్వచేసి ఉండడం మరియు  సరుకులకు సంబంధించి పన్ను చెల్లింపుదారు గురించి నిర్ధారించుకునే వీలు లేకపోవడం వంటి సందర్భాల్లో అలాంటి సరుకులను తన ఆధీనంలో కలిగి ఉన్న వ్యక్తిని పన్ను చెల్లించాల్సిన వ్యక్తిగా పరిగణించి అసెస్ చేయబడుతుంది. (నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 48 ప్రకారం).

**ప్రశ్న16. పన్ను చెల్లింపుదార్లపై ఆడిట్ ఎవరు జరుపుతారు.?**

**జవాబు:**నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 49 ప్రకారం తన కమిషనర్ ద్వారా సాధారణమైన రీతిలో లేదా ప్రత్యేకమైన రీతిలో జారీ చేసిన ఆర్డరు మేరకు నియమితుడైన సీజీఎస్‌టీ లేదా ఎస్‌జీఎస్‌టీ అధికారి పన్ను చెల్లింపుదారుపై

ఆడిట్ జరుపవచ్చు. ఆడిట్ ఎన్నిసార్లు ఏవిధంగా జరపాలనేది తదనంతర కాలంలో సూచించబడుతుంది.

**ప్రశ్న 17. ఆడిట్ జరిపేందుకు ముందుగా సమాచారం తెలియజేయాల్సి ఉంటుందా.?**

**జవాబు:** అవును. ముందస్తు సమాచారం ఇవ్వడం తప్పనిసరి. ఆడిట్నిర్వహించేందుకు కనీసం 15 రోజుల ముందుగా పన్ను చెల్లింపుదారుకు సమాచారం ఇవ్వాలి.

**ప్రశ్న 18. ఆడిట్ ఎప్పటిలోగా పూర్తిచేయాలి.?**

**జవాబు:** ఆడిట్‌ను మొదలుపెట్టిన 3 నెలల లోగా లేదా తదుపరి కమిషనర్ అనుమతి మేరకు మరో 6 మాసాల లోగా, పూర్తి చేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న 19. ఆడిట్ ప్రారంభ తేదీ అంటేఏమిటి.?**

**జవాబు:** ఆడిట్ ప్రారంభ తేదీ చాలా ముఖ్యమైంది. ఎందుకంటే మొదలు పెట్టిన తర్వాత నిర్ణీత గడువు లోగా దానిని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆడిట్ మొదలు పెట్టిన తేదీ అనేది ఈ దిగువ తెలిపిన వాటిలో ఏది తర్వాత జరిగితే అది.

- ఏ) ఆడిట్ అధికారులు అడిగినట్టి రికార్డులు / అకౌంట్లు వారికి ఏ తేదీన అందజేస్తే ఆ తేదీ, లేదా
- బీ) పన్ను చెల్లింపుదారు వ్యాపారస్థలంలో వాస్తవిక ఆడిట్ మొదలైన తేదీ.

**ప్రశ్న 20. ఆడిట్ నోటీసు అందుకున్న పన్ను చెల్లింపుదారు ఏమి చేయాలి.?**

**జవాబు:** పన్ను చెల్లింపుదారు చేయాల్సినవి.

ఏ) అందుబాటులో ఉన్న లేదా అధికారులు కోరిన అకౌంట్లు / రికార్డులు వారికి అందుబాటులో ఉంచడం,

బీ) ఆడిట్ నిర్వహణకు అధికారులు అడిగిన సమాచారాన్ని వారికి సమకూర్చడం,

సీ) సకాలంలో ఆడిట్ పూర్తికి వారికి సహకారం అందించడం.

**ప్రశ్న 21. ఆడిట్ పూర్తయిన తర్వాత తగినస్థాయి అధికారి చేపట్టే చర్యలేమిటి.?**

**జవాబు:** తగిన స్థాయి అధికారి ఆడిట్ పూర్తయిన వెంటనే తాను నిర్ధారణకు వచ్చిన విషయాల గురించి, వాటికి గల కారణాల గురించి, పన్ను చెల్లింపుదారుకు సదరు నిర్ధారణలకు సంబంధించి ఉండే హక్కుల గురించి,బాధ్యతల గురించి పన్ను చెల్లింపుదారుకు తెలియపర్చాలి.

**ప్రశ్న 22. ప్రత్యేక ఆడిట్‌ను ఏ సందర్భంలో జరుపుతారు.?**

**జవాబు:** తనిఖీ, దర్యాప్తు మొదలైనవి జరిపే సందర్భంగా కేసు చాలా సంక్లిష్టమైందిగా లేదా రాబట్టాల్సిన రెవెన్యూ మరీ భారీమొత్తంలో ఉండడం వంటి పరిమిత పరిస్థితుల్లో ప్రత్యేక ఆడిట్ జరిపించవచ్చు. నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 50 ప్రకారం ఇందుకు సంబంధించిన అధికారం సంబంధిత అధికారికి ఉంటుంది.

**ప్రశ్న 23. ప్రత్యేక ఆడిట్‌కు నోటీసు ఎవరు జారీచేస్తారు.?**

**జవాబు:** కమిషనర్ ముందస్తు అనుమతి ఇచ్చిన తర్వాతనే ప్రత్యేక ఆడిట్ నోటీసు జారీ చేస్తారు.

**ప్రశ్న 24. ప్రత్యేక ఆడిట్ ఎవరు జరుపుతారు.?**

**జవాబు:** కమిషనర్ ద్వారా నామినేట్ చేయబడిన చార్టర్డ్ అకౌంటెంట్ లేదా కాస్ట్ అకౌంటెంట్ ఈ ఆడిట్ జరుపుతారు.

**ప్రశ్న 25. స్పెషల్ ఆడిట్ నివేదిక సమర్పించేందుకు ఎప్పటివరకు గడువు ఉంటుంది.?**

**జవాబు:** 90 రోజుల గడువు లోపల ఆడిటర్ నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. దీనిని మరో 90 రోజుల వరకు పొడిగించవచ్చు.

**ప్రశ్న 26. ప్రత్యేక ఆడిట్ ఖర్చు ఎవరు భరిస్తారు.?**

రికార్డుల పరిశీలన, ఆడిట్ వ్యయం, ఆడిటర్‌కు చెల్లించాల్సిన రుసుముతో సహా, అన్ని ఖర్చులను కమిషనర్ నిర్ణయించి చెల్లిస్తారు.

**ప్రశ్న 27. ప్రత్యేక ఆడిట్ తర్వాత పన్ను అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారు.?**

**జవాబు:** ప్రత్యేక ఆడిట్ ఫలితాలు/పరిశీలనల ఆధారంగా, నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 51 ప్రకారం చర్యలు తీసుకుంటారు.

# పన్ను వాపసు (రిఫండ్స్)

## 14. పన్ను వాపసు (రిఫండ్స్)

**ప్రశ్న: 1. పన్ను వాపసు అంటే ఏమిటి.?**

**జవాబు:** నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 38లో పన్ను వాపసు (రిఫండ్) గురించి చర్చించడమైంది. సెక్షన్ 38(2) నిబంధనల ప్రకారం 'రిఫండ్'లో భారత్ నుంచి విదేశాలకు ఎగుమతి చేసిన సరుకులు మరియు లేదా సేవలు లేదా భారత్ నుంచి విదేశాలకు ఎగుమతి చేసిన సరుకులు మరియు లేదా సేవలకోసం వినియోగించుకున్న ఇన్‌పుట్స్ లేదా ఇన్‌పుట్ సేవలపై కట్టిన పన్ను వాపసు లేదా ఎగుమతులుగా భావింపబడే సరుకుల సరఫరాపై చెల్లించిన పన్ను వాపసు లేదా ఉపయోగించని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రిఫండ్ ఉంటాయి.

**ప్రశ్న: 2. ఉపయోగించని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రిఫండ్‌గా అనుమతించబడుతుందా.?**

**జవాబు:** అవును. అయితే సెక్షన్ 38 సబ్-సెక్షన్ (2) ప్రకారం దిగువ సందర్భాలలో మాత్రమే రిఫండ్ అనుమతించబడుతుంది.

I. ఎగుమతి సుంకం చెల్లించాల్సిన అవసరం లేని సరుకుల ఎగుమతి,

II. సేవల ఎగుమతి,

III. ఇన్‌పుట్స్ పై పన్నురేటు అధికంగా ఉండి ఔట్‌పుట్స్ పై పన్నురేటు తక్కువగా ఉండడం వల్ల క్రెడిట్ పోగుపడి ఉండడం.

**ప్రశ్న: 3. భారత్ వెలుపల ప్రాంతానికి ఎగుమతి చేసి సరుకులు ఎగుమతి సుంకానికి అర్హమైనవి అయితే ఐటీసీ రిఫండ్ ఉంటుందా.?**

**జవాబు:** లేదు. (నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 38(2) రెండవ నిబంధన ప్రకారం అందుకు వీలు లేదు).

**ప్రశ్న4. ఆర్థిక సంవత్సరం చివరన (జీఎస్టీ ప్రవేశపెట్టిన తర్వాత) స్టాక్‌లో ఉండిపోయిన సరుకులపై ఐటీసీ రిఫండ్ పొందవచ్చా.?**

**జవాబు:** లేదు. దీనిని క్యారీ ఫార్వార్డ్ చేయాలని ప్రతిపాదించడమైంది.

**ప్రశ్న5. ఒక పన్ను చెల్లింపుదారు ఐజీఎస్టీ/ సీజీఎస్టీ/ ఎస్‌జీఎస్టీని పొరపాటున రాష్ట్ర అంతర్గత/బయటి సరఫరాల కింద చెల్లించాడు. తదుపరి దాని లక్షణాన్ని వివరించడం జరిగింది. పొరపాటున చెల్లించిన ఐజీఎస్టీని సీజీఎస్టీ/ఎస్‌జీఎస్టీ కింద సర్దుబాటు చేసేయడం జరుగుతుందా.?**

**జవాబు:** లేదు. అతడు తగినరీతిలో పన్ను చెల్లించాలి మరియు పొరపాటున చెల్లించిన పన్ను రిఫండ్ క్లెయిమ్ చేసుకోవాలి. (ఐజీఎస్టీ సెక్షన్30 మరియు జీఎస్టీ సెక్షన్ 53).

**ప్రశ్న6. రాయబార కార్యకార్యాలయాలు మరియు ఐక్య రాజ్య సమితి జరిపే కొనుగోళ్లపై పన్ను ఉంటుందా లేక మినహాయింపు ఇస్తారా.?**

**జవాబు:** పన్ను విధించడం జరుగుతుంది. తదుపరి వారు రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

{ఐక్యరాజ్య సమతి మరియు కాన్సలేట్స్ లేదా రాయబార కార్యాలయాలు యూనిక్ ఐటడెంటిటీ నంబరు తీసుకొని దానిమీదే కొనుగోళ్లు జరిపాలి. అప్పుడా కొనుగోళ్లు సరఫరాదారు యొక్క ఔట్‌వార్డ్ సరఫరాల రిటర్న్ లో వారి నంబరు కింద

కనిపిస్తాయి. వాటిపై పన్ను వాపసు మంజూరు చేస్తారు. దీనికొరకు ప్రత్యేక క్రమాన్ని నోటిపై చేయడం జరుగుతుంది. జీఎస్‌టీ సెక్షన్ 19 (6)}.

**ప్రశ్న 7. రిఫండ్ తీసుకునేందుకు కాలపరిమతి ఏమిటి.?**

**జవాబు:** సంబంధిత తేదీ తర్వాత రెండేళ్ల లోపల సదరు వ్యక్తి నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 38 నిబంధనల ప్రకారం రిఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలి.

**ప్రశ్న 8. అక్రమార్జన సూత్రాన్ని రిఫండ్ విషయంలోనూ వర్తింపజేస్తారా.?**

**జవాబు:** అవును. ఎగమతులు మరియు ఉపయోగించని ఐటీసీకి మాత్రం మినహాయింపు ఉంటుంది, సెక్షన్ 38 స్-సెక్షన్ (2) నిబంధనల మేరకు (పైన ఇచ్చిన 2వ ప్రశ్నను కూడా చదవండి).

**ప్రశ్న 9. ఒకవేళ పన్నును వినియోగదారునికి బదలాయించడం జరిగితే రిఫండ్ అనుమతిస్తారా.?**

**జవాబు:** అవును. అయితే అలా లెక్కగట్టిన సొమ్మును వినియోగదారుల సంక్షేమ నిధికి జమ చేస్తారు.

**ప్రశ్న 10. రిఫండ్ అనుమతికి ఏదైనా కాలపరిమితి అంటూ ఉందా.?**

**జవాబు:** అవును. అన్ని సందర్భాల్లో 90 రోజులు. సెక్షన్ 38 సబ్-సెక్షన్ (4ఏ) కింద యావత్తు మొత్తంలో రిఫండ్ 80 శాతం వరకు ఉండే కొన్ని తరగతుల ఎగుమతులకు మాత్రం మినహాయింపు ఉంటుంది. ఒకవేళ రిఫండ్ మూడు మాసాల్లో మంజూరు చేయని పక్షంలో డిపార్టుమెంటు వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న 11. డిపార్టుమెంటు రిఫండ్‌ను నిలిప వేయవచ్చా.?**

**జవాబు:** అవును. దిగువ తెలిపిన పరిస్థితుల్లో రిఫండ్‌ను నిలిపివేయవచ్చు.

- రిజిస్టర్డ్ డీలరు రిటర్న్ (లు) సమర్పించకపోతే, వాటిని సమర్పించేంతవరకు,
- రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు ఏదైనా పన్ను, వడ్డీ లేదా జరిమానా కట్టాల్సి ఉండి, దానిపై అపెలేట్ అథారిటీ/ట్రిబ్యునల్/కోర్టు ఎలాంటి స్టే ఇవ్వని పక్షంలో, సదరు పన్ను, వడ్డీ లేదా జరిమానా కట్టేంతవరకు,
- [రిఫండ్ చేయాల్సిన మొత్తంలోనుంచి తగినస్థాయి అధికారి డీలరు చెల్లించని పన్ను లు ఏవైనా ఉంటే వాటిని రాబట్టుకోవచ్చు].
- రిఫండ్ ఆర్డర్ అపీలు కింద ఉంటే, సదరు రిఫండ్ మంజూరు వల్ల రెవెన్యూకు భంగం వాటిల్లుతుందని బావించిన పక్షంలో కమిషనర్/ బోర్డు రిఫండ్‌ను నిలిపివేయవచ్చు – (నమూనా జీఎస్టీ చట్టం సెక్షన్ 38 (9) ప్రకారం).

**ప్రశ్న 12. పైన 11(సీ)లో చర్చించినట్టుగా, సెక్షస్ 38 (9) కింద రిఫండ్ నిలిపివేసిన పక్షంలో పన్ను చెల్లింపుదారుకు వడ్డీ చెల్లిస్తారా.?**

**జవాబు:** అపీల్ ఫలితంగా లేదా తదుపరి కార్యాచరణ వల్ల పన్ను చెల్లింపుదారు రిఫండ్‌కు అర్హుడైతే వడ్డీ కూడా కలిపి చెల్లించబడుతుంది.

**ప్రశ్న 13. రిఫండ్‌కు కనీస ప్రవేశ పరిమితి అంటూ ఏదైనా ఉందా.?**

**జవాబు:** రూ. 1000 లోపు రిఫండ్ మంజూరు చేయబడదు. (నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 38 (11)).

**ప్రశ్న 14. ఇదివరకటి చట్టాల కింద ఏర్పడిన రిఫండ్‌ల పరిస్థితి ఏమిటి.?**

**జవాబు:** ఇదివరకటి చట్టాల కింద ఇవ్వాల్సిన రిఫండ్‌ను ఆయా చట్టాల ప్రకారం నగదు రూపంలో (సీజీఎస్‌టీ కింద) లేదా ఇదివరకటి చట్ట నిబంధనల ప్రకారం (ఎస్‌జీస్‌టీ కింద) చెల్లించబడుతుంది. దీనిని ఐటీసీ రూపంలో మాత్రం వాడుకునేందుకు వీలులేదు. (నమూనా జీఎస్‌టీ చట్టం సెక్షన్ 156, 157, మరియు 158).

**ప్రశ్న 15. పత్రాల తనిఖీ కంటే ముందే రిఫండ్ ఇవ్వడం జరుగుతుందా.?**

**జవాబు:** 80 శాతం వరకు రిఫండ్ ఇవ్వాల్సిన కొన్ని తరగతుల ఎగుమతుల రిఫండ్‌లు, సెక్షన్ 38(4ఏ)లో సూచించిన షరతులు నియంత్రణలకు లోబడి, తనిఖీకి ముందే మంజూరు చేయబడతాయి.

**ప్రశ్న 16. ఎగుమతుల కింద రిఫండ్‌లు ఇవ్వాల్సి వస్తే, రిఫండ్ మంజూరుకు బీఆర్‌సీ తప్పనిసరి అవుతుందా.?**

**జవాబు:** ఎగుమతిదారుకు ఎగుమతి లావాదేవీల మొత్తాలు సంవత్సర కాలం లోపు అందుతాయి కనుక రిఫండ్ దరఖాస్తు నాటికి బీఆర్‌సీ అందుబాటులో ఉండకపోవచ్చు. ఒకవేళ ఎగుమతుల విలువ ముందే అడ్వాన్స్ రూపంలో అందితే బీఆర్‌సీ అందుబాటులో ఉండవచ్చు. అప్పుడు బీఆర్‌సీ వివరాల సమర్పణ ఆధారంగానే రిఫండ్ ఏడాది కాలపు కనీస గడువు లోపల లేదా ఆర్‌బీఐ

పొడిగించిన గడువు ప్రకారం చెల్లించవచ్చు. డీజీఎఫ్‌టీ (DGFT) లోని ఈ-బార్‌సీ (e-BRCమాడ్యూల్ జీఎస్‌టీ మాడ్యూల్‌కు కలుపబడుతుంది.

అయితే సేవల ఎగుమతికి సంబంధించి మాత్రం రిఫండ్‌కు ముందే బీఆర్‌సీ తప్పనిసరిగా అవసరమవుతుంది.

**ప్రశ్న 17. ఎగుమతులు లేదా ఎగుమతులుగా పరిగణింపడే సరఫరాల విషయంలో అక్రమార్జన సూత్రాన్ని వర్తింపజేస్తారా.?**

**జవాబు:** వాస్తవికంగా సరుకులు లేదా సేవల ఎగుమతి జరిగితే గ్రహీత పన్ను ప్రాదేశిక పరిధికి వెలుపల ఉండాలి కనుక అక్రమార్జన సూత్రం వర్తింపజేయం కుదరదు. ఎగుమతులుగా పరిగణింపబడే సరఫరాల విషయంలో మాత్రం దీనిని వర్తింపజేస్తారు.

**ప్రశ్న 18. తన విషయంలో అక్రమార్జన సూత్రం వర్తించదని ఎవరైనా వ్యక్తి ఎలా రుజువు చేస్తాడు.?**

**జవాబు:** సంబంధిత వ్యక్తి తాను చెల్లించిన పన్ను మరియు వడ్డీ మొత్తం, లేదా రిఫండ్‌కు సంబంధించి క్లెయిమ్ చేయబడిన మరే ఇతర చెల్లించిన మొత్తం తాను మరే ఇతర వ్యక్తికి బదలాయించలేదని రుజువు చేసే పత్రా(లు), ఆధారా(లు) సమర్పించాల్సి ఉంటుంది. – సెక్షన్ 38(3)బీ.

తదుపరి, పన్ను చెల్లింపుదారులకు ఊరట కలిగించే నిమిత్తం పైన తెలిపిన సబ్-సెక్షన్ రిఫండ్ మొత్తం రూ.5 లక్షల లోపు అయితే స్వయం-ప్రకటన మాత్రమే సరిపోతుందని కూడా తెలియజేస్తున్నది.

**ప్రశ్న 19. ప్రస్తుత వ్యాట్/సీఎస్‌టీ కింద ఎగుమతి వ్యాపారులు ఎలాంటి పన్ను చెల్లించకుండానే ప్రకటన పత్రం సమర్పించి సరుకులు కొనుగోలు చేయగలుగుతున్నారు. జీఎస్‌టీ కింద కూడా ఇలాంటి వ్యవస్థ ఉంటుందా.?**

**జవాబు:** ఉండదు. జీఎస్‌టీలో అలాంటి ఏర్పాటు ఏదీ లేదు. వారు పన్ను చెల్లించి సరుకులు కొనుగోలు చేయాలి మరియు పోగుపడిన ఐటీసీని సెక్షన్ 38(2)లో చర్చించిన నిబంధనల మేరకు క్లెయిమ్ సమర్పించి రిఫండ్ పొందవచ్చు.

**ప్రశ్న 20. ప్రస్తుతం కేంద్ర చట్టం కింద ఎగుమతి దారులు డ్యూటీ చెల్లించిన ఇన్‌పుట్‌లు పొందేందుకు అర్హత కలిగి ఉన్నారు. దానిపై ఐటీసీని పొంది డ్యూటీ చెల్లింపు తర్వాత (ఐటీసీని ఉపయోగించుకొని) సరుకులు ఎగుమతి చేయగలుగుతున్నారు. తదుపరి ఎగుమతులపై చెల్లించిన సుంకాన్ని రిఫండ్ కింద క్లెయిమ్ చేయగలుగుతున్నారు. జీఎస్‌టీ కింద ఈ వ్యవస్థ కొనసాగుతుందా.?**

**జవాబు:** జీఎస్‌టీ కింద ఎగుమతులు జీరోరేటెడ్‌గా ఉంటాయి. అంటే ఎగుమతి సరుకులకు ఎలాంటి వాస్తవిక పన్ను లయబిలిటీ ఉండదు, కానీ అలాంటి ఎగుమతుల కోసం ఉపయోగించే ఇన్‌పుట్‌లపై మాత్రం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. జీఎస్‌టీ కింద పోగుపడిన ఇన్‌పుట్‌లు మరియ తయారీ ఎగుమతి సరుకులపై రిఫండ్ అనుమతిస్తారు.

# అభ్యర్థనలు – వసూళ్లు

## 15. అభ్యర్థనలు – వసూళ్లు

**ప్రశ్న 1. తక్కువగా చెల్లించిన లేదా అసలు చెల్లించని లేదా పొరపాటున వాపసు చేయబడిన లేదా ఉత్పాదకాల కొనుగోళ్ల పన్ను మినహాయింపు (ఇన్పుట్ టాక్స్ క్రెడిట్-ITC) మొత్తాన్ని తప్పుదోవన వినియోగించుకుంటే తిరిగి రాబట్టుకునేందుకు వర్తించే సెక్షన్ ఏది?**

**జవాబు:** మోసం/గోప్యత/తప్పుగా ప్రకటించలేదని స్పష్టమైన కేసులలో అయితే సెక్షన్ 51ఎ వర్తిస్తుంది. మోసం/గోప్యత/తప్పుగా ప్రకటించినట్లు తేలితే సెక్షన్ 51బి వర్తిస్తుంది.

**ప్రశ్న 2. పన్ను చెల్లించాల్సిన వ్యక్తి సెక్షన్ 51ఎ కింద నోటీసు జారీ చేసేలోగా అభ్యర్థన మొత్తాన్ని వడ్డీతో కలిపి చెల్లించవచ్చా?**

**జవాబు:** చెల్లించవచ్చు. అలాంటి సందర్భాలలో సంబంధిత అధికారి నోటీసు జారీచేసే వీల్లేదు.

**ప్రశ్న 3: సెక్షన్ 51ఎ కింద నోటీసు జారీచేశాక సదరు వ్యక్తి చెల్లింపు చేస్తే ఆ కేసుపై తుది నిర్ణయం అవసరమా?**

**జవాబు:** సెక్షన్ 51ఎ, ఉప సెక్షన్ (1) కింద నోటీసు అందుకున్న వ్యక్తి 30 రోజులలోగా వడ్డీతో కలిపి పన్ను చెల్లించినట్లయితే జరిమానా చెల్లించనక్కర లేదు. అంతేకాకుండా ఆ నోటీసుకు సంబంధించిన తదుపరి చర్యలన్నీ ముగిసినట్లే పరిగణించాలి.

**ప్రశ్న 4: సెక్షన్ 51ఎ/బి కింద సంజాయిషీ నోటీసు జారీకి తగిన తేదీ ఏది?**

**జవాబు:** వార్షిక లెక్కల పట్టిక (రిటర్న్) వాస్తవ దాఖలు రోజే తగిన తేదీ... అయితే, దాఖలు చేయాల్సిన తేదీలోపు రిటర్ను దాఖలైందా, కాలేదా అన్నది పరిగణనలోకి వస్తుంది.

**ప్రశ్న 5: సెక్షన్ 51ఎ/బి కింద సంజాయిషీ నోటీసు జారీ లేదా తుది నిర్ణయానికి నిర్దేశిత వ్యవధి ఏదైనా ఉందా?**

**జవాబు:** సంజాయిషీ నోటీసు జారీకి నిర్దేశిత వ్యవధి ఏదీ లేదు. అయితే, సెక్షన్ 51ఎ కింద కేసులలో నోటీసు జారీ లేదా తుది నిర్ణయ ప్రక్రియ సంబంధిత తేదీ నుంచి మూడేళ్లలోపు, సెక్షన్ 51బి కింద కేసులలో అయితే ఐదేళ్లలోపు పూర్తికావాలి.

**ప్రశ్న 6: పన్ను చెల్లించాల్సిన వ్యక్తికి సెక్షన్ 51బి కింద నోటీసు జారీ చేసేలోగా అభ్యర్థన మొత్తాన్ని అతడు వడ్డీతో కలిపి చెల్లించవచ్చా?**

**జవాబు:** చెల్లించవచ్చు. ఉప సెక్షన్ (1) కింద నోటీసు జారీ, ఉప సెక్షన్ (2) కింద స్టేట్‌మెంట్ జారీకి ముందు పన్ను చెల్లించాల్సిన వ్యక్తి ఆ పన్ను మొత్తాన్ని వడ్డీతోపాటు 15 శాతం జరిమానాతో చెల్లించవచ్చు. ఇందుకోసం తన సొంత లెక్కల ప్రకారం లేదా సముచిత అధికారి అంచనా వేసిన ప్రకారం చెల్లించే వీలుంది. అలాంటి సందర్భాల్లో నోటీసు జారీ చేయరాదు.

**ప్రశ్న 7: సెక్షన్ 51బి కింద నోటీసు జారీ చేశాక సదరు వ్యక్తి చెల్లింపు చేస్తే ఆ కేసుపై తుది నిర్ణయం అవసరమా?**

**జవాబు:** పన్ను/వడ్డీతోపాటు జరిమానా కలిపి చెల్లించినట్లయితే తుది నిర్ణయం అవసరం ఉండదు. ఉప సెక్షన్ (1) కింద నోటీసు నోటీసు అందుకున్న వ్యక్తి పన్ను మొత్తం, దానిపై వడ్డీతోపాటు 25 శాతం జరిమానాను 30 రోజుల్లోగా జమచేస్తే ఆ నోటీసుకు సంబంధించిన అన్ని చర్యలూ ముగిసినట్లే పరిగణించాలి.

**ప్రశ్న 8: సెక్షన్ 51బి కింద నోటీసు జారీతోపాటు చెల్లించాల్సిన పన్ను, జరిమానాను నిర్ధారిస్తూ ఆదేశాలు జారీ అయిన పక్షంలో సదరు నోటీసుకింద జరిమానా తగ్గించి చెల్లించే వెసులుబాటు ఏదైనా ఉందా?**

**జవాబు:** ఉంది. ఆదేశాలు అందుకున్న 30 రోజుల్లోగా పన్ను/వడ్డీతోపాటు 50 శాతం జరిమానాను సదరు వ్యక్తి చెల్లించాల్సి ఉంటుంది. సెక్షన్ 51 బి, ఉప సెక్షన్ (6) కింద ఆదేశాలు జారీ అయిన పక్షంలో పన్ను, వడ్డీతోపాటు జరిమానాలో 50 శాతానికి సమానమైన పన్ను మొత్తాన్ని 30 రోజుల్లోగా చెల్లిస్తే సదరు పన్నుకు సంబంధించి అన్ని చర్యలూ ముగిసినట్లే పరిగణించాలి.

**ప్రశ్న 9: సెక్షన్ 51ఎ, బిల కింద నోటీసులు జారీచేసినా మూడేళ్లు (51ఎ), ఐదేళ్ల (51బి) వ్యవధిలో ఆదేశాలు జారీ కాకపోతే ఏమవుతుంది?**

**జవాబు:** సెక్షన్ 51ఎ (7) ప్రకారం మూడేళ్లలోగా, సెక్షన్ 51 బి (8) ప్రకారం ఐదేళ్లలోగా ఆదేశాలు జారీ కాకపోతే న్యాయ నిర్ణయ ప్రక్రియ ముగిసినట్లు పరిగణించవచ్చునని వస్తుసేవల పన్ను నమూనా చట్టం (మోడల్ జీఎస్టీ లా-MGL) నిర్దేశిస్తోంది.

**ప్రశ్న 10: ఒక వ్యక్తి మరొక వ్యక్తి నుంచి వసూలు చేసిన పన్నును ప్రభుత్వానికి జమ చేయకపోతే ఏమవుతుంది?**

**జవాబు:** వస్తుసేవల పన్ను నమూనా చట్టం సెక్షన్ 52 ప్రకారం... ఇతరుల నుంచి ఈ చట్టం కింద పన్ను వసూలు చేసే ప్రతి వ్యక్తీ తప్పనిసరిగా ఆ మొత్తాన్ని కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమ చేయాల్సిందే. సరఫరా చేసిన ఏ వస్తువులపై పన్ను వసూలు చేశాడో అవి పన్ను విధించదగినవా, కాదా అన్నదానితో దీనికి నిమిత్తం లేదు.

**ప్రశ్న 11: వసూలు చేసిన పన్నును ప్రభుత్వానికి జమ చేయకుండా సెక్షన్ 52కు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై తీసుకోదగిన చర్య ఏమిటి?**

**జవాబు:** నోటీసు జారీచేయాలి. సహజ న్యాయ సూత్రావళిని అనుసరించడంతోపాటు నోటీసు జారీచేసిన తేదీనుంచి కచ్చితంగా ఏడాదిలోగా ఆదేశాలు జారీ చేయాలి. అయితే, సంజాయిషీ నోటీసు ఇవ్వడానికి నిర్దేశిత కాలావధి ఏదీ లేదు. అటువంటి ఉదంతాలలో పదేళ్ల తర్వాత కూడా పన్ను వసూలు చేయవచ్చు.

**ప్రశ్న 12: సెక్షన్ 52 కింద వసూలు చేసిన పన్నును జమచేయని ఉదంతాలలో నోటీసు జారీకి నిర్దేశిత కాలావధి ఏమైనా ఉందా?**

**జవాబు:** లేదు... అలాంటి కాలావధి ఏదీ లేదు. అటువంటి ఉదంతాలను కనుగొన్నట్లయితే కాలావధితో నిమిత్తం లేకుండా నోటీసు జారీ చేయవచ్చు. అయితే, నోటీసు జారీచేశాక మాత్రం ఆ తేదీనుంచి ఏడాదిలోగా ఆదేశాలు జారీ చేయడం తప్పనిసరి.

**ప్రశ్న 13: పన్ను వసూళ్ల కోసం సంబంధిత అధికారి అనుసరిందగిన పద్ధతులేమిటి?**

**జవాబు: సంబంధిత అధికారికిగల వెసులుబాట్లు కిందివిధంగా ఉంటాయి:-**

- **ఎ)** అటువంటి వ్యక్తులకు చెల్లించాల్సిన మొత్తం ఏదైనా ఉంటే అందులోనుంచి మినహాయించుకునే వెసులుబాటు లేదా మరో అధికారి పరిధిలో ఉంటే సదరు అధికారిని ఆ మేరకు కోరవచ్చు.
- **బి)** సదరు వ్యక్తినుంచి నేరుగా వసూలు చేయవచ్చు లేదా మరో అధికారి పరిధిలో ఉంటే సంబంధిత వ్యక్తికి చెందిన వస్తువులను స్వాధీనం చేసుకుని వాటి అమ్మకంద్వారా రాబట్టాలని కోరవచ్చు.

సి) పన్ను జమ చేయాల్సిన వ్యక్తికి బకాయిపడిన వారు లేదా సొమ్ము చెల్లించాల్సినవారు లేదా వారికి సంబంధించిన నగదు కలిగిన, అందుకోబోయే వ్యక్తులకు సముచిత అధికారి లిఖితపూర్వక నోటీసు జారీద్వారా కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు పన్నును జమచేయాల్సిందిగా కోరవచ్చు.

డి) తగిన ఉన్నతధికార స్థానం ఆమోదంతో సదరు వ్యక్తి సొంత లేదా అతని నియంత్రణలోని స్థిర, చరాస్తులను జప్తు చేసి, సొమ్ము చెల్లించేదాకా స్వాధీనంలో ఉంచుకోవచ్చు. అటువంటి చర్య తర్వాత కూడా 30 రోజులపాటు సదరు ఆస్తులను విక్రయించి తద్వారా లభించే మొత్తం నుంచి అతడు చెల్లించాల్సిన పన్నుతోపాటు విక్రయ లావాదేవీల వ్యయాన్ని మినహాయించి, మిగిలిన సొమ్మును అతడికి ముట్టచెప్పవచ్చు.

ఇ) పన్ను చెల్లించాల్సిన వ్యక్తి బకాయి పడిన మొత్తాన్ని నిర్ధారిస్తూ తయారుచేసిన ధ్రువీకరణ పత్రాన్ని అతడి సొంత జిల్లా కలెక్టరుకు పంపవచ్చు. దాన్ని అందుకున్న తర్వాత సదరు జిల్లాలో అతడికేపైనా ఆస్తులున్నా, అక్కడ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నా, పన్ను బకాయి మొత్తాన్ని భూమి శిస్తు బకాయి వసూలు రూపేణా కలెక్టర్ అతడినుంచి రాబట్టే వీలుంటుంది.

**ప్రశ్న 14: పన్ను బకాయిలను వాయిదాల్లో చెల్లించేందుకు అనుమతించే అధికారం సంబంధిత అధికారికి ఉందా?**

**జవాబు:** ఉంది. పన్ను స్వీయ మదింపేతర సందర్భాలకు మాత్రమే ఇది పరిమితం. చెల్లింపు గడువును కమిషనర్/చీఫ్ కమిషనర్ పొడిగించవచ్చు లేదా

స్వీయ మదింపు రిటర్నులలో దేనిలోనూ పేర్కొన్నది కాకుండా బకాయి పన్నులో ఎంత మొత్తమైనా చెల్లించేందుకు చట్టం ప్రకారం అనుమతించవచ్చు. సెక్షన్ 36 కింద నిర్దేశించిన నిబంధనలు, షరతులకు లోబడి వడ్డీసహా చెల్లింపు ప్రాతిపదికన సదరు వ్యక్తికి 24 నెలవారీ వాయిదాలకు మించకుండా సమయం ఇచ్చే వీలుంది. అయితే, ఏ ఒక్క వాయిదానైనా నిర్దిష్ట తేదీలోగా జమ చేయకపోతే ఆనాటికి ఎంత చెల్లించాల్సి ఉన్నదో ఆ మొత్తం సొమ్ము బకాయిగా పరిగణించబడి మరోసారి నోటీసుతో నిమిత్తం లేకుండా వసూలు చేయబడుతుంది.

**ప్రశ్న 15: పునర్విచారణ/సవరణ అభ్యర్థనపై విచారణ సందర్భంగా నిర్ధారిత పన్ను మొత్తం పెంచబడితే ఏమవుతుంది?**

**జవాబు:** పెంచిన బకాయి పన్ను మొత్తాన్ని మాత్రమే పేర్కొంటూ అభ్యర్థన నోటీసును జారీ చేయాల్సి ఉంటుంది. పునర్విచారణ/సవరణ అభ్యర్థన పరిష్కారానికి ముందే నిర్ధారించిన పన్ను వసూలు ప్రక్రియను అంతకుముందున్న దశనుంచే కొనసాగించవచ్చు.

**ప్రశ్న 16: పన్ను చెల్లింపుదారుపై కొంత పన్ను చెల్లించాల్సిన బాధ్యత ఉండగా తన వ్యాపారాన్ని అతడు మరో వ్యక్తికి బదలాయిస్తే అప్పటికే అతడిపైగల పన్ను బాధ్యత మాటేమిటి?**

**జవాబు:** పన్ను చెల్లించాల్సిన వ్యక్తి తన వ్యాపారం మొత్తాన్నిలేదా ఓ భాగాన్నిఅమ్మకం, బహుమతి, కౌలు, ఉన్నదున్నట్లు అప్పగింత, అద్దె లేదా ఇతరత్రా రూపాల్లో మరో వ్యక్తికి బదలాయిస్తే ఆ ఇద్దరూ వ్యష్టిగా, సమష్టిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. సదరు వ్యాపార బదిలీ కాలం వరకూ చెల్లింపుదారు నుంచి రావాల్సిన పన్ను, వడ్డీ లేదా జరిమానా బకాయిలు బదిలీనాటికే నిర్ధారితమై ఉన్నా, బదిలీ తర్వాత ఖరారైనా బాధ్యత మాత్రం వారిద్దరిపైనా ఉంటుంది.

**ప్రశ్న 17: ఒక కంపెనీ (పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తి) మూసివేత (లిక్విడేషన్) పరిస్థితి ఏర్పడితే అప్పటికే చెల్లించాల్సిన పన్ను బకాయిల మాటేమిటి?**

**జవాబు:** ఏదైనా కంపెనీ మూసివేసినప్పుడు అంతకుముందుగానీ, ఆ తర్వాతగానీ పన్నులు, బకాయిలు వసూలు కాలేదని నిర్ధారణ అయినప్పుడు, సదరు సంస్థలో అప్పటిదాకా డైరెక్టర్లుగా ఉన్న ప్రతి ఒక్కరూ వ్యష్టిగా, సమష్టిగా చెల్లింపునకు బాధ్యులవుతారు. కంపెనీ వ్యవహారాలకు సంబంధించి తన తీవ్ర నిర్లక్ష్యం, దారుణ కర్తవ్యోపేక్ష లేదా విధుల ఉల్లంఘన వంటివేవీ లేవని, అందువల్ల బకాయిలు చెల్లించకపోవడానికి తాను కారణం కాదన్న వివరణతో కమిషనర్‌ను సంతృప్తి పరచగలిగితే తప్ప డైరెక్టర్లందరూ బాధ్యులే అవుతారు.

**ప్రశ్న 18: ఒక భాగస్వామ్య సంస్థ (పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తి) పన్ను బకాయిల చెల్లింపులో భాగస్వాముల బాధ్యత ఏమిటి?**

**జవాబు:** పన్ను, వడ్డీ, జరిమానాల చెల్లింపులో ఏ భాగస్వామ్య సంస్థలోని భాగస్వాములైనా వ్యష్టిగా, సమష్టిగా బాధ్యులవుతారు. భాగస్వాములలో ఎవరైనా విరమించుకునేట్లయితే ఆ తేదీనాటికి చెల్లించాల్సిన పన్ను, వడ్డీ లేదా జరిమానాలకు సంబంధించి ఆ సమయానికి లేదా ఆ తర్వాత సదరు భాగస్వామికిగల బాధ్యత గురించి కమిషనరుకు లిఖితపూర్వక నోటీసు ద్వారా తెలియజేయాల్సి ఉంటుంది. విరమించుకున్న నెలలోగా సదరు సమాచారం ఇవ్వకపోతే, కమిషనరుకు ఆ వ్యవహారం గురించి ఎరుకపరచే తేదీదాకా భాగస్వామిపై ఆ సంస్థ బకాయిల బాధ్యత కొనసాగుతుంది.

**ప్రశ్న 19: పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తి వ్యాపారాన్ని బాల్యదశలోనివారి తరఫున సంరక్షకుడు లేదా ధర్మకర్త లేదా ప్రతినిధి నిర్వహిస్తున్నట్లయితే సదరు వ్యక్తి పన్ను చెల్లింపు బాధ్యత ఏమవుతుంది?**

**జవాబు:** బాల్యదశలోనివారు, లేదా అశక్తులైనవారి తరఫున లేదా వారి లబ్ధికోసం వ్యాపారాన్ని సంరక్షకుడు/ధర్మకర్త/ప్రతినిధి నిర్వహిస్తున్న సందర్భంలో దానికి సంబంధించి పన్ను, వడ్డీ లేదా జరిమానా చెల్లించాల్సి ఉన్నట్లయితే సదరు సంరక్షకుడు/ధర్మకర్త/ప్రతినిధిపైనే వాటిని విధించాల్సి ఉంటుంది.

**ప్రశ్న20: పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తికిగల హక్కుభుక్తమైన ఆస్తి (ఎస్టేట్) సంరక్షక/మైనర్ వివాదాల న్యాయస్థానం (Court of Wards) నియంత్రణలో ఉన్నపుడు ఏమవుతుంది?**

**జవాబు:** పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తికి వ్యాపారం ఉండి, ఏదైనా న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడి హక్కుభుక్తమైన ఆస్తి నియంత్రణ కోసం సంరక్షక/మైనర్ వివాదాల న్యాయస్థానం/పరిపాలన జనరల్/అధికారిక ధర్మకర్త/మధ్యవర్తి లేదా నిర్వాహకుడు నియమితులైన పక్షంలో సదరు వ్యాపారానికి సంబంధించి ఆ వ్యక్తినుంచి వసూలు చేయాల్సిన పన్ను, వడ్డీ, జరిమానాలను ఆస్తి నియంత్రణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారిపైనే విధించి రాబట్టాల్సి ఉంటుంది.

# జీఎస్టీలో పునర్విచారణలు,

# సమీక్ష – సవరణ

## 16. జీఎస్టీలో పునర్విచారణలు, సమీక్ష – సవరణ

**ప్రశ్న 1: ఏదైనా ఆదేశం లేదా నిర్ణయం తనకు వ్యతిరేకంగా జారీ అయిన పక్షంలో బాధిత వ్యక్తికి పునర్విచారణ కోరే హక్కు ఉందా?**

**జవాబు:** ఉంది. ఏదైనా ఆదేశం లేదా నిర్ణయం తనకు వ్యతిరేకంగా జారీ అయినట్లు భావించిన పక్షంలో బాధిత వ్యక్తికి పునర్విచారణ కోరే హక్కుంది. అయితే, సదరు ఆదేశం "న్యాయ నిర్ణయాధికార స్థానం" (adjudicating authority) జారీ చేసినదై ఉండాలి. అయితే, కొన్ని నిర్ణయాలు - ఆదేశాలపై (సెక్షన్ 93లో పేర్కొన్నవి) మాత్రం పునర్విచారణ కోరే వీలు లేదు.

**ప్రశ్న 2: ఏదైనా ఆదేశం చట్టబద్ధమైది, సరైనది కాదని కేంద్ర వస్తుసేవల పన్ను (CGST) కమిషనర్ భావిస్తే తనంతటతాను దాన్ని సవరించగల వీలుందా?**

**జవాబు:** లేదు. కేంద్ర వస్తుసేవల పన్ను (CGST) కమిషనర్ సదరు ఆదేశాన్ని సవరించజాలరు. దీనికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర వస్తుసేవల పన్ను (SGST) నమూనా చట్టంలో భిన్నమైన నిబంధనలున్నాయి. సీజీఎస్టీ విషయంలో సెక్షన్ 79 (2) ప్రకారం... ఏదైనా ఆదేశం (న్యాయ నిర్ణయాధికార స్థానం జారీచేసినది) చట్టబద్ధమైది, సరైనది కాదని సీజీఎస్టీ కమిషనర్ భావిస్తే అందులో పునర్నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలను నిర్ధారిస్తూ, వాటిపై ప్రథమ పునర్విచారణ స్థానం (ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ-FAA)లో అభ్యర్థన దాఖలు చేయాల్సిందిగా తన కిందిస్థాయి జీఎస్టీ అధికారికి ఆదేశాలు జారీ చేయవచ్చు. అటువంటి అభ్యర్థనను పునర్విచారణ అభ్యర్థనగా ఎఫ్ఎఎ పరిగణించవచ్చు.

**ప్రశ్న 3: ఎఫ్ఎఎ సమక్షంలో అభ్యర్థనను ఎంత కాలంలోగా దాఖలు చేయాలి?**

**జవాబు:** ఆదేశం లేదా నిర్ణయం తెలియజేసిన తేదీ నుంచి మూడు నెలల వ్యవధిని అభ్యర్థన దాఖలుకు కాలపరిమితిగా నిర్ణయించారు.

**ప్రశ్న 4: సీజీఎస్టీ కమిషనర్ ఆదేశాల తర్వాత శాఖాపరంగా పునర్విచారణ అభ్యర్థన/దరఖాస్తు దాఖలుకు కూడా ఈ కాలపరిమితి వర్తిస్తుందా?**

**జవాబు:** అవును. అటువంటి దరఖాస్తులను పునర్విచారణ అభ్యర్థనగా పరిగణించాలి గనుక కాలపరిమితితోపాటు పునర్విచారణ సంబంధిత నిబంధనలన్నీ కూడా సదరు అభ్యర్థనకు వర్తిస్తాయి.

**ప్రశ్న 5: అభ్యర్థన దాఖలులో ఆలస్యాన్ని మన్నించే అధికారం పునర్విచారణ స్థానాని (ఎఫ్ఎఎ)కి ఉందా?**

**జవాబు:** ఉంది. నిర్దేశిత 3 నెలల పరిమితి ముగిసిన రోజు నుంచి అభ్యర్థన దాఖలుకు ఒక నెల ఆలస్యాన్ని సదరు స్థానంలోని అధికారి (3+1) మన్నించవచ్చు. అయితే, సెక్షన్ 79 (4) నిబంధన నిర్దేశిస్తున్న మేరకు ఆలస్యానికి 'తగిన కారణం' ఉండాలి.

**ప్రశ్న 6: పునర్విచారణ అభ్యర్థన దాఖలు నిర్దేశక పత్రంలో పేర్కొన్నవి కాకుండా అదనపు విచారణాంశాలను అనుమతించే అధికారం (ఎఫ్ఎఎ)కి ఉందా?**

**జవాబు:** ఉంది. సదరు విచారణాంశాలు ఉద్దేశపూర్వకంగా విస్మరించినవి లేదా అహేతుకమైనవి కావని సంతృప్తి చెందితే ఎఫ్ఏఏగా వ్యవహరించేవారికి వాటిని అనుమతించే అధికారం ఉంటుంది.

**ప్రశ్న 7: ప్రథమ పునర్విచారణ స్థానం తాను జారీచేసే ఆదేశం గురించి ఎవరికి తెలియజేయాల్సి ఉంటుంది?**

**జవాబు:** ప్రథమ పునర్విచారణ స్థానం తన ఆదేశం నకలును అభ్యర్థనదారుకు, న్యాయ నిర్ణయాధికార స్థానంతోపాటు సంబంధిత అధికారపరిధిగల సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ కమిషనర్లకు అందజేయాలి.

**ప్రశ్న 8: ప్రతి పునర్విచారణ అభ్యర్థనతోపాటు తప్పనిసరి ధరావతు (ముందస్తు చెల్లింపు) మొత్తం ఎంత?**

**జవాబు:** వివాదంలోని మొత్తంలో 10 శాతం (అయితే, ఎస్జీఎస్టీకి సంబంధించి అదనపు నిబంధనలున్నాయి. వీటికోసం నమూనా చట్టాన్ని పరిశీలించవచ్చు... 12, 13 ప్రశ్నలు చూడండి).

**ప్రశ్న 9: వివాదంలోగల మొత్తమంటే ఏమిటి?**

**జవాబు:** ఎంజీఎల్ సెక్షన్ 79(6)లోని వివరణ ప్రకారం "వివాదంలోని మొత్తం" అంటే:-

i) సెక్షన్ 46 లేదా 47 లేదా 48 లేదా 51 కింద నిర్ధారించిన మొత్తం;

ii) జీఎస్టీ జమ (*Credit*) నిబంధన 201 ప్రకారం చెల్లించాల్సిన మొత్తం; అలాగే

iii) విధించిన రుసుము లేదా జరిమానా మొత్తం.

**ప్రశ్న 10: వాస్తవ అధికారి ఆదేశాలలో నిర్దేశించిన సుంకం/అపరాధ రుసుము/జరిమానాను పెంచుతూ/ వాపసు/ఐటీసీ మొత్తాన్ని తగ్గిస్తూ పునర్విచారణ సందర్భంగా ఎఫ్ఏఏ ఆదేశాలు జారీచేయవచ్చా?**

**జవాబు:** జప్తు లేదా వాపసు మొత్తం/ఐటీసీ తగ్గింపునకు బదులుగా సుంకం/అపరాధ రుసుము/జరిమానాను పెంచుతూ ఆదేశం జారీచేసే అధికారం ఎఫ్ఏఏకి ఉంది. అయితే, తనపై ప్రతిపాదిత నష్టదాయక ఆదేశాలమీద సంజాయిషీ ఇచ్చుకునేందుకు అభ్యర్థనదారుకు తగిన అవకాశం ఇచ్చి ఉండాలి (సెక్షన్

79(10)లోని తొలి నిబంధన). ఇక సుంకం పెంపు లేదా ఐటీసీని తప్పుగా వినియోగించుకున్నట్లు నిర్ణయించటానికి సంబంధించి సదరు ఆదేశాలకు ముందు అభ్యర్థనదారుకు తగిన సంజాయిషీ నోటీసు జారీచేసిన తర్వాత మాత్రమే ఎఫ్ఎఏకి ఆ అధికారం ఉంటుంది. అంతేగాక సదరు ఆదేశాలను సెక్షన్ 51కింద నిర్దేశించిన కాలపరిమితిలోపు జారీచేయాలి (సెక్షన్ 79(10)లోని రెండో నిబంధన).

**ప్రశ్న 11: రాష్ట్ర జీఎస్టీ (SGST) కింద ప్రథమ పునర్విచారణ స్థానం ఎదుట అభ్యర్థన దాఖలు కోసం (ఎస్జీఎస్టీ చట్టానికి పరిమితమైన) ధరావతు (ముందస్తు చెల్లింపు)కు సంబంధించిన నిబంధన ఏమిటి?**

**జవాబు:** అభ్యర్థన దాఖలుకు ముందు వివాదంలోని మొత్తంలో 10 శాతం ముందుగా జమ చేయాలి. సీజీఎస్టీ, ఎస్జీఎస్టీలు రెండింటికీ ఇందులో మార్పేమీ ఉండదు. అయితే, ఎస్జీఎస్టీ విషయంలో మాత్రం ఈ 10 శాతానికి అదనంగా "అభ్యర్థనదారు అంగీకరించిన మేరకు తాను సవాలు చేసే ఆదేశంలో పేర్కొన్న పన్ను, వడ్డీ, అపరాధ రుసుము, సుంకం, జరిమానా వంటివి పూర్తిగా చెల్లించాలి." అంతేకాకుండా ఎస్జీఎస్టీ కమిషనర్ ఏ కేసునైనా "తీవ్రమైనది"గా పరిగణిస్తే ధరావతును వివాద మొత్తంలో 50 శాతానికి మించకుండా నిర్ణయించాలని శాఖాపరమైన అధికార స్థానం ప్రథమ పునర్విచారణ స్థానానికి దరఖాస్తు చేయవచ్చు.

**ప్రశ్న 12: "తీవ్రమైన కేసు" అంటే అర్థమేమిటి? (ఎస్జీఎస్టీ చట్టానికే ఇది పరిమితం)**

**జవాబు:** వివాద పన్ను బాధ్యత రూ.25కోట్లకు తక్కువకానిదైనప్పుడు, అలాగే సదరు పన్ను చెల్లింపుదారుపై ఇది నిరూపించదగినదిగా తమశాఖ భావిస్తున్నట్లు ఎస్జీఎస్టీ కమిషనర్ అభిప్రాయం (అందుకు కారణాలను లిఖితపూర్వకంగా

నమోదుచేయాలి) వ్యక్తం చేస్తున్నప్పుడు దాన్ని "తీవ్రమైన కేసు"గా నిర్వచించవచ్చు.

**ప్రశ్న 13: ఎస్జీఎస్టీ చట్టం కింద తన దిగువస్థాయి అధికారులిచ్చిన ఆదేశాన్ని కమిషనర్ సవరించగలరా?**

**జవాబు:** సవరించగలరు. ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 80(1) అందుకు అధికారం ఇస్తోంది. తన దిగువస్థాయి అధికారులు జారీచేసిన ఆదేశాన్ని తన పరిశీలనకు కోరి, తనిఖీ చేయవచ్చు. సదరు ఆదేశం లోటుపాట్లతో కూడినదని, వసూళ్లకు నష్టం కలిగించేదిగా ఉందని భావిస్తే వివరణ ఇవ్వడం కోసం నోటీసుదారుకు తగిన అవకాశమిచ్చి, ఆ తర్వాత సవరించవచ్చు.

**ప్రశ్న 14: సదరు సవరణ ప్రక్రియ కొనసాగుతుండగానే తన దిగువస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాల అమలు నిలిపివేతకు ఎస్జీఎస్టీ కమిషనర్ ఆదేశించవచ్చా?**

**జవాబు:** ఆదేశించవచ్చు.

**ప్రశ్న 15: దిగువస్థాయి అధికారుల ఆదేశాల సవరణలో కమిషనర్ అధికారాలకు అడ్డుకట్టవేసే అవరోధాలు ఏవైనా ఉన్నాయా?**

**జవాబు:** ఉన్నాయి... ఏ ఆదేశాన్నయినా కమిషనర్ ఏయే సందర్భాల్లో సవరించరాదంటే:-

**(ఎ)** సదరు ఆదేశంపై సెక్షన్ 79 లేదా సెక్షన్ 82 లేదా సెక్షన్ 87 లేదా సెక్షన్ 88ల కింద పునర్విచారణ కోరే అవకాశం ఉన్నప్పుడు; లేదా

**(బి)** సదరు ఆదేశం లేదా నిర్ణయం జారీ చేసి, మూడేళ్లు దాటిపోయాక సవరణ కోరినప్పుడు.

**ఈ అవరోధాలతోపాటు మరికొన్ని 'సంకెళ్ల' వివరాల కోసం MGLలోని సెక్షన్ 80ని దయచేసి పరిశీలించండి.**

**ప్రశ్న 16: ఏయే సందర్భాల్లో పునర్విచారణ అభ్యర్థనను స్వీకరించ తిరస్కరించే అధికారాలు ధర్మాసనాని (Tribunal)కి ఉంటాయి?**

**జవాబు:** పునర్విచారణ అభ్యర్థనలో కింది అంశాలు భాగంగా ఉన్నపుడు...

- పన్ను మొత్తం లేదా
- ఉత్పాదకాల కొనుగోళ్ల పన్ను మినహాయింపు లేదా
- పన్ను మొత్తంలో వ్యత్యాసం లేదా
- ఉత్పాదకాల కొనుగోళ్ల పన్ను మినహాయింపు మొత్తంలో వ్యత్యాసం లేదా
- అపరాధ రుసుం మొత్తం లేదా
- రుసుము మొత్తం లేదా రూ.1,00,000కన్నా తక్కువ మొత్తం జరిమానా చెల్లింపు ఆదేశం జారీచేసినప్పుడు... సదరు పునర్విచారణ అభ్యర్థనను స్వీకరించ నిరాకరించే విచక్షణాధికారం ధర్మాసనానికి ఉంటుంది (ఎంజీఎల్‌లోని సెక్షన్ 82(2)ను చూడండి).

**ప్రశ్న 17: ధర్మాసనం ఎదుట పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు కాలపరిమితి ఎంత?**

**జవాబు:** ఆదేశాలు అందిన తేదీ నుంచి దానిపై అభ్యర్థన దాఖలుదాకా మూడు నెలల కాలం.

**ప్రశ్న 18: పునర్విచారణకు అభ్యర్థన దాఖలుకోసం 3 నెలల కాలపరిమితి దాటితే ఆలస్యాన్ని మన్నించే అధికారం ధర్మాసనానికి ఉందా? ఉన్నట్లయితే ఆ పరిమితి ఎంత?**

**జవాబు:** ఉంది... మూడు నెలల పరిమితి దాటిన తర్వాత అభ్యర్థనదారు తగిన కారణం చూపితే ఎంత ఆలస్యమైనా మన్నించే అధికారం ధర్మాసనానికి ఉంటుంది.

**ప్రశ్న 19: ధర్మాసనం ఎదుట అభ్యర్థనదారు తన అభ్యంతర పత్రం దాఖలుకు నిర్దేశించిన కాలపరిమితి ఎంత?**

**జవాబు:** పునర్విచారణ అభ్యర్థన దాఖలు చేసిన తేదీనుంచి 45 రోజులు.

**ప్రశ్న 20: సీజీఎస్టీ, ఎస్జీఎస్టీల కింద ధర్మాసనం ఎదుట పునర్విచారణ అభ్యర్థనల దాఖలు నిబంధనలలో వ్యత్యాసాలేమిటి?**

**జవాబు:**

i) ఆదేశం లేదా నిర్ణయం వల్ల బాధితుడైన వ్యక్తి ఎఫ్ఏఏ ఎదుట పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు సీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 82 కిందగల నిబంధనలే యథాతథంగా ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 82 కింద కూడా ఉంటాయి. చర్చల సందర్భంగా ఈ మేరకు సమానంగా వర్తించేలా నిర్ణయించారు.

*ii)* పైన పేర్కొన్న నిబంధనకు అదనంగా కమిషనర్ జారీచేసిన సవరణ ఆదేశాలపై పునర్విచారణ ధర్మాసనంలో అభ్యర్థన దాఖలు అంశానికి కూడా ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 82 వర్తిస్తుంది.

iii) అయితే, ఎఫ్ఏఏ జారీచేసిన ఆదేశాలపై రెవెన్యూ విభాగం పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు సంబంధించిన నిబంధనలు సీజీఎస్టీ చట్టంలో ఉన్నా వాటిని ఎస్జీఎస్టీ చట్టంలో పొందుపరచలేదు.

సవరణ అధికారాలను ఎస్జీఎస్టీ కమిషనర్ (రాష్ట్రాల్లో ఎఫ్ఎఏగా వ్యవహరించేవారు కమిషనరుకు దిగువస్థాయి అధికారి కావచ్చుగనుక)కు కల్పించడమే ఇందుకు కారణం.

iv) దీంతోపాటు బాధిత వ్యక్తి ఎస్జీఎస్టీ ప్రకారం తనకు వ్యతిరేకంగా జారీ అయిన ఆదేశాలకు అనుగుణంగా తాను అంగీకరించిన మేర పన్ను, వడ్డీ, అపరాధ రుసుము, సుంకం, జరిమానాలను పూర్తిస్థాయిలో ముందస్తుగా జమ చేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న 21: ధరావతుగా జమచేసిన సొమ్ము వాపసు సందర్భంలో వడ్డీ చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:** అవును... అభ్యర్థనదారు సెక్షన్ 79లోని ఉప సెక్షన్ (6)(4) లేదా సెక్షన్ 82లోని ఉప సెక్షన్ (10)/(7) కింద జమచేసిన మొత్తాన్ని ఎఫ్ఎఏ లేదా పునర్విచారణ ధర్మాసనం ఆదేశాల మేరకు వాపసు చేసే సందర్భంలో ఎంజీఎల్‌లోని సెక్షన్ 85 ప్రకారం వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది. సెక్షన్ 39 కింద నిర్దేశిస్తున్న వడ్డీ శాతం ప్రకారం అభ్యర్థనదారు సొమ్ము జమచేసిన నాటినుంచి దాన్ని వాపసు చేసే తేదీదాకా లెక్కగట్టి చెల్లించాలి.

**ప్రశ్న 22: ధర్మాసనం ఆదేశాలపై పునర్విచారణార్హతగల వేదిక ఏది?**

**జవాబు:** హైకోర్టు... కానీ, సదరు అభ్యర్థనలో సెక్షన్ 87(1) కింద చట్టపరమైన ప్రశ్న తలెత్తినట్లు హైకోర్టు సంతృప్తి చెందాల్సి ఉంటుంది. అయితే, ధర్మాసనం జారీచేసిన ఆదేశంలోని అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడంలో సదరు లావాదేవీలపై రెండు లేదా అంతకన్న ఎక్కువ రాష్ట్రాలు లేదా ఓ రాష్ట్రం-కేంద్రం మధ్య భిన్నాభిప్రాయాలున్నపుడు; సరఫరా ప్రదేశానికి సంబంధించి రాష్ట్రాంతర్గత లేదా రాష్ట్రాంతర; లేదా రెండు లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలు లేదా ఒక రాష్ట్రం-

కేంద్రం మధ్య అభిప్రాయభేదాలు ఉన్నపుడు ధర్మాసనం ఆదేశాలపై పునర్విచారణ అభ్యర్థన దాఖలు వేదిక సుప్రీం కోర్టే అవుతుంది తప్ప హైకోర్టు పరిధిలో ఉండదు.

**ప్రశ్న 23: హైకోర్టులో పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు కాలపరిమితి ఎంత?**

**జవాబు:** ఆదేశాలు అందుకున్న తేదీనుంచి అభ్యర్థన దాఖలు తేదీనాటికి 180 రోజులు. అయితే, తగిన కారణం చూపగలిగితే అంతకన్నా ఎక్కువ ఆలస్యమైనా మన్నించే అధికారం హైకోర్టుకుంది.

# ముందస్తు ఆదేశం

# 17. ముందస్తు ఆదేశం

**ప్రశ్న 1: ముందస్తు ఆదేశం (Advance Ruling) అంటే అర్థమేమిటి?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ నమూనా చట్టాల్లోని సెక్షన్ 94 ప్రకారం, 'ముందస్తు ఆదేశం' అంటే... సెక్షన్ 97లో వివరించబడిన అంశాలు, సందేహాలు తదితరాలపై సంబంధిత అధికార స్థానం దరఖాస్తుదారుకు అందజేసే లిఖితపూర్వక నిర్ణయమని అర్థం (సెక్షన్ 99).

**ప్రశ్న 2: సెక్షన్ 97లో వివరించిన అంశాలలో ముందస్తు ఆదేశం కోరదగినవి ఏవి?**

**జవాబు:** దిగువ పేర్కొన్న అంశాలపై ముందస్తు ఆదేశం కోరవచ్చు:-

- **ఎ)** చట్టం కింద వస్తువులు లేదా సేవల వర్గీకరణ;
- **బి)** చట్ట నిబంధనల మేరకు జారీ చేయబడి, పన్ను శాతంతో సంబంధంగల అధికార ప్రకటన అన్వయం;
- **సి)** చట్ట నిబంధనల కింద వస్తువులు లేదా సేవల విలువ నిర్ణయార్థం అనుసరించాల్సిన సూత్రావళి;
- **డి)** ఉత్పాదక కొనుగోళ్లపై చెల్లించిన లేదా చెల్లించాల్సివచ్చే పన్ను మినహాయింపు (ITC) అంగీకార యోగ్యత;
- **ఇ)** ఏవైనా వస్తువులు లేదా సేవలపై చట్టం ప్రకారం పన్ను బాధ్యత నిర్ణయం;
- **ఎఫ్)** చట్టం కింద దరఖాస్తుదారు నమోదు కావాల్సి ఉన్నప్పుడు;
- **జి)** ఏవైనా వస్తువులు సేవలకు సంబంధించి దరఖాస్తుదారు ప్రత్యేకంగా ఏదైనా చేసినప్పుడు అది సదరు అంశం ప్రకారం వస్తువులు లేదా సేవల సరఫరా కిందకు వచ్చే అవకాశం ఉన్నప్పుడు.

**ప్రశ్న 3: ముందస్తు ఆదేశక యంత్రాంగం కలిగి ఉండటంలోని లక్ష్యమేమిటి?**

**జవాబు:** అటువంటి యంత్రాంగం ఏర్పాటుకుగల విస్తృత లక్ష్యం ఏమిటంటే:-

i) దరఖాస్తుదారు చేపట్టబోయే ప్రతిపాదిత కార్యకలాపాల సంబంధిత పన్ను బాధ్యతపై ముందస్తు స్పష్టత ఇవ్వడం;

ii) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు (FDI)లను ఆకర్షించడం;

iii) వివాదాలను తగ్గించడం;

iv) పారదర్శక, చౌకైన పద్ధతిలో వేగంగా ఆదేశాలివ్వడం.

**ప్రశ్న 4: జీఎస్టీ కింద ముందస్తు ఆదేశక యంత్రాంగం (AAR) కూర్పు ఎలా ఉంటుంది?**

**జవాబు:** 'ముందస్తు ఆదేశక యంత్రాంగం' (AAR)లో సీజీఎస్టీ, ఎస్జీఎస్టీల నుంచి చెరొక సభ్యుడు  ఉండాలి. వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమిస్తాయి. వారి నియామకానికి యోగ్యత, అర్హత షరతులు జీఎస్టీ నమూనా చట్ట నిబంధనలలో నిర్దేశించబడ్డాయి (సెక్షన్ 95).

**ప్రశ్న 5: ముందస్తు ఆదేశక యంత్రాంగ ఉత్తరాధికార సంస్థ (అప్పిలేట్ అథారిటీ ఫర్ అడ్వాన్స్డ్ రూలింగ్-AAAR) అంటే ఏమిటి... దాని కూర్పు ఎలా ఉంటుంది?**

**జవాబు:** ఏఏఆర్ ఇచ్చే ముందస్తు ఆదేశాలపై దాఖలయ్యే పునర్విచారణ అభ్యర్థనలను ముందస్తు ఆదేశక యంత్రాంగ ఉత్తరాధికార సంస్థ (AAAR) విచారిస్తుంది. ఇందులో ఇద్దరు సభ్యులుంటారు. వారిలో ఒకరుగా సీజీఎస్టీ చీఫ్ కమిషనర్‌ను కేంద్ర ఎగుమతి-దిగుమతి సుంకాల బోర్డు (CBEC) నియమిస్తుంది. దరఖాస్తుదారుపై అధికార పరిధిగల ఎస్జీఎస్టీ కమిషనర్ మరొక సభ్యుడుగా ఉంటారు (సెక్షన్ 96).

**ప్రశ్న 6: జీఎస్టీ కింద ఏఏఆర్, ఏఏఏఆర్‌ల ఏర్పాటు ఏ విధంగా ఉండవచ్చు?**

**జవాబు:** ప్రతి రాష్ట్రానికీ ఒక ఏఏఆర్, ఏఏఏఆర్ యంత్రాంగాల వంతున ఉంటాయి (సెక్షన్ 95, 96).

**ప్రశ్న 7: ముందస్తు ఆదేశాలు ఎవరెవరికి వర్తిస్తాయి?**

**జవాబు:** ఏఏఆర్, ఏఏఏఆర్‌లు ఇచ్చే ముందస్తు ఆదేశాలు సెక్షన్ 102 ప్రకారం దరఖాస్తుదారు, అతడిపై అధికారపరిధిగల పన్ను అధికారికి మాత్రమే వర్తిస్తాయి. రాష్ట్రంలో దరఖాస్తుదారువంటి ఇతర పన్ను చెల్లించే వ్యక్తులకు వర్తించదన్నది ఇందులోని అంతరార్థం. దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి మాత్రమే సదరు ముందస్తు ఆదేశాలు పరిమితం.

**ప్రశ్న 8: ముందస్తు ఆదేశం వర్తింపునకుగల కాలపరిమితి ఎంత?**

**జవాబు:** ముందస్తు ఆదేశం వర్తింపునకు ఎలాంటి కాలపరిమితిని చట్టం పేర్కొనలేదు. దానికి బదులుగా వాస్తవ ముందస్తు ఆదేశానికి మద్దతునిచ్చే చట్టం, వాస్తవాలు లేదా పరిస్థితులు మారేదాకా అది అమలులో ఉంటుందని సెక్షన్ 102లో నిర్దేశించింది.

**ప్రశ్న 9: ముందస్తు ఆదేశం రద్దుకు అవకాశం ఉందా?**

**జవాబు:** ఉంది... దరఖాస్తుదారు మోసపూరితంగా లేదా వాస్తవాలను దాచిపెట్టడం లేదా వాస్తవాలను వక్రీకరించడంద్వారా ముందస్తు ఆదేశం పొందినట్లు ఏఏఆర్, ఏఏఏఆర్‌లు కనుగొన్న పక్షంలో సెక్షన్ 103 ప్రకారం 'జారీ చేసిన నాటినుంచే' (*ab initio void*) అది రద్దయినట్లు ప్రకటించే వీలుంది. అటువంటి పరిస్థితులలో ముందస్తు ఆదేశమే జారీకాలేదని భావించి సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ చట్టాల్లోని అన్ని నిబంధనలను దరఖాస్తుదారుకు వర్తింపజేయవచ్చు (అయితే, ఇది ముందస్తు ఆదేశం ఇచ్చిన తేదీనుంచి రద్దయినట్లు ప్రకటిస్తూ ఆదేశం జారీచేసిన తేదీ మధ్య కాలాన్ని మినహాయించాలి). కానీ, దరఖాస్తుదారు వాదనను విన్న తర్వాత

మాత్రమే ముందస్తు ఆదేశం రద్దయినట్లు ప్రకటిస్తూ ఉత్తర్వు జారీచేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న 10: ముందస్తు ఆదేశం పొందే ప్రక్రియ ఏమిటి?**

**జవాబు:** ముందస్తు ఆదేశం పొందే ప్రక్రియను సెక్షన్ 97, 98 వివరిస్తున్నాయి. ముందస్తు ఆదేశం పొందగోరే దరఖాస్తుదారు నిర్దేశిత ఫారం, పద్ధతులలో ఏఏఆర్‌కు దరఖాస్తు చేసుకోవాలని సెక్షన్ 97 పేర్కొంటోంది. దరఖాస్తు చేసుకునే సవివర ప్రక్రియ, ఫారం స్వరూపం జీఎస్టీ నమూనా నిబంధనలలో ఇవ్వబడతాయి. ముందస్తు ఆదేశం కోసం దరఖాస్తు అనంతర ప్రక్రియను సెక్షన్ 98 వివరిస్తుంది. దరఖాస్తుదారు ఎవరి పరిధిలోకి వస్తారో సదరు అధికారికి ఏఏఆర్ దరఖాస్తు నకలును పంపి, సంబంధిత రికార్డుల సమర్పణ కోరాల్సి ఉంటుంది. అవి అందిన తర్వాత వాటితోపాటు అవసరమైతే దరఖాస్తుదారు వివరణను తీసుకుని సదరు దరఖాస్తును ఏఏఆర్ పరిశీలిస్తారు. ఆ తర్వాత ఆమోదం లేదా తిరస్కృతి తెలియజేస్తూ ఆదేశం జారీచేస్తారు.

**ప్రశ్న 11: ముందస్తు ఆదేశం కోసం వచ్చిన దరఖాస్తును తోసిపుచ్చక తప్పని పరిస్థితులేమిటి?**

**జవాబు:** కొన్ని పరిస్థితులలో దరఖాస్తును తప్పనిసరిగా తిరస్కరించాల్సి వస్తుంది. వాటి గురించి సెక్షన్ 98(2)లో పేర్కొన్న వివరణలు కిందివిధంగా ఉంటాయి:-

- **ఎ)** దరఖాస్తుపై తలెత్తిన సందేహంమీద దరఖాస్తుదారుకు సంబంధించిన కేసు ఏదైనా ఎఫ్ఎఏ, పునర్విచారణ ధర్మాసనం లేదా ఏదైనా కోర్టు విచారణలో ఉన్నపుడు;

**బి)** దరఖాస్తుపై తలెత్తిన అదేవిధమైన సందేహంమీద దరఖాస్తుదారుకు సంబంధించిన ఏదైనా అంశంమీద ఎఫ్ఎఎ, పునర్విచారణ ధర్మాసనం లేదా ఏదైనా కోర్టు అప్పటికే నిర్ణయం ప్రకటించినప్పుడు;

**సి)** దరఖాస్తుపై తలెత్తిన అదేవిధమైన సందేహంమీద దరఖాస్తుదారుకు సంబంధించి చట్ట నిబంధనల కింద చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నప్పుడు;

**డి)** దరఖాస్తుపై తలెత్తిన అదేవిధమైన సందేహంమీద దరఖాస్తుదారుకు సంబంధించిన కేసులో న్యాయ నిర్ణయాధికార స్థానం లేదా అంచనాల అధికార స్థానం ఏది వర్తిస్తే అది అప్పటికే నిర్ణయం ప్రకటించి ఉన్నప్పుడు. దరఖాస్తును తిరస్కరిస్తూ జారీచేసే ఉత్తర్వు అందుకు కారణాలేమిటో 'సుస్పష్ట' వివరణతో కూడి ఉండాలి.

**ప్రశ్న 12: దరఖాస్తును అంగీకరించిన తర్వాత ఏఏఆర్ అనుసరించాల్సిన ప్రక్రియ ఏమిటి?**

**జవాబు**దరఖాస్తును అంగీకరించినట్లయితే అది అందిన నాటినుంచి 90 రోజులలో ఏఏఆర్ తన ఆదేశాలను ప్రకటించాలి. ఆదేశం ఇచ్చేముందు దరఖాస్తును, దానితోపాటు దరఖాస్తుదారు అందజేసిన ఇతర సమాచారాన్ని తాను లేదా సంబంధిత శాఖాపరమైన అధికారి క్షుణ్నంగా పరిశీలించాలి. అలాగే ఆదేశాలిచ్చే ముందు దరఖాస్తుదారు లేదా వారి అధీకృత ప్రతినిధితోపాటు సదరు అధికార పరిధిగల సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారుల వివరణ కూడా ఏఏఆర్ తప్పక తీసుకోవాలి.

**ప్రశ్న 13: ఏఏఆర్‌లోని సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైతే ఏమవుతుంది?**

**జవాబు:** ఏఏఆర్‌లోని సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలుంటే... ఏయే అంశాలపై తాము విభేదిస్తున్నదీ ఏఏఏఆర్ పరిశీలనకు నివేదించాలి. ఏఏఏఆర్‌లోని సభ్యులు

కూడా ఏఏఆర్ నివేదించిన అంశాలపై ఏకాభిప్రాయం సాధించలేకపోతే ఏ అంశంలో సదరు భేదాభిప్రాయం తొలగలేదో దానిపై ఆదేశం ఇచ్చే వీలు లేదు.

**ప్రశ్న 14: ఏఏఆర్ ఆదేశాలపై పునర్విచారణ కోరేందుకుగల నిబంధనలేమిటి?**

**జవాబు:** ఏఏఏఆర్ సమక్షంలో పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు సంబంధించి జీఎస్టీ నమూనా చట్టంలోని సెక్షన్ 99, 100 వివరిస్తున్నాయి. ఏఏఆర్ పరిశీలనవల్ల బాధితుడైన దరఖాస్తుదారు  పునర్విచారణ కోరుతూ ఏఏఏఆర్‌కు అభ్యర్థన దాఖలు చేసుకోవచ్చు. అలాగే ఏఏఆర్ పరిశీలన ఫలితాలతో సీజీఎస్టీ/ఎస్జీఎస్టీలలోని సంబంధిత పరిధిగల అధికారి కూడా ఏకీభవించకపోతే ఏఏఏఆర్‌లో పునర్విచారణ అభ్యర్థన దాఖలు చేయవచ్చు. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ నిర్దేశిత అధికారి' అంటే ముందస్తు ఆదేశాల దరఖాస్తులకు సంబంధించి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ పాలన యంత్రాంగం నియమితుడైన అధికారి. సదరు అధికారి సాధారణంగా దరఖాస్తుదారు ఉన్న ప్రదేశపు అధికారి పరిధిగలవారై ఉంటారు. అలాంటి సందర్భాల్లో సంబంధిత అధికారి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికార పరిధిగల వారవుతారు. ఇక ఎలాంటి పునర్విచారణ అభ్యర్థనైనా ముందస్తు ఆదేశం అందిన తేదీ నుంచి 30 రోజుల్లోగా దాఖలు చేయాలి. అది నిర్దేశిత రూపంలో ఉండటంతోపాటు నిర్దేశిత పద్ధతిలో దాని పరిశీలన సాగాలి. ఈ మేరకు జీఎస్టీ నమూనా నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. పునర్విచారణ అభ్యర్థన దాఖలైన తర్వాత అభ్యర్థనదారుల వాదన విన్న అనంతరం 90 రోజుల్లోగా పునర్విచారణ స్థానం ఆదేశాలు జారీచేయాలి. పునర్విచారణ అభ్యర్థనలోని ఏ అంశంతోనైనా ఏఏఏఆర్‌లోని సభ్యులు ఏకాభిప్రాయానికి రాలేకపోతే సదరు అభ్యర్థన కింద దానిపై ఎలాంటి ముందస్తు ఆదేశం ఇవ్వరాదని నిర్ణయించాలి.

**ప్రశ్న 15: ఆదేశాలలో పొరపాట్ల దిద్దుబాటుకు ఏఏఆర్, ఏఏఏఆర్‌లు ఉత్తర్వు ఇవ్వవచ్చా?**

**జవాబు:** ఇవ్వవచ్చు. ఆదేశం జారీ అయిన తర్వాత రికార్డుల ప్రకారం అందులో పొరపాట్లు ఏవైనా ఉంటే వాటిని సరిదిద్దడానికి ఆరు నెలల్లోగా ఏఏఆర్, ఏఏఏఆర్‌లు ఉత్తర్వులు ఇచ్చేందుకు చట్టంలోని సెక్షన్ 101 అధికారాలు కల్పించింది. సదరు పొరపాట్లను అధికారులే స్వయంగా గుర్తించి ఉండవచ్చు లేదా దరఖాస్తుదారు లేదా నిర్దేశిత అధికారపరిధిగల సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారి వారి దృష్టికి తెచ్చినది కావచ్చు. అయితే సదరు దిద్దుబాటువల్ల దరఖాస్తుదారు పన్ను బాధ్యత పెరగడం లేదా ఉత్పాదక కొనుగోలు పన్ను మినహాయింపు (ITC) పరిమాణం తగ్గటం వంటి ప్రభావం పడేట్లయితే ఉత్తర్వు జారీకి ముందు దరఖాస్తుదారు వాదన వినడం తప్పనిసరి.

# పరిష్కార సంఘం

## 18. పరిష్కార సంఘం

**ప్రశ్న 1: పరిష్కార సంఘం (Settlement Commission) ప్రాథమిక లక్ష్యాలేమిటి?**

**జవాబు:** పరిష్కార సంఘం ఏర్పాటు ప్రాథమిక లక్ష్యాలేమిటంటే:-

i) పన్ను చెల్లింపుదారులకు ప్రత్యామ్నాయ వివాద పరిష్కార మార్గం చూపడం;

ii) జీఎస్టీతో ముడిపడిన వివాదాల్లో వ్యయభరిత, కాలాతీత విచారణ ప్రక్రియను తప్పించి చెల్లింపును వేగవంతం చేయడం;

iii) పన్ను చెల్లింపుదారులు ఎగవేతకు పాల్పడినట్లయితే సదరు అప్రతిష్ఠ నుంచి స్వచ్ఛంగా బయటపడే అవకాశం కల్పించడం;

iv) పన్ను బాధ్యతను పూర్తిస్థాయిలో వాస్తవంగా వెల్లడించే ప్రాతిపదికన వివాదాల పరిష్కారానికి పన్ను చెల్లింపుదారు దరఖాస్తు చేసుకునే వేదికగా నిలవడం;

v) నిర్దిష్ట పరిస్థితులలో విచారణను ఎదుర్కొనే బాధ నుంచి వ్యాపారాన్ని రక్షించుకునే దిశగా వివాదాల సత్వర పరిష్కారానికి ప్రోత్సహించడం.

**ప్రశ్న 2: రాష్ట్రాంతర్గత, అంతర్రాష్ట్ర లావాదేవీల్లో తలెత్తే పన్ను వివాదాలను జీఎస్టీ నమూనా చట్టం (MGL) కింద పరిష్కరించుకోవచ్చా?**

**జవాబు:** జీఎస్టీ నమూనా చట్టంలో పరిష్కార సంఘం సంబంధిత నిబంధనలు సమగ్ర/ఏకీకృత వస్తుసేవల పన్ను చట్టం- IGST Act (సెక్షన్ 11 నుంచి 26) కింద మాత్రమే పొందుపరచబడ్డాయి. రాష్ట్రాంతర్గత లావాదేవీలకు చెందిన పన్ను బాధ్యత సంబంధిత కేసుల పరిష్కారం దీనిద్వారా సాధ్యం కాదని ఇది సూచిస్తుంది.

అయితే, పరిష్కార సంఘం ఏర్పాటు చేసుకోదలచిన రాష్ట్రాల పన్ను పాలన యంత్రాంగాలు ఐజీఎస్టీ చట్టం కిందగల నమూనా ఆధారంగా అలా చేసుకోవచ్చు. అటువంటి రాష్ట్రాలకు ఈ దిశగా వీలుకల్పించే నిబంధనను ఐజీఎస్టీ నుంచి సీజీఎస్టీలోకి స్వీకరించవచ్చు.

**ప్రశ్న 3: ఎంజీఎల్‌లోని పరిష్కార నిబంధనల కింద కేసు అంటే ఏమిటి?**

**జవాబు:** సెక్షన్ 11 ప్రకారం... కేసు అంటే- పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకునే తేదీనాటికి ఐజీఎస్టీ చట్టం కింద పన్ను విధింపు, అంచనా, వసూళ్లకు సంబంధించి ఐజీఎస్టీ అధికారి లేదా ఎఫ్ఎఎ (FAA) ఎదుట దానికి సంబంధించిన విచారణ ఏదీ అసంపూర్ణంగా ఉండకూడదు. పునర్విచారణ అభ్యర్థనకు కాలం తీరిపోని న్యాయ నిర్ణయాధికార స్థానం ఆదేశాన్ని కూడా కేసుగా పరిగణించవచ్చు. కాలపరిమితి తీరిపోయాక దాఖలు చేసే పునర్విచారణ అభ్యర్థన లేదా ఎగువ న్యాయాధికార స్థానం దిగువ న్యాయాధికార స్థానానికి తిప్పిపంపిన కేసు కూడా అసంపూర్ణ విచారణలో ఉన్నదిగా పరిగణించబడదని, అందువల్ల ఇటువంటి కేసులలో పరిష్కార దరఖాస్తు దాఖలుకు వీలు లేదని ఈ నిర్వచనం స్పష్టం చేస్తోంది.

**ప్రశ్న 4: పరిష్కార దరఖాస్తుపై పరిశీలన/విచారణ కోసం సభ్యుల కూర్పు ఎలా ఉంటుంది?**

**జవాబు:** పరిష్కారం కోసం దాఖలయ్యే ప్రతి దరఖాస్తును రాష్ట్ర చైర్మన్ అధ్యక్షతన మరో ఇద్దరు సభ్యులున్న ధర్మాసనం విచారించాల్సి ఉంటుంది. పదవిలో ఉన్న లేదా రిటైరైన హైకోర్టు న్యాయమూర్తి రాష్ట్ర చైర్మన్‌గా ఉండాలి. మిగిలిన ఇద్దరు సభ్యులు సీజీఎస్టీ పాలన యంత్రాంగం నుంచి నియమితులైన సాంకేతిక సభ్యులై ఉండాలి.

**ప్రశ్న 5: పరిష్కార దరఖాస్తును విచారించే సభ్యుల మధ్య భిన్నాభిప్రాయం వ్యక్తమైతే ఏమవుతుంది?**

**జవాబు:** ఏ అంశంమీదనైనా ధర్మాసనంలోని సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన సందర్భంలో ఆధిక్య అభిప్రాయం ప్రాతిపదికగా నిర్ణయం తీసుకోవచ్చునని ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 నిర్దేశిస్తోంది. అలాగే ఒక సభ్యుడు అందుబాటులో లేకపోయినా, గైర్హాజరైనా, అనారోగ్యం లేదా ఖాళీ కారణంగా ఇద్దరే సభ్యులున్న పక్షంలో వారే నిర్ణయం తీసుకోవచ్చు. ఇద్దరు సభ్యులున్న సందర్భంలోనూ భిన్నాభిప్రాయం వ్యక్తమైతే ఆ తర్వాత మూడో సభ్యుడి అభిప్రాయం కోరి, ఆధిక్య అభిప్రాయం ఆధారంగా నిర్ణయం వెలువరించవచ్చు.

**ప్రశ్న 6: పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎవరు అర్హులు?**

**జవాబు:** ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం... ఐజీఎస్టీ చట్టం కింద ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ సంజాయిషీ నోటీసులు అందుకున్న పన్ను చెల్లింపుదారులెవరైనా, వాటిపై న్యాయ నిర్ణయాధికార స్థానం లేదా ఎఫ్ఎఎల సమక్షంలో విచారణ అసంపూర్ణ స్థితిలో ఉన్నట్లయితే పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**ప్రశ్న 7: పరిష్కారం కోసం దాఖలు చేసే దరఖాస్తులో ఉండాల్సిన అంశాలేమిటి?**

**జవాబు:** పరిష్కార దరఖాస్తులో పూర్తిగా వెల్లడించాల్సిన వాస్తవాలు ఏమిటంటే:-

i) సంబంధిత ఐజీఎస్టీ అధికారికి వెల్లడించని పన్ను బాధ్యత;

ii) సదరు పన్ను బాధ్యత ప్రాప్తించిన తీరు;

iii) అదనంగా చెల్లిస్తానని అంగీకరిస్తున్న పన్ను మొత్తం;

iv) తప్పుగా వర్గీకరణ, తక్కువ చెల్లింపుపై ఒప్పుకోలు నేపథ్యంలో మినహాయింపు ప్రకటనవంటి ఇతర వివరాలు.

**ప్రశ్న 8: పరిష్కార దరఖాస్తు స్వీకరణకు పాటించాల్సిన షరతులేమిటి?**

**జవాబు:** ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం... ఓ కేసుకు సంబంధించి పరిష్కార దరఖాస్తు స్వీకరణ కోసం కింది షరతులను తప్పక పాటించాలి:-

**ఎ)** ఐజీఎస్టీ చట్టం కింద దరఖాస్తుదారు సమర్పించాల్సిన రిటర్ను(లు) అన్నీ సమర్పించాడా లేక వివరణల నమోదు తర్వాత రిటర్నులు సమర్పించకపోవడానికి సహేతుక పరిస్థితులున్నట్లు సంతృప్తి చెంది ఆ అవసరం లేదని పరిష్కార సంఘం మినహాయింపు ఇచ్చిందా;

**బి)** పన్ను చెల్లింపు అభ్యర్థనకు సంబంధించి సంజాయిసీ నోటీసు అందిందా లేక పన్ను చెల్లింపు అభ్యర్థన జారీచేసినట్లు నిర్ధారిస్తూ ఐజీఎస్టీ అధికారి ఇచ్చిన ఆదేశం అందటంతోపాటు అది ఎఫ్ఎఎ సమక్షాన విచారణలో ఉందా;

**సి)** అదనంగా చెల్లించేందుకు దరఖాస్తుదారు అంగీకరించిన పన్ను మొత్తం రూ.5లక్షలు దాటిందా;

**డి)** సీజీఎస్టీ చట్టం సెక్షన్ 36 కింద దరఖాస్తుదారు అంగీకరించిన అదనపు పన్ను మొత్తాన్ని వడ్డీతోపాటు చెల్లించాడా;

**ప్రశ్న 9: పరిష్కార దరఖాస్తును స్వీకరించకపోవడానికి దారితీసే పరిస్థితులేమిటి?**

**జవాబు:** ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం... దిగువ పేర్కొన్న పరిస్థితులలో పరిష్కారం సంఘం పన్ను చెల్లింపుదారు దరఖాస్తును అంగీకరించదు:-

i) దరఖాస్తులో పేర్కొన్నకేసుపై పునర్విచారణ ధర్మాసనం లేదా కోర్టులో విచారణ పూర్తికానప్పుడు;

ii) వస్తువులు/సేవలపై చెల్లించాల్సిన పన్ను శాతం నిర్ధారణ లేదా పన్ను చెల్లింపు బాధ్యత నిర్ధారణతో ముడిపడిన అంశం దరఖాస్తులో ఉన్నప్పుడు;

iii) నిర్దేశించిన మేరకు రుసుము చెల్లించి ఉండకపోతే.

**ప్రశ్న 10: పరిష్కార దరఖాస్తు దాఖలు చేసిన తర్వాత దరఖాస్తుదారు దాన్ని వెనక్కు తీసుకోగలడా?**

**జవాబు: లేదు... ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం... ఒకసారి దరఖాస్తు చేశాక దరఖాస్తుదారు దాన్ని ఉపసంహరించుకునేందుకు అనుమతి లభించదు.**

**ప్రశ్న 11: పరిష్కార సంఘం ఎటువంటి ఆదేశాలు జారీచేయవచ్చు?**

**జవాబు:** పరిష్కారాంశాలను నిర్దేశిస్తూ పరిష్కార సంఘం జారీచేసే ఆదేశాల్లోని సారాంశం ఏమిటంటే:-

i) దరఖాస్తుదారు చెల్లించాల్సిన పన్ను మొత్తం, వడ్డీ, అపరాధ రుసుము లేదా జరిమానా (ఈ మొత్తాన్ని 30 రోజుల్లోగా లేదా పొడిగించాక మూడు నెలల్లోగా చెల్లించకపోతే సీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54కు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వానికి బకాయి పడినట్లు పరిగణించి వడ్డీతో వసూలు చేస్తారు); (సెక్షన్ 16);

ii) పరిష్కారం కింద బకాయి సొమ్ముల చెల్లింపు విధానం (సెక్షన్ 16);

iii) దరఖాస్తు అందేనాటికి ఎటువంటి విచారణకు ఆదేశాలు జారీ అయి ఉండకపోతే, పన్ను బాధ్యతను పూర్తిగా, వాస్తవాలతో వెల్లడించినట్లు (సెక్షన్ 20) పరిష్కార సంఘం సంతృప్తి చెందితే ఐజీఎస్టీ చట్టం కింద ఏదైనా నేరంపై విచారణ నుంచి రక్షణ మంజూరు;

iv) ఐజీఎస్టీ చట్టం కింద పూర్తిగా లేదా పాక్షికంగా జరిమానా విధింపు నుంచి రక్షణ మంజూరు (సెక్షన్ 20);

v) తన సమక్షంలో ఏదైనా విచారణ అసంపూర్తిగా ఉన్నప్పుడు కేసుకు దరఖాస్తుదారు ఆస్తుల తాత్కాలిక జప్తునకు ఆదేశించవచ్చు. కేంద్ర ప్రభుత్వానికి బకాయిలన్నీ చెల్లించేసి, ఆ మేరకు రుజువులను పరిష్కార సంఘానికి సమర్పిస్తే సదరు ఆస్తుల జప్తు ఆదేశాల ప్రభావం సమాప్తమవుతుంది (సెక్షన్ 17);

vi) దరఖాస్తుదారు సహకరించలేదని పరిష్కార సంఘం అభిప్రాయపడితే సదరు కేసును ఐజీఎస్టీ అధికారి పరిధిగల అధికారికి లేదా ఎఫ్ఏఏకి తిప్పిపంపవచ్చు. అటువంటి సందర్భాల్లో పన్ను చెల్లింపుదారు పరిష్కార సంఘానికి సమర్పించిన సకల సమాచారాన్ని లేదా సంఘం విచారణ ఫలితాలను సంబంధిత నిర్ణయాధికార స్థానం అధికారి ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది (సెక్షన్ 21);

vii) అంతకుముందు ముగించిన కేసులోనైనా దానితో సంబంధమున్న అంశంపై విచారణను పునఃప్రారంభించి సముచిత ఆదేశాలు జారీచేయవచ్చు. అయితే, దరఖాస్తుదారు అంగీకారంతో మాత్రమే ఇలా చేయడం సాధ్యం. అలాగే పరిష్కార దరఖాస్తు దాఖలు చేసిన తేదీ నుంచి లెక్కిస్తే కేసు విచారణ ముగిసి ఐదేళ్లు పూర్తయి ఉండకపోతేనే ఇలా చేయవచ్చు (సెక్షన్ 18).

**ప్రశ్న 12: పరిష్కార సంఘం ఆదేశాన్ని ఎలాంటి పరిస్థితుల్లో రద్దు చేయవచ్చు?**

**జవాబు:**

i) మోసంద్వారా లేక వాస్తవాల వక్రీకరణద్వారా పరిష్కారం సంఘం ఆదేశాలను పొందినట్లు ఆ తర్వాత తేలిన పక్షంలో సదరు ఆదేశాలు చెల్లవని ప్రకటించవచ్చు. అనంతరం పరిష్కార అభ్యర్థన స్వీకరణ దశ నుంచి ప్రక్రియను పునరుద్ధరించి వాస్తవ అధికార స్థానం లేదా పునర్విచారణ స్థానం విచారణకు పరిష్కార సంఘం అనుమతించవచ్చు. ఈ అనుమతి గురించి సంఘం సమాచారం అందిన రెండేళ్లలోగా కేసును ముగించాల్సి ఉంటుంది (సెక్షన్ 16).

ii) వాస్తవాలను దాచినట్లు లేదా తప్పుడు రుజువులు సమర్పించినట్లు లేదా పరిష్కార ఉత్తర్వులో నిర్ధారించిన మొత్తాన్ని నిర్దేశిత వ్యవధిలోగా చెల్లించడంలో విఫలమైనట్లు తేలిన పక్షంలో నేర విచారణ లేదా జరిమానా చెల్లింపు నుంచి రక్షణ కల్పిస్తూ అంతకుముందు పరిష్కార సంఘం ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించవచ్చు (సెక్షన్ 20).

**ప్రశ్న 13: పరిష్కార సంఘాన్ని వినియోగించుకునే అవకాశం లేనివారెవరు?**

**జవాబు:** కింద పేర్కొన్న వ్యక్తులు పరిష్కార సంఘం సదుపాయాన్ని వినియోగించుకునే వీలు లేదు:-

i) పరిష్కార సదుపాయాన్ని ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి వినియోగించుకునే వీల్లేదు (సెక్షన్ 23);

ii) ఒక అంశంపై పరిష్కార ఆదేశాలు జారీ అయ్యాక ఏ ఇతర అంశంపైనా ఏ వ్యక్తికీ మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం లేదు. అలాగే సదరు కేసుకు సంబంధించి ఏదైనా నేరంలో ఐజీఎస్టీ చట్టం కింద దోషిగా రుజువైనా లేదా దరఖాస్తుదారు సహకారం లేనందున పరిష్కార సంఘం సదరు

కేసును సంబంధిత న్యాయ నిర్ణయాధికార స్థానంలోని అధికారికి తిప్పి పంపితే కూడా అవకాశం ఉండదు (సెక్షన్ 23).

**ప్రశ్న 14: పరిష్కార సంఘానికిగల అధికారాలేమిటి?**

**జవాబు:** పరిష్కార సంఘం అధికారాలు, విధానాలను ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్లు 25, 26 వివరిస్తున్నాయి. పౌరస్మృతి-1908 కింద పౌర న్యాయస్థానాలకుగల అధికారాలు ఈ సంఘానికున్నాయి. కక్షిదారుల లిఖిత సాక్ష్యశోధన-తనిఖీ (*discovery and inspection*), వ్యక్తి విచారణకు హాజరయ్యేలా చేయడం, ప్రమాణం ఆధారంగా పరీక్షించడం, ఖాతా పుస్తకాలు-ఇతర రికార్డులు సమర్పించేలా ఒత్తిడి తేవడం వంటి అధికారాలున్నాయి. నేర స్మృతి-1973 సెక్షన్ 195 అమలుకు సంబంధించి పౌర న్యాయస్థానంగా పరిష్కార సంఘం పరిగణనలోకి వస్తుంది. భారత శిక్షాస్మృతి (IPC)-1860లోని సెక్షన్ 196 అమలుకు సంబంధించి  సంఘం సమక్షంలో విచారణ సెక్షన్ 193, 228ల కింద న్యాయప్రక్రియగానే పరిగణించబడుతుంది. తన సొంత విధానాన్ని నియంత్రించుకునే అధికారం సంఘానికి ఉంది. విచారణలో తప్పుడు సాక్ష్యమిస్తే ఐపీసీ సెక్షన్ 193 కింద శిక్ష విధించే వెసులుబాటు ఉంది. అలాగే ఉద్దేశపూర్వకంగా అవమానించడం, పరిష్కార ప్రక్రియలోని అధికారికి అవరోధం కల్పించడం వంటివాటికి సెక్షన్ 228 కింద శిక్ష విధించే అధికారాలున్నాయి. కాబట్టి తప్పుడు సాక్ష్యం ఇచ్చినా, పరిష్కార సంఘం విచారణ ప్రక్రియకు అడ్డుపడినా ఐపీసీ నిబంధనలను ప్రయోగించవచ్చు. ఆదేశాలు జారీచేశాక రికార్డులతో పోల్చినపుడు అందులో పొరపాట్లున్నట్లు గుర్తిస్తే సదరు ఆదేశాల తేదీనుంచి మూడు నెలల్లోగా సరిదిద్దగల అధికారం సంఘానికి ఉంది. అటువంటి పొరపాట్లను సంఘం తనంతట తానుగా గుర్తించినా, దరఖాస్తుదారు లేదా అధికారపరిధిగల

ఐజీఎస్టీ అధికారి తమ దృష్టికి తెచ్చినా సరిదిద్దవచ్చు. అయితే, దిద్దుబాటుతో పన్ను బాధ్యత పెరగడం లేదా ఉత్పాదక కొనుగోలు పన్ను మినహాయింపు (ITC) పరిమాణం తగ్గటం వంటి ప్రభావం పడేట్లయితే ఉత్తర్వు జారీకి ముందు దరఖాస్తుదారు వాదన వినడం తప్పనిసరి.

# తనిఖీ, శోధన, స్వాధీనం, నిర్బంధం

## 19. తనిఖీ, శోధన, స్వాధీనం, నిర్బంధం

**ప్రశ్న 1. 'శోధన' (Search) అనే పదానికి అర్థమేమిటి?**

**జవాబు:** న్యాయశాస్త్ర నిఘంటువు ప్రకారం, వివిధ న్యాయస్థానాల తీర్పుల మేరకు, సాధారణ పరిభాషలో 'శోధన' అంటే... గుప్త సత్యాల వెలికితీత, నేరానికి సాక్ష్యాధారాల అన్వేషణవంటి ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం ఏదైనా స్థలం, ప్రదేశాలను సందర్శించి వాటితోపాటు వ్యక్తులు, వస్తువులను సునిశితంగా సోదాచేయడం లేదా శోధించడమని నిర్వచించవచ్చు. ఒక వ్యక్తి లేదా వాహనం లేదా ప్రదేశం వంటివాటి శోధనను సరైన, ప్రామాణిక చట్టబద్ధ అధికారంగల సంస్థ మాత్రమే నిర్వహించగలదు.

**ప్రశ్న 2. 'తనిఖీ' (Inspection) అనే పదానికి అర్థమేమిటి?**

**జవాబు:** నమూనా జీఎస్టీ చట్టం (MGL) కింద 'తనిఖీ' అన్నది కొత్త నిబంధన. 'శోధన'కన్నా ఇది సరళమైనది. పన్ను విధించదగిన వ్యక్తి, వస్తు రవాణా నిర్వాహకుడు, భాండాగారం (warehouse) లేదా గిడ్డంగి (godown) యజమాని లేదా వాటి నిర్వాహకుల వ్యాపార ప్రాంగణాలు లేదా ప్రదేశాల్లో అధికారుల ప్రవేశానికి ఇది వీలు కల్పిస్తుంది.

**ప్రశ్న 3. 'తనిఖీ' నిర్వహణకు ఏయే సందర్భాల్లో, ఎవరు ఆదేశించవచ్చు?**

**జవాబు:** ఎంజీఎల్‌లోని సెక్షన్ 60 ప్రకారం సంయుక్త కమిషనరు లేదా అంతకన్నా ఉన్నతాధికారి లిఖితపూర్వక అనుమతితో మాత్రమే సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారి తనిఖీ చేయవచ్చు. సంబంధిత వ్యక్తి కింద పేర్కొన్న అంశాలలో దేనికైనా బాధ్యుడైనట్లు నమ్మదగిన కారణాలు ఉన్నప్పుడు మాత్రమే సంయుక్త కమిషనర్ లేదా అంతకన్నా ఉన్నతాధికారి తనిఖీకి అనుమతి ఇవ్వవచ్చు.

i) సరఫరా లావాదేవీని గోప్యంగా ఉంచితే;

ii) చేతిలో ఉన్న సరుకు నిల్వలను గోప్యంగా ఉంచితే;

iii) ఉత్పాదక కొనుగోళ్ల పన్ను మినహాయింపు (ITC)ను అదనంగా కోరితే;

iv) పన్ను ఎగవేత కోసం సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టాల్లోని ఏదైనా నిబంధనను అతిక్రమిస్తే;

v) రవాణాదారు లేదా భాండాగారం యజమాని పన్ను చెల్లించని వస్తువులను ఉంచుకున్నప్పుడు లేదా తమ ఖాతాలు, వస్తువులను పన్ను ఎగవేతకు దారితీసేలా దాచినప్పుడు.

**ప్రశ్న 4. వ్యక్తులకు చెందిన ఆస్తులు/ప్రాంగణాల తనిఖీకి నిర్దేశిత అధికారి ఈ సెక్షన్ కింద అనుమతి ఇవ్వవచ్చా?**

**జవాబు:** వీల్లేదు. కింద పేర్కొన్నవాటిలో దేనిలోనైనా తనిఖీ చేసేందుకే సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారికి అనుమతి ఇవ్వవచ్చు.

i) పన్ను విధించదగిన వ్యక్తి వ్యాపార నిర్వహణ ప్రదేశాలు;

ii) వస్తు రవాణా కార్యకలాపాల్లో ఉన్న వ్యక్తి పన్ను విధించదగినవాడు కాకపోయినా అతడి వ్యాపార నిర్వహణ ప్రదేశాలు;

iii) భాండాగారం లేదా గిడ్డంగుల యజమానులు లేదా నిర్వాహకుల వ్యాపార ప్రదేశాలు

**ప్రశ్న 5. 'శోధన-స్వాధీనం' కోసం ఎంజీఎల్ నిబంధనల కింద ఎవరు ఆదేశించవచ్చు?**

**జవాబు:** వస్తువులు, పత్రాలు, పుస్తకాలు, పదార్థాల శోధన-స్వాధీనం కోసం సంయుక్త కమిషనర్ లేదా అంతకన్నా ఉన్నతాధికారి తన కిందిస్థాయి అధికారికి

లిఖితపూర్వక అనుమతి ఇవ్వవచ్చు. జప్తు చేయదగిన వస్తువులను లేక నిర్దిష్ట విచారణకు సంబంధించిన పత్రాలు లేదా పుస్తకాలు లేదా పదార్థాలను ఏదైనా ప్రదేశంలో దాచినట్లు నమ్మదగిన కారణాలు ఉన్నప్పుడు మాత్రమే సంయుక్త కమిషనర్ లేదా అంతకన్నా ఉన్నతాధికారి అటువంటి అనుమతి ఇవ్వవచ్చు.

**ప్రశ్న 6. 'నమ్మదగిన కారణాలు' అంటే అర్థమేమిటి?**

**జవాబు:** నమ్మదగిన కారణం అంటే ప్రత్యక్షంగా తెలియకపోయినా వాస్తవాలను ఎరిగి ఉండటం... సదరు వాస్తవాలు తెలిసి ఉన్న సముచిత వ్యక్తి సదరు విషయంలో సహేతుక నిర్ణయానికి రాగలరు. భారత శిక్షాస్మృతి-1860లోని సెక్షన్ 26 ప్రకారం... "ఒక వ్యక్తికి ఒక విషయంపై 'నమ్మదగిన కారణం' ఉందని ఎలా చెప్పగలమంటే సదరు విషయాన్ని నమ్మడానికి తగిన కారణం ఉన్నప్పుడే తప్ప మరో విధంగా కాదు." నమ్మదగిన కారణమంటే... పూర్తి ఆత్మాశ్రయ పరిశీలన ఆధారంగా బుద్ధి కుశలతగల జాగ్రత్తతో కూడిన అర్థ నిర్ణయంద్వారా నిష్పాక్షిక నిర్ధారణకు రావడమే. అది కచ్చితంగా సంబంధిత సమాచారం, పరిస్థితుల ఆధారంగా నిజాయితీగల, సహేతుక వ్యక్తి నిర్ధారణగా ఉండాలి.

**ప్రశ్న 7.'తనిఖీ లేదా శోధన, స్వాధీనం' కోసం అనుమతి జారీకి ముందు 'నమ్మదిగిన కారణాలను' తప్పనిసరిగా సంబంధిత అధికారి లిఖితపూర్వకంగా నమోదు చేయాలా?**

**జవాబు:** శోధనకు అనుమతి జారీచేసేముందు సదరు అధికారి తన నమ్మకానికి మూలమైన కారణాలను ప్రకటించాల్సిన అవసరం లేదు. అయితే, ఏ ఆధారాలు, సమాచారంవల్ల తనకు ఆ నమ్మకం ఏర్పడిందో దానిగురించి వెల్లడించాలి. ప్రతి కేసులోనూ నమ్మదగిన కారణాల నమోదు తప్పనిసరి కాదు. కానీ, శోధనాధికార

పత్రం (search warrant) జారీకి ముందు ఆధారాలు/సమాచారం వగైరాలను నమోదు చేయడం మంచిది.

**ప్రశ్న 8. 'శోధనాధికార పత్రం' అంటే ఏమిటి.. అందులో ఏయే అంశాలుంటాయి?**

**జవాబు:** శోధన నిర్వహణకు ఇచ్చే లిఖితపూర్వక అనుమతినే సాధారణంగా శోధనాధికార పత్రం అంటారు. సంయుక్త కమిషనర్ లేదా అంతకన్నా ఉన్నతాధికారి దీన్ని జారీచేయగల సముచిత అధికారులు. శోధనకు దారితీసిన సహేతుక నమ్మకం ఉన్నట్లు సదరు పత్రం సూచించాలి. శోధనాధికార పత్రంలో దిగువ పేర్కొన్న వివరాలు తప్పక ఉండాలి:-

i) సంబంధిత చట్ట నిబంధనల ఉల్లంఘున స్వభావం;

ii) శోధించాల్సిన ప్రదేశం;

iii) శోధనకు అనుమతి పొందిన వ్యక్తి పేరు, హోదా;

iv) శోధనాధికార పత్రం జారీచేసిన అధికారి పేరు, హోదా, గుండ్రని అధికార ముద్ర (round seal);

v) జారీచేసిన ప్రదేశం, తేదీ;

vi) శోధనాధికార పత్రం వరుస సంఖ్య;

vii) చెల్లుబాటు కాలం... (ఒకరోజు, రెండు రోజులు వగైరా వివరం)

**ప్రశ్న 9. ఎంజీఎల్ నిబంధనల కింద వస్తువుల జప్తు పరిస్థితి ఎప్పుడు ఏర్పడుతుంది?**

**జవాబు:** ఎంజీఎల్‌లోని సెక్షన్ 70 ప్రకారం ఒక వ్యక్తి కిందివిధంగా చేసినప్పుడు వస్తువుల జప్తు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది:-

i) ఈ చట్టం లేదా అందులోని నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా వస్తువులు సరఫరా చేసినప్పుడు, పన్ను ఎగవేతకు దారితీసే చర్యకు పాల్పడినప్పుడు;

ii) ఈ చట్టం కింద పన్ను విధించదగిన ఏవైనా వస్తువులను లెక్కల్లో చూపనప్పుడు;

iii) నమోదుకు దరఖాస్తు చేయకుండానే ఈ చట్టం కింద పన్ను విధించదగిన ఏవైనా వస్తువులను సరఫరా చేసినప్పుడు;

iv) పన్ను ఎగవేసే ఉద్దేశంతో సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టాలు, వాటిలోని నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా చర్యలకు పాల్పడినప్పుడు.

**ప్రశ్న 10. ప్రామాణిక శోధనలో శోధనాధికారి ఏయే అధికారాలను అమలు చేయవచ్చు?**

**జవాబు:** నిర్దేశిత ప్రాంగణంలో శోధనతోపాటు అక్కడి వస్తువులు (జప్తు చేయదగినవి), పత్రాలు, పుస్తకాలు, పదార్థాలను (ఎంజీఎల్ కింద విచారణకు వచ్చేవి) స్వాధీనం చేసుకునే అధికారం శోధనాధికారికి ఉంది. శోధనకు అనుమతించిన ప్రదేశంలో ప్రవేశానికి నిరాకరణ ఎదురైనప్పుడు తలుపులు బద్దలు కొట్టే అధికారం ఉంది. అలాగే శోధన సమయంలో ఏవైనా వస్తువులు, ఖాతా-రికార్డు పుస్తకాలు లేదా పత్రాలు దాచినట్లు కనిపించే అలమరలు లేదా పెట్టెల తనిఖీకి తిరస్కరించినప్పుడు వాటిని బద్దలు కొట్టే అధికారం కూడా ఉంది. ఒకవేళ ప్రాంగణంలోకి ప్రవేశాన్నే నిరాకరిస్తే దాన్ని సీల్ చేయవచ్చు.

**ప్రశ్న 11. శోధన నిర్వహణ ప్రక్రియ ఎలా ఉంటుంది?**

**జవాబు:** ఎంజీఎల్‌లోని సెక్షన్ 60 (8) నిర్దేశిస్తున్న ప్రకారం నేరశిక్షా స్మృతి (Cr.P.C)-1973 నిబంధనలకు అనుగుణంగా శోధన నిర్వహించాలి. శోధన నిర్వహణ ప్రక్రియను Cr.P.Cలో సెక్షన్ 100 వివరిస్తుంది.

**ప్రశ్న 12. శోధన కార్యకలాపాల్లో ప్రాథమికంగా పాటించాల్సిన అంశాలేమిటి?**

**జవాబు:** శోధన సందర్భంగా కింది సూత్రావళిని తప్పక పాటించాలి:-

- సముచిత అధికారి జారీచేసిన ప్రామాణిక శోధనాధికార పత్రం లేకుండా ఏ ప్రాంగణాన్నీ శోధించరాదు.
- నివాసాల్లో శోధన సందర్భంగా సదరు బృందంలో ఒక మహిళా అధికారి తప్పనిసరిగా ఉండాలి.
- శోధన ప్రారంభానికి ముందు ప్రాంగణ బాధ్యునికి తమ గుర్తింపు కార్డులను చూపడంద్వారా తామెవరో అధికారులు తప్పక తెలియజేయాలి.
- శోధన ప్రారంభానికి ముందు శోధనాధికారపత్రాన్ని ప్రాంగణ బాధ్యునికి చూపడంద్వారా దాన్ని అమలు చేయాలి. సదరు పత్రాన్ని ఆ వ్యక్తి చూసినందుకు రుజువుగా దానిపై సంతకం తీసుకోవాలి. అలాగే కనీసం ఇద్దరు సాక్షుల సంతకాలు కూడా చేయించాలి.
- స్థానిక నివాసులైన కనీసం ఇద్దరు స్వతంత్ర వ్యక్తుల సమక్షంలో శోధన నిర్వహించాలి. అటువంటి వ్యక్తులు లభించకపోయినా/అంగీకరించకపోయినా ఇతర ప్రాంతానికి చెందిన నివాసులను సాక్షులుగా ఉండాలని కోరవచ్చు. శోధన లక్ష్యాన్ని వారికి తప్పక వివరించాలి.

- శోధన ప్రక్రియ ప్రారంభానికి ముందు అధికారుల బృందంతోపాటు వారివెంట ఉన్న సాక్షులు కూడా సదరు ప్రాంగణ బాధ్యుడు తమను తనిఖీ చేసే వీలు కల్పించాలి. అలాగే శోధన పూర్తయ్యాక కూడా మరోసారి తమను తనిఖీ చేయాల్సిందిగా ప్రాంగణ బాధ్యుడిని తప్పక కోరాలి.
- శోధన ప్రక్రియ ముగియగానే పంచనామా/మహజరును అక్కడికక్కడే తయారుచేయడం తప్పనిసరి. స్వాధీనం/అదుపులోకి తీసుకున్న అన్ని వస్తువులు, పత్రాల జాబితా రూపొందించి పంచనామా/మహజరుతో జతపరచాలి. పంచనామా/మహజరుతోపాటు స్వాధీనం/అదుపులోని వస్తువులు/పత్రాల జాబితాపై సాక్షులు, ప్రాంగణ యజమాని/బాధ్యులతో తప్పక సంతకాలు చేయించాలి. అటుపైన శోధనానుమతి ఇచ్చిన అధికారి/అధికారులు కూడా వాటిపై సంతకం చేయాలి.
- శోధన ముగిశాక దాని ఫలితాలపై నివేదికతోపాటు తాము అమలు చేసిన శోధనాధికారపత్రాన్ని అధికారుల బృందం యథాతథంగా దాన్ని జారీచేసిన అధికారికి తిరిగి సమర్పించాలి. శోధనలో పాల్గొన్న అధికారుల పేర్లను ఆ పత్రం వెనుక రాయవచ్చు.
- శోధనాధికార పత్రం జారీచేసే అధికారి వాటికి సంబంధించి జారీ/వాపసు పత్రాల వివరాలతో నమోదు పుస్తకాన్ని తప్పక నిర్వహించాలి. అలాగే అమలుచేసిన శోధనాధికార పత్రాలను నమోదుచేసి, భద్రపరచాలి.

- శోధనను నిర్ధారిస్తూ పంచనామా/మహజరు నకలును దాని అనుబంధంసహా ప్రాంగణ యజమాని/బాధ్యులకు అందజేయాలి.

**ప్రశ్న 13. ఇతరత్రా పరిస్థితులలో సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారి వ్యాపార ప్రాంగణంలో ప్రవేశించవచ్చా?**

**జవాబు:** ప్రవేశించవచ్చు. ఎంజీఎల్‌లోని సెక్షన్ 64కు అనుగుణంగానూ ప్రవేశం పొందవచ్చు. చట్టంలోని ఈ నిబంధన సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ లేదా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (C&AG) ఆడిట్ బృందం లేదా కాస్ట్ అకౌంటెంట్ లేదా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 50 కింద నియమితుడైన చార్టర్డ్ అకౌంటెంట్‌లను ఏ వ్యాపార ప్రాంగణంలోనికైనా అనుమతిస్తుంది. రాబడి ప్రయోజన రక్షణార్థం శోధనాధికార పత్రంతో నిమిత్తం లేకుండా ఆడిట్, పరిశీలన, నిర్ధారణ, తనిఖీల నిర్వహణకు వీలు కల్పిస్తుంది. అయితే, ఇందుకు సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అదనపు/సంయుక్త కమిషనర్ స్థాయిగల అధికారి లిఖితపూర్వక అనుమతిని జారీచేయాల్సి ఉంటుంది. పన్ను విధించదగిన వ్యక్తి తన ప్రధాన లేదా అదనపు వ్యాపార ప్రదేశంగా నమోదు చేయని వ్యాపార ప్రాంగణంలో ఆడిట్ లేదా ఖాతాల నిర్ధారణ చేయవలసిన ఖాతా పుస్తకాలు, పత్రాలు, కంప్యూటర్లు వంటివి కలిగి ఉంటే అక్కడ ప్రవేశానికి ఈ నిబంధన వెసులుబాటు కల్పిస్తుంది.

**ప్రశ్న 14. శోధన ఏ పరిస్థితుల్లో చట్టవిరుద్ధం అవుతుంది... అలాంటి శోధనలో సేకరించిన సాక్ష్యాలు విచారణ ప్రక్రియలో అంగీకారయోగ్యమేనా?**

**జవాబు:** ప్రామాణిక పరిశోధనాధికార పత్రం లేని (అంటే సముచిత అధికారి కాకుండా ఇతర అధికారి జారీచేసిన లేదా శోధనాధికార పత్రం లేకుండా) శోధన చట్టం అనుమతిలేని అక్రమమన్నది స్పష్టం. అయితే, ఈ కారణంతో నిందితులు

లబ్ధి పొందజాలరు. అక్రమ శోధన, స్వాధీనంద్వారా సేకరించినదైనా సదరు సాక్ష్యాలు విచారణ, న్యాయనిర్ణయ ప్రక్రియలో ఆమోదయోగ్యమే.

**ప్రశ్న 15. 'స్వాధీనం' (Seizure) అనే పదానికి అర్థమేమిటి?**

**జవాబు:** జీఎస్టీ నమూనా చట్టంలో 'స్వాధీనం' అనే పదాన్ని ఇతమిత్థంగా నిర్వచించలేదు. 'లా లెక్సికాన్ నిఘంటువు' నిర్వచనం ప్రకారం 'స్వాధీనం' అంటే... ఎవరైనా వ్యక్తికి చెందిన సొత్తును ఒక అధికారి చట్టబద్ధ ప్రక్రియద్వారా తన అదుపులోకి తీసుకోవడమే. సాధారణంగా యజమాని లేదా సంరక్షకుడుగా వ్యవహరించే వ్యక్తులు సదరు ఆస్తిని వదిలిపెట్టడానికి నిరాకరించే పక్షంలో వారి అభీష్టానికి విరుద్ధంగా బలప్రయోగంతో దాన్ని స్వాధీనం చేసుకోవడంగా దీన్ని అర్థం చేసుకోవచ్చు.

**ప్రశ్న 16. వస్తువులు, రవాణా సాధనాలను అదుపులోకి తీసుకునే అధికారమేదైనా ఎంజీఎల్‌కు ఉందా?**

**జవాబు:** ఉంది. జీఎస్టీ నమూనా చట్టం సెక్షన్ 69 కింద ఒక అధికారికి రవాణా సాధనాలు (లారీ లేదా మరేదైనా వాహనం)సహా వాటిలో తరలిస్తున్న వస్తువులు/సరుకులను స్వాధీనం చేసుకునే అధికారం ఉంది. ఎంజీఎల్ నిబంధనలకు విరుద్ధంగా రవాణా లేదా మార్గమధ్యంలో నిల్వ చేసిన అటువంటి వస్తువులను ఇలా స్వాధీనం చేసుకోవచ్చు. అదేవిధంగా ఖాతాల్లో చూపకుండా దాచిన లేదా నిల్వచేసిన వస్తువులను కూడా స్వాధీనం చేసుకోవచ్చు. వాటిపై వర్తించే పన్ను చెల్లింపు లేదా అందుకు సమానమైన మొత్తానికి హామీని సమర్పించిన తర్వాత అటువంటి వస్తువులు, వాహనాలను విడుదల చేయవచ్చు.

**ప్రశ్న 17. 'స్వాధీనం', 'ఆపుదల' (Detention)ల మధ్య చట్టంలోగల వ్యత్యాసాలేమిటి?**

**జవాబు:** చట్టబద్ధ ఆదేశం/నోటీసుద్వారా నిర్దిష్ట సమయంలో ఆస్తి యజమానికి లేదా సంరక్షకుడికి ఆ ప్రాంగణంలోకి అనుమతి నిరాకరించడాన్ని 'ఆపుదల'గా పేర్కొంటారు. ఇక 'స్వాధీనం' అంటే.. వస్తువులను ప్రభుత్వ శాఖ తన అధీనంలోకి తీసుకోవడం. వస్తువులను జప్తు చేయదగిన పరిస్థితులున్నాయని భావించినపుడు ఆపుదలకు ఆదేశాలిస్తారు. అలాగే విచారణ/పరిశోధన తర్వాత వస్తువులు జప్తు చేయదగినవని సహేతుక నమ్మిక ఏర్పడినప్పుడు మాత్రమే వాటిని స్వాధీనం చేసుకోవచ్చు.

**ప్రశ్న 18. 'శోధన లేదా స్వాధీనం'లకు సంబంధించి ఎంజీఎల్‌లో కల్పించిన రక్షణలేమిటి?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ నమూనా చట్టంలోని సెక్షన్ 60 కింద శోధన, స్వాధీనాలకు సంబంధించి కొన్ని రక్షణలున్నాయి. అవేమిటంటే:-

i) స్వాధీన వస్తువులు లేదా పత్రాలను వాటి తనిఖీకి అవసరమైనదానికన్నా ఎక్కువ కాలం అదుపులో ఉంచుకోరాదు;

ii) ఏ వ్యక్తినుంచి పత్రాలను స్వాధీనం చేసుకున్నారో వారు వాటి ఫొటో నకళ్లు తీసుకోవచ్చు;

iii) వస్తువుల స్వాధీనం తర్వాత 60 రోజుల్లోగా సంబంధిత వ్యక్తికి నోటీసు జారీచేయని పక్షంలో ఆ వస్తువులను వాపసు చేయాల్సి ఉంటుంది. ఈ 60 రోజుల వ్యవధిని సమర్థనీయ కారణాలుంటే గరిష్ఠంగా 6 నెలల వరకు పొడిగించవచ్చు;

iv) స్వాధీనం చేసుకున్న వస్తువుల జాబితాను సదరు స్వాధీనాధికారి రూపొందించాలి;

v) ఎంజీఎల్‌లోని నిబంధనల కింద నిర్దేశించే నిర్దిష్ట వర్గాల వస్తువులలో (త్వరగా పాడయ్యేవి, ప్రమాదకరమైనవి) ఉంటే స్వాధీనం చేసుకున్న తక్షణం వాటి వ్యవహారాన్ని పరిష్కరించాల్సి ఉంటుంది;

vi) Cr.P.C-1973లో శోధన, స్వాధీనాలకు సంబంధించిన నిబంధనలను వర్తింపజేయాలి. అయితే, Cr.P.Cలోని సెక్షన్ 165కిందగల ఉప సెక్షన్ (5)కు సంబంధించి ఓ ముఖ్యమైన సవరణ ఏమిటంటే... శోధనలో భాగంగా తయారుచేసిన రికార్డు నకళ్లను నేర విచారణ సాధికారతగల సమీపంలోని మేజిస్ట్రేట్‌కు పంపటానికి బదులుగా వాటిని సీజీఎస్టీ ముఖ్య కమిషనర్/ కమిషనర్‌తోపాటు ఎస్జీఎస్టీ కమిషనర్‌కు పంపాలి.

**ప్రశ్న 19. పన్ను విధించదగిన వస్తువుల రవాణా సందర్భంగా ప్రత్యేక పత్రాలేవైనా రవాణాదారు తనవద్ద ఉంచుకోవాలా?**

**జవాబు:** ఎంజీఎల్‌లోని సెక్షన్ 61 కింద రవాణా వాహన బాధ్యుడు అప్పగించాల్సిన వస్తువుల (*consignment*) విలువ రూ.50వేలకన్నా ఎక్కువైతే వాటికి సంబంధించి నిర్దేశిత పత్రాన్ని తనవద్ద ఉంచుకోవాల్సి రావచ్చు.

**ప్రశ్న 20. 'నిర్బంధం' (Arrest) అనే పదానికి అర్థమేమిటి?**

**జవాబు:** జీఎస్టీ నమూనా చట్టంలో 'నిర్బంధం' అనే పదాన్ని నిర్వచించలేదు. అయితే, న్యాయస్థానాల తీర్పుల మేరకు... 'ఏదైనా చట్టబద్ధ సంస్థ లేదా ఆజ్ఞానుసారం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం'గా పరిగణించవచ్చు. మరో విధంగా చెబితే... అధికారంద్వారా లేదా చట్టబద్ధ అనుమతిపత్రం లేకుండానైనా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని, స్వేచ్ఛను అరికట్టడాన్ని 'నిర్బంధం'గా చెప్పవచ్చు.

**ప్రశ్న 21. ఎంజీఎల్ కింద ఎవరినైనా 'నిర్బంధం'లోకి తీసుకునే అనుమతిని సముచిత అధికారి ఏయే సందర్భాల్లో ఇవ్వగలరు?**

**జవాబు:** ఎవరైనా వ్యక్తి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టాల్లోని సెక్షన్ 73 (1)(i), 73(1)(ii), 73 (2) కింద నిర్దిష్ట శిక్షార్హ నేరం చేసినట్లు నమ్మదగిన కారణాలున్న పక్షంలో అతడి నిర్బంధం కోసం సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ కమిషనర్ తమ కిందిస్థాయి అధికారికి అనుమతి ఇవ్వవచ్చు. ఒక వ్యక్తి పన్ను ఎగవేత మొత్తం రూ.50 లక్షలకన్నా ఎక్కువగా ఉన్నప్పుడు లేదా ఏదైనా నేరంపై సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 73 కింద దోషిగా తేలితేనే ఒక వ్యక్తిని నిర్బంధించడం సాధ్యమని దీని అర్థం.

**ప్రశ్న 22. నిర్బంధంలో ఉన్న వ్యక్తికి ఎంజీఎల్ కింద కల్పించిన రక్షణలు ఏమిటి?**

**జవాబు:** నిర్బంధంలో ఉన్న వ్యక్తికి సెక్షన్ 62 కింద నిర్దేశిత రక్షణలున్నాయి. అవేమిటంటే:

i) విచారణార్హమైన నేరానికి పాల్పడినందుకు నిర్బంధితుడైతే అతని నిర్బంధానికిగల కారణాలేమిటో లిఖితపూర్వకంగా తెలియజేయాలి. అలాగే నిర్బంధించిన 24 గంటల్లోగా కోర్టులో హాజరుపరచాలి;

ii) విచారణార్హం కాని, బెయిలు ఇవ్వదగిన నేరానికి నిర్బంధితుడైతే సీజీఎస్టీ/ఎఎస్ఎస్టీ ఉప/సహాయ కమిషనర్ అతడిని విడుదల చేయ వచ్చు. ఈ సందర్భంగా Cr.P.C-1973లోని సెక్షన్ 436 కింద ఒక పోలీసు స్టేషన్ ఇన్‌చార్జ్ అధికారి అనుసరించాల్సిన నిబంధనలనే పాటించాలి.

iii) నిర్బంధానికి సంబంధించి Cr.P.C-1973ను తప్పక అనుసరించాలి.

**ప్రశ్న 23. నిర్బంధానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?**

**జవాబు:** నిర్బంధానికి సంబంధించి Cr.P.C-1973 (2 of 1974)లోని నిబంధనలతోపాటు ఆ తదుపరి ప్రక్రియకు తప్పక కట్టుబడాలి. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ క్షేత్రస్థాయి అధికారులందరూ  Cr.P.C-1973 నిబంధనలను పూర్తిగా తెలుసుకుని ఉండాలి. వీటిలో సెక్షన్ 57 కింద కీలకమైన నిబంధన ఒకటి ఉంది. నిర్బంధానుమతి పత్రం (Warrant) లేకుండా నిర్బంధించిన వ్యక్తిని కేసు పరిస్థితులు నిర్దేశించే సహేతుక కాలానికి మించి అదుపులో ఉంచుకోరాదు. అంటే ఈ వ్యవధి (నిర్బంధించిన ప్రదేశం నుంచి కోర్టులో హాజరుపరచేందుకు పట్టే ప్రయాణ కాలంసహా) 24 గంటలు మించరాదు. వారంట్ లేకుండా అరెస్టు చేసిన అధికారి సదరు నిర్బంధితుడిని Cr.P.C సెక్షన్ 56 నిర్దేశిస్తున్న ఈ వ్యవధిలోగా సంబంధిత అధికార పరిధిగల మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలి. డి.కె.బసు-పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య 1997 నాటి (1) SCC 416 కేసులో గౌరవనీయ సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇస్తూ అరెస్టుల సమయంలో అనుసరించాల్సిన నిర్దిష్ట మార్గదర్శకాలను జారీచేసింది. ఇవి పోలీసులను ఉద్దేశించి జారీచేసినవే అయినా అరెస్టు అధికారంగల అన్ని శాఖలూ వీటిని పాటించాల్సి ఉంది. అవేమిటంటే:-

i) నిర్బంధంతోపాటు నిర్బంధితులను ప్రశ్నించే (interrogation) బాధ్యతలుగల పోలీసు సిబ్బంది తమతమ పేర్లు, హోదాలతో కూడిన కచ్చితమైన గుర్తింపు స్పష్టంగా కనిపించేలా చొక్కాలపై ప్రదర్శించాలి. ఆ బాధ్యతలలోగల పోలీసు బృందంలోని అందరి వివరాలనూ రిజిస్టర్‌లో నమోదు చేయాలి.

ii) అరెస్టు చేసే సమయంలో సదరు పోలీసు అధికారి ‘నిర్బంధం మహజరు’ తయారుచేసి అరెస్టు తేదీ, సమయం నమోదుతోపాటు కనీసం ఒక సాక్షితో దానిపై సంతకం చేయించాలి. సాక్షి సంతకం

చేసేవారు నిర్బంధితుడి కుటుంబసభ్యుడు లేదా గౌరవనీయుడైన ఆ ప్రాంత నివాసి అయి ఉండవచ్చు. అంతేగాక దానిపై నిర్బంధితుడు ధ్రువీకరణ సంతకం చేయాలి అరెస్టయిన లేదా అదుపులోకి తీసుకోబడిన వ్యక్తిని పోలీసు స్టేషన్ లేదా ప్రశ్నించే కేంద్రం లేదా స్టేషన్ నిర్బంధపు గది (లాకప్)లో బంధించే పక్షంలో అరెస్టు సమాచారంసహా ఎక్కడుంచిందీ వీలైనంత త్వరగా కనీసం ఒక్క వ్యక్తికైనా ఎరుకపరచాలి. ఆ ఒక్క వ్యక్తి నిర్బంధం మహజరులో సాక్షి సంతకం చేసిన స్నేహితుడు లేదా బంధువు లేదా పరిచయస్థుడు లేదా శ్రేయోభిలాషి కానిపక్షంలో అలాంటివాడై ఉండాలి.

iv) నిర్బంధితుడి తదుపరి స్నేహితుడు, బంధువు.. ఆ జిల్లా లేదా పట్టణం వెలుపల నివసిస్తున్నట్లయితే అరెస్టు చేసిన 8 నుంచి 12 గంటల్లోగా సదరు సమయం, ప్రాంతం, నిర్బంధించే ప్రదేశం గురించి పోలీసులు తప్పనిసరిగా వారితోపాటు సంబంధిత పోలీసు స్టేషనుకు జిల్లా న్యాయసహాయ సంస్థద్వారా టెలిగ్రాఫిక్ పద్ధతిలో సమాచారం అందించాలి

v) నిర్బంధించే ప్రదేశంలోని దినచర్య పుస్తకంలో సదరు వ్యక్తి అరెస్టు వివరాలతోపాటు ఆ సమాచారం తెలియపరచిన అతడి తదుపరి స్నేహితుడుసహా ఏయే పోలీసు అధికారుల అదుపులో ఉన్నదీ తెలిపేలా వారి పేర్లు, ఇతర వివరాలు కూడా నమోదు చేయాలి.

vi) అరెస్టు సమయంలో నిర్బంధితులను తప్పక, లేదా వారి విజ్ఞప్తి మేరకు కూడా పరీక్షించి అతని/ఆమె శరీరంపై చిన్నాపెద్ద గాయాలేవైనా కనిపిస్తే వాటిని అక్కడికక్కడే నమోదు చేయాలి.

దీనిపై 'తనిఖీ మహజరు' తయారుచేసి నిర్బంధితులతోపాటు పోలీసు అధికారి కూడా సంతకం చేశాక, నకలును వారికి అందజేయాలి.

vii) అరెస్టు చేసిన అధికారులు అతడిని తమ అదుపులో ఉంచుకున్న పక్షంలో సుశిక్షితుడైన వైద్యుడితో ప్రతి 48 గంటలకొకసారి వైద్య పరీక్షలు చేయించాలి. సదరు వైద్యుడు సంబంధిత రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ఆరోగ్య సేవల సంచాలకుడు నియమించిన ఆమోదిత వైద్యుల బృందంలోని వారై ఉండాలి. అంతేకాకుండా సంచాలకుడు ఇలాంటి వైద్యుల బృందాన్ని తాలూకా, జిల్లాస్థాయిలో కూడా నియమించి జాబితాను రూపొందించాలి.

viii) నిర్బంధ మహజరుసహా పైన పేర్కొన్న అన్ని పత్రాల నకళ్లను మేజిస్ట్రేట్ రికార్డుల కోసం పంపాలి.

ix) ప్రశ్నించే సమయం మొత్తం కాకపోయినా ఎంతో కొంత సమయంపాటు నిర్బంధితుడు తన న్యాయవాదిని కలుసుకునేందుకు అనుమతించాలి

x) అన్ని రాష్ట్ర, జిల్లా కేంద్రాల్లో పోలీసు కంట్రోలు రూము ఉండాలి. అరెస్టు చేసే అధికారులు నిర్బంధితులకు సంబంధించిన అరెస్టు, నిర్బంధిత ప్రదేశాల సమాచారాన్ని 12 గంటల్లోగా అక్కడికి అందజేయాలి. సదరు సమాచారాన్ని కంట్రోలు రూములు ప్రస్ఫుటంగా కనిపించేలా నోటీసు బోర్డులో ప్రదర్శించాలి.

**ప్రశ్న 24. అరెస్టుపై కేంద్ర ఎగుమతి-దిగుమతి సుంకాల బోర్డు (CBEC) అనుసరించే విస్తృత మార్గదర్శకాలేమిటి?**

**జవాబు:** కేసుల స్వభావం, నేర తీవ్రత, ఎగవేసిన సుంకం లేదా తప్పుదోవన వినియోగించుకున్న పన్ను మినహాయింపు పరిమాణంతోపాటు ఆధారాల స్వభావం, సాక్ష్యాలు తారుమారుచేసే అవకాశాలు, సాక్షులను ప్రభావితం చేయడం, దర్యాప్తులో సహకారం వగైరాలన్నటినీ ప్రతి కేసులోనూ దేనికదిగా పరిగణించి అరెస్టుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అరెస్టు అధికారం ప్రయోగించే ముందు జాగ్రత్తగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలివే:-

I. నేరంపై సముచిత దర్యాప్తు జరిగిందని నిర్ధారించుకోవాలి;
II. అటువంటి వ్యక్తి అదృశ్యం కాకుండా చూడాలి;
III. వస్తువుల వ్యవస్థీకృత దొంగరవాణా, గోప్యతద్వారా దిగుమతి సుంకం ఎగవేతతో ముడిపడిన కేసులు;
IV. దొంగపేర్లతో, ఉనికిలో లేని వ్యక్తులు/సంస్థల పేర్లతో ప్రచ్ఛన్న/బినామీ, ఎగుమతి/దిగుమతులకు పాల్పడే ఘరానా మోసగాళ్లు లేదా కీలక ఆపరేటర్లు వగైరా;
V. సుంకం ఎగవేత ఉద్దేశం ప్రస్ఫుటం కావడం, అపరాధచింతన/నేర మనస్తత్వం, స్పష్టంగా తెలిసే సందర్భాలు;
VI. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశాలను తప్పించడం;
VII. సాక్షులను బెదిరించడం లేదా ప్రభావితం చేయడం;
VIII. భారీస్థాయిలో సుంకం లేదా సేవాపన్ను... కనిష్ఠంగా కోటి రూపాయలకు మించి.. ఎగవేత

**ప్రశ్న 25. కేసు పెట్టదగిన (cognizable) నేరమంటే ఏది?**

**జవాబు:** కేసు పెట్టదగిన నేరమంటే సాధారణంగా తీవ్ర నేరాల విభాగంలోకి వచ్చేవన్న మాట. ఇటువంటి వాటిపై ఎవరైనా పోలీసు అధికారికి నిర్బంధ

అనుమతి పత్రం లేకుండా అరెస్టు చేయగల, కోర్టు అనుమతితో నిమిత్తం లేకుండా దర్యాప్తు ప్రారంభించగల అధికారాలుంటాయి.

**ప్రశ్న 26. విచారణార్హంకాని (Non-cognizable) నేరమంటే ఏది?**

**జవాబు:** విచారణార్హంకాని నేరమంటే సాపేక్షంగా తక్కువ తీవ్రత గలది. ఇటువంటివాటిపై నిర్బంధ అనుమతి పత్రం లేకుండా అరెస్టు చేసే, కోర్టు ఆదేశాలు లేకుండా దర్యాప్తు ప్రారంభించే అధికారాలు పోలీసులకు ఉండవు.

**ప్రశ్న 27. ఎంజీఎల్ కింద కేసు పెట్టదగిన, విచారణార్హంకాని నేరాలేవి?**

**జవాబు:** ఎంజీల్ సెక్షన్ 73 (4) ప్రకారం పన్ను విధించదగిన వస్తువులు/సేవలపై పన్ను ఎగవేత రూ.2.5 కోట్లు దాటినప్పుడు అది కేసు పెట్టదగిన, బెయిలుకు వీల్లేని (non-bailable) నేరాలు. ఇతరత్రా నేరాలన్నీ విచారణార్హం కానివి, బెయిలు పొందగలిగినవే.

**ప్రశ్న 28. ఎంజీఎల్ కింద సముచిత అధికారి హాజరు ఉత్తర్వు (summons)లు ఎప్పుడు ఇవ్వగలరు?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధీకృత అధికారి ఎవరైనా వ్యక్తిని తన ఎదుట హాజరు కావాల్సిందిగా సమన్లు జారీచేసేందుకు ఎంజీఎల్‌లోని సెక్షన్ 63 అధికారమిస్తోంది. సాక్ష్యమివ్వడానికి లేదా ఏదైనా పత్రం, వస్తువు సమర్పణకు లేదా సదరు అధికారి నిర్వహించే విచారణకు హాజరు కావాలంటూ సమన్లు ఇవ్వవచ్చు. పత్రాలు, ఇతర వస్తువులను కలిగి ఉన్న, నియంత్రిస్తున్న వ్యక్తి వాటిలో నిర్దేశిత పత్రాలను, వస్తువులను సమర్పించడానికి లేదా నిర్దేశిత అంశానికి సంబంధించిన అన్ని పత్రాలను, వస్తువులను సమర్పించేందుకు సమన్లు జారీచేయవచ్చు.

**ప్రశ్న 29. హాజరు ఉత్తర్వులు అందుకున్న వ్యక్తి బాధ్యతలేమిటి?**

**జవాబు:** సమన్లు అందుకున్న వ్యక్తి చట్ట ప్రకారం సదరు అధికారి సమక్షంలో స్వయంగాగానీ, తన అధీకృత ప్రతినిధి ద్వారాగానీ హాజరు కావాల్సి ఉంటుంది. అంతేగాక అధికారి ఆదేశం మేరకు పరిశీలనలోగల ఏ అంశంమీదనైనా వాస్తవాలను వెల్లడించాల్సి ఉంటుంది. దానితోపాటు అధికారి కోరిన పత్రాలు, ఇతర వస్తువులేవైనా అందజేయాల్సి ఉంటుంది.

**ప్రశ్న 30. హాజరు ఉత్తర్వులు అందుకున్నా గైర్హాజరైతే పరిణామాలేమిటి?**

**జవాబు:** సమన్లు జారీచేసిన అధికారి సమక్షంలో నడిచే ప్రక్రియను న్యాయ విచారణ ప్రక్రియతో సమానంగా పరిగణించాల్సి ఉంటుంది. సమన్లలో పేర్కొన్న తేదీన సహేతుక కారణం లేకుండా గైర్హాజరైతే భారత శిక్షాస్మృతి (IPC) సెక్షన్ 174 కింద విచారణను ఎదుర్కోనాల్సి ఉంటుంది. సమన్ల స్వీకరణ నుంచి తప్పించుకునే ఉద్దేశంతో అదృశ్యమైతే సెక్షన్ 172 కింద విచారణను ఎదుర్కోనక తప్పదు. అలాగే కోరిన పత్రాలు, ఎలక్ట్రానిక్ రికార్డులు సమర్పించకపోతే సెక్షన్ 175 కింద, తప్పుడు సాక్ష్యమిస్తే సెక్షన్ 193 కింద విచారణను ఎదుర్కోనాల్సి ఉంటుంది. ఇవికాకుండా సమన్లు జారీచేసిన సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారి ఎదుట హాజరుకాకపోతే ఎంజీఎల్‌లోని సెక్షన్ 66 (3)(d) అదనంగా రూ.25వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న 31. హాజరు ఉత్తర్వుల జారీకి మార్గదర్శకాలేమిటి?**

**జవాబు:** క్షేత్రస్థాయిలో సమన్ల నిబంధనల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని రెవెన్యూ విభాగంలోగల సీబీఈసీ సమయానుకూలంగా మార్గదర్శకాలు జారీ చేస్తోంది. వీటిలో ముఖ్యమైన కొన్నిటిని దిగువన చూడవచ్చు:-

I. పన్ను చెల్లింపుదారులు సహకరించని సందర్భాల్లో చివరి మార్గంగా మాత్రమే సమన్లు జారీచేయాలి. అయితే, ఉన్నతస్థాయి పాలకవర్గంపై వీటి వినియోగానికి వీలులేదు.

II. సమన్లలో భాష కఠినంగా, న్యాయప్రక్రియానుసారంగా ఉండకూడదు. అలా ఉంటే వాటిని అందుకున్నవారు చిరాకు, మానసిక ఒత్తిడులకు లోనవుతారు.

III. పర్యవేక్షకులు (Superintendents) సమన్లు జారీచేసేట్లయితే అందుకు దారితీస్తున్న కారణాలేమిటో లిఖితపూర్వకంగా వివరించి, సహాయ కమిషనర్ స్థాయికి తగ్గని అధికారి నుంచి లిఖితపూర్వక ముందస్తు అనుమతి పొందాలి.

IV. నిర్వహణ పరమైన కారణాలవల్ల లిఖితపూర్వక ముందస్తు అనుమతి పొందడం సాధ్యంకాకపోతే మౌఖిక/ ఫోన్‌ద్వారా సదరు అధికారి నుంచి అనుమతి తీసుకోవచ్చు. అలాగే సదరు అనుమతిని లిఖితరూపంలోకి మార్చి అధికారికి తెలియజేయడంద్వారా సత్వర అనుమతి సాధించవచ్చు.

V. సమన్లు జారీచేసిన అన్ని కేసులలో వాటిని జారీచేసిన అధికారి ఒక నివేదిక లేదా విచారణ ప్రక్రియను క్లుప్తంగా కేసు ఫైలులో నమోదుచేసి, సమన్ల జారీకి అనుమతించిన ఉన్నతాధికారికి సమర్పించాలి.

VI. ఒక పెద్ద కంపెనీ లేదా ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన సీఈవో, సీఎఫ్‌వో, జనరల్ మేనేజర్ వంటి ఉన్నతస్థాయి పాలకవర్గ అధికారులకు ప్రాథమిక స్థాయిలో సాధారణంగా సమన్లు

జారీచేయకూడదు. దర్యాప్తు సందర్భంగా నిర్ణయం తీసుకోవడంలో వారి పాత్రవల్ల రాబడికి నష్టం వాటల్లినట్లు సూచనప్రాయ ఆధారాలు లభించినప్పుడు మాత్రమే వారికి సమన్లు జారీచేయవచ్చు.

**ప్రశ్న 32. హాజరు ఉత్తర్వుల జారీలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలేమిటి?**

**జవాబు:** ఒక వ్యక్తికి సమన్లు జారీచేయడంలో సాధారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే:

i) నిర్దిష్ట సమర్ధనకు అవకాశంలేని పక్షంలో హాజరు కోరుతూ సమన్లు జారీ చేయరాదు. విచారణ చేపట్టే పరిస్థితులలో, వ్యక్తి హాజరు అవసరమని పరిగణిస్తే మాత్రమే సమన్ల జారీ అధికారాన్ని వినియోగించాలి.

ii) సాధారణంగా అయితే పదేపదే సమన్లు జారీచేయకూడదు. ఆచరణాత్మకంగా, నిందితుల వాఙ్మూలాన్ని కనీస సంఖ్యలో హాజరుతోనే నమోదు చేయాలి.

iii) సమన్లలో పేర్కొన్న హాజరు సమయాన్ని తప్పక పాటించాలి. ఒక వ్యూహంలో భాగంగా జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకున్న సందర్భాల్లో తప్ప ఏ వ్యక్తీ తన వాఙ్మూలం నమోదుకోసం గంటల తరబడి వేచిచూసే పరిస్థితి కల్పించరాదు.

iv) ముఖ్యంగా కార్యాలయ పనివేళల్లో వాఙ్మూలాలను నమోదు చేయాలి; అయితే, కేసులో వాస్తవాలకు అనుగుణంగా వాఙ్మూలం నమోదుకు సమయం, స్థలాలకు సంబంధించి మినహాయింపు ఇవ్వొచ్చు.

**ప్రశ్న 33. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారులకు సహాయపడేందుకు ఏ స్థాయి అధికారులు అవసరమౌతారు?**

**జవాబు:** ఎంజీఎల్‌లోని సెక్షన్ 65 కింద సదరు చట్టం అమలులో సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారులకు సహాయపడేందుకు దిగువ పేర్కొన్న స్థాయిలలోని అధికారులకు సాధికారత కల్పించారు. ఈ మేరకు  ఎంజీఎల్‌లో నిర్దేశించిన కేటగిరీలు ఇలా ఉన్నాయి:-

I. పోలీస్;

II. కస్టమ్స్;

III. కేంద్ర/రాష్ట్రాలలో జీఎస్టీ వసూళ్ల అధికారులు;

IV. కేంద్ర/రాష్ట్రాలలో భూమి శిస్తు వసూళ్ల అధికారులు;

V. అందరు గ్రామధికారులు;

VI. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ఇతర కేటగిరీల అధికారులు.

# నేరాలు, జరిమానాలు, విచారణ, నివృత్తి

# 20. నేరాలు, జరిమానాలు, విచారణ, నివృత్తి

**ప్రశ్న 1. జీఎస్టీ నమూనా చట్టం (MGL) సూచిస్తున్న నేరాలేమిటి?**

**జవాబు:** నేరాలు, జరిమానాల గురించి ఎంజీఎల్‌లోని 16వ (XVI) అధ్యాయం క్రోడీకరిస్తుంది. ఇందులో సెక్షన్ 66 కింద 21 నేరాల జాబితాతోపాటు నివృత్తికి అర్హతలేని పన్ను విధించదగిన వ్యక్తి దాన్ని పొందడం కోసం చెల్లించాల్సిన జరిమానా గురించి సెక్షన్ 8 సూచిస్తుంది.

నేరాల జాబితా కిందివిధంగా ఉంది:-

1) బిల్లు లేకుండా లేదా తప్పుడు/అసమగ్ర బిల్లుతో వస్తు సరఫరా;
2) సరఫరా చేయకుండానే బిల్లు జారీ;
3) వసూలు చేసిన పన్నును మూడు నెలలు దాటినా జమ చేయకపోవడం;
4) ఎంజీఎల్‌కు విరుద్ధంగా వసూలు చేసిన పన్నును మూడు నెలలు దాటినా చెల్లించకపోవడం;
5) సెక్షన్ 37 కింద మూలం నుంచి పన్ను కోతను అమలు చేయకపోవడం లేదా కోత మొత్తం తగ్గించడం లేదా మూలంలో కోతపెట్టిన సొమ్మును జమ చేయకపోవడం;
6) సెక్షన్ 43C కింద మూలం వద్ద పన్ను వసూలు చేయకపోవడం, వసూలు మొత్తాన్ని తగ్గించడం లేదా వసూలు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లించకపోవడం;

7) వస్తువులు, సేవల వాస్తవ రసీదులు లేకుండానే ఉత్పాదక కొనుగోళ్లపై చెల్లించిన పన్ను మినహాయింపు (ITC) నుంచి లబ్ధి పొందడం లేదా వాడుకోవడం;

8) మోసపూరిత పద్ధతులలో ఏదైనా వాపసు పొందడం;

9) పన్ను ఎగవేత ఉద్దేశంతో సెక్షన్ 17కు విరుద్ధంగా ఐటీసీ సేవా పంపిణీదారుద్వారా సదరు లబ్ధి పొందడం, ఐటీసీని పంపిణీ చేయడం;

10) తప్పుడు సమాచారం ఇవ్వడం, ఆర్థిక వ్యవహారాల రికార్డులలో అవాస్తవాల నమోదు లేదా తప్పుడు ఖాతాలు/పత్రాల సమర్పణ;

11) పన్ను చెల్లించాల్సిన బాధ్యత ఉన్నా నమోదు చేయడంలో వైఫల్యం;

12) నమోదుకు ఇవ్వాల్సిన తప్పనిసరి వివరాల్లో అవాస్తవ సమాచారం ఇవ్వడం;

13) అధికారి విధులకు ఆటంకం కలిగించడం లేదా పూర్తిగా అడ్డుకోవడం;

14) నిర్దేశిత పత్రాలు లేకుండా వస్తువుల రవాణా;

15) పన్ను ఎగవేతకు దారితీసేలా వార్షిక వ్యాపార పరిమాణంపై గోప్యత;

16) చట్టం పేర్కొంటున్న పద్ధతిలో ఖాతాలు/పత్రాలు నిర్వహించడంలో వైఫల్యం లేదా చట్టం నిర్దేశిస్తున్న కాలం వరకూ వాటిని భద్రపరచకపోవడం;

17) ఏదైనా విచారణ సందర్భంలో చట్టం/నిబంధనలకు అనుగుణంగా అధికారి కోరిన సమాచారం/పత్రాలు సమర్పించకపోవడం లేదా తప్పుడు సమాచారం/పత్రాలు అందజేయడం;

18) జప్తు చేయదగిన వస్తువుల సరఫరా/రవాణా/నిల్వ చేయడం;

19) మరొక వ్యక్తికి చెందిన 'వస్తుసేవల పన్ను చెల్లింపుదారు గుర్తింపు సంఖ్య' (GSTIN)ను ఉపయోగించి బిల్లు లేదా పత్రం జారీచేయడం;

20) భౌతిక సాక్ష్యాలను తారుమారు/నాశనం చేయడం;

21) చట్టం కింద అదుపు/స్వాధీనం/అనుసంధానంలోని వస్తువులను అమ్మివేయడం/తారుమారు చేయడం.

**ప్రశ్న 2. 'జరిమానా/అపరాధ రుసుము' (penalty) అనే పదానికి అర్థమేమిటి?**

**జవాబు:** 'జరిమానా/అపరాధ రుసుము' గురించి ఎంజీఎల్ నిర్వచించలేదు. కానీ, న్యాయస్థానాల తీర్పులు, న్యాయశాస్త్ర మీమాంస దీని స్వభావాన్ని ఇలా సూచిస్తున్నాయి:-

- నిర్దిష్ట నేరం చేసినందుకు చట్టం విధించే తాత్కాలిక శిక్ష లేదా శిక్షకింద చెల్లించాల్సిన నగదు మొత్తం;
- కర్తవ్య నిర్వహణలో భాగంగా విధిని నిర్వర్తించకపోవడంపై చట్టం లేదా ఒప్పందం ప్రకారం విధించే శిక్ష.

**ప్రశ్న 3. 'జరిమానా/అపరాధ రుసుము' విధించడంలో అనుసరించాల్సిన సాధారణ సూత్రాలేమిటి?**

**జవాబు:** న్యాయ శాస్త్రం, సహజ న్యాయం-అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల అమలు సూత్రావళి ప్రాతిపదికన నిర్దిష్ట క్రమశిక్షణ యంత్రాంగం విధించే శిక్షసే జరిమానా/అపరాధ రుసుముగా పేర్కొనవచ్చు. ఈ సాధారణ క్రమశిక్షణ చర్యను చట్టంలోని సెక్షన్ 68 వివరిస్తోంది. దీని ప్రకారం...

- ఏదైనా అంశంపై ఒక వ్యక్తికి నోటీసు జారీచేయకుండా వారి వాదనను పరిగణనలోకి తీసుకోకుండా జరిమానా విధించరాదు. విచారణలో

భాగంగా తనపై వచ్చిన ఆరోపణలు తప్పని నిరూపించుకునే అవకాశాన్ని తోసిపుచ్చరాదు.

- కేసుకు సంబంధించిన అన్ని వాస్తవాలు, పరిస్థితుల మొత్తం ప్రాతిపదికన జరిమానాను విధించాలి.
- చట్టం, నియమాలు లేదా నిబంధనల ఉల్లంఘన తీవ్రతకు అనుగుణంగానే జరిమానా విధించాలి.
- జరిమానా విధింపు ఆదేశాలలో ఉల్లంఘన స్వభావాన్ని స్పష్టంగా పేర్కొనాలి.
- జరిమానా విధించేందుకు ప్రాతిపదికగా తీసుకున్న చట్ట నిబంధనలను కూడా స్పష్టంగా వివరించాలి.

ఇక జరిమానా మొత్తం గణనీయంగా ఉండరాదని చట్టంలోని సెక్షన్ 68 నిర్దేశిస్తోంది. దీని ప్రకారం...

- ఏదైనా స్వల్ప ఉల్లంఘన (ఏదైనా నిబంధనల ఉల్లంఘన కేసులో పన్ను ఎగవేత మొత్తం రూ.5వేలకన్నా తక్కువగా ఉన్నపుడు) లేదా
- చట్టంలోని విధానపరమైన అవసరం.. లేదా
- మోసగించే ఉద్దేశంలేని, తీవ్ర నిర్లక్ష్యంగా పరిగణించరాని, పత్రాలలో సులభంగా సరిదిద్దగల పొరపాటు/విస్మరణ (రికార్డులలో కనిపించే పొరపాట్లుగా చట్టం వీటిని పేర్కొంటోంది) జరిగినప్పుడు...

అంతేగాక ఎంజీఎల్‌లో ఎక్కడెక్కడ జరిమానా మొత్తాన్ని లేదా నిర్ణీత శాతాన్ని చట్టం నిర్దేశిస్తున్నదో అక్కడ అదే వర్తించాలి.

**ప్రశ్న 4. ఎంజీఎల్‌లో నిర్దేశించిన జరిమానా మొత్తపు పరిమాణం మాటేమిటి?**

**జవాబు:** పన్ను విధించదగిన వ్యక్తి సెక్షన్ 66లో వివరించే ఏదైనా నేరానికి పాల్పడితే అతడికి విధించాల్సిన జరిమానా దిగువ తెలిపినదానికన్నా ఎక్కువగా ఉండాలని సెక్షన్ 66 (1) చెబుతోంది:

- ఎగవేసిన పన్ను మొత్తం, మోసపూరితంగా వాపసు పొందిన సొమ్ము; క్రెడిట్ ద్వారా పొందిన లబ్ధి లేదా మూలంలో పన్ను తక్కువ కోతపెట్టడం లేదా అసలు వసూలు చేయకపోవడం లేదా
- పదివేల రూపాయలు.

ఇక నమోదు చేసుకున్న పన్ను విధించదగిన వ్యక్తి పదేపదే తక్కువ పన్ను చెల్లిస్తుంటే విధించాల్సిన జరిమానా మొత్తం దిగువ పేర్కొన్నదానికన్నా ఎక్కువగా ఉండాలని సెక్షన్ 66(2) చెబుతోంది:

- తక్కువగా చెల్లించిన పన్ను మొత్తంలో పదిశాతం లేదా
- పదివేల రూపాయలు.

**ప్రశ్న 5. జరిమానా విధింపులో 'పునరావృత స్వల్ప చెల్లింపులు'గా వేటిని పరిగణిస్తారు?**

**జవాబు:** ఆరు వరుస పన్ను వ్యవధులలో మూడు రిటర్నులకు సంబంధించిన మూడు స్వల్ప చెల్లింపులను జరిమానా విధింపు కోసం 'పునరావృత స్వల్ప చెల్లింపులు'గా పరిగణించాలని సెక్షన్ 66(2) పేర్కొంటోంది.

**ప్రశ్న 6. పన్ను విధించదగిన వ్యక్తులు కాకుండా ఇతరులకు జరిమానా విధింపును చట్టం సూచిస్తోందా?**

**జవాబు:** అవును. సెక్షన్ 66(3) ఇతరులకు రూ.25వేలదాకా జరిమానా విధింపును సూచిస్తోంది. దీన్ని ఎవరిపై విధిస్తారంటే:-

- పైన పేర్కొన్న 21 నేరాలకు పాల్పడేవారికి సహాయపడే, ప్రోత్సహించేవారు,
- జప్తు చేయదగిన వస్తువుల (స్వీకరించడం, సరఫరా చేయడం, నిల్వ లేదా రవాణా చేయడం) వ్యవహారాలతో ప్రమేయం ఉన్నవారు,
- చట్టానికి విరుద్ధంగా సేవల స్వీకరించేవారు, సదరు వ్యవహారాలతో ప్రమేయం ఉన్నవారు.
- సమన్లు జారీచేసిన అధికారి ఎదుట హాజరుకాని వారు,
- సరఫరాపై చట్టప్రకారం బిల్లు జారీచేయని, బిల్లులను ఖాతాల్లో చూపనివారు.

**ప్రశ్న 7. ఎంజీఎల్‌కింద జరిమానాను ప్రత్యేకంగా సూచించని చట్ట ఉల్లంఘనలపై విధించే జరిమానా ఎంత?**

**జవాబు:** ఎంజీఎల్‌కింద జరిమానాను ప్రత్యేకంగా సూచించని ఇతర చట్ట ఉల్లంఘనలకు పాల్పడే వ్యక్తులను రూ.25వేలదాకా జరిమానాతో శిక్షించవచ్చునని సెక్షన్ 67 పేర్కొంటోంది.

**ప్రశ్న 8. ప్రామాణిక పత్రాలు లేని వస్తు రవాణా లేదా పుస్తకాలలో సవ్యంగా నమోదు చేయని వస్తువుల తరలింపుపై తీసుకోదగిన చర్య ఏమిటి?**

**జవాబు:** చట్టం నిర్దేశించిన ప్రకారం తగిన పత్రాలు (బిల్లు, ప్రకటన) లేకుండా వస్తువులు రవాణా చేసినా లేదా అటువంటి వస్తువులను మార్గమధ్యంలో నిల్వచేసినా లేదా పుస్తకాలలో నమోదు చేయకుండా సరఫరా/నిల్వ చేసినా వాటిని రవాణా చేసే వాహనంసహా వస్తువులను అదుపులోకి తీసుకోవచ్చు. వాటికి వర్తించే పన్ను, వడ్డీ, జరిమానాలను చెల్లించాక లేదా సదరు సొమ్ముకు

సమానమైన మొత్తానికి హామీపత్రం సమర్పించాక వస్తువులను, వాహనాలను విడుదల చేయవచ్చు.

**ప్రశ్న 9. 'సరళ పన్ను లెక్కింపు పథకా'నికి (composition scheme) అనర్హుడైన వ్యక్తి దాని వర్తింపు కోసం విజ్ఞప్తి చేస్తే విధించదగిన జరిమానా ఎంత?**

**జవాబు:** ఎవరైనా వ్యక్తి తన పన్ను బాధ్యత నిర్ధారణ కోసం విజ్ఞప్తి చేసినప్పుడు అతడు నివృతికి అనర్హుడని గుర్తిస్తే నిబంధనల ప్రకారం సదరు వ్యక్తి తాను చెల్లించాల్సిన పన్నుకు సమానమైన జరిమానా చెల్లించాల్సి ఉంటుందని సెక్షన్ 8(3) చెబుతోంది. అంటే... అందరిలా పన్ను విధించదగిన వ్యక్తిగా పరిగణించి పన్నుకు సమానమైన మొత్తాన్ని అదనంగా జరిమానా కింద చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రశ్న 10. 'జప్తు' (confiscate)అంటే అర్థమేమిటి?**

**జవాబు:** 'జప్తు' అనే పదాన్ని చట్టంలో నిర్వచించ లేదు. ఈ భావన రోమన్ల చట్టం నుంచి స్వీకరించినది. వారి అర్థం ప్రకారం ఇది 'స్వాధీనం చేసుకోవడం లేదా చక్రవర్తి చేతుల్లోకి తీసుకోవడం', ఆ తర్వాత రాచరిక 'ఫిస్కస్' లేదా ఖజానాకు జమ చేయడం అన్న మాట. అయ్యర్ న్యాయశాస్త్ర నిఘంటువు దీన్ని "జరిమానా కింద ప్రభుత్వ ఖజానాకు కేటాయించిన ప్రైవేటు ఆస్తి, రాజ్యానికి ధారపోసిన ఆస్తి"గా నిర్వచించింది.

**ప్రశ్న 11. ఎంజీఎల్ కింద ఏయే పరిస్థితులలో వస్తువులను 'జప్తు' (confiscate) చేయవచ్చు?**

**జవాబు:** ఎంజీఎల్‌లోని సెక్షన్ 70 కింద వస్తువులను ఎప్పుడెప్పుడు జప్తు చేయవచ్చునంటే:-

- పన్ను ఎగవేతకు దారితీసే విధంగా చట్టంలోని ఏదైనా నిబంధనను ఉల్లంఘించి వస్తువులు సరఫరా చేయడం; లేదా
- చట్టం నిర్దేశించిన మేరకు ఏ విధానంలోనూ వస్తు సరఫరాను నమోదు చేయకపోవడం... లేదా
- నమోదు చేసుకోకుండానే పన్ను విధించదగిన వస్తువులను సరఫరా చేయడం... లేదా
- పన్ను ఎగవేసే ఉద్దేశంతో చట్టం లేదా నిబంధనలను ఉల్లంఘించడం.

**ప్రశ్న 12. సముచిత అధికారి జప్తు చేసిన వస్తువలు ఏమవుతాయి?**

**జవాబు:** జప్తు అనంతరం సదరు వస్తువులపై హక్కు ప్రభుత్వానికి బదిలీ అవుతుంది. దీనికి సంబంధించి సముచిత అధికారి విజ్ఞప్తి మేరకు ప్రతి పోలీసు అధికారి సదరు వస్తువుల స్వాధీనంలో తోడ్పడాల్సి ఉంటుంది.

**ప్రశ్న 13. వస్తువుల జప్తు తర్వాత వాటిని తిరిగి పొందడానికి సదరు వ్యక్తికి అవకాశం ఇవ్వాలా?**

**జవాబు:** ఇవ్వాలి. వస్తువుల జప్తునకు బాధ్యుడైన వాటి యజమాని లేదా సంరక్షకుడికి సెక్షన్ 70 (6) ప్రకారం జప్తు స్థానంలో జరిమానా (వస్తువుల మార్కెట్ ధరకు మించకుండా) చెల్లించే అవకాశం ఇవ్వాలి. సదరు వస్తువులపై చెల్లించాల్సిన పన్ను, ఇతర రుసుములకు ఈ జరిమానా అదనం.

**ప్రశ్న 14. తగిన పత్రాలు లేని వస్తువులను రవాణా చేస్తున్న వాహనం కూడా జప్తు పరిధిలోకి వస్తుందా?**

**జవాబు:** వస్తుంది. చట్టం నిర్దేశిస్తున్న సరైన పత్రాలు లేదా వివరాలు లేకుండా వస్తువులను రవాణా చేసే వాహనం కూడా సెక్షన్ 71 ప్రకారం జప్తు పరిధిలోకి వస్తుంది. అయితే, ఆ వస్తువులకు సంబంధించిన సరైన పత్రాలేవీ లేవన్నది

తనకు తెలియదని, వస్తువుల యజమాని/అతడి ప్రతినిధితో ఎలాంటి రహస్య ఒప్పందం లేదని వాహన యజమాని నిరూపించుకోవాలి. అలా చేయగలిగితే వాహనం జప్తు పరిధిలోకి రాదు. ఇక జప్తు చేసిన వాహనం అద్దెకు వస్తువులను లేదా ప్రయాణికులను తరలించేదైతే, దాని జప్తునకు బదులు వస్తువులపై చెల్లించాల్సిన పన్నుకు సమానమైన మొత్తం చెల్లించే అవకాశాన్ని వాహన యజమానికి ఇస్తారు. సరైన పత్రాలు లేకుండా వస్తువులు తరలించే నేరానికి చట్టం సూచిస్తున్న ఇతర శిక్ష/చర్యల విషయంలో పక్షపాతం లేకుండా సెక్షన్లు 70 లేదా 71 కింద జప్తు లేదా జరిమానా విధించాలని సెక్షన్ 72 పేర్కొంటోంది.

**ప్రశ్న 15. విచారణ (Prosecution) అంటే ఏమిటి?**

**జవాబు:** విచారణ అనేది కేసు నమోదు లేదా న్యాయపరమైన చర్యలకు నాంది; దోషులపై ప్రాథమిక ఆరోపణలను నమోదుచేసే ప్రక్రియ. నేరశిక్షా స్మృతి (Cr.P.C)లోని సెక్షన్ 198 నిర్వచనం ప్రకారం 'విచారణ' అంటే ఒక వ్యక్తిపై కేసు నమోదు, న్యాయపరమైన చర్యలు ప్రారంభించడం.

**ప్రశ్న 16. ఎంజీఎల్ కింద విచారణార్హమైన నేరాలేవి?**

**జవాబు:** ఎంజీఎల్ కింద నేర విచారణ ప్రక్రియకు వీలున్న నేరాలను చట్టంలోని సెక్షన్ 73 వివరిస్తోంది. ఈ మేరకు సదరు 12 ప్రధాన నేరాల జాబితా కిందివిధంగా ఉంది:-

1) బిల్లు లేకుండా వస్తువుల సరఫరా లేదా తప్పుడు/అసమగ్ర బిల్లు జారీ;
2) వస్తు సరఫరా లేకుండానే బిల్లు జారీ;
3) వసూలు చేసిన పన్నును మూడు నెలలు దాటినా చెల్లించకపోవడం;

4) ఎంజీఎల్‌కు విరుద్ధంగా వసూలు చేసిన పన్నును మూడు నెలలు దాటినా చెల్లించకపోవడం;

5) వస్తువులు, సేవల వాస్తవ రసీదులు లేకుండానే ఉత్పాదక కొనుగోళ్లపై చెల్లించిన పన్ను మినహాయింపు (ITC) నుంచి లబ్ధి పొందడం లేదా వాడుకోవడం;

6) మోసపూరిత పద్ధతులలో ఏదైనా వాపసు పొందడం;

7) పన్ను ఎగవేత ఉద్దేశంతో తప్పుడు సమాచారం ఇవ్వడం, ఆర్థిక వ్యవహారాల రికార్డులలో అవాస్తవాల నమోదు లేదా తప్పుడు ఖాతాలు/పత్రాల సమర్పణ;

8) అధికారి విధులకు ఆటంకం కలిగించడం లేదా పూర్తిగా అడ్డుకోవడం;

9) జప్తు చేయదగిన వస్తువుల సరఫరా/రవాణా/నిల్వ చేయడం వంటి వ్యవహారాలతో ప్రమేయం;

10) చట్టానికి విరుద్ధంగా సేవలు స్వీకరించడం, సదరు వ్యవహారాలతో ప్రమేయం;

11) తమకు సంబంధించి చట్టం/నిబంధనల ప్రకారం అందజేయాల్సిన సమాచారం ఇవ్వకపోవడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం;

12) పైన పేర్కొన్న 11 నేరాల్లో దేనికైనా పాల్పడే ప్రయత్నం లేదా అందుకు పాల్పడేవారిని ప్రోత్సహించడం

**ప్రశ్న 17. దోష నిర్ధారణ తర్వాత ఎంజీఎల్ కింద సూచించిన శిక్ష ఏమిటి?**

**జవాబు:** ఎంజీఎల్‌లోని సెక్షన్ 73(1) కింద శిక్షల ప్రణాళిక కిందివిధంగా ఉంటుంది:

| **నేర స్వభావం** | **శిక్ష (కారాగారవాస కాలం)** |
|---|---|
| **రూ.250 లక్షలు మించి పన్ను ఎగవేత** | **ఐదేళ్ల వరకూ జైలు, జరిమానా** |

| | |
|---|---|
| **రూ.50 లక్షలు-రూ.250 లక్షల మధ్య ఎగవేత** | **మూడేళ్ల వరకూ జైలు, జరిమానా** |
| **రూ.25 లక్షలు-రూ.50 లక్షల మధ్య ఎగవేత** | **ఏడాది వరకూ జైలు, జరిమానా** |

రెండోసారి లేదా తదుపరి ఏదైనా నేరంలో కూడా దోష నిర్ధారణ అయితే ఐదేళ్లదాకా జైలుశిక్షతోపాటు జరిమానా విధించవచ్చునని సెక్షన్ 73 (2) పేర్కొంటోంది. అయితే, ఈ నేరాల్లో దేనికైనా కనీస శిక్ష ఆరు నెలలకన్నా తక్కువగా ఉండకూడదు.

**ప్రశ్న 18. ఎంజీఎల్ కింద కేసు పెట్టదగిన, విచారణార్హంకాని నేరాలేవి?**

**జవాబు:** ఎంజీల్ సెక్షన్లు 73 (3), 73 (4) ప్రకారం...

- పన్ను ఎగవేత రూ.250 లక్షలు దాటినప్పుడు అలాంటివన్నీ కేసు పెట్టదగిన, బెయిలుకు వీల్లేని (non-bailable) నేరాలు.
- పన్ను ఎగవేత రూ.250 లక్షలు దాటని నేరాలు విచారణార్హం కానివి, బెయిలు పొందగలిగినవే.

**ప్రశ్న19. విచారణ చేపట్టేందుకు సముచిత అధికారి నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలా?**

**జవాబు:** అవును. నిర్దేశిత అధికార స్థానం నుంచి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తిపైనా విచారణ చేపట్టే వీలు లేదు.

**ప్రశ్న20. ఎంజీల్ కింద విచారణ చేపట్టేందుకు నిందితులలో 'అపరాధ చింతన' (mensrea) లేదా నేరపూరిత మానసిక స్థితి ప్రస్తావన అవసరమా?**

**జవాబు:** అవును. అయితే, నేరపూరిత మనఃస్థితి లేనిదే ఏదైనా నేరం జరగదని, అటువంటి మానసిక స్థితి ఉనికి (అంటే నేరపూరిత మనస్తత్వం లేదా అపరాధ చింతన) ఉంటుందని సెక్షన్ 76 భావిస్తుంది.

**ప్రశ్న21. నేరపూరిత మానసిక స్థితి (culpable state of mind) అంటే ఏమిటి?**

**జవాబు:** ఏదైనా చర్యకు పాల్పడే సమయంలో ఓ 'నేరపూరిత మానసిక స్థితి' వంటి మనస్తత్వం ఉన్నపుడు-

- సదరు చర్య ఉద్దేశపూర్వకమే;
- సదరు చర్య, దాని పరిణామాలను అర్థం చేసుకోవచ్చు.. నియంత్రించవచ్చు;
- సదరు చర్యకు పాల్పడే వ్యక్తి ఒత్తిడికి లోనై ఉండడు, చివరకు అడ్డంకులను కూడా అధిగమిస్తాడు;
- సదరు చర్య చట్టవిరుద్ధమని విశ్వసిస్తాడు లేదా అందుకు తగిన కారణాలున్నట్లు భావిస్తాడు.

**ప్రశ్న22. ఎంజీల్ కింద ఏ కంపెనీకైనా వ్యతిరేకంగా చర్యలు లేదా ఏదైనా నేరం కింద విచారణ చేపట్టవచ్చా?**

**జవాబు:** చేపట్టవచ్చు. ఎంజీఎల్‌లోని సెక్షన్ 77 అందుకు అవకాశం కల్పిస్తుంది. ఒక కంపెనీకి బాధ్యుడుగా లేదా దాని వ్యాపార కార్యకలాపాల నిర్వహణకు బాధ్యుడుగా ఉన్న ప్రతి వ్యక్తితోపాటు సదరు కంపెనీపైనా చర్యలు లేదా విచారణ చేపట్టవచ్చు. సదరు కంపెనీకి బాధ్యుడైన వ్యక్తి వ్యవహారాలు నడుపుతున్నందున ఆ కంపెనీ చేసే నేరానికీ అతడు బాధ్యుడవుతాడు కాబట్టి విచారించి శిక్షించవచ్చు. కంపెనీ ఏదైనా నేరం చేస్తే-

- అది అనుమతి/రహస్య ఒప్పందంతో చేసినదిగానూ,

- సదరు కంపెనీలోని ఎవరైనా అధికారి నిర్లక్ష్యం అందుకు కారణంగా పరిగణిస్తే ఆ నేరంలో సదరు అధికారి దోషి అవుతారు. కాబట్టి విచారణ ప్రారంభించి తదనుగుణంగా శిక్షించవచ్చు.

**ప్రశ్న 23. నేరాల నివృత్తి (compounding of offences) అంటే ఏమిటి?**

**జవాబు:** 'నేరాల నివృత్తి' అంటే పరిశీలన లేదా ఏదైనా ప్రైవేటు ఉద్దేశంతో విచారణ నుంచి మినహాయించడంగా నేర శిక్షాస్మృతి (Cr.P.C)లోని సెక్షన్ 320 నిర్వచిస్తుంది.

**ప్రశ్న 24. ఎంజీల్ కింద నేరాల నివృత్తి సాధ్యమేనా?**

**జవాబు:** సాధ్యమే. ఎంజీఎల్‌లోని సెక్షన్ 78 ప్రకారం... దిగువ పేర్కొన్నవి మినహా ఇతర ఏ నేరమైనా నిర్దేశిత నగదు చెల్లింపు (compounding)తో నివృత్తి చేయవచ్చు. అటువంటి నేర నివృత్తి విచారణ ప్రారంభానికి ముందు, ఆ తర్వాత కూడా ఆమోదయోగ్యమే:

- పైన పేర్కొన్న 12 ప్రధాన నేరాలలో 1 నుంచి 7 వరకూ (16వ ప్రశ్నలో సూచించినవి) ఉన్నవాటిలో నిందితుడైన వ్యక్తి అంతకుముందు నివృత్తి పొంది ఉంటే;
  - పైన పేర్కొన్న నేరాలలో 1 నుంచి 7 వరకూ ఉన్నవాటికి పాల్పడినవారికి తోడ్పడి/ప్రోత్సహించిన వ్యక్తి అంతకుముందు నివృత్తి పొంది ఉంటే;
  - ఎస్జీఎస్టీ/ఐజీఎస్టీ చట్టాల కింద రూ.కోటికి మించి విలువైన సరఫరాలకు సంబంధించి ఏదైనా నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అంతకుముందు పైన పేర్కొన్న నేరాలలో నివృత్తి పొంది ఉంటే;

- సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టాలు కాకుండా NDPSA లేదా FEMAలతోపాటు ఇతర చట్టాల కింద నేరంగా పరిగణించబడే ఏదైనా నేరానికి పాల్పడి ఉంటే;
- దీనికి సంబంధించి సూచించబడిన ఇతర నేరవర్గాలు లేదా వ్యక్తులు. పన్ను, వడ్డీ, జరిమానా, నివృత్తి రుసుము చెల్లించిన తర్వాతే నివృత్తి లభిస్తుంది. అలాగే నివృత్తి ఫలితంగా అంతకుముందు ఏదైనా చట్టం కింద కొనసాగుతున్న నేర విచారణలకు ఎలాంటి భంగం కలగదు.

**ప్రశ్న 25. నేర నివృత్తికి నగదుపరమైన పరిమితులేవైనా ఉన్నాయా?**

**జవాబు:** ఉన్నాయి. నివృత్తికి కనిష్ఠ పరిమితి దిగువ పేర్కొన్న మొత్తాలకన్నా ఎక్కువగా ఉండాలి:-

- 50 శాతం పన్నుతో ముడిపడినవి లేదా;
- రూ.10,000... నివృత్తికి గరిష్ఠ పరిమితి దిగువ పేర్కొన్న మొత్తాలకన్నా ఎక్కువగా ఉండాలి:-
- 150 శాతం పన్నుతో ముడిపడినవి లేదా
- రూ.30,000.

**ప్రశ్న 26. ఎంజీల్ కింద ఏదైనా నేర నివృత్తి తర్వాతి పరిణామాలేమిటి?**

**జవాబు:** నివృత్తి మొత్తం చెల్లించిన తర్వాత ఈ చట్టం కింద తదుపరి చర్యలుండవని సెక్షన్ 77 ఉప సెక్షన్(3) వివరిస్తోంది. అంతేగాక అప్పటికే ప్రారంభమైన నేర విచారణ ప్రక్రియ ఉపశమిస్తుంది.

# ఐజీఎస్టీ చట్టం - స్థూల పరిశీలన

## 21. ఐజీఎస్టీ చట్టం - స్థూల పరిశీలన

**ప్రశ్న 1. ఐజీఎస్టీ (IGST) అంటే ఏమిటి?**

**జవాబు:** "సమగ్ర వస్తుసేవల పన్ను" (Integrated Goods and Services Tax-IGST) అంటే- అంతర్రాష్ట్ర (రాష్ట్రాల మధ్య) వ్యాపారం లేదా వాణిజ్యంలో భాగంగా వస్తువులు, సేవల సరఫరాపై ఐజీఎస్టీ చట్టం కింద విధించే పన్ను.

**ప్రశ్న 2. అంతర్రాష్ట్ర సరఫరాలంటే ఏమిటి?**

**జవాబు:** అంతర్రాష్ట్ర వ్యాపారం లేదా వాణిజ్యంలో భాగంగా వస్తువులు, సేవల సరఫరా అంటే- సరఫరాదారు ఉన్న ప్రదేశం, సరఫరాచేసే ప్రదేశం వేర్వేరు రాష్ట్రాల్లో ఉండటం (సెక్షన్లు 3(1), 3(2) ఐజీఎస్టీ చట్టం).

**ప్రశ్న 3. అంతర్రాష్ట్ర వస్తుసేవల సరఫరాపై వస్తుసేవల పన్ను (GST) చట్టం కింద పన్నును ఎలా విధిస్తారు?**

**జవాబు:** అంతర్రాష్ట్ర వస్తుసేవల సరఫరాపై కేంద్ర ప్రభుత్వం ఐజీఎస్టీ విధించి వసూలు చేస్తుంది. రాష్ట్రాలమధ్య సరఫరా అయ్యే పన్ను విధించదగిన వస్తుసేవలపై సీజీఎస్టీ+ఎస్జీఎస్టీల విస్తృత రూపంగా ఐజీఎస్టీని విధిస్తారు. వస్తుసేవలకు తాను జోడించిన విలువపై అంతర్రాష్ట్ర అమ్మకందారు ఐజీఎస్టీని చెల్లిస్తాడు. దీనికి ముందు ఉత్పాదకాల కొనుగోళ్లపై ఐజీఎస్టీ, సీజీఎస్టీ, ఎస్జీఎస్టీల కింద తాను చెల్లించిన పన్నును సర్దుబాటు (ITC) చేసుకుంటాడు. ఐజీఎస్టీ చెల్లింపులో వర్తకుడు వినియోగించుకున్న ఎస్జీఎస్టీలోని ఐటీసీ జమను ఎగుమతి చేసే రాష్ట్రం కేంద్రానికి బదిలీ చేస్తుంది. దిగుమతి చేసుకున్న వర్తకుడు తన సొంత రాష్ట్రంలో ఉత్పత్తి పన్ను బాధ్యతను నెరవేర్చే సమయంలో ఐజీఎస్టీకి జమ అయిన ఐటీసీ మొత్తాన్ని కోరుతాడు. ఎస్జీఎస్టీ చెల్లింపులో వినియోగించిన ఐజీఎస్టీలోని

ఐటీసీని దిగుమతి చేసుకునే రాష్ట్రానికి కేంద్రం బదిలీ చేస్తుంది. సదరు వ్యవహారాలను పరిష్కరించే యంత్రాంగంగా పనిచేసే కేంద్రప్రభుత్వ సంస్థకు ఈ సమాచారాన్ని సమర్పిస్తారు. ఈ లావాదేవీలన్నిటిపై క్లెయిములను సదరు సంస్థ పరిశీలించి నిధులు బదిలీ చేయాల్సిందిగా సంబంధిత రాష్ట్రాలకు సమాచారం పంపుతుంది.

**ప్రశ్న 4. ఐజీఎస్టీ ముసాయిదా చట్టంలోని ప్రధానాంశాలేమిటి?**

**జవాబు:** ఐజీఎస్టీ ముసాయిదా చట్టంలో 11 అధ్యాయాలు, 33 విభాగాలు ఉన్నాయి. ఇతర అంశాల్లో భాగంగా వస్తు సరఫరా స్థానాన్ని నిర్ధారించే నిబంధనలను ఈ ముసాయిదా నిర్ణయిస్తుంది. సరఫరా కోసం వస్తువులను రవాణా చేయాల్సినప్పుడు స్వీకరించే వ్యక్తికి అందజేసేందుకు వాటిని చేరవేసిన ప్రదేశమే సరఫరా స్థానం అవుతుంది. సరఫరా చేసే వస్తువులను రవాణా చేయాల్సిన అవసరం లేనప్పుడు స్వీకరించే వ్యక్తికి అందజేసేటప్పుడు అవి ఎక్కడుంటాయో ఆ ప్రదేశమే సరఫరా స్థానమవుతుంది. ఒక చోట వస్తువుల కూర్పు (assembly) లేదా స్థాపన (installation) అవసరమైన పక్షంలో ఆ ప్రదేశమే సదరు వస్తువులకు సరఫరా స్థానమవుతుంది. అంతిమంగా... రవాణాద్వారా సరఫరా చేసే వస్తువులకు వాటిని స్వీకరించే ప్రదేశమే సరఫరా స్థానమవుతుంది.

**ప్రశ్న 5. ఐజీఎస్టీ నమూనా ప్రయోజనాలేమిటి?**

**జవాబు:** ఐజీఎస్టీ నమూనావల్ల ప్రధాన ప్రయోజనాలేమిటంటే:-

ఎ. అంతర్రాష్ట్ర లావాదేవీలలో ఐటీసీ శృంఖలాన్ని నిరంతరాయంగా నిర్వహించవచ్చు;

బి. అంతర్రాష్ట్ర అమ్మకందారు లేదా కొనుగోలుదారుకు ముందస్తు పన్ను చెల్లింపు, గణనీయ నిధుల ప్రతిష్టంభన బెడద ఉండదు;

సి. పన్ను చెల్లింపులో ఐటీసీ వినియోగంవల్ల ఎగుమతి రాష్ట్రంలో వాపసు కోరాల్సిన అవసరం ఉండదు;

డి. స్వీయ పర్యవేక్షణ నమూనా;

ఇ. సరళమైన పన్ను పాలన యంత్రాంగంతోపాటు తటస్థ పన్నుకు భరోసా;

ఎఫ్. పన్ను చెల్లింపుదారుపై అదనపు భారంలేని, సరళ ఖాతాల నిర్వహణ వెసులుబాటు;

జి. పన్ను విధానానికి ఉన్నతస్థాయిలో కట్టుబాటువల్ల అత్యధిక వసూళ్ల సామర్థ్యం. 'వ్యాపారం-వ్యాపారం మధ్య, వ్యాపారం-వినియోగదారు మధ్య లావాదేవీల నిర్వహణ సామర్థ్యం.

**ప్రశ్న 6. జీఎస్టీ కింద దిగుమతి/ఎగుమతులపై పన్ను ఎలా విధిస్తారు?**

**జవాబు:** జీఎస్టీ (ఐజీఎస్టీ) విధింపునకు అన్ని దిగుమతులు/ఎగుమతులను అంతర్రాష్ట్ర సరఫరాలుగా పరిగణిస్తారు. సంభావ్య పన్ను విధింపు నిమిత్తం గమ్యం సూత్రాన్ని అనుసరిస్తారు. అంటే ఎస్జీఎస్టీ విషయంలో దిగుమతి చేసుకున్నవస్తువులు వినియోగించే రాష్ట్ర ఖాతాలోకి పన్ను రాబడి వెళుతుంది. దిగుమతి చేసుకున్న వస్తుసేవలపై చెల్లించిన ఐజీఎస్టీలో ఐటీసీ సదుపాయం ఉంటుంది గనుక సంపూర్ణ లబ్ధి చేకూరుతుంది (ఐజీఎస్టీ చట్టంలో సెక్షన్ 2 (సి)).

**ప్రశ్న 7. ఐజీఎస్టీ అతి తక్కువ నిర్వచనాలతో కూడిన చాలా చిన్న చట్టమేగాక ఇందులో అధికభాగం పరిష్కార కమిషనర్ పరిధికి పరిమితం.. మరి సీజీఎస్టీ లేదా ఎస్జీఎస్టీ చట్టాల నిబంధనలు దీనికి వర్తిస్తాయా?**

**జవాబు:** వర్తిస్తాయి. ఐజీఎస్టీలోని సెక్షన్ 27 ప్రకారం అందులోని నిబంధనలు సీజీఎస్టీ చట్టం కింద పన్ను విధింపునకు వర్తించే నిబంధనల తరహాలోనే ఐజీఎస్టీ చట్టానికీ వర్తిస్తాయి.

**ప్రశ్న 8. ఐజీఎస్టీ చెల్లించే విధానమేమిటి?**

**జవాబు:** ఐటీసీని వినియోగించుకోవడం ద్వారా లేదా నగదు రూపేణా ఐజీఎస్టీని చెల్లించవచ్చు. అయితే, ఐజీఎస్టీ చెల్లింపు కోసం ఐటీసీ వినియోగ క్రమం కిందివిధంగా ఉంటుంది:-

- ఐజీఎస్టీలో తొలుత అందుబాటులోకి వచ్చిన ఐటీసీని ఐజీఎస్టీ చెల్లింపులో వినియోగించుకోవాలి;
- ఐజీఎస్టీలోని ఐటీసీని సరిపెట్టిన తర్వాత సీజీఎస్టీ కిందగల ఐటీసీని వినియోగించుకోవాలి;
- ఈ రెండు ఐటీసీలను సర్దుబాటు చేసుకున్న అనంతరం మాత్రమే ఎస్జీఎస్టీ కిందగల ఐటీసీని వాడుకునే వెసులుబాటు వర్తకుడికి లభిస్తుంది.

అటుపైన కూడా ఐజీఎస్టీ చెల్లింపు బాధ్యత మిగిలి ఉంటే మాత్రమే నగదు రూపేణా చెల్లించేందుకు అనుమతి లభిస్తుంది. మినహాయింపు (ఐటీసీ)ల వినియోగంద్వారా ఐజీఎస్టీ చెల్లింపు నిర్వహణకు జీఎస్టీ వ్యవస్థ భరోసా ఇస్తుంది.

**ప్రశ్న 9. కేంద్రం, ఎగుమతి/దిగుమతి రాష్ట్రాల మధ్య పరిష్కారం ఏ విధంగా చేస్తారు?**

**జవాబు:** కేంద్రం, రాష్ట్రాల మధ్య పరిష్కారం కింద పేర్కొన్న రెండు పద్ధతులలో ఉంటుంది:-

- **కేంద్రం – ఎగుమతి రాష్ట్రం:** సరఫరాదారు వినియోగించుకున్న ఎస్జీఎస్టీలోని ఐటీసీకి సమానమైన మొత్తాన్ని ఎగుమతి రాష్ట్రం కేంద్రానికి చెల్లిస్తుంది.
- **కేంద్రం – దిగుమతి రాష్ట్రం:** రాష్ట్రంలోపల సరఫరాలపై ఎస్జీఎస్టీ చెల్లింపు సందర్భంగా వర్తకుడు వాడుకున్న ఐజీఎస్టీలోని ఐటీసీకి సమానమైన మొత్తాన్ని కేంద్రం చెల్లించాల్సి ఉంటుంది.

పరిష్కార వ్యవధిలో వర్తకులందరూ సమర్పించే వివరాలన్నిటినీ పరిగణనలోకి తీసుకున్న తర్వాత సంచిత ప్రాతిపదికన పరిష్కారం జరుగుతుంది. సీజీఎస్టీ, ఐజీఎస్టీ ఖాతాల విషయంలోనూ పరిష్కారం ఇదే తరహాలో ఉంటుంది.

# వస్తుసేవల సరఫరా ప్రదేశం

## 22. వస్తుసేవల సరఫరా ప్రదేశం

**ప్రశ్న 1. జీఎస్టీ కింద వస్తుసేవల సరఫరా ప్రదేశం అవసరమేమిటి?**

**జవాబు:** సరఫరా అయ్యే వస్తువులకు వినియోగస్థానమైన గమ్యంలో లేదా వినియోగ ప్రదేశంలో పన్ను విధింపును సమర్థంగా అమలు చేయడమే జీఎస్టీ ప్రాథమిక సూత్రం. అందువల్ల సరఫరా నిబంధన సదరు స్థానాన్ని అంటే పన్ను రాబడి చేరాల్సిన పన్ను విధింపు పరిధి స్థానాన్ని నిర్ణయిస్తుంది. సదరు లావాదేవీ అదే రాష్ట్రంలోనిదా లేక అంతర్రాష్ట్ర పరిధికి చెందినదా అన్న అంశాన్ని సరఫరా ప్రదేశం నిర్ణయిస్తుంది. మొత్తంమీద సరఫరాలు సంబంధిత రాష్ట్రంలో ఉమ్మడిగా ఎస్జీఎస్టీ, సీజీఎస్టీల కిందకు వస్తాయా లేక అంతర్రాష్ట్ర సరఫరాగా ఐజీఎస్టీ కిందకు వస్తాయా అన్నది నిర్ణయించేందుకు వస్తుసేవల సరఫరా ప్రదేశం నిర్ధారణ అవసరం.

**ప్రశ్న 2. వస్తువులు, సేవల విషయంలో సరఫరా నిబంధనలు భిన్నంగా ఎందుకుంటాయి?**

**జవాబు:** వస్తువుల స్వరూపం సాకారం (కంటికి కనిపించేది) కనుక వినియోగ గమ్యం నిర్ధారణలో ఎటువంటి సమస్య ఉండదు. అయితే సేవలు నిరాకారం (కంటికి కనిపించనిది) కాబట్టి సరఫరా గమ్య నిర్ధారణలో ప్రధానంగా కింది అంశాల వల్ల సమస్యలు ఎదురవుతాయి:-

(i) సేవా ప్రదాన (అందించే) పద్ధతిని సులభంగా మార్చవచ్చు. ఉదాహరణకు టెలిఫోన్ సేవలను ముందుగా చెల్లింపు/తర్వాత చెల్లింపు వంటి విధానాలకు పరస్పరం మార్చుకోవచ్చు. బిల్లు విధించాల్సిన చిరునామా మార్చవచ్చు. బిల్లు విధించేవారి

చిరునామా మారవచ్చు. సాఫ్ట్ వేర్ మరమ్మతు లేదా నిర్వహణ పద్ధతి ఆన్‌సైట్ (ప్రదేశం) నుంచి ఆన్‌లైన్ (ఇంటర్నెట్)కు మారవచ్చు. బ్యాంకుల సేవల కోసం లోగడ ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లాల్సి రాగా, నేడు ఎక్కడినుంచయినా ఖాతాదారు సేవలు పొందే విధానం అమలులోకి వచ్చింది;

(ii) అందించే సేవ, సేవా ప్రదాత (Service provider) సేవా గ్రహీత (Service receiver)ల ప్రదేశ నిర్ధారణ సాధ్యం కాకపోవచ్చు లేదా కదలికలేవీ కనిపించవుగనుక జాడ కనుగొనడం దాదాపు అసాధ్యమైనందువల్ల గోప్యత పాటించడం కూడా చాలా సులువు;

(iii) సేవలందించేందుకు సేవా ప్రదాతకు నిర్దిష్ట ప్రాంతం తప్పనిసరి కాదు.. అలాగే సేవాగ్రహీత కూడా ఎక్కడున్నా సేవలు పొందగలిగే వీలుంది. బిల్లు విధించే చిరునామాను తెల్లవారేలోగా మార్చగల వీలుంది;

(iv) కొన్ని సందర్భాల్లో ప్రధాన మూలం ఒకటికి మించిన ప్రదేశాలకు విస్తరించవచ్చు. ఉదాహరణకు రైలు మార్గం, జాతీయ రహదారి లేదా నదిపై వంతెన నిర్మాణం వంటివి ఒక రాష్ట్రంలో మొదలై మరో రాష్ట్రంలో ముగియవచ్చు. అదేవిధంగా ఒక సినిమా పంపిణీ, ప్రదర్శనలపై ముద్రాపక హక్కు (copy right)ను ఒకేఒక లావాదేవీతో సంక్రమింపజేయవచ్చు. లేదా ఒక వాణిజ్య ప్రకటన లేదా కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఒకే సమయంలో ప్రసారం చేయవచ్చు. ఒక విమాన సంస్థ దేశంలోని ఏ రెండు ప్రాంతాలమధ్యనైనా ప్రయాణానికి వాడుకునేలా సుమారు పది

పత్రాలతో టికెట్లు (seasonal tickets) జారీచేయవచ్చు. ఢిల్లీ మెట్రో జారీచేసిన కార్డును ఆ సంస్థకు తెలియకుండా ఒక వ్యక్తి ఢిల్లీ లేదా నోయిడా లేదా ఫరీదాబాద్ లో వినియోగించవచ్చు. కార్డు జారీ సమయంలో చెల్లింపు సందర్భంగా ప్రదేశాలు, ప్రయాణాలను ఢిల్లీ మెట్రో కనుగొనలేదు గనుక ఇవన్నీ సాధ్యమే;

(v) సేవలన్నీ నిరంతర పరిణామానికి గురయ్యేవగనుక కొత్త సవాళ్లను విసురుతుంటాయి. ఉదాహరణకు 15-20 ఏళ్ల కిందట ఇంటికే నేరుగా (DTH) టీవీ ప్రసారాల గురించి ఎవరూ ఊహించి ఉండరు. ఇంటినుంచే సకల సమాచారం, బ్యాంకు వ్యవహారాలు, టికెట్ల జారీ, అంతర్జాలం (ఇంటర్నెట్), సంచార టెలిఫోన్ (మొబైల్) వగైరా కూడా ఇలాంటివే;

**ప్రశ్న 3. ఒక లావాదేవీలో సరఫరా ప్రదేశం నిర్ధారణకు ఉపయోగించే ప్రత్యామ్నాయ, సంభావ్య అంశాలేవి?**

**జవాబు:** సేవలతో ముడిపడిన వివిధ అంశాలను సరఫరా ప్రదేశ నిర్ధారణకు ప్రత్యామ్నాయం మార్గంగా వినియోగించవచ్చు. ఇతర మార్గాలతో పోలిస్తే సరఫరా ప్రదేశ నిర్ధారణలో ఈ మార్గాలు మరింత మెరుగైన ఫలితాన్నిస్తాయి. అవేమిటంటే:-

(ఎ) సేవా ప్రదాత ఉన్న ప్రాంతం;

(బి) సేవాగ్రహీత ఉన్న ప్రాంతం;

(సి) సదరు కార్యాచరణ ప్రదేశం/పని సాగే ప్రదేశం;

(డి) సేవా వినియోగ ప్రాంతం;

(ఇ) వాస్తవ లబ్ధి పొందే వ్యక్తి లేదా చేరుతున్న ప్రదేశం

**ప్రశ్న 4. వ్యాపార సంస్థల (నమోదిత వ్యక్తుల) మధ్య (B2B); వ్యాపారం-వినియోగదారు (B2C) మధ్య లావాదేవీలలో సరఫరా ప్రదేశం నిర్ధారణకు వేర్వేరు నిబంధనల అవసరం ఏమిటి?**

**జవాబు:** వ్యాపార సంస్థల మధ్య లావాదేవీలలో గ్రహీత తాను చెల్లించిన పన్నులను జమ కింద పరిగణిస్తాడు కాబట్టి ఆ లావాదేవీలు సర్వసాధారణం. వ్యాపారాల మధ్య సరఫరాల్లో వసూలు చేసిన వస్తుసేవల పన్ను ప్రభుత్వానికి ఒక బాధ్యతను, గ్రహీతకు ఒక సొత్తును సృష్టిస్తుంది. సదరు సరఫరాల వల్ల భవిష్యత్తు పన్నుల చెల్లింపు సమయంలో ఉత్పాదక పన్ను మినహాయింపునకు గ్రహీత అర్హుడవుతాడు. ఇటువంటి లబ్ధి పొందే వీలున్నందున వ్యాపార సంస్థల మధ్య లావాదేవీలలో దాదాపు అన్ని సందర్భాల్లోనూ గ్రహీత ఉన్న ప్రదేశం కీలకమవుతుంది. గ్రహీత సాధారణంగా సదరు వస్తువులను లేదా వాటికి విలువ జోడించిన ఉత్పత్తులను వినియోగదారుకు సరఫరా చేస్తాడు. బి2బి లావాదేవీ తదుపరి బి2సి లావాదేవీగా మారినప్పుడు మాత్రమే  సరఫరా అన్నది వినియోగంగా మారినట్లు లెక్క. ఇక భి2సి లావాదేవీల్లో సరఫరా అన్నది అంతిమంగా వినియోగంగా మారి చెల్లించిన వాస్తవ పన్నులు ప్రభుత్వానికి దఖలుపడతాయి.

**ప్రశ్న 5. వస్తువులు తొలగించిన సందర్భాల్లో సరఫరా ప్రదేశం ఏదవుతుంది?**

**జవాబు:** గ్రహీతకు అందజేయడం కోసం ఎక్కడైతే వస్తువుల కదలిక ఆగిపోతుందో అదే సరఫరా ప్రదేశం అవుతుంది (సెక్షన్ 5 (2) ఐజీఎస్టీ చట్టం).

**ప్రశ్న 6. మూడో వ్యక్తి సూచనల మేరకు సరఫరాదారు వస్తువులను మరొక వ్యక్తికి అందజేస్తే సరఫరా ప్రదేశం ఏదవుతుంది?**

**జవాబు:** మూడో వ్యక్తినే ఆ వస్తువుల గ్రహీతగా భావించి అవి చేరిన ప్రదేశాన్నే సదరు వ్యక్తి ప్రధాన వ్యాపార స్థానంగా పరిగణిస్తారు. (సెక్షన్ 5 (2ఎ), ఐజీఎస్టీ చట్టం).

**ప్రశ్న 7. నౌక, విమానం, రైలు, లేదా మోటారు వాహనం వంటి రవాణా సాధనాల ద్వారా సరఫరా చేసినప్పుడు సరఫరా ప్రదేశం ఏదవుతుంది?**

**జవాబు:** వస్తువుల విషయంలో వాటిని ఎక్కించిన ప్రాంతాన్నే సరఫరా ప్రదేశంగా పరిగణిస్తారు (సెక్షన్ 5(5), ఐజీఎస్టీ చట్టం). అయితే, సేవల విషయంలో రవాణాలో భాగంగా తొలుత బయల్దేరే (departure) ప్రాంతమే సరఫరా ప్రదేశం అవుతుంది (సెక్షన్ 6(11), ఐజీఎస్టీ చట్టం).

**ప్రశ్న 8. వ్యాపార సంస్థల మధ్య (B2B) సేవల సరఫరాలో సరఫరా ప్రదేశంపై సాధారణ సంభావ్యత ఏది?**

**జవాబు:** ఐజీఎస్టీ చట్టంలో వినియోగించిన పదాలు నమోదిత పన్ను చెల్లింపుదారులు, నమోదుకాని పన్ను చెల్లింపుదారులు. నమోదిత వ్యక్తికి సరఫరా చేసినప్పుడు అతడున్న ప్రాంతమే సరఫరా ప్రదేశం. గ్రహీత కూడా నమోదితుడే కనుక అతడి చిరునామా ఎల్లప్పుడూ అక్కడే ఉంటుంది కాబట్టి దాన్నే ప్రత్యామ్నాయ సరఫరా ప్రదేశంగా పరిగణించవచ్చు.

**ప్రశ్న 9. నమోదుకాని గ్రహీతల మధ్య సరఫరాలో సరఫరా ప్రదేశంపై సాధారణ సంభావ్యత ఏది?**

**జవాబు:** నమోదుకాని గ్రహీతల విషయంలో సాధారంగా గ్రహీత ఉన్నదే సరఫరా ప్రదేశం అవుతుంది. అయితే, అనేక సందర్భాల్లో గ్రహీత చిరునామా లభ్యం కాదు. అటువంటి కేసులలో సేవల సరఫరాదారు ఉన్న ప్రాంతమే ప్రత్యామ్నాయ సరఫరా ప్రదేశం అవుతుంది.

**ప్రశ్న 10. స్థిరాస్తి విషయంలో సరఫరా ప్రదేశంపై అది ఉన్న ప్రాంతమే... మరి ఢిల్లీ-ముంబై మధ్య వివిధ రాష్ట్రాలగుండా రహదారి నిర్మిస్తే సరఫరా ప్రదేశంగా దేన్ని గుర్తించాలి?**

**జవాబు:** ఒకటికన్నా ఎక్కువ రాష్ట్రాల్లో రహదారి వంటి స్థిరాస్తి ఉన్నట్లయితే ఏయే రాష్ట్ర పరిధిలో ఉన్న రహదారి భాగం ప్రకారం దాన్నే సరఫరా ప్రదేశంగా గుర్తించి ఆ మేరకు సేవల విలువను ప్రత్యేకంగా నిర్ధారించి వసూలు చేయాలి. ఈ సందర్భంగా కాంట్రాక్టు షరతుల ప్రకారం లేదా అది లేకపోతే ఒప్పందం ప్రకారం లేదా ఇతర ఏర్పాటు ఆధారంగా అవేవీ లేకపోతే ఈ అంశంపై నిర్దేశించిన అంశాల మేరకు సహేతుక ప్రాతిపదికన నిర్ధారించాలి (ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 6 (5)కు వివరణ నిబంధన).

**ప్రశ్న 11. వివిధ రాష్ట్రాల్లో నిర్వహించే ఓ కార్యక్రమం (ఐపీఎల్ క్రికెట్ సిరీస్ వంటిది) విషయంలో సరఫరా ప్రదేశం ఏది?**

**జవాబు:** సేవా గ్రహీత నమోదైన వ్యక్తి లేదా సంస్థ అయితే సేవల సరఫరా ప్రదేశం సదరు సంస్థ లేదా వ్యక్తి ఉన్న ప్రాంతమే సరఫరా ప్రదేశం అవుతుంది. అయితే, గ్రహీత నమోదుకాని వ్యక్తి లేదా సంస్థ అయినప్పుడు సదరు కార్యక్రమం లేదా వేడుక నిర్వహించే ప్రాంతమే సరఫరా ప్రదేశం అవుతుంది. క్రికెట్‌ను వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తారుగనుక, సేవలకు నిర్దేశిత ఏకీకృత మొత్తం చెల్లిస్తారు కాబట్టి ఆయా రాష్ట్రాల్లో విలువను నిష్పత్తి ప్రకారం నిర్దేశించి లెక్కించాలి (ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 6(8)కి వివరణ నిబంధన).

**ప్రశ్న 12. కొరియర్ సేవలద్వారా వస్తువులు రవాణా చేస్తే సరఫరా ప్రదేశం ఏది?**

**జవాబు:** గ్రహీత నమోదిత వ్యక్తి అయితే, అతడున్న ప్రాంతమే సరఫరా ప్రదేశం. అయితే, నమోదిత వ్యక్తి కానప్పుడు రవాణా కోసం వస్తువులు అప్పగించిన ప్రాంతమే సరఫరా ప్రదేశం అవుతుంది.

**ప్రశ్న 13. ఒక వ్యక్తి ముంబై నుంచి ఢిల్లీ, తిరిగి ముంబై మధ్య ప్రయాణిస్తే సరఫరా ప్రదేశం ఏదవుతుంది?**

**జవాబు:** సదరు వ్యక్తి నమోదితుడైతే గ్రహీత ఉన్న ప్రాంతమే సరఫరా ప్రదేశం అవుతుంది. నమోదితుడు కాని పక్షంలో ముంబై-ఢిల్లీ ప్రయాణంలో బయల్దేరిన ప్రాంతంగా ముంబైని, ఢిల్లీ నుంచి తిరిగి పయనమైనప్పుడు తాజా ప్రయాణంగా పరిగణించి ఢిల్లీని సరఫరా ప్రదేశాలుగా పరిగణించాలి (ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 6(11)కి వివరణ నిబంధన).

**ప్రశ్న 14. ఒక వ్యక్తి దేశంలో ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఎయిరిండియా సంస్థ టికెట్/పాస్ ఇస్తే సరఫరా ప్రదేశం ఏదవుతుంది?**

**జవాబు:** ఈ ఉదంతంలో భవిష్యత్ ప్రయాణానికి టికెట్/పాస్ జారీ చేస్తున్నందున ఆ సమయంలో ప్రయాణారంభ ప్రదేశం తెలియదు. కాబట్టి ప్రయాణారంభ ప్రాంతం సరఫరా ప్రదేశం కాబోదు. ఇటువంటి సందర్భాల్లో దానికి అనువైన నిబంధనను వర్తింపజేయాలి (సెక్షన్ 6(10) (బి), ఐజీఎస్టీ చట్టంలోని వెసులుబాట్లను చూడవచ్చు).

**ప్రశ్న 15. మొబైల్ ఫోన్ కనెక్షన్‌కు సరఫరా ప్రదేశం ఏది? సరఫరాదారు ఉన్న ప్రాంతాన్ని పరిగణించవచ్చా?**

**జవాబు:** మొబైల్ ఫోన్ సేవల కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్నందున, ఆ సేవల్లో అధికశాతం అంతర్రాష్ట్ర పరిధిలో ఉన్నందువల్ల వారున్న ప్రాంతాన్ని సరఫరా ప్రదేశంగా గుర్తించజాలం. అలా చేస్తే వినియోగ

సూత్రభంగమై రాబడి మొత్తం సరఫరాదారులున్న కొన్ని రాష్ట్రాలకు వెళ్లిపోతుంది. కాబట్టి సదరు కనెక్షన్ ముందుగా చెల్లింపు(prepaid)/తర్వాత చెల్లింపు (postpaid) విభాగాల్లో దేనికిందకు వస్తుందో చూడాలి. పోస్ట్ పెయిడ్ కనెక్షన్ అయితే సేవాగ్రహీత చిరునామాగల బిల్లింగ్ ప్రాంతం సరఫరా ప్రదేశం అవుతుంది. ప్రీపెయిడ్ కనెక్షన్ అయితే దీనికి చెల్లింపు ఎక్కడ జరుగుతుందో లేదా సదరు కార్డులు/వోచర్ల విక్రయ ప్రాంతాన్ని సరఫరా ప్రదేశంగా గుర్తించాలి. అయితే, ఇంటర్నెట్ లేదా ఆన్ లైన్ చెల్లింపు చేస్తే సేవా గ్రహీత ఉన్న ప్రాంతాన్నే సరఫరా ప్రదేశంగా పరిగణించాలి.

**ప్రశ్న16. గోవాలోని ఒక వ్యక్తి ఢిల్లీలోగల దళారి (బ్రోకర్)ద్వారా ఎస్ఎస్ఈ (ముంబై)లో షేర్లు కొన్నట్లయితే సరఫరా ప్రదేశం ఏది?**

**జవాబు:** సేవాప్రదాత (దళారి) రికార్డులలో నమోదైన మేరకు సేవాగ్రహీత ఉన్న ప్రాంతమే పరిగణలోకి వస్తుంది కాబట్టి సరఫరా ప్రదేశం గోవా అవుతుంది.

**ప్రశ్న17. ఒక వ్యక్తి ముంబై నుంచి కుల్లూ-మనాలి వెళ్లి మనాలిలోగల ఐసీఐసీఐ బ్యాంకు సేవలు పొందితే సరఫరా ప్రదేశం ఏది?**

**జవాబు:** సదరు సేవ ఆ వ్యక్తి ఖాతాకు ముడిపడినది కాకపోతే సేవాప్రదాత ఉన్న మనాలి సరఫరా ప్రదేశం అవుతుంది. అదే అతడికి ఖాతాతో ముడిపడినదైతే సేవాప్రదాత (బ్యాంకు) రికార్డుల ప్రకారం అతడి చిరునామాగల ముంబై సరఫరా ప్రదేశమవుతుంది.

**ప్రశ్న18. గుర్గావ్‌లోని ఒక వ్యక్తి ఎయిరిండియా విమానంలో ముంబై నుంచి ఢిల్లీ వెళ్తాడు... అతడు తన ప్రయాణ బీమాను ముంబైనుంచి పొందుతాడు... అప్పుడు సరఫరా ప్రదేశం ఏది?**

**జవాబు:** సదరు సేవలందించిన సరఫరాదారు బీమా కంపెనీ రికార్డులలోని సేవాగ్రహీత చిరునామాగల ప్రాంతమే సరఫరా ప్రదేశం కాబట్టి గుర్గావ్‌నే పరిగణనలోకి తీసుకోవాలి (సెక్షన్ 6(14) ఐజీఎస్టీ చట్టంలోని వెసులుబాట్లను చూడవచ్చు).

# జీఎస్టీ పోర్టల్‌లో ప్రాథమిక వ్యాపార ప్రక్రియ

# 23. జీఎస్టీ పోర్టల్‌లో ప్రాథమిక వ్యాపార ప్రక్రియ

**ప్రశ్న 1: జీఎస్టీఎన్ (GSTN) అంటే ఏమిటి?**

**జవాబు:** వస్తుసేవల పన్ను చట్రం (GSTN) లాభాపేక్ష లేని ఓ ప్రభుత్వ సంస్థ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పన్ను చెల్లింపుదారులుసహా ఇతర భాగస్వాములకు పరస్పర భాగస్వామ్య సమాచార సాంకేతిక పరిజ్ఞాన (IT) మౌలిక సదుపాయాలు, సేవలు అందిస్తుంది. పన్ను చెల్లింపుదారులందరికీ ప్రాథమిక (Frontend)మైన రిజిస్ట్రేషన్, రిటర్నులు, చెల్లింపులు తదితర సేవలందిస్తుంది. ప్రభుత్వం-పన్ను చెల్లింపుదారులకు సమన్వయ కర్తగా వ్యవహరిస్తుంది.

**ప్రశ్న 2: జీఎస్టీఎన్ ఆవిర్భావ క్రమం (Genesis) ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీ వ్యవస్థ పథకం ఒక విశిష్ట, సంక్లిష్ట సమాచార సాంకేతిక కార్యారంభం. దేశంలో తొలిసారిగా పన్ను చెల్లింపుదారుకోసం ఏకరూప సమన్వయ యంత్రాంగం ఏర్పాటుకు ప్రయత్నిస్తుంది కాబట్టే ఇది విశిష్టమైనది. అంతేకాదు... కేంద్ర-రాష్ట్రాల మధ్య పరస్పర భాగస్వామ్య, ఉమ్మడి ఐటీ మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల పన్ను పాలన భిన్న చట్టాలు, నియంత్రణలు, ప్రక్రియలు, స్వరూపాల సమాహారంగా ఉండటంవల్ల వాటి ఐటీ వ్యవస్థలు స్వతంత్ర సంస్థల్లా పనిచేస్తున్నాయి. వస్తుసేవల పన్ను అమలు కోసం వీటన్నిటినీ ఏకం చేయడం సంక్లిష్ట కార్యమే. పన్ను పాలన యంత్రాంగాలను (కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల) ఒకేస్థాయి ఐటీ పరిజ్ఞాన స్థాయికి చేరుస్తూ మొత్తం పరోక్ష పన్నుల పర్యావరణ వ్యవస్థను ఏకీకృతం చేయాల్సి రావడమే ఇందుకు కారణం. ఇందులో భాగంగా పన్ను చెల్లింపుదారులు, ఇతర బాహ్య భాగస్వాముల కోసం స్వరూప, సమన్వయాలను ఏకరీతికి తేవాల్సి ఉంది. దీంతోపాటు జీఎస్టీ అన్నది

'గమ్యం' ప్రాతిపదికగా విధించే పన్ను కాబట్టి, అంతర్రాష్ట్ర వస్తుసేవల వాణిజ్యానికి వీలుగా కేంద్ర, రాష్ట్రాల మధ్య వేగవంతమైన పరిష్కార యంత్రాంగం అవసరం. బలమైన ఐటీ మౌలిక సదుపాయాల వ్యవస్థతోపాటు భాగస్వాముల (పన్ను చెల్లింపుదారులు, రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం, బ్యాంకులు, రిజర్వు బ్యాంకుసహా) మధ్య సమాచారాన్ని సేకరించి, పరిష్కరించి, ఆదానప్రదానానికి సిద్ధంచేయగల వెన్నెముక వంటి సేవా వ్యవస్థ కూడా ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యం.

ఈ అంశంపై 21/7/2010నాటి రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార సంఘం (EC) తన 4వ సమావేశంలో చర్చించింది. ఈ సందర్భంగా "జీఎస్టీ కోసం ఐటీ మౌలిక సదుపాయాలపై సాధికార బృందం" (EG) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దీనికి అధ్యక్షుడు డాక్టర్ నందన్ నీలేకని కాగా- కేంద్ర రెవెన్యూ శాఖ అదనపు కార్యదర్శి, సీబీఈసీ సభ్యుడు (B&C), డైరెక్టర్ జనరల్ (సిస్టమ్స్-సీబీఈసీ), ఆర్థిక వ్యవహారాల సలహాదారు (కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ), ఈసీ సభ్య కార్యదర్శి, ఐదు రాష్ట్రాల (మహారాష్ట్ర, అస్సాం, కర్ణాటక, పశ్చిమబెంగాల్, గుజరాత్) వాణిజ్య పన్నుల కమిషనర్లు ఇందులో సభ్యులుగా నియమితులయ్యారు. జీఎస్టీఎన్ పేరిట ఉమ్మడి పోర్టల్ అమలుకోసం జాతీయ సమాచార వ్యవస్థ/ప్రత్యేక ప్రయోజన సంస్థ (NIU/SPV) ఏర్పాటుకు విధివిధానాలు రూపొందించే బాధ్యతను ఈజీకి అప్పగించింది. అలాగే NIU/SPV నిర్మాణ స్వరూపం, పరిశీలనాంశాల (terms of reference)ను సిఫారసు చేయాలని కోరింది. దీని సృష్టి, సమగ్ర అమలుకు వ్యూహం, మార్గ ప్రణాళిక (road map) తదితరాల రూపకల్పనతోపాటు శిక్షణ, విస్తరణ వంటివాటిపైనా దృష్టి సారించాలని సూచించింది.

ఆర్థిక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన 'విశిష్ట పథకాల సాంకేతిక సలహా బృందం' (TAGUP) 2010 మార్చి నెలలో ప్రజా ప్రయోజనం దృష్టితో NIUను ప్రైవేటు కంపెనీగా ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. జీఎస్టీసహా భారీ, సంక్లిష్ట ప్రభుత్వ ఐటీ పథకాల అమలుకు ఇది అవసరమని పేర్కొంది. జీఎస్టీ, టిన్, ఎన్పీఎస్ వంటి వివిధ ఐటీ పథకాలకు సంబంధించి సాంకేతిక, వ్యవస్థాపరమైన సమస్యల పరిశీలన బాధ్యతలతో TAGUP ఏర్పాటైంది.

సాధికార బృందం (EG) 2010 ఆగస్టు 2వ తేదీ నుంచి 2011 ఆగస్టు 8వ తేదీ మధ్య విధివిధానాలపై చర్చించడానికి ఏడుసార్లు సమావేశమైంది. అన్ని అంశాలపైనా తగువిధంగా చర్చలు సాగిన తర్వాత జీఎస్టీ వ్యవస్థ పథకం అమలుకోసం SPV సృష్టికి సిఫారసు చేసింది. అవసరాలు పెరుగుతున్న వాతావరణంలో సమర్థ, విశ్వసనీయ సేవలందించే దిశగా GSTN SPVని ప్రభుత్వేతర సంస్థగా ఏర్పాటు చేయాలని EG సిఫారసు చేసింది. నిర్వహణ స్వేచ్ఛ, ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణ, వ్యవస్థాగత నిర్మాణంలో సరళత, నిర్ణయ వేగం, సమర్థ మానవ వనరుల నియామకం-నిలబెట్టుకునే సమర్థత వంటి కీలక పరామితులను పరిశీలించాక ఇందులో 49 శాతం ప్రభుత్వ వాటా (కేంద్రం-24.5%, రాష్ట్రాలు- 24.5%) ఉండాలని సూచించింది.

జీఎస్టీఎన్ సున్నిత పాత్ర, అందులో లభ్యమయ్యే సమాచారం దృష్ట్యా దానిపై ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణ అంశాన్ని EG పరిగణనలోకి తీసుకుంది. ఆ మేరకు ఎస్పీవీపై ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణకు సిఫారసు చేసింది. ఈ దిశగా బోర్డు కూర్పు, ప్రత్యేక పరిష్కార యంత్రాంగాలు, భాగస్వాముల ఒప్పందం, డిప్యుటేషన్ మీద ప్రభుత్వాధికారుల నియామకంతోపాటు జీఎస్టీఎన్ ఎస్పీవీతో ప్రభుత్వాల ఒప్పందాలు వంటి చర్యలు తీసుకోవాలని నొక్కిచెప్పింది. అదే

సమయంలో వ్యష్టిగా కేంద్రం (24.5%), సమష్టిగా రాష్ట్రాలు (24.5%) ఏ ఇతర ప్రైవేటు సంస్థకన్నా అధికంగా 49 శాతం వాటాతో అతిపెద్ద భాగస్వాములుగా ఉండేలా భాగస్వామ్య నిర్మాణ క్రమాన్ని కూడా సూచించింది.

వందశాతం ఫలితాలు రాబట్టే విధంగా కంపెనీని నడిపేందుకు తగిన సాంకేతికత ప్రమాణాల అవసరాన్ని కూడా స్పష్టం చేస్తూ, దీని వ్యాపార పరిజ్ఞానం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారుల చేతిలో ఉండాలని పేర్కొంది. అయితే, వృత్తి నైపుణ్యంలో తీసిపోని పద్ధతులతో ఈ కంపెనీని NSDL తరహాలో స్వతంత్రంగా నడిపేందుకు తగిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వృత్తి నిపుణులు అవసరం ఎంతయినా ఉంది. మరోవైపు నిర్వహణ స్వేచ్ఛ సౌలభ్యం దృష్ట్యా ప్రభుత్వేతర కంపెనీ ఏర్పాటుకూ EG సిఫారసు చేసింది.

ఈ సిఫారసులను 2011 ఆగస్టు 19నాటి మంత్రుల సాధికార సంఘం (EC) మూడో సమావేశం ముందుంచారు. ఆ తర్వాత 2011 అక్టోబరు 14నాటి నాలుగో సమావేశంలోనూ సమర్పించారు. జీఎస్టీఎన్‌కు సంబంధించి జీఎస్టీ కోసం ఐటీ మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ నియంత్రణలో లాభాపేక్ష లేని సెక్షన్ 25 కంపెనీ స్థాపనకు EG చేసిన సిఫారసులను నాలుగో సమావేశంలో EC ఆమోదించింది. అనంతరం ఎస్పీవీ ఏర్పాటుపై రెవెన్యూశాఖ పంపిన పత్రంలో దాన్ని పైన వివరించిన తరహాలో వస్తుసేవల పన్ను నెట్‌వర్క్ (GSTN)గా పిలవాలని పేర్కొంది. అనంతరం 2012 ఏప్రిల్ 12నాటి కేంద్ర మంత్రిమండలి సమావేశం ఈ ప్రతిపాదనను పరిశీలించి ఆమోదం తెలిపింది. దీంతోపాటు మంత్రివర్గం ఆమోదించిన మరికొన్ని అంశాలు కిందివిధంగా ఉన్నాయి:-

i. జీఎస్టీఎన్-ఎస్పీవీ ఏర్పాటుకు ముందుగా అందులో పెట్టుబడి పెట్టేందుకు సమ్మతించే తగిన ప్రభుత్వేతర సంస్థలను ఆర్థిక మంత్రిత్వశాఖ గుర్తించి సమీకరించాలి.

ii. ఎస్పీవీపై ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణకు బోర్డు కూర్పు, ప్రత్యేక పరిష్కార యంత్రాంగాలు, భాగస్వాముల ఒప్పందం, డిప్యుటేషన్ మీద ప్రభుత్వాధికారుల నియామకంతోపాటు జీఎస్టీఎన్ ఎస్పీవీతో ప్రభుత్వాల ఒప్పందాలు వంటి చర్యలు తీసుకోవాలి.

iii. జీఎస్టీఎన్-ఎస్పీవీ డైరెక్టర్ల బోర్డులో 14 మంది డైరెక్టర్లు ఉండాలి. వీరిలో కేంద్రం నుంచి ముగ్గురు, రాష్ట్రాల నుంచి ముగ్గురు వంతున ఉండాలి. చైర్మన్‌ను కేంద్ర, రాష్ట్రాల సంయుక్త ఆమోద యంత్రాంగం ద్వారా నియమించాలి. మరో ముగ్గురు డైరెక్టర్లను ప్రైవేటు భాగస్వాముల నుంచి, లబ్ధ ప్రతిష్ఠుల నుంచి ముగ్గురు స్వతంత్ర డైరెక్టర్లను నియమించాలి. జీఎస్టీఎన్-ఎస్పీవీ సీఈవోను బహిరంగ ఎంపిక ప్రక్రియద్వారా ఎంపిక చేయాలి.

iv. వ్యూహాత్మక నియంత్రణ, అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించడానికి వీలుగా జీఎస్టీఎన్ ఎస్పీవీలో ప్రభుత్వాధికారులను డిప్యుటేషన్ మీద నియమించడానికి సంబంధిత నిబంధనలను సడలించాలి.

v. జీఎస్టీఎన్ ఎస్పీవీకి స్వీయాధార రాబడి నమూనా దిశగా తన సేవలను వినియోగించుకునే పన్ను అధికార సంస్థలు, పన్ను చెల్లింపుదారులపై వినియోగ రుసుము విధించే వెసులుబాటు ఉండాలి.

vi. అనేక పన్నుల సంస్థలతో ముడిపడిన సమగ్ర పరోక్ష పన్ను సేవలు అందించే బాధ్యతాయుత విశేష జాతీయ సంస్థగా జీఎస్టీఎన్ ఎస్పీవీ రూపొందాలి. తదనుగుణంగా ఇతర సేవాప్రదాత సంస్థలు ఇదే రకమైన సమగ్ర సేవలందించే యోచన చేసేట్లయితే జీఎస్టీఎన్ ఎస్పీవీ సేవల కోసం అధికారిక ఒప్పందం చేసుకునేలా ఉండాలి.

vii. జీఎస్టీఎన్ ఎస్పీవీ ఏర్పాటు ప్రారంభం, ఆ తర్వాత మూడేళ్లపాటు విధుల నిర్వహణ ఖర్చుల నిమిత్తం పునరావృతం కాని, సహాయనిధి కింద ఒక్కసారి రూ.315 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

మంత్రిమండలి నిర్ణయాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న వాటాల క్రమంతో కంపెనీల చట్టం-1956 సెక్షన్ 25కింద లాభాపేక్ష లేని ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా జీఎస్టీ నెట్ వర్క్ నమోదైంది:-

| | |
|---|---|
| కేంద్ర ప్రభుత్వం | 24.5% |
| రాష్ట్ర ప్రభుత్వాలు | 24.5% |
| హెచ్‌డీఎఫ్‌సీ | 10.0% |
| హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు | 10.0% |
| ఐసీఐసీఐ బ్యాంకు | 10.0% |
| ఎన్ఎస్ఈ స్ట్రేటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ | 10.0% |
| ఎల్ఐసీ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ | 11.0% |

సుదీర్ఘకాలం పాటు తగువిధంగా చర్చలు సాగిన అనంతరం రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సాధికార సంఘం (EC), కేంద్ర ప్రభుత్వాల ఆమోదంతో GSTN ప్రస్తుత రూపం సంతరించుకుంది.

**ప్రశ్న 3: జీఎస్టీఎన్ అందించే సేవలేమిటి?**

**జవాబు:** ఉమ్మడి జీఎస్టీ పోర్టల్ ద్వారా జీఎస్టీఎన్ కింది సేవలు అందిస్తుంది:-

(ఎ) రిజిస్ట్రేషన్ (ప్రస్తుత పన్ను చెల్లింపుదారు ప్రవేశంసహా పాన్ ఆధారిత రిజిస్ట్రేషన్ నంబరు జారీ);

(బి) చెల్లింపు ప్రవేశమార్గాలు, బ్యాంకింగ్ వ్యవస్థలతో వాటి అనుసంధానంసహా చెల్లింపుల నిర్వహణ;

(సి) రిటర్నుల దాఖలు, పరిశీలన;

(డి) ఖాతాలు, నోటిఫికేషన్లు, సమాచారం, వ్యవహారాల ప్రగతి అనుసరణ (status tracking)సహా పన్ను చెల్లింపుదారుల నిర్వహణ;

(ఇ) పన్ను పాలన సంస్థ ఖాతా, ఆవర్జా(ledger)ల నిర్వహణ;

(ఎఫ్) కేంద్రం, రాష్ట్రాల మధ్య, ఐజీఎస్టీ పరిష్కార కార్యాలయం (Clearing house) సంబంధిత పరిష్కార గణన (ఐజీఎస్టీ పరిష్కారంసహా);

(జి) దిగుమతులపై జీఎస్టీ విశ్లేషణ, సమన్వయం, కస్టమ్స్ విభాగ EDI వ్యవస్థలతో అనుసంధానం;

(హెచ్) MISసహా అవసరం ప్రాతిపదికన సమాచారం, వ్యాపార నైపుణ్యం;

(ఐ) ఉమ్మడి జీఎస్టీ పోర్టల్, పన్ను పాలన వ్యవస్థల మధ్య సమన్వయ నిర్వహణ;

(జె) భాగస్వాములకు శిక్షణ అందించడం;

(కె) పన్ను అధికార సంస్థలకు విశ్లేషణలు, వ్యాపార నైపుణ్యం అందించడం;

(ఎల్) పరిశోధన, ఉత్తమ కార్యాచరణలపై అధ్యయనం, భాగస్వాములకు శిక్షణనందించడం.

**ప్రశ్న 4: జీఎస్టీఎస్, రాష్ట్రాలు/సీబీఈసీల మధ్య సమన్వయ వ్యవస్థ ఏది?**

**జవాబు:** వస్తుసేవల పన్ను పాలనలో పన్ను చెల్లింపుదారు ప్రాముఖ్యంగల రిజిస్ట్రేషన్, బిల్లుల అప్‌లోడింగ్, రిటర్నులు నింపడం, పన్ను చెల్లింపులు తదితరాలను జీఎస్టీ వ్యవస్థ నిర్వహిస్తుంది. తదనుగుణంగా కేంద్ర, రాష్ట్రాల పరిధిలోని పన్ను పాలన సంస్థలు తమ చట్టబద్ధ విధులన్నిటినీ (రిజిస్ట్రేషన్లకు ఆమోదం, రిటర్నుల పరిశీలన, పరిశోధన-తనిఖీ నిర్వహణ వగైరా) నిర్వర్తించాల్సి ఉంటుంది. అంటే, ప్రాథమిక (frontend) సేవలను జీఎస్టీఎన్ అందిస్తే తదుపరి విభాగాల (backend)ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమంతటట తామే అభివృద్ధి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, (2వ నమూనాగా పిలవబడుతున్న) 24 రాష్ట్రాలు తమ విభాగాలను కూడా అభివృద్ధి చేసి ఇవ్వాలని జీఎస్టీఎన్‌ను కోరాయి. సీబీఈసీతోపాటు మిగిలిన (1వ నమూనా) రాష్ట్రాలు తదుపరి విభాగాలను అభివృద్ధి చేయడంతోపాటు తామే నిర్వహించాలని నిర్ణయించుకున్నాయి.

**ప్రశ్న 5: రిజిస్ట్రేషన్‌లో జీఎస్టీఎస్ పాత్ర ఏమిటి?**

**జవాబు:** రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తును జీఎస్టీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలి. పాన్, వ్యాపార నియమావళి (Business Constitution), ఆధార్,

CIN/DIN వగైరా (వర్తించేవిధంగా)లను CBDT, UID, MCA తదితర సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో నిర్ధారిస్తారు. తద్వారా కనీస పత్ర సమర్పణతో ఆ వ్యవహారాలు పూర్తవుతాయి. దరఖాస్తుల సమాచారం, స్కానింగ్ చేసిన వాటి మద్దతు పత్రాలను జీఎస్టీఎన్ కేంద్ర/రాష్ట్రాలకు పంపుతుంది. అటుపైన ఏవైనా సందేహాలు, ఆమోదం/తిరస్కృతుల సమాచారంతోపాటు పన్ను చెల్లింపుదారుల డౌన్‌లోడ్‌కు వీలుగా డిజిటల్ సంతకాలతో కూడిన రిజిస్ట్రేషన్ పత్రాలను అవి తిరిగి జీఎస్టీఎన్‌కు పంపుతాయి.

**ప్రశ్న 6: జీఎస్టీఎస్‌లో ఇన్ఫోసిస్ (Infosys) సంస్థ పాత్ర ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీ వ్యవస్థ రూపకల్పన, అభివృద్ధి, విస్తరణల కోసం ఐటీ సాంకేతిక సంస్థ ఇన్ఫోసిస్‌ను ఏకైక 'నిర్వహణ సేవాప్రదాత' (Managed Service Provider-MSP)గా జీఎస్టీఎన్ నియమించింది. అనువర్తన సాఫ్ట్‌వేర్, ఉపకరణాలు, మౌలిక సదుపాయాల కల్పనసహా వ్యవస్థ ప్రారంభం నుంచి ఐదేళ్లపాటు కార్యకలాపాలు, నిర్వహణ బాధ్యతను కూడా అప్పగించింది.

**ప్రశ్న 7: జీఎస్టీఎస్ ఉమ్మడి పోర్టల్ ప్రాథమిక లక్షణాలేమిటి?**

**జవాబు:** జీఎస్టీ పోర్టల్ ఇంటర్నెట్ ద్వారా (పన్ను చెల్లింపుదారులు, వారి ఖాతాలు నిర్వహించే నిపుణులు/పన్ను వ్యవహారాల న్యాయవాదులకు), పన్ను పాలనాధికారులకు అంతర్గత నెట్ సదుపాయంద్వారా అందుబాటులో ఉంటుంది. జీఎస్టీ సంబంధిత సేవలన్నిటికీ ఇది ఒకేఒక ఉమ్మడి పోర్టల్... ఉదాహరణకు:-

i. పన్ను చెల్లింపుదారు రిజిస్ట్రేషన్ (కొత్త, స్వాధీనం, రద్దు వగైరాలకోసం);

ii. బిల్లుల అప్‌లోడ్, కొనుగోలుదారు కొనుగోళ్ల పుస్తకం యాంత్రిక నమోదు, నియమిత కాలిక జీఎస్టీ రిటర్నుల దాఖలు;

iii. పన్ను చెల్లింపుసహా ప్రాతినిధ్య బ్యాంకులతో అనుసంధానం;

iv. ఐటీసీ, నగదు ఆవర్జా, రుణబాధ్యత పుస్తకం;

v. పన్ను చెల్లింపుదారులు, పన్ను అధికారులు, ఇతర భాగస్వాముల కోసం MIS నివేదన;

vi. పన్ను అధికారుల కోసం వ్యాపార నైపుణ్యం(BI)/విశ్లేషణ.

**ప్రశ్న 8: జీఎస్టీ పర్యావరణ వ్యవస్థ ఉద్దేశం ఏమిటి?**

**జవాబు:** అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వాణిజ్య పన్నుల శాఖలు, కేంద్ర పన్ను పాలన సంస్థలు, పన్ను చెల్లింపుదారులు, బ్యాంకులు, ఇతర భాగస్వాములకు ఉమ్మడి వస్తుసేవల పన్ను వ్యవస్థ అనుసంధానత కల్పిస్తుంది. పన్ను చెల్లింపుదారు నుంచి పన్నుల వృత్తి నిపుణులు, పన్ను అధికారులు, జీఎస్టీ పోర్టల్, బ్యాంకులు, ఖాతాల నిర్వహణ సంస్థలు వంటి భాగస్వాములంతా ఈ పర్యావరణ వ్యవస్థలో ఇమిడి ఉంటారు. దిగువ ఇచ్చిన రేఖాచిత్ర పటం జీఎస్టీ పర్యావరణ వ్యవస్థ మొత్తాన్నీ సూచిస్తుంది.




**ప్రశ్న 9: జీఎస్టీ సువిధ ప్రొవైడర్ (GSP) అంటే ఏమిటి?**

**జవాబు:** వస్తుసేవల పన్ను వ్యవస్థను MSPగా నియమించిన ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేస్తోంది. కీలక జీఎస్టీ వ్యవస్థ అభివృద్ధి, అవసరమైన ఐటీ మౌలిక సదుపాయాల కల్పన, ఐదేళ్లపాటు వ్యవస్థకు ఆతిథ్యంతోపాటు కార్యకలాపాలు నడపడం, నిర్వహణ తదితరాలన్నీ ఇందులో భాగంగా ఉంటాయి.

పన్ను చెల్లింపుదారులు అన్ని పత్రాలనూ ఎలక్ట్రానిక్ రూపంలోనే సమర్పించేలా చూడాలన్నది ప్రతిపాదిత జీఎస్టీ వ్యవస్థ ఉద్దేశం. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే బిల్లుల సమాచారం అప్‌లోడ్, ఐటీసీ క్లెయిములు సరిచూసుకోవడం, ఖాతాదారులవారీ ఆవర్జాల సృష్టి, రిటర్నుల అప్‌లోడ్, పన్నుల చెల్లింపు, సదరు పత్రాలపై డిజిటల్ సంతకం వగైరాల కోసం పన్ను చెల్లింపుదారుకు ఉపకరణాలు అవసరం.

జీఎస్టీ వ్యవస్థలలో పన్ను చెల్లింపుదారుల ప్రవేశానికి 'ప్రభుత్వం నుంచి వ్యాపారం' (G2B) పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఇదొక్క మార్గమే కాకుండా తనకు అనువైన మూడో పక్షం అనువర్తన (third party application)లద్వారా కూడా పన్ను చెల్లింపుదారు జీఎస్టీ వ్యవస్థతో సంధానం కాగల అవకాశం ఉంది. డెస్క్‌టాప్, మొబైల్, ఇతర సమన్వయ మార్గాల్లో అనుసంధానానికి కూడా జీఎస్టీ వ్యవస్థ వీలు కల్పిస్తుంది. సురక్షిత జీఎస్టీ APIలద్వారా జీఎస్టీ వ్యవస్థ మూడోపక్షం అనువర్తనాలతో సంధానమవుతుంది. అటువంటి అనువర్తనాలన్నింటినీ మూడోపక్షం సేవాప్రదాతలే అభివృద్ధి చేసుకోవాలి. ఇటువంటి సేవాప్రదాతలకు ఇచ్చిన సామూహిక నామమే 'జీఎస్టీ సువిధ ప్రొవైడర్' (GSP).

జీఎస్టీ కీలక వ్యవస్థతో రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపులు, రిటర్నుల సమర్పణతో వ్యవహారాలతోపాటు ఇతర సమాచార ఆదానప్రదానం కోసం పన్ను చెల్లింపుదారులు జీఎస్టీ వ్యవస్థలోని పోర్టల్ ద్వారా లేదా జీఎస్పీ పర్యావరణ వ్యవస్థ అందించే అనువర్తనాల ద్వారా సంధానం కావచ్చు. ఇక్కడ జీఎస్పీలు జీఎస్టీ వ్యవస్థ APIల వాడకందారు ప్రతినిధి సంస్థలుగా మారి పన్ను చెల్లింపుదారులకు ప్రత్యామ్నాయ సంధాన కల్పన దిశగా అనువర్తనాలు, వెబ్ పోర్టళ్లను రూపొందిస్తాయి.

**ప్రశ్న 10: జీఎస్టీ సువిధ ప్రొవైడర్ల పాత్ర ఎలా ఉంటుంది?**

**జవాబు:** జీఎస్పీలు అభివృద్ధి చేసే అనువర్తనాలు జీఎస్టీ వ్యవస్థాగత APIలద్వారా జీఎస్టీ వ్యవస్థకు సంధానమవుతాయి. జీఎస్పీల విధులలో కొన్ని ఇలా ఉంటాయి:-

- పన్ను చెల్లింపుదారులు, జీఎస్టీ వ్యవస్థలోని పన్ను రిటర్నుల తయారీదారుల (TRP) కోసం వివిధ అనువర్తనాలు/సమన్వయ పరిజ్ఞానాలను అభివృద్ధి చేస్తాయి.

- పన్ను చెల్లింపుదారులకు ఇతర విలువ జోడింపు సేవలు అందిస్తాయి.

జీఎస్టీ వ్యవస్థతో సంస్థల రిజిస్ట్రేషన్ నుంచి బిల్లుల సమాచారం అప్‌లోడ్, రిటర్నుల సమర్పణదాకా కార్యకలాపాలు నడిపే పన్ను చెల్లింపుదారులు, ఇతర భాగస్వాముల కోసం వినూత్న, సౌలభ్య పద్ధతులను జీఎస్పీలు రూపొందించాల్సి ఉంటుంది. అందువల్ల రెండు సమన్వయ మార్గాలుండాలి. వీటిలో ఒకటి అనువర్తన వాడకందారు-జీఎస్పీ మధ్య, మరొకటి జీఎస్పీ-జీఎస్టీ వ్యవస్థ మధ్య సమన్వయం చేస్తాయి.

**ప్రశ్న 11: జీఎస్పీల వినియోగంతో పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనమేమిటి?**

**జవాబు:** జీఎస్పీ అందజేసే పన్ను ఖాతాల తయారీ సాఫ్ట్ వేర్ ఇప్పటికే సాగుతున్న విస్తృత పన్ను సంబంధ కార్యాచరణకు మరింత దోహదకారి అవుతుంది. రెండు పాయల ప్రక్రియ (delta process)తో ముడిపడిన బిల్లులు/రిటర్నుల అప్‌లోడ్, వాటిని సమన్వయం చేసుకునే సేవను కూడా జీఎస్పీలు అందిస్తే పన్ను చెల్లింపుదారులకు మరింత సహాయకారి అవుతుంది. జీఎస్టీ పోర్టల్ విషయంలో బిల్లుల సమాచారం లేదా రిటర్న్ అప్‌లోడ్ చేసే మరో కసరత్తును స్వయంగా చేపట్టాల్సి ఉంటుంది. జీఎస్టీ పోర్టల్లో సమన్వయం, లక్షణాలు పన్ను చెల్లింపుదారులందరికీ ఒకేవిధంగా అందుతాయి గనుక అవి ప్రాథమిక స్వరూపం, లక్షణాలతో ఉంటాయి. మరోవైపు నిర్దిష్ట పన్ను చెల్లింపు బృందాల (భారీ పన్నులు చెల్లించే సంస్థలకు పూర్తి ఆటోమేటెడ్ ఆర్థిక వ్యవస్థ, ఎస్ఎంఈలకు అర్ధ యాంత్రిక వ్యవస్థ, చిన్న సంస్థలకు ఏ వ్యవస్థ లేకుండా) అవసరాలకు తగినట్లు మరిన్ని సమన్వయ మార్గాలు, విస్తృత లక్షణాలతో

జీఎస్పీలు సేవలందించాల్సి ఉంటుంది. అంతేగాక జీఎస్పీలతో పోలిస్తే భారీ పరిమాణంగల జీఎస్టీ పోర్టల్ వాటిలాగా అంత చురుగ్గా ఉండదు.

జీఎస్టీ ఫైలింగ్ సదుపాయం కోసం ప్రస్తుత సాఫ్ట్ వేర్ లోనే అనువర్తనాన్ని జీఎస్పీలు రూపొందించవచ్చు. లేదా ఎస్ఎంఈలు, చిన్న పన్ను చెల్లింపుదారులు తమ అమ్మకాలు/కొనుగోళ్లను, జీఎస్టీ ఫైలింగ్‌ను ఆఫ్‌లైన్‌లో స్ప్రెడ్ షీట్ వంటిదాని ద్వారా నింపి జీఎస్టీ పోర్టల్లో పరిశీలన కోసం అప్‌లోడ్ చేసే సదుపాయం కల్పించవచ్చు. అదేవిధంగా పన్ను సంప్రదింపుదారుల (TC) కోసం వారి కక్షిదారుల జాబితాను చూపే డ్యాష్ బోర్డు సౌకర్యాన్ని జీఎస్పీలు అందించవచ్చు. దీనివల్ల నిర్దిష్ట కక్షిదారు పేరుమీద క్లిక్ చేయడం ద్వారా వారికి సంబంధించిన కార్యాచరణ, పెండింగ్ పనులన్నీ తక్షణం ప్రత్యక్షమవుతాయి. అలాగే వినూత్న/విలువ జోడింపు సదుపాయాలను కూడా అందించడం ద్వారా ఇతర జీఎస్పీలతో మార్కెట్ పోటీలో ముందుండవచ్చు. (మూలం: http://www.gstn.org/ecosystem/faq_question.php).

**ప్రశ్న12: జీఎస్టీఎస్ రూపొందించి నిర్వహించే ఉమ్మడి జీఎస్టీ పోర్టల్లో పన్ను చెల్లింపుదారుల పాత్ర ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీఎన్ ద్వారా పన్ను చెల్లింపుదారులు నిర్వహించే విధులేమిటంటే:-

- పన్ను చెల్లింపుదారుగా నమోదుకు దరఖాస్తు, స్వీయ వివరాల నిర్వహణ;
- జరిమానాలు, వడ్డీలుసహా పన్నుల చెల్లింపు;
- బిల్లుల సమాచారం అప్‌లోడ్, రిటర్నులు/వార్షిక నివేదికల సమర్పణ;
- రిటర్న్/పన్ను లెడ్జర్/నగదు లెడ్జర్‌ల ప్రగతిపై సమీక్ష.

**ప్రశ్న 13: జీఎస్టీఎస్ అభివృద్ధి చేసే జీఎస్టీ వ్యవస్థలో కేంద్ర, రాష్ట్రాల పన్ను అధికారుల పాత్ర ఎలా ఉంటుంది?**

**జవాబు:** జీఎస్టీఎన్ సమాచారాన్ని కింది విధుల కోసం పన్ను అధికారులు తదుపరి వ్యవహారాల్లో వినియోగించాల్సి ఉంటుంది:-

- పన్ను చెల్లింపుదారుల నమోదు/రిజిస్ట్రేషన్ దరఖాస్తుల ఆమోదం/తిరస్కృతి;
- రాష్ట్ర పన్నులపై పన్ను పరిపాలన (పరిశీలన/తనిఖీ/వాపసు/పునర్విచారణ అభ్యర్థన/పరిశోధన);
- MIS ఇతర విధులు.

**ప్రశ్న 14: ప్రతి బిల్లు వరుసకూ జీఎస్టీఎస్ విశిష్ట గుర్తింపును సృష్టిస్తుందా?**

**జవాబు:** లేదు... జీఎస్టీఎన్ ఎలాంటి కొత్త గుర్తింపును సృష్టించదు. సరఫరాదారు GSTIN, బిల్లు నంబరు, HSN/SAC Codeతో కూడిన ఆర్థిక సంవత్సరం తదితరాల సమ్మేళనమే ప్రతి వరుసనూ విశిష్టం చేస్తుంది.

**ప్రశ్న 15: బిల్లుల సమాచారాన్ని రోజువారీగా అప్‌లోడ్ చేయవచ్చా?**

**జవాబు:** చేయవచ్చు. బిల్లుల సమాచారాన్ని ఏ సమయం ప్రాతిపదికగానైనా స్వీకరించగల వెసులుబాటు జీఎస్టీ పోర్టల్లో ఉంది. ముందుగా లావాదేవీ చేసినవారు ఎంత త్వరగా అప్‌లోడ్ చేస్తే అంత మంచిది, ఎందుకంటే గ్రహీత తన కొనుగోలు పుస్తకంలో దాన్ని చూసుకోవడానికి వీలుగా అది ప్రతిబింబిస్తుంది.

**ప్రశ్న 16: జీఎస్టీ పోర్టల్లో బిల్లుల సమాచారం అప్‌లోడ్‌కు జీఎస్టీఎస్ ఉపకరణాలు అందిస్తుందా?**

**జవాబు:** అవును. స్ప్రెడ్‌షీట్ (Microsoft Excel)వంటి ఉపకరణాలను జీఎస్టీఎన్ ఉచితంగా అందిస్తుంది. వీటి సాయంతో పన్ను చెల్లింపుదారులు బిల్లుల

సమాచారాన్ని అందులో నింపి ఒకేసారి అప్‌లోడ్ చేయవచ్చు. ఇది ఆఫ్‌లైన్ ఉపకరణం కాబట్టి బిల్లుల ముందస్తు సమాచారం పొందుపరచుకోవచ్చు. ఇలా కొన్ని వందల బిల్లులను కూడా ఆ తర్వాత అప్‌లోడ్ చేయవచ్చు.

**ప్రశ్న 17:** లెడ్జర్‌**లు, ఇతర ఖాతాలు చేసుకునే మొబైల్ ఆధారిత యాప్‌లను కూడా జీఎస్టీఎస్ అందిస్తుందా?**

**జవాబు:** అవును. ఏ స్మార్ట్ ఫోన్లోనైనా సంబంధిత సమాచారాన్నిచూసుకోగల విధంగా జీఎస్టీ పోర్టల్ రూపొందించబడుతోంది. కాబట్టి నగదు, రుణబాధ్యత, ఐటీసీ వగైరా లెడ్జర్‌లను మొబైల్ ఫోన్లోనూ చూసుకోవచ్చు.

**ప్రశ్న 18: పన్ను చెల్లింపుదారుల పక్షాన వారి వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్‌తో నిమిత్తం లేకుండా పన్ను వ్యవహారాల నిపుణులకు ప్రత్యేక వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్‌లను జీఎస్టీఎస్ ఇస్తుందా?**

**జవాబు:** ఇస్తుంది. పన్ను చెల్లింపుదారులను వారి వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్ కోరే అవసరం లేకుండా పన్ను వ్యవహారాల నిపుణులకు ప్రత్యేక వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్‌లను జీఎస్టీఎన్ అందజేస్తుంది. తద్వారా వారు తమ కక్షిదారుల తరఫున వారికి సంబంధించిన పని చేయవచ్చు. ఆ మేరకు జీఎస్టీ చట్టం అనుమతిస్తున్న విధంగా తుది సమర్పణ మినహా పన్ను చెల్లింపుదారుల పనిని నిపుణులు పూర్తిచేయవచ్చు. తుది సమర్పణను మాత్రం పన్ను చెల్లింపుదారులు ఒక్కసారి ఇచ్చే పాస్‌వర్డ్ (OTP)ను లేదా డిజిటల్ సంతకపు సర్టిఫికెట్‌ను ఉపయోగించి పూర్తిచేస్తారు.

**ప్రశ్న 19: పైన పేర్కొన్న సదుపాయం కింద పన్ను చెల్లింపుదారు తన వ్యవహారాలు చూసే పన్ను నిపుణులను మార్చుకోగలరా?**

**జవాబు:** మార్చుకోగలరు. జీఎస్టీఎన్ పోర్టల్లో పన్ను నిపుణుల పేరు ముందుగల ఎంపికను తొలగించి, కొత్త నిపుణుల పేరును సూచిస్తే సరిపోతుంది.

**ప్రశ్న20: సెంట్రల్ ఎక్సైజ్, సేవాపన్ను లేదా రాష్ట్ర వ్యాట్ కిందగల ప్రస్తుత పన్ను చెల్లింపుదారులు జీఎస్టీ కింద తాజా నమోదు కోసం దరఖాస్తు చేయాలా?**

**జవాబు:** లేదు. సీబీడీటీ సమాచార మూలం నుంచి పాన్ నిర్ధారణ పూర్తయితే అలాంటి పన్ను చెల్లింపుదారులు తాజా దరఖాస్తు చేయనక్కర లేదు. జీఎస్టీ పోర్టల్ వారికి తాత్కాలిక GSTIN ఇస్తుంది. జీఎస్టీ నమోదు ఫారం ప్రకారం సంబంధిత సమాచారం ఇచ్చేందుకు వీలుగా ఇది ఆరు నెలలపాటు చెల్లుబాటులో ఉంటుంది. ఆ ప్రక్రియను పూర్తిచేయగానే తాత్కాలిక నమోదు శాశ్వత నమోదుగా మారుతుంది. తదుపరి గడువును నిర్దేశిస్తూ సంబంధిత పన్ను అధికార సంస్థలు నోటిఫికేషన్ జారీచేస్తాయి.

**ప్రశ్న21: పన్ను చెల్లింపుదారులకు శిక్షణ కోసం జీఎస్టీ పోర్టల్ పనితీరుకు సంబంధించిన వివిధ అంశాలపై వీడియోలను జీఎస్టీఎస్ అందుబాటులో ఉంచుతుందా?**

**జవాబు:** అవును. జీఎస్టీ పోర్టల్లో ప్రతి ప్రక్రియకు సంబంధించి వీడియోలతో కూడిన కంప్యూటర్ ఆధారిత శిక్షణాంశాలను జీఎస్టీఎన్ రూపొందిస్తోంది. వీటిని జీఎస్టీ పోర్టల్‌సహా పన్ను పాలన సంస్థల వెబ్‌సైట్‌లలో ఉంచుతుంది.

**ప్రశ్న22: పన్ను చెల్లింపుదారులు జీఎస్టీ ఉమ్మడి పోర్టల్లో సమర్పించే రిటర్నులు, రిజిస్ట్రేషన్ల సమాచారానికి గోప్యత ఉంటుందా?**

**జవాబు:** అవును. పన్ను చెల్లింపుదారులు జీఎస్టీ ఉమ్మడి పోర్టల్లో సమర్పించే వ్యక్తిగత, వ్యాపార సంబంధిత సమాచారం పూర్తి రహస్యంగా ఉండేవిధంగా జీఎస్టీఎన్ అన్ని చర్యలూ తీసుకుంటోంది. 'పాత్ర ఆధారిత ప్రవేశ నియంత్రణ'

(Role Based Access Control-RBAC) పద్ధతిలో ఈ చర్యలు తీసుకుంటుంది. అలాగే పన్ను చెల్లింపుదారుల కీలక సమాచారం బట్వాడా, నిల్వ సందర్భంగా దాన్ని సురక్షితం చేస్తుంది. అధీకృత పన్ను పాలనాధికారులకు మాత్రమే ఆ సమాచారాన్ని చూడటం, చదవడం సాధ్యం.

**ప్రశ్న 23: జీఎస్టీ వ్యవస్థ భద్రత కోసం జీఎస్టీఎన్ ఎటువంటి చర్యలు తీసుకుంటుంది?**

**జవాబు:** సమాచార, సేవా భద్రత కోసం జీఎస్టీ వ్యవస్థ పథకం అత్యాధునిక భద్రత చట్రాన్ని వినియోగిస్తుంది. అధునాతన నిరోధకాలు (firewall), చొరబాటు పట్టివేత (intrusion detection), అన్ని సందర్భాల్లోనూ సమాచార రహస్య సంకేతీకరణ (data encryption), ఆనుపాలను సంపూర్ణ తనిఖీ (complete audit trail), నూతన పరివర్తక ప్రక్రియద్వారా నిరంతర మార్పులతో తారుమారు నిరోధం (tamper proofing), నిర్వహణ సాఫ్ట్‌వేర్-ఆతిథ్య కాఠిన్యం (OS and host hardening) తదితర రూపాల్లో జీఎస్టీఎన్ అత్యంత పటిష్ఠ జాగ్రత్తలు తీసుకుంటుంది. దీంతోపాటు ప్రాథమిక, మాధ్యమిక కార్యకలాపాల ఆదేశక-నియంత్రణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తోంది. ఇవి నిరంతర పర్యవేక్షణద్వారా హానికరమైన దాడులను ఎప్పటికప్పుడు ముందస్తుగానే అడ్డుకుంటాయి. సాధారణ, అసాధారణ ముప్పుల నుంచి రక్షణ కోసం మూల సంకేతాన్ని (source code) నిరంతరం స్కాన్ చేయడంద్వారా సురక్షిత సంకేతీకరణ పద్ధతులను కూడా జీఎస్టీఎన్ ప్రవేశపెట్టనుంది.

# మధ్యంతర నిబంధనలు

## 24. మధ్యంతర నిబంధనలు

**ప్రశ్న 1: జీఎస్టీకి ముందునాటి చట్టం కింద చివరి రిటర్న్ ప్రకారం జమ అయిన సెస్ వ్యాట్/ఐటీసీ (CENVAT/ITC)లు జీఎస్టీ కింద ఐటీసీగా లభ్యమవుతాయా?**

**జవాబు:** అవును. నమోదిత పన్ను చెల్లింపుదారు అటువంటి జమలు పొందడానికి అర్హుడే. సదరు మొత్తాలను వారి ఎలక్ట్రానిక్ జమ (credit)ల ఆవర్జాలో జమ చేస్తారు – సెక్షన్ 143.

**ప్రశ్న 2: నమోదిత పన్ను చెల్లింపుదారు 2016-17 చివరి త్రైమాసికంలో మూలధన వస్తువులు (capital goods) కొనుగోలు చేశాడనుకుందాం... దీనిపై బిల్లు మార్చి 31వ తేదీకి ముందే అందినా మూలధన వస్తువులు మాత్రం 2017 ఏప్రిల్ 5వ తేదీన అందుకున్నాడు (అంటే జీఎస్టీ కాలంలో). అటువంటి సందర్భంలో సదరు వ్యక్తి 2017-18లో సెస్ వ్యాట్ (CENVAT) పూర్తి జమ పొందగలడా?**

**జవాబు:** అవును. సదరు వ్యక్తి 2017-18లో పూర్తి జమ పొందడానికి అర్హుడే- సెక్షన్ 144(1)కి వివరణ.

**ప్రశ్న 3: మునుపటి చట్టం ప్రకారం 'X, Y' అనే మూలధన వస్తువులకు వ్యాట్ జమ వర్తించదు. కానీ, జీఎస్టీలో వాటికి స్థానం కల్పించినందువల్ల సదరు వస్తువులకు నమోదిత పన్ను చెల్లింపుదారు ఇప్పుడు జమ కోరగలడా?**

**జవాబు:** అటువంటి వస్తువుల మీద జీఎస్టీలోనే కాకుండా మునుపటి చట్టం కింద కూడా ఐటీసీ లభించేట్లయితే మాత్రమే ఇప్పుడు జమ పొందడానికి అతడు అర్హుడవుతాడు. సదరు రెండు వస్తువులకు మునుపటి చట్టంలో క్రెడిట్ లేదు గనుక జీఎస్టీలో దాన్ని కోరజాలడు- సెక్షన్ 144(1)కింద షరతు.

**ప్రశ్న 4: ఒక వ్యక్తి తప్పుడు పద్ధతిలో ఐటీసీ పొందాడనుకుందాం. అటువంటప్పుడు దాన్ని తిరిగి జీఎస్టీ కింద రాబడతారా? లేక మునుపటి చట్టం ప్రకారం వసూలు చేస్తారా?**

**జవాబు:** ఆ విధంగా తప్పుడు మార్గంలో పొందిన ఐటీసీని జీఎస్టీ కింద మాత్రమే తిరిగి రాబడతారు- సెక్షన్ 143 నుంచి 146.

**ప్రశ్న 5: నమోదితులైన పన్ను విధించదగిన వ్యక్తులకు మునుపటి చట్టం ప్రకారం రిజిస్టర్ అయ్యే బాధ్యత లేకపోయినా ప్రస్తుతం జీఎస్టీ కింద నమోదు కావాల్సిన అవసరం ఏర్పడటంపై రెండు ఉదాహరణలివ్వండి?**

**జవాబు:** ఒక ఉత్పత్తిదారు రూ.60 లక్షల వార్షిక వ్యాపార పరిమాణం గలవాడనుకుందాం. మునుపటి చట్టం ప్రకారం అతడు చిన్నతరహా పరిశ్రమ (SSI) కింద నమోదునుంచి మినహాయింపు పొందాడు. అయితే, జీఎస్టీ కింద ప్రాథమిక వ్యాపార పరిమాణం పరిమితి రూ.10 లక్షలకన్నా అది ఎక్కువ కాబట్టి ఇప్పుడు రిజిస్టర్ చేసుకోవాల్సిందే- సెక్షన్ 9.; ఒక వ్యాపారి వార్షిక వ్యాపార పరిమాణం వ్యాట్ పరిమితికన్నా తక్కువగా ఉండి ఈ-కామర్స్ నిర్వాహకులద్వారా వ్యాపారం చేస్తున్నా జీఎస్టీ కింద నమోదై తీరాల్సిందే. అటువంటి వ్యక్తులకు కనిష్ఠ పరిమితి ఏదీ ఉండదు- సెక్షన్ 145ను సెక్షన్ 9, షెడ్యూలు **III**తో కలిపి చదువుకోవాలి.

**ప్రశ్న 6: జీఎస్టీ అమలులోకి వచ్చేనాటికి ఒక సేవాప్రదాత వద్ద వ్యాట్ చెల్లించిన ఉత్పాదకాల నిల్వ ఉన్నట్లయితే అతడికి ఐటీసీని అనుమతించవచ్చా?**

**జవాబు:** లేదు. సేవల రంగానికి వ్యాట్ వర్తించదు. దానికింద వస్తువులు మాత్రమే పరిగణనలోకి వస్తాయి.

**ప్రశ్న 7: ఒక నమోదిత పన్ను విధించదగిన వ్యక్తి చివరి రిటర్ను నుంచి మునుపటి చట్టం కింద జమల ఆవర్జాలో రూ.1000 ఐటీసీ కింద చేరిందనుకుందాం. జీఎస్టీ కింద అతడిప్పుడు సరళ పన్ను లెక్కింపు పథకానికి మారాడనుకుందాం. అలాంటి సందర్భంలో అతడు ఐటీసీ వాపసు పొందగలడా?**

**జవాబు:** లేదు. అతడు సరళ పన్ను లెక్కింపు పథకానికి మారిన మరునాడే ఐటీసీ జమకు సమానమైన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఆ సొమ్మును ఎలక్ట్రానిక్ జమల లెడ్జర్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ నగదు లెడ్జర్ ద్వారాగానీ చెల్లించవచ్చు. ఎలక్ట్రానిక్ జమల లెడ్జర్ ద్వారా చెల్లిస్తే దీనికి మించి ఉన్న ఐటీసీ నిల్వ మురిగిపోతుంది- దీనికి సంబంధించిన సెక్షన్ 147.

**ప్రశ్న 8: సీఎస్టీ (Central Sales Tax Act) కింద అమ్మకాల వాపసును ఆరు నెలల్లోగా వార్షిక వ్యాపార పరిమాణం నుంచి తగ్గించవచ్చు. అయితే, కొనుగోలుదారు జీఎస్టీ అమలైన ఆరు నెలల తర్వాత వస్తువులు వాపసు చేస్తే, వాటిపై పన్నును సీఎస్టీ, జీఎస్టీలలో దేనికింద లెక్కించాలి?**

**జవాబు:** ముందుగా సదరు వస్తువులు జీఎస్టీ కింద పన్ను విధించదగినవో, కాదో రూఢి చేసుకోవాలి. ఆ తర్వాత జీఎస్టీ ప్రవేశపెట్టిన ఆరు నెలల తర్వాత ఆ వస్తువులు తిరిగివచ్చాయా అన్నది చూడాలి. ఈ రెండింటికీ 'అవును' అన్నది సమాధానమైతే వస్తువలు వాపసు చేసిన వ్యక్తి జీఎస్టీ కింద పన్ను చెల్లించాలి. అయితే, జీఎస్టీ ప్రారంభమైన ఆరు నెలల్లోగా వస్తువులు వాపసు చేసి ఉంటే, అవి గుర్తించదగిన స్థితిలో ఉంటే అతడు ఎలాంటి పన్ను చెల్లించనక్కరలేదు. ఇక మునుపటి చట్టం ప్రకారం అమ్మకాల సమయంలో పన్ను చెల్లించి ఉంటాడు కాబట్టి, అది ఆరునెలల వ్యవధికిలోగా జరిగిన లావాదేవీ కాబట్టి- సంబంధిత సెక్షన్ 149.

**ప్రశ్న 9: ఉత్పత్తిదారు లేదా వస్తు తయారీ నిపుణుడు ముడి పదార్థాలు లేదా కొంత తయారైన వస్తువులను మునుపటి చట్టంకింద అందుకుని, జీఎస్టీ ప్రవేశం తర్వాత పూర్తయిన వస్తువులను అందజేస్తే పన్ను చెల్లించాల్సిన బాధ్యత వారిపై ఉంటుందా?**

**జవాబు:** ఉండదు. కింది పరిస్థితులలో తయారీదారు లేదా నిపుణుడు ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదు:-

- ముడి పదార్థాలు/సగం పూర్తయిన వస్తువులను మునుపటి చట్ట నిబంధనల కింద, జీఎస్టీ ప్రవేశ తేదీకి ముందే పంపినప్పుడు;
- పూర్తయిన వస్తువులను నిపుణుడు జీఎస్టీ ప్రవేశ తేదీకి ఆరు నెలలకు ముందే (లేదా పొడిగించిన రెండు నెలల వ్యవధిలోగా) వాపసు చేసినప్పుడు; ఉత్పత్తిదారు, వృత్తి నిపుణుడు తమవద్దగల ముడి పదార్థాల నిల్వ వివరాలను నిర్దేశిత ఫారంలో జీఎస్టీ ప్రవేశపెట్టే తేదీన ప్రకటించినప్పుడు; దీనికి సంబంధించిన సెక్షన్లు 150, 151.

**ప్రశ్న 10: నిర్దిష్ట వ్యవధిలోగా వృత్తి నిపుణుడు వస్తువులను తిరిగి ఇవ్వకపోతే ఏమవుతుంది?**

**జవాబు:** వృత్తి నిపుణుడే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అంతేగాక ఉత్పత్తిదారు కూడా నిర్దేశిత కాలపరిమితి ముగిసినందున పన్ను చెల్లింపునకు బాధ్యుడవుతాడు- సెక్షన్లు 150(1), 151 (1).

**ప్రశ్న 11: పన్ను విధించదగిన వ్యక్తి ప్రాంగణానికి పూర్తయిన వస్తువులను పరీక్షకోసం ఉత్పత్తిదారు పంపినప్పుడు వాటిని అతడికి బదిలీ చేయవచ్చా?**

**జవాబు:** చేయవచ్చు. మునుపటి చట్టాల ప్రకారం సదరు వస్తువులను నమోదిత పన్ను విధించదగిన వ్యక్తి ప్రాంగణానికి పంపినప్పుడు జీఎస్టీ ప్రవేశపెట్టిన ఆరు

నెలల్లోగా లేదా పొడిగించిన వ్యవధిలోగా ఎగుమతిపై పన్ను చెల్లించిగానీ, చెల్లించకుండాగానీ బదిలీ చేయవచ్చు- సెక్షన్ 152

**ప్రశ్న 12: ఒక ఫ్యాక్టరీ నుంచి పూర్తయిన వస్తువులను నిర్ణీత ప్రక్రియ కోసం మునుపటి చట్టం కాలంలో పంపి, అవి జీఎస్టీ మొదలైన రోజు లేదా ఆ మరునాడు తిరిగి వచ్చినప్పుడు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:** నిర్ణీత ప్రక్రియ కోసం జీఎస్టీ ప్రవేశానికి ముందే పంపినందున ఉత్పత్తిదారు లేదా వృత్తి నిపుణుడు జీఎస్టీ చెల్లించనక్కర్లేదు. సదరు ప్రక్రియ ఉత్పత్తి కిందకు రాకపోవడమేగాక జీఎస్టీ ప్రవేశం తర్వాత 6 నెలల్లోగా (లేదా పొడిగించిన గడువు 2 నెలల్లోగా) తిరిగి వచ్చినందున పన్ను చెల్లించే బాధ్యత లేదు- సెక్షన్ 152.

**ప్రశ్న 13: మునుపటి చట్ట కాలంలో వృత్తి నిపుణుడికి పంపగా పూర్తయిన వస్తువులపై ఏ పరిస్థితులలో జీఎస్టీ చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది?**

**జవాబు:** సదరు వస్తువులు జీఎస్టీ కింద పన్ను పరిధిలోకి వచ్చేవిగా ఉన్నపుడు వాటిని పంపిన వ్యక్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అలాగే నియమిత దినం నుంచి ఆరు నెలల తర్వాత పంపినా పన్నుకు బాధ్యుడవుతాడు- సెక్షన్ 152.

**ప్రశ్న 14: సెక్షన్లు 150, 151, 152 కింద పేర్కొన్న రెండు నెలల గడువు పొడిగింపు దానంతటదే అమలవుతుందా?**

**జవాబు:** లేదు. అది దానంతటదిగా వర్తించేది కాదు. తగిన కారణాలు చూపినప్పుడు మాత్రమే సముచిత అధికారి పొడిగింపు ఆదేశాలిస్తారు.

**ప్రశ్న 15: ధరల సవరణకు సంబంధించి డెబిట్/క్రెడిట్ నోట్ జారీకి ఏదైనా కాలపరిమితి ఉందా?**

**జవాబు:** ధరల సవరణ తర్వాత 30 రోజుల్లోగా పన్ను విధించదగిన వ్యక్తి డెబిట్/క్రెడిట్ నోట్ జారీచేయవచ్చు. దిగువస్థాయికి ధరల సవరణ జరిగితే పన్ను

విధించదగిన వ్యక్తి తన పన్ను బాధ్యతను తగ్గించుకునేందుకు అనుమతి లభిస్తుంది. అయితే, బిల్లు లేదా క్రెడిట్ నోట్ గ్రహీత సదరు ధరల తగ్గుదలకు అనుగుణంగా తన ఐటీసీని తగ్గించుకున్నపుడు మాత్రమే ఇది సాధ్యం- సెక్షన్ 153.

**ప్రశ్న 16: మునుపటి చట్టం కింద పెండింగ్‌లో ఉన్న వాపసు రావాల్సిన పన్ను/వడ్డీ సంగతి ఏమవుతుంది?**

**జవాబు:** మునుపటి చట్టంలోని నిబంధనల ప్రకారమే సదరు పెండింగ్ క్లెయిములను పరిష్కరించాల్సి ఉంటుంది- సెక్షన్ 154.

**ప్రశ్న 17: మునుపటి చట్టం కింద పెండింగ్‌లో ఉన్న సెస్‌వ్యాట్/ఐటీసీ క్లెయిములపై అప్పీలు లేదా సమీక్ష సంగతి ఏమవుతుంది? ఒకవేళ అది సొంత అమ్మకాలపై బాధ్యత అయితే ఏమవుతుంది?**

**జవాబు:** ఈ రెండు సందర్భాల్లోనూ మునుపటి చట్టంలోని నిబంధనల ప్రకారమే సదరు వ్యవహారాలను పరిష్కరించాల్సి ఉంటుంది- సెక్షన్ 155/156.

**ప్రశ్న 18: పునర్విచారణ లేదా సవరణ ఉత్తర్వులు పన్ను చెల్లింపుదారుకు అనుకూలమైతే జీఎస్టీకింద వాపసు ఉంటుందా? ఉత్తర్వు అతడికి ప్రతికూలమైతే ఏమవుతుంది?**

**జవాబు:** వాపసు ప్రక్రియ మునుపటి చట్టం ప్రకారం మాత్రమే ఉంటుంది. ఒకవేళ ఏదైనా రాబట్టాల్సి ఉంటే మాత్రం జీఎస్టీకింద బకాయి పన్నుగా రాబడతారు.

**ప్రశ్న 19: మునుపటి చట్టం ప్రకారం సవరించిన రిటర్నుల సమర్పణ వల్ల వాపసు చెల్లించాల్సి వస్తే జీఎస్టీ కింద దాన్నెలా పరిష్కరిస్తారు?**

**జవాబు:** వాపసు ప్రక్రియ మునుపటి చట్టం ప్రకారం మాత్రమే ఉంటుంది- సెక్షన్ 158.

**ప్రశ్న 20: మునుపటి చట్టం కింద కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం జీఎస్టీ కాలంలో వస్తుసేవలు సరఫరా చేసినట్లయితే ఏ చట్టం కింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది?**

**జవాబు:** అటువంటి సరఫరాల మీద జీఎస్టీనే చెల్లించాల్సి ఉంటుంది- సెక్షన్ 159.

**ప్రశ్న 21: మునుపటి చట్టం కింద నిర్దిష్ట వస్తుసేవల సరఫరాకు అంగీకరించి, ఆ మేరకు పన్ను కూడా చెల్లించాక, వాటిని జీఎస్టీ కాలంలో సరఫరా చేస్తే జీఎస్టీ కూడా చెల్లించాల్సి వస్తుందా?**

**జవాబు:** వస్తుసేవల సరఫరా కోసం జీఎస్టీకి ముందు కాలంలో మునుపటి చట్టం ప్రకారమే ఒప్పందం కుదుర్చుకుని, పన్ను కూడా చెల్లించి ఉంటే అటువంటి వస్తుసేవల సరఫరా మీద జీఎస్టీ అమలులోకి వచ్చినప్పటికీ ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదు- సెక్షన్ 160.

**ప్రశ్న 22: వస్తుసేవల సరఫరా మునుపటి చట్టం ప్రకారమే పూర్తయినా అంగీకరించిన మొత్తంలో కొంత (నిలుపుదల ధనం అనుకుందాం) జీఎస్టీ కాలంలో అందుకున్నట్లయితే, జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:** లేదు. సదరు వస్తుసేవల సరఫరాపై పన్ను/సుంకాలను మునుపటి చట్టం ప్రకారం పూర్తిగా చెల్లించి ఉంటే మళ్లీ చెల్లించనవసరం లేదు- సెక్షన్ 161.

**ప్రశ్న 23: మునుపటి చట్టం ప్రకారం ISD కింద సేవలు పొందినట్లయితే దానికి సంబంధించి ఐటీసీని జీఎస్టీ ప్రవేశానంతరం పంపిణీ చేస్తారా?**

**జవాబు:** అవును. అటువంటి సేవలకు సంబంధించిన బిల్లులు జీఎస్టీకి ముందు లేదా అమలులోకి వచ్చిన తేదీన అందాయన్నదానితో నిమిత్తం లేకుండా పంపిణీ చేస్తారు- సెక్షన్ 162.

**ప్రశ్న 24: జీఎస్టీ అమలులోకి వచ్చేనాటికి ప్రధాన వ్యక్తికి చెందిన వస్తువులు (మూలధన వస్తువులుసహా) ప్రతినిధుల వద్ద ఉన్నట్లయితే వాటిపై ప్రతినిధి ఐటీసీని పొందగలడా?**

**జవాబు:** కింది షరతులను అతడు సంతృప్తిపరచగలిగితే ఐటీసీని ప్రతినిధి పొందగలడు:-

- సదరు ప్రతినిధి జీఎస్టీ కింద నమోదై ఉండాలి;
- ప్రధానవ్యక్తి, ప్రతినిధి ఇద్దరూ తమవద్దగల సరకు నిల్వల వివరాలను జీఎస్టీ అమలులోకి వచ్చే ముందురోజు స్పష్టంగా ప్రకటించి ఉండాలి;
- అటువంటి వస్తువుల బిల్లులు నియమిత దినం ముందు రోజునాటికి 12 నెలల కిందట జారీచేసినవై ఉండాలి;
- సదరు వస్తువులపై ఐటీసీని ప్రధాన వ్యక్తి వాపసు తీసుకోవడమో, వినియోగించుకోవడమే చేసి ఉండకూడదు. ఈ నిబంధన ఎస్జీఎస్టీ చట్టానికి మాత్రమే వర్తిస్తుంది- సెక్షన్ 162A, 162B.

**ప్రశ్న 25: జీఎస్టీ అమలులోకి వచ్చే ముందు ఆమోదం పొంది పంపిన వస్తువులు అమలులోకి వచ్చిన ఆరు నెలల తర్వాత అమ్మకందారుకు తిరిగి వచ్చినపుడు వాటిపై జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:** అవును. సదరు వస్తువులు జీఎస్టీ కింద పన్ను విధించదగినవైతే వాటిని తిరస్కరించిన వ్యక్తి నియమిత దినం నుంచి ఆరు నెలల తర్వాత (2 నెలల పొడిగింపు కూడా ఇచ్చి ఉండవచ్చు) వాటిని తిప్పి పంపినప్పుడు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిబంధన ఎస్జీఎస్టీ చట్టానికి మాత్రమే వర్తిస్తుంది- సెక్షన్ 162D.